
కీర్తనలు

భక్తి,జ్ఞాన భజనలు,పాటలు

త్యాగరాజ హృదయము



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

పీఠిక

దాక్షిణాత్య గాన శాస్త్రప్రవర్తకులై వెలసిన వాగ్గేయ కారకులలో శ్రీత్యాగరాజ అయ్యగారే అగ్రేసరులని కొనియాడఁదగినవారు. శ్రీత్యాగయ్యగారు బాల్యమునందే గీర్వాణాంధ్ర భాషలయందు మంచి పాండిత్యమును బడసియు, సాంగముగ వేదాధ్యయనము చేసియు ఇతిహాస పురాణములను జదివియు అనేకవిషయముల నెఱింగినది మాత్రమేగాక సంగీతశాస్త్రమును లక్ష్యలక్షణములతో నభ్యసించి యా శాస్త్రమునందలి రహస్యములను కరతలామలకముగ నెఱింగి సాటిలేని గాయకులై వెలసియుండిరి. అయ్యగారు, భక్తియందన్ననో, శ్రీరామచంద్ర చరణారవింద సేవా దురంధరులు. ద్రావిడ వేదకారులైన శ్రీ తిరుక్కురుగై నంబికి భగవంతునియందుఁ గలిగిన వ్యామోహమెట్టిదో అట్టిదే యగును శ్రీత్యాగయ్యగారికి శ్రీరామచంద్రునియందుఁబుట్టిన వ్యామోహము. మఱియు శ్రీ శఠగోపులయొక్క శ్రీసూక్తులచే ద్రావిడ భాషకు మిక్కిలి గౌరవము గలిగినటులే శ్రీత్యాగయ్యగారి కీర్తనములచే తెనుఁగుభాషకును మిక్కిలి గౌరవము గలిగినదన చెప్పుట యెంతమాత్ర మతిశయోక్తి కానేరదు. ఎట్లనిన తెనుగు భాషయందు మితిలేని శృంగారగ్రంథములు గనఁబడు

చున్నవేగాని భక్తిరసముతోఁ గూడుకొన్న గ్రంథము భాగవతము తప్ప మఱేదియుఁగనబడ లేదు. ఈవలివారలచే రచియింపఁబడిన గ్రంథములలో దాశరథిశతకము, అధ్యాత్మ రామాయణ కీర్తనములు మున్నగు కొలది మాత్రమే తెనుఁగు భాషయందు భక్తిరసముతోఁ గూడుకొనియున్న పుస్తకములని చెప్పఁదగినయవి. అయ్యగారి కీర్తనము లన్ననో శ్రీరామభక్తియను బ్రహ్మానంద పయోనిధియందుఁ బుట్టిన యసమాన రత్నములై తనరారుచున్నయవి. మఱియు, పైఁ జెప్పిన దాశరథిశతకము మున్నగు పుస్తకములు త్రిలింగదేశమునందు మాత్రమే ప్రసిద్ధికెక్కినవి. శ్రీ అయ్యగారి కీర్తనములన్ననో త్రిలింగ ద్రావిడ కర్ణాటక కేరళ దేశములయం దెల్లను మతాదిభేదములు లేక అందఱిచేతను గానము చేయఁబడినవియై ప్రసిద్ధి కెక్కియున్నవి. ఇదిమాత్రమే గాక, ఆంధ్రభాషను ఎంతమాత్రము గౌరవింపక యుండిన ద్రావిడులును, అయ్యగారి కీర్తనములను గానము చేయుటయం దభిరుచి గలవారై తెనుఁగుభాషను గౌరవించినది మాత్రమేగాక కీర్తనములు గానయోగ్యముగ నుండవలయునేని అవి తెనుఁగునదేం యుండవలయుననియుఁ గొనికూడఁదొడఁగిరి. పండితు లన్ననో, ద్రావిడమునందు తిరువాయ్మొళి ఎట్టిదో అట్టిదే యగును తెనుఁగునందు శ్రీ అయ్యగారికృతులు, అని పొగడఁదొడఁగిరి.

ఇఁకను అయ్యగారి కీర్తనములచే తెనుఁగు భాషయొక్క గౌర వము చాలప్రసిద్ధి కెక్కినదని చెప్పుటకు సందియమేమి?

శ్రీత్యాగయ్యగారు రచించిన కీర్తనముల సంఖ్య యింతయని నిర్ణయించుటకు వీలులేకయున్నది. కొందఱు పదివేలనియు, కొందఱు ఇరువదివేలనియు, మఱికొందఱు ఇరువది నాలుగువేలనియును చెప్పుచున్నారు. శ్రీ అయ్యగారు తమ 18-వ ప్రాయమున నొక పెద్దలయొద్ద శ్రీరామ మంత్రోపదేశమునుబడసి, ఆ మంత్రమును ఇరువదిసంవత్సరములలో 96కోట్లమార్లు జపించి రామార్పణముగావించి, 38-వ ప్రాయమునుండి కీర్తనములను రచింపఁదొడఁగిరి. అది మొదలు 45 సంవత్సరములు రామభజనముచేసి లోకాంతరము నలంకరించిరి. పైనఁజెప్పిన నలుబదియైదు సంవత్సరములలో ప్రతిదినమునుక్రొత్తగ నొకకీర్తనచేసైనను శ్రీరామునిఁ గొనియాడక భోజనముచేసినది లేదని పెద్దలు చెప్పుచున్నారు. ఈ కారణముచే అయ్యగారి కీర్తనములసంఖ్య పదివేలకుఁ బైఁ జెల్లునని తెలియుచున్నది. ఈకీర్తనము లెట్లు మఱుఁగువడినవని విచారించిన యపుడు అవి, అయ్యగారు లోకాంతరము నలంకరించిన కొన్ని దినములలోనే, మతాంతరము నవలంబించి అయ్యగారి యందు భేదబుద్ధి గలిగియుండిన కొందఱచే అగ్నియందు దగ్ధము చేయఁబడెనని తెలియవచ్చెను. ఈగొప్ప యాపదనుండి

తప్పి ఇప్పుడు మనచేఁ జిక్కియున్న కీర్తనముల సంఖ్య సుమారు ఐదువందలే. ఇప్పుడు ప్రచురింపఁబడియుండు కొన్ని పుస్తకములలో సుమారు 650 కీర్తనములు గనఁబడుచున్నయవి. ఈ కీర్తనములలో సుమారు 150 కీర్తనములు అయ్యగారివి కావని తెలియుచున్నది. అయ్యగారి పేరిట కొన్ని కీర్తనములును ప్రబంధములను కొందఱచే రచియింపఁబడి వచ్చెనను విషయము ప్రశస్తమే గదా ? కనుక ఆ విషయమును గుఱించి యిచట వక్కాణింప నక్కఱలేదు.

ఏతత్కాలమున మనచేఁ జిక్కియున్న కీర్తనములను గుఱించి కొంత విచారింతము. భావభూయిష్ఠముగను, భక్తిపూరితముగను, చక్కని తెనుఁగునందు లక్ష్యలక్షణ యుక్తముగ రచింపఁబడిన యీ కీర్తనములయందు దుష్టము, గ్రామ్యపదములు, ప్రాసములేని పల్లవ్యనుపల్లవులు, యతిలేనిపఙ్త్తులు, గీర్వాణాంధ్రపద మిశ్ర సమాసములు, అన్వయములేని వాక్యములు, 'ధనపతిసఖుఁడైన త్యాగరాజ వినుతుఁడగు రాముఁడు' అనునట్టి యాభాస సమాసములు, పూర్వాభిప్రాయము ననుసరించని యుత్తరపఙ్త్తులు మున్నగు పెక్కు పొరపాటులు సేరి యున్నవి. ఇందుకు కారణమేమి యనినచో నీ కీర్తనములను గానముచేయు గాయకులలో పెక్కుమందికి భాషా పరిచయములేక యుండుటయే. త్యాగరాజకీర్తనము అను

గ్రంథము భాషాజ్ఞానములేని గాయకులనేడు చెదలనోటఁబడి పెద్దభాగము జీర్ణమాయెనని చెప్పినచో నొప్పియుండును.

కీర్తనముల సాహిత్యమును శుద్ధముగఁ బాడుట, కవి హృదయమును నెఱింగి ఆయా భావముల ననుభవించి రసాభాసములేక సంగతులను దిట్టముగ నమర్చి పాడుట మున్నగు కొన్ని విషయములను గాయకులు గమనింపవలయును. అట్లుగాక, కీర్తనములయందు అపారముగ సంగతులను మాత్రము వేయవలయునను తలంపుతో సాహిత్యమునందలి పదములను నమలియు మ్రింగియు కీర్తనములకు ప్రాణముగ నుండు భావములను తలయెత్తనీయక చేయుటకన్న కీర్తనమును గానము చేయక వచనకావ్యమువలెఁ జదువుటయే యుత్తమ మని పెద్దల మతము. గాయకులలో కొందఱు అయ్యగారి కీర్తనములయందు సంగతు లిన్నిన్నియనియు, ఆసంగతుల శైలి యిట్టిట్టిదనియు నెఱింగిన వారలవలె సిద్ధాంతముచేయఁ దొడఁగి జనులకు భ్రమ గలుగఁజేయుచున్నారు. అయ్యగారి కీర్తనములు గాయకుని జ్ఞానబలమునకుఁ దగినటులు లాగినంతవఱకు సాగెడి పాగు వంటిదని వీ రెఱింగినవారుకారు. అయ్యగారి కీర్తనలయందలి గానశైలి కించిత్ జ్ఞులు మొదలుకొని సర్వజ్ఞునివరకును గల గాయకులందఱుచేతను గానముచేయుట కైనదియై యున్నది. కీర్తనములయందుసంగతుల నుపయోగించునపుడు ముఖ్యముగ

కీర్తనముయొక్క వర్ణమెట్టు తొలఁగక యుండునటులు నాలుగు సంగతులను జేర్చిగాని రెండు సంగతులను తగ్గించిగాని శక్త్యనుసారము పాడుటవల్ల దోష మెంతమాత్రమును గలుగదు. శ్రీ అయ్యగారే వారి శిష్యులకు కీర్తనలను జెప్పునపుడు శిష్యుని యోగ్యత కొలఁది సంగతుల నమర్చి చెప్పుచుండిరఁట. ఆ కీర్తనములను అయ్యగారు తామే గానము చేయునపుడు వానియం దపారముగ సంగతుల నుపయోగింతురఁట. అట్లుండునపుడు అయ్యగారి కీర్తనములయందలి సంగతు లిన్నిన్నియని యెవ రెఱుఁగఁగలరు? మఱికొందఱు గాయకులు తప్పుగాని యొప్పుగాని తమకు పాఠముగనుండు కొన్నికీర్తనములను మఱి యొకనికిఁ జెప్పక యే కాలము గడుపుటయం దాసక్తి గల వారలు. గాయక సమూహమునం దిట్టి ఈర్ష్యామానము గలిగియుండినచో కీర్తనములుగాని పదములుగాని తుదకు సంగీత శాస్త్రముగాని నశింపకయుండునా? ప్రకృతము శ్రీ అయ్యగారి కీర్తనములే గాయకులకు కల్పవృక్షముగ నున్నవి. ఈ కీర్తనముల నుద్ధరింపక యుండుగాయకుం డెవఁడైనను అన్న దాతను చెంప వాయించినవాఁడేగదా? ఇఁకనైనను గాయక సమూహమునం దీర్ష్యగలవారు దురభిమానమును మాని అందఱితో నైకమత్యము గలవారై ఈ కీర్తనములను జీర్ణో

ధారణము చేయ ముందునకు రావలయునని యేను నమస్కార పూర్వకముగ ప్రార్థించుచున్నాను.

నేను 25 సంవత్సరములుగ అచ్చటచ్చటి సహృదయులైన గాయకుల సాహాయ్యమువలన కొన్నివందల కీర్తనములను సంపాదించితిని. అందు 300 కీర్తనములను శుద్ధపఱిచి వానికి అవతారిక, మూలము, ప్రతిపదార్థము, పాఠాంతరము, విశేషార్థము, రాగలక్షణము, స్వరసాహిత్యములను రచించి త్యాగరాజ హృదయమను నీ గ్రంథమును ప్రచురింపబూనితిని. ఇంకను దొరకఁగల కీర్తనములను సేకరించి మఱియొకమాఱు ప్రచురింప నుద్దేశించి యున్నాను. ఈ మొదటి సంపుటమును రచించినపుడు నాకుపకరించిన శ్రీమాన్ కాదూరు-కృష్ణమాచార్యులకు నేనెంతయు కృతజ్ఞుఁడను. ఈగ్రంథము సంగీతాభిమానులకు యథాశక్తి ఉపకారిగ నుండునని నమ్ముచున్నాఁడను.

ఇట్లు,

కె. వి. శ్రీనివాస అయ్యంగారు.

విషయసూచిక

విషయసూచిక

శ్రీరామచంద్ర పరబ్రహ్మణే నమః

శ్రీ త్యాగరాజ హృదయము

అవతారిక:— ఈ కీర్తనమందు, అయ్యగారు తమ గురువులవారి యానతిప్రకారముగ దిన మొకటింటికి 1,25,000 మార్లు శ్రీరామమంత్రమును జపించుచు నిరువది సంవత్సరముల కాలములో 96 కోట్ల నామములను పూర్తిచేసి శ్రీరామార్పణము చేయు సమయమున, విశ్వామిత్రుని యాగసంరక్షణార్థమై వేంచేసిన చందమున తన తమ్ముఁడగు లక్ష్మణునితో శ్రీరామచంద్రమూర్తి ప్రత్యక్షమై తమ దివ్యమంగళ విగ్రహమును అయ్యగారికి కన్నులార సేవింపఁజేసి అంతర్ధాన మొందిన తోడనే, శ్రీరాములవారి దివ్యమంగళ విగ్రహము నెడఁబాసి యొక క్షణమైనను నుండఁజాలక, ఎందుకు నీదయరాదు ? నిన్ను సేవించకముందు యుగకాలమునుగూడ క్షణముగఁ గడపితినిగాని నిన్ను సేవించి యెడఁబాసిన తరువాత క్షణ

మొక్క యుగముగ నున్నదికావున ముందువలె పరాకుచేయుట కిది సమయముగాదు; నా కెప్పుడు నెడఁబాయక సేవ నొసంగవలయుననుచు విశ్లేషమును సహింపఁ జాలక తా మనుభవించిన భగవంతుని స్వరూప రూపగుణవిభూతులను నీ కీర్తనమునందు ప్రవాహ రూపముగ ననుభవించుచున్నారు.

(1) అఠాణా - ఆది.

ప. ఏల నీదయ రాదు పరాకు * చేసెద - వేల సమయముకాదు (ఏ)

అ. బాల కనకమయచేల సుజనపరి - పాల శ్రీరమాలోల విధృతశర
జాల శుభద కరుణాలవాల ఘన - నీల నవ్యవనమాలికాభరణ (ఏ)

చ. రారా దేవాదిదేవ - రారా మహానుభావా - రారా రాజీవనేత్ర - రఘువరపుత్ర
సారతర సుధాపూరహృదయపరి - వార జలధిగంభీర దనుజసం
హార † మదనసుకుమార బుధజనవి - హార సకలశ్రుతిసార నాదుపై (ఏ)

* 'చేసే వేల' అను పాఠము గ్రామ్యము. † 'దశరధ, కుమార' అని యొక పాఠము.

2. రాజాధిరాజ ముని - పూజితపాద రవి - రాజ లోచన శరణ్యా అతి లావణ్య
రాజధరనుత విరాజతురగ సుర - రాజవందిత పదా జ జనక దిన
రాజకోటి సమ తేజ దనుజగజ - రాజనిచయమృగరాజ జలజముఖ (ఏ)

3. యాగరక్షణ పరమ భాగవతార్చిత - యోగీంద్రసుహృద్భావిత - ఆద్యంతరహిత
నాగశయన వరనాగవరద పు - న్నాగసుమధర సదాఘమోచన స
దాగతిజధృతపదా గమాంతచర - రాగరహిత శ్రీత్యాగరాజనుత (ఏ)

ప్రతి పదార్థము.

నీదయ యేలరాదు - నీ కృప యెందుకు రాదు

పరాకు చేసెదవేల - ఉపేక్ష చేసెదవేల

సమయముకాదు - ముందువలె నీవు సేవ నొసంగ కుండుటకు సమయముకాదు

బాల - బాలుఁడా

కనకమయచేల - బంగారువస్త్రములనుధరించినవాఁడా

సుజన పరిపాల - మంచివారలను కాపాడువాఁడా

శ్రీరమాలోల - శ్రీలక్ష్మీదేవియం దాసక్తిగలవాఁడా

విధృతశరజాల - ధరింపఁబడిన బాణ సముదాయము గలవాఁడా

శుభద - శుభము నొసంగువాఁడా

కరుణాలవాల - దయకు పాత్రమైనవాఁడా

ఘననీల - మేఘమువలె నల్లనివాఁడా

నవ్య - నూతనమైన

వనమాలికాభరణ - తులసిమాలను ఆభరణముగాఁ గల
వాఁడా (ఏల నీదయరాదు)

దేవాదిదేవ - దేవతలకెల్ల మొదటిదైవమా

రారా - రారా

మహానుభావా - మహానుభావుఁడా

రారా - రారా

రాజీవనేత్ర - తామరరేకులవంటి కన్నులుగలవాఁడా

రారా - రారా

రఘువరపుత్రా - రఘువంశశ్రేష్ఠుఁడైన దశరథుని
యొక్క పుత్రుఁడా

రారా - రారా

సారతరసుధాపూరహృదయ పరివారా - అమృత
ప్రవాహమువంటి మనస్సుగల పరిజనులుగలవాఁడా

జలధిగంభీర - సముద్రమువంటి గాంభీర్యముగలవాఁడా

దనుజసంహార - రాక్షసులను సంహరించినవాఁడా

మదనసుకుమార - మన్మథునివలె కోమలమైనవాఁడా

బుధజనవిహార - పండితులతో విహరించువాఁడా

సకలశ్రుతిసార - సమస్త వేదములయొక్క సారమైన
వాఁడా

నాదుపైజా - నాపైని
(ఏల నీదయరాదు)

రాజాధిరాజా - రాజులకెల్ల రాజైనవాఁడా

మునిపూజితపదా - మునులచేత పూజింపఁబడిన పాద
ములు గలవాఁడా

రవిరాజలోచన - సూర్యచంద్రులు నేత్రములుగాఁ గలవాఁడా

శరణ్యా - రక్షకుఁడా

అతిలావణ్య - మిక్కిలి శరీరకాంతిగలవాఁడా
రాజధరనుత - చంద్రశేఖరునిచే కొనియాడబడినవాఁడా
ఖరాజతురగ - గరుడవాహనా
సురరాజవందితపదా - ఇంద్రునిచే నమస్కరింపఁ
బడిన పదములు గలవాఁడా
అజ జనక - చతుర్ముఖుని గన్నవాఁడా
దినరాజకోటి సమతేజ - కోటిసూర్యులతో సమాన
మైనట్టి తేజస్సుగలవాఁడా
దనుజగజరాజనిచయ మృగరాజా - రాక్షసులనెడి యేను
గులసమూహమునకు సింహమువంటివాఁడా
జలజముఖ - తామరపుష్పమువంటి ముఖము గలవాఁడా
(ఏల నీదయరాదు)
యాగరక్షణ - విశ్వామిత్రయాగమును కాపాడినవాఁడా
పరమభాగవతార్చిత - పరమ భాగవతులచేత పూజింప
బడినవాఁడా

యోగీంద్రసుహృద్భావిత - యోగులయొక్క మంచి
మనస్సుచేత ధ్యానింపఁబడువాఁడా
ఆద్యంతరహిత - మొదలు తుదియు లేనివాఁడా
నాగశయన - ఆదిశేషునిపై పరుండువాఁడా
వరనాగవరద - గజేంద్రునకు వరమొసంగినవాఁడా
పున్నాగసుమధర - పొన్న పుష్పములను ధరించినవాఁడా
సదాఘమోచన - ఎల్లప్పుడు పాపమును పోఁగొట్టువాఁడ
సదాగతిజధృతపదా - వాయుపుత్రుఁడగు హనుమం
తునిచే పట్టఁబడిన పాదములుగలవాఁడా
ఆగమాన్తచర - వేదాంతములందు విహరించువాఁడా
రాగరహిత - సుఖదుఃఖము లంటనివాఁడా
శ్రీత్యాగరాజనుత - శ్రీత్యాగరాజుచే నుతింపఁబడిన
వాఁడా (ఏల నీదయరాదు)

అఠాణా రాగలక్షణము :— ఇది భాషాంగరాగము. దేశీయరాగము. ఎల్లప్పుడును పాడఁదగినది. ఈరాగము ఒకత్రోవ ననుసరించి యుండలేదు. పూర్వులు కొందఱు ఈ రాగమును 28-వ మేళ జన్యమనియు, మఱి కొందఱు 29-వ మేళ జన్యమనియుఁ జెప్పుచున్నారు. ఈ రాగమునందు ధైవతములు కైశికీ నిషాద సంబంధముగాఁ బలుకుటచే నిది హరికాంభోజి జన్యమనియును, 'సనిసధా' మొదలగు ప్రయోగములలో కాకలి నిషాదమే పలుకుటచే నిది 29-వ మేళమైన ధీరశంకరాభరణ జన్యమనియును వ్యవహరింపఁ బడుచున్నది. మఱియు నీ రాగమునందు ప్రయోగింపఁబడు గాంధారమునకు కొంచెమైనను వ్యవస్థలేదు. ఎట్లనిన 'గగ్గారిస' అని ప్రయోగించునపుడు 'రిమరీమరీస' అని పలుకుచున్నదే గాని గాంధార స్వరూప మెంత మాత్రముఁ గనఁబడలేదు. 'నిసధాపమగారిస' అను ప్రయోగములలో 'గామరిస' అని సాధారణ గాంధారము మధ్యమ సంబంధముగఁ బలుకుచున్నది. 'గగ్గారిసరిమపధ' అను ప్రయోగములో 'రిమరిగరిస' అని సాధారణ గాంధారము పలుకుచున్నది. 'నిసరిగారిసనిసధా' అను ప్రయోగములో అంతరగాంధారము పలుకుచున్నది. 'ధనిసరిగరిసనిసధా' అను ప్రయోగములో

గల గాంధారము సాధారణ గాంధారమునకు తీవ్రముగాను, అంతర గాంధారమునకు కోమలముగాను బలుకుచున్నది. ఈరాగమును పూర్వులు 'గపధస' అని ప్రయోగించియున్నారు. ఇప్పటి వాఁడుకలో ఈ ప్రయోగము గనఁబడలేదు. 'సనిసనిసధా-పధని సరిసనిసదా-ధానీస దనిసరి సనిసధా' మొదలగు ప్రయోగములలో నిషాదములు కైశికీ నిషాదములుగాను ధైవతములు కైశికీ నిషాద సంబంధము గలవిగాను పలుకుచున్నవి. ఇప్పుడు వాడుకయందున్న ప్రకారముగ నీరాగ ప్రయోగము ఈ క్రింద వ్రాయఁబడియున్నది.

ఆరోహణము. స రి మ ప ని సా

అవరోహణము. స ని ధా ప మ గా రి స

ప. సరిరిస - నిరిసని - పధనిధ - ధనిసని | పా ;; - ధప | గా ; - రిమపా ||
ఏ . . . - . . . . - ల . . . . - . . . . | నీ ;; - ద . | య ; - రా. . ||

మపనిప - ధా , నిపా - ;; - పని | సా ; - నిసా | ధా , నిపా మా ||
. . . . . . - దు , . . - ;; - ప . | రా ; - . కు | చే , సె . ద . . . ||

; * పసీధా ; పామా - మధపధ | గా ; - రి మపా | పమధప - గా రీ ||
; * వే. ల ; సమ - యా. . . | ము ; - గా. . | . . . . . - దు . ||

సా ; - ;; - ;; - ; రీ | సరిగరిసనిసరి | సా , రి - సనిధా ||
. ; - ;; - ;; - ; ప | రా. . . . . . శ | చే , . . - సి . ద ||

పా * పసీధా ; - పామా - ధాపధ | గా ; - రి మపా | మరీ , సా ; ||
. * వే. ల ; - సమ - య . . | ము ; - గా. . | దు. , . ; ||

అ. ; * ప నినిధపా - పధపధమాపా | సా ; సా - సా | సా సా - సా సా ||
; * బా ల , . క - న . క . మ య | చే ; ల - సు | జ న - ప రి ||

ని ; సా - రిసనిసరీ - సనిసరి | సా ; - సా - సని | దాధా - నిధపా ||
సా ; ల - శ్రీ . . . ర - మా. . . | లో ; - ల - వి . | ధృత - శ . ర ||

; * ని సా రీ - సారిగగరీ | సా ; సా - సని | దాసా - సాసా ||
; * జా ల ము - భ వ క . ము | జా ; ల - వా. | . ల - ఘ న ||

సా , రిసని - పానిపాపాని	పానినిపా - పా	నిపమా - పాని	‖
ని , . ల . - న . వ్య వ న	మా . . లి - కా	. . భ - ర ణ	‖
చ. ; * దాదా ; దా ; ధా ;	ధా ; - ;;	; - దాధా ;	‖
; * రా రా ; జే ; వా ;	ది ; - ;;	; - జే వా ;	‖
పా - సా సా ; సా ; సా , రి	సనిపా - ;;	; ప ధ ని ;	‖
. - రా రా ; మ ; హా , .	ను . . - ;;	; భా . వా ;	‖
ధప * పనిధా ; పా ; పమధప	గా ; ; ;	రిమపా - మపనిప	‖
. . * రారా ; రా ; జీ . . .	వ ; ; ;	నే . . -	‖
ని ; పా ; - ;;; - సస	సా , ని - ధా ;	; ని సా ;	‖
త్రా ; . ; - ;;; - రఘు	వ , . . - ర ;	; పుత్రా ;	‖
; * పనిపాపా - పామాపాసా	సా ; సా - సా	సాసాసాసా	‖
; * సా ర త - ర సుధా .	పూ ; ర - హృ	ద య ప రి	‖

ని సాం రీసాంరీ - సనిసరి | సనిసరిసాం - సని | దాదాధాపా ||
వా. ర జ ల ధి - గం . . | భీ . . . ర - ద . | సు జ . సం ||

; * ని సాంరీసాంరీమమరీ | సాం ; సాంసాం | ధానిసాంసాం ||
; * హారమదన సురు . | మా ; ర బు | ధ జ న ని ||

సాం , రీసనిపా - నిపాపాని | పానిపా - పా | పామా - పారీ ||
హా , . ర . స - కలశ్రుతి | సా. ర - నా | . డు - హై . ||

2. ; * దాదా ; దా ; దా ; | ధా ; ; ; | ; - పధనిధపా ||
; * రా జా ; శే ; రా ; | జ ; ; ; | ; - ము.ని . . ||

; - సాంసాం ; - సాం ; సాం ; | సనిసరి - సనిపా | ; - పా - నిధపా ||
; - పూజి ; - త ; పా ; | . . . . - దా . . | ; - ర - వి . . ||

; * పనిధా ; - పా ; - మాపా | పమగా - ;; | రిమపా - మపనిప ||
; * రా . జ ; - లో ; - క . | న . . - ;; | శే . . - ర . . . ||

; సా - ;; - ;; - సస | సా , ని - ధా ; | ; - సనిసా ; ||
ణ్యా; . - ;; - ;; - అ వి | లా , . - . ; | ; - వ . ణ్యా; ||

; * ప నిపాపా - పాపాపమపా | సా ; సాసా | సాసా - సాసా ||
; * రాజ . ధ - ర ను త . వి | రా ; జ తు | ర గ - సు ర ||

సానీసా - రీసారీ - సారీ | సనిసరిసా - సా | సనిధా - నిధపా ||
రా . జ - వం ది - త ప | దా . . . జ - జ | స . క - ది . న ||

; * నీసా రీ - సారీ - మమరీ | సా ; సాసని | ధానీసాసా ||
; * రాజకో - . టి - స . మ | తే ; జ ద . | ను జ గ జ ||

సా , రిసనిపా - నీపా - పాధా | పానినిపా - పా | పారీ - పారీ ||
రా , . జ . ని - చయ - మృగ | రా . . జ - జ | ల జ - ముఖ ||

3. ; * దా దా ; దా ; దా ; | ధా ; ; ; | ; - పధనిధపా ||
; * త్యాగ ; ర ; క్షు ; | ణ ; ; ; | ; - పరమ . . ... ||

ప్రతి పదార్థము.

విచిత్రమును - ఆశ్చర్యమునుగూర్చి
ఏమందును - ఏమి చెప్పుదును
ఇలలోనన్ - లోకములోపల
మనుజులు - మనుష్యులు
ఆడునది - చెప్పునది
ఏమందునే - ఏమి చెప్పుదును (రామ !)
నీ మంత్రమహిమను - నీ తారకమంత్ర ప్రభావమును
ఎఱుంగలేక - తెలిసికొనలేక
సామాన్యులై - సామాన్య జ్ఞానముగలవారై (తారక మంత్రమునుగూడ ఇతర మంత్రములతో సమముగఁ దలఁచువారలై)
పలికెదరు - చెప్పెదరు
నీతోన్ - నీతో
ఏమందును - (నేను) ఏమి చెప్పుదును

తామసంబుచేతన్ - తమోగుణముచేత
తత్త్వము - వేదాంతార్థమును
పలుకుచున్ - చెప్పుచు
కామదాసులై - కామమునకు లోఁబడినవారలై
మదిని - మనస్సునందు
కరుణమాలి - తమ తామస వేదాంతోపదేశముచేతను చెడిపోయెదరను దయయులేక
భూమిన్ - భూమియందు
సంచరించి - తిరిగి
పొట్ట నింపుచును - పొట్ట పోసికొనుచును
తామే - ఇట్టి దురోధన చేయు తామే
పెద్దలఁట - తెలిసిన వారలఁట !
త్యాగరాజనుత - త్యాగరాజుచే కొనియాడఁబడు ఓ రామ (ఈ విచిత్ర మేమందును).

విశేషార్థము:— 'రమన్తే యోగినోఽనన్తే సత్యానన్దే చిదాత్మని। ఇతి రామపదేనాసౌ పరబ్రహ్మాభిధీయతే॥' అనునట్లు, జ్ఞానస్వరూపుఁడై, అపరిచ్ఛిన్నుఁడై, సత్యానందఘనుఁడైన పరబ్రహ్మమునందు యోగులు విహరించుచున్నారు. అందుచేతనే ఈ రామశబ్దమునకు కేవల పరబ్రహ్మమనియే తాత్పర్యము. మఱియు 'రాశబ్దోచ్చారణాదేవ ముఖాన్నిర్యాన్తి పాతకాః - పునః ప్రవేశభీత్యా చ మకారస్తత్కవాటవత్॥' అనునట్లు 'రా' అను అక్షరమును ఉచ్చరించినతోడనే పాపములన్నియు పరుగెత్తిపోవుచున్నవి అనియు, ఒక సమయమున ఆ పాపములు మఱల ప్రవేశింపకుండుటకై తలుపు వేసిన చందముగ బంధన బీజమగు మకారము నోటిని మూయుచున్నదనియును చెప్పఁబడియున్నది. ఇట్టి రామమంత్ర ప్రభావమును సాంగోపాంగముగ నుడువుటకు వేనోళ్లనుడువగల యాదిశేషునికి సాధ్యముగాదు. ఈ మహామంత్ర తత్త్వమును ఎఱుఁగక యీ తారక మంత్రమును ఇతర మంత్రములతోపాటు చూచువారు సామాన్యులనియు, వీరలకిట్టి భ్రమ గలుగుటకు వీరి తమోగుణమే కారణమనియు, ఇట్టి అనర్థమైన వేదాంతమును పామరులైన జనులకు బోధించి వారి సొమ్ములవలన పొట్ట పోసి

కొనుచు కామమునకు లోఁబడి చిత్తశుద్ధి లేక నోట వేదాంతము చెప్పువారు పెద్దలు కారనియుఁ దెలుపుచున్నారు.

శ్రీమణి రాగలక్షణము:— ఇది శుద్ధ కర్ణాటక రాగము. రెండవ మేళమైన రత్నాంగి రాగమునందు జనించినది. శుద్ధగాంధారపంచమ శుద్ధదైవతములు రాగచ్ఛాయా స్వరములు. ఎల్లపుడును గానము చేయఁదగినది. ఈ రాగమునందుగల శుద్ధగాంధారమును శుద్ధముగ చతుశ్శ్రుతి ఋషభస్థానమునందే పట్టి పలికించవలయును. 'పగారిస' అను అవరోహణ ప్రయోగమునందు సాధారణ గాంధారమును వాడినచో రాగకళకు లోపము గలుగునని యెఱుంగవలయును.

ఆరోహణము.	అవరోహణము.
స రి గ ప ధ స	స ని ధ ప గ రి స

నీసరిససా - సనిధారీరీసా - నిధసాసరీ - గపాపా - గపాధా - ధాసాసనిధా - ధారీరీసా - ధగాసరీసా - మున్నగు ప్రయోగములు రాగ రంజకములు.

2 ప.	; ; ;	✻ రీ ; సా ; రి	సా ; ; - న్రీ	ధ్పాసా ; సా	॥
	; ; ;	✻ ఏ ; మం ; దు	నే ; ; - వి	. చి ; త్ర	॥
	రీ సా ;	✻ సరిగా - రిససారీ	సా ; ; - న్రీ	ధ్పాసా ; సా	॥
	మను ;	✻ ఏ. , - మం . దు	నే ; ; - వి	. చి ; త్ర	॥
	రీ సా ;	✻ సరిగా - రిససారీ	సా ; ; - న్రీ	ధ్పాసా ; సా	॥
	మను ;	✻ ఏ. , - మం . దు	నే ; ; - వి	. చి ; త్ర	॥
	రీ పా ;	✻ పధపా - గా ; రీ	సా ; ; - న్రీ	ధ్పాసా ; సా	॥
	మను ;	✻ ఏ. . - మం ; దు	నే ; ; - వి	. చి ; త్ర	॥
	రీ పా ;	✻ పాధాసా ; సా	నీ ధా ; పా	; పా ; పా	॥
	మను ;	✻ ఇ ల లో ; న	మ ను ; జు	; లా ; డు	॥
	గా , రీస	✻			
Part-I	న , ది.	✻ (ఏమందు నే)			
అ.	; ; ;	✻ పాధాసా ; సా	రీసారీ - గా	; రీ ; సా	॥
	; ; ;	✻ నీ మం . ; త్ర	మహిమ - లె	; ఖుం ; గ	॥

కొనుచు కామమునకు లోఁబడి చిత్తశుద్ధి లేక నోట వేదాంతము చెప్పువారు పెద్దలు కారనియుఁ దెలుపుచున్నారు.

శ్రీమణి రాగలక్షణము:— ఇది శుద్ధ కర్ణాటకరాగము. రెండవ మేళమైన రత్నాంగి రాగమునందు జనించినది. శుద్ధగాంధారపంచమ శుద్ధదైవతములు రాగచ్ఛాయా స్వరములు. ఎల్లపుడును గానము చేయఁదగినది. ఈ రాగమునందుగల శుద్ధగాంధారమును శుద్ధముగ చతుశ్శ్రుతి ఋషభస్థానమునందే పట్టి పలికించవలయును. 'పగారిస' అను అవరోహణ ప్రయోగమునందు సాధారణ గాంధారమును వాడినచో రాగకళకు లోపము గలుగునని యెఱుంగవలయును.

ఆరోహణము.

స రి ప ధ స

అవరోహణము.

స ని ధ ప గ రి స

నీసరిససా - సనిధారీరీసా - నిధసాసరీ - గపాపా - గపాధా - ధాసాసనిధా - ధారీరీసా - ధగాసరీసా - మున్నగు ప్రయోగములు రాగరంజకములు.

౭ ప. ; ; ; * రి ; సా ; రి | సా ; ; - ని | ధా సా ; సా ||
; ; ; * ఏ ; మం ; దు | నే ; ; - వి | . చి ; త్ర ||
రీ సా ; * సరిగా - రిససారీ | సా ; ; - ని | ధా సా ; సా ||
ము ను ; * ఏ . , - మం . దు | నే ; ; - వి | . చి ; త్ర ||
రీ సా ; * సరిగా - రిససారీ | సా ; ; - ని | ధా సా ; సా ||
ము ను ; * ఏ . , - మం . దు | నే ; ; - వి | . చి ; త్ర ||
రీ పా ; * పధపా - గా ; రి | పా ; ; - ని | ధా సా ; సా ||
ము ను ; * ఏ . . - మం ; దు | నే ; ; - వి | . చి ; త్ర ||
రీ పా ; * పాధాసా ; సా | నీ ధా ; పా | ; పా ; పా ||
ము ను ; * ఇ ల లో ; న | మ ను ; జు | ; లా ; డు ||
గా , రీస *
న , ది , * (ఏమందునే)

Part-I

అ. ; ; ; * పాధాసా ; సా | రీసారి - గా | ; రీ ; సా ||
; ; ; * నీ మం . ; త్ర | మహిమ - నె | ; ఉం ; గ ||

సాం నీ ధా * సాం ; సాంనీధా | పాధాసాం - సాం | ; నీ ధా పా ||
తే , క * సా ; మా, న్య | తై , , - ప | ; త్కా ద రు ||
గా రీ సా *
నీ , తో * (నేమందు నే)

చ. ; ; ; * పాపాపా ; పా | ధపాధా , - పధ | సాం నీ ; ధా ||
; ; ; * తామ సం ; బు | చే , త , - త , | త్త్వము ; ప ||
పా , ధా , * పధపాగా ; రీ | సా ; ; - స రి | సాపా ; పా ||
లు, చు , * కా, మదా ; సు | లై ; ; - కరు | ణ మా ; లి ||
ధపాధా , * పాధాసాం ; సాం | రీం ; సాం - రీం | గాంసాంరీంసాం ||
మ ది ని , * భూమిసం ; చ | రిం ; చి - పా | ట్ట నిం , పు ||
నీ , ధా , * సాంసాంసాంధాపా | ధాసాం ; - నీ | ధాపాధాపా ||
చు , ను , * తామేపె , , ద్ద | అ ట ; - త్యా | గ రా , జ ||
గా , రీస *
ను , త, * (ఏమందు నే)

అవతారిక :— ఇది శరణాగతి కీర్తనము. ఇందు అయ్యగారు శ్రీరాముల పాదారవిందములయందే శరణాగతిచేసి ద్రౌపది మొదలగు భాగవతుల శరణాగతిని ఉదాహరణముగఁ జెప్పి వేఁడుకొనుచున్నారు.

(౮) వనస్పతి - ఆది.

ప * పరియాచకమా మాట - పదుగురిలోఁ బాగడినది (ప)

అ. వెలపున † నవమానంబున - ‡ వెసనంబున నేఁ గోరి
శరణాగత రక్షక నిను - సంతతమును శరణనఁగ (ప)

---

* ఇచ్చట 'పరిహాసకమా' అని కొందఱు, ఇది శుద్ధపాఠమే. అయినను కవిప్రయోగము 'పరియాచకమా' అను ఆంధ్ర ప్రయోగము.

† ఇచట 'అనుమానంబున' అని కొందఱు వ్రాసినారు. ఇది అబద్ధపాఠము.

‡ 'వెసనంబునచేకోరి' అని కొందఱు, ఈ పాఠమును అబద్ధమే.

చ. ఒక మునికై ద్రౌపది ద్వా - రకనిలయా శరణనఁగ
ఒక మాటకు విభీషణుఁడు - ఓర్వలేక శరణనఁగ
సకలేశ్వర! ప్రహ్లాదుఁడు - జాలిచే శరణనఁగ హి-
తకరుఁడవై ప్రోచితివే - త్యాగరాజునిమాట (ప)

ప్రతి పదార్థము

మాట - (రామ) శరణన్నమాట
పరియాచకమా - పరిహాసమా ?
పదుగురిలోఁ - పదిమందిలో
పొగడినది - స్తోత్రము చేసినది
పరియాచకమా - ఎగతాళియా ?
వెఱపునఁ - భయముచేతను
అవమానమునఁ - అవమానముచేతను
వెసనంబునఁ - దుఃఖముచేతను
నేఁ గోరి - నేను ప్రార్థించి

శరణాగతరక్షక - శరణు చొచ్చువారలను రక్షించు [వాఁడా
నినుఁ - నిన్ను
సంతతమును - ఎల్లప్పుడును
శరణు అనఁ గఁ - కాపాడుమనిన
పరియాచకమా - పరిహాసమా ?
ఒకమునికై - దూర్వాసోమహాఋషికై
ద్రౌపది - ద్రౌపది
ద్వారకనిలయా - ద్వారకాపట్టణమున నెలకొన్న
వాఁడా (శ్రీకృష్ణా)

శరణు అనక కదా - కాపాడుమనఁగను
ఒకమాటకుదా - ఛీ! యను నొక పరుషోక్తికి
విభీషణుఁడు - విభీషణుండు
ఓర్వలేక - అవమానమును సహింపక
శరణుడా అనక కదా - కాపాడుమనఁగను
సకలేశ్వర! - సర్వేశ్వర!
ప్రహ్లాదుఁడు - ప్రహ్లాదుఁడు
జాలిచేత - దుఃఖముచే
శరణు అనక కదా - శరణమనఁగను
హితకరుఁడవై - మేలుచేయువాఁడవై
ప్రోచితివే - కాపాడితివే
త్యాగరాజునిమాట-ఈ వెఱపు, అవమానము, వెసనము అను మూఁటిచేతను కష్టపడు త్యాగరాజు శరణన్నమాట (పరియాచకమా - ఎగతాళియా)

విశేషార్థము:— ఈ కీర్తనమునందు అయ్యగారు ప్రాక్ప్రసిద్ధమైన కొన్ని శరణాగతులను నుడివి, ఆశరణాగతులు ఒక్కొక్క కష్టమునకై చేయఁబడిన వనియును, అయ్యగారు తాముచేయు శరణాగతి అట్టి యనేక కష్ట పరిహారార్థమై చేయఁబడిన దనియును దెలుపుచున్నారు.

దుర్యోధనునిచే ప్రేరేపింపఁబడి ఆ కాలమునందు అరణ్యములో భోజనమునకు వచ్చిన దుర్వాసో మహాఋషిని ద్రౌపది జూచి భయపడి శ్రీకృష్ణుని ప్రార్థించి శరణాగతి చేయఁగ

శ్రీ కృష్ణపరమాత్ముఁడు తత్క్షణమున వేంచేసి ద్రౌపది కడిగిపెట్టిన అక్షయభాండమును దీసి యందుండిన యొక మెతుకును భుజియించి యందుచే దుర్వాసో మహాఋషిని ఆఁకలి లేని వానింగ చేసి పాండవులను రక్షించి పోయెను. ఇట్లు ద్రౌపదిచేసిన మానసశరణాగతివల్లనే దుర్వాసో మహాఋషి శాపమును నొందక పాండవులుకూడ కాపాడఁబడిరి యని భావము. 'ఇచట పాండవులందఱును శ్రీకృష్ణుని శరణాగతిచేసినారేనియు ద్రౌపది శరణాగతిని మాత్రమే అయ్యగారు విశేషమని సూచింపుచున్నారు.'

విభీషణుఁడు 'అస్మిన్ముహూర్తేన భవేత్ త్వాంతుధిక్కులపాంసనం' అని అన్నయైన రావణాసురునిచే ధిక్కారము సేయఁబడినవాఁడై ఆ మాట కోర్వక 'సర్వలోక శరణ్యాయ రాఘవాయ మహాత్మనే' ఇత్యాదులచే శ్రీరామచంద్రమూర్తిని శరణాగతి చేయఁగాఁ బ్రోచినాఁడని భావము.

ప్రహ్లాదస్వామి 'తన్ను నిశాచరు లాడువ దైత్యకుమారుఁడు మాటిమాటికో, పన్నగశాయి హో దనుజభంజన' అని భగవంతుని శరణుచొచ్చిన యంతట శ్రీమన్నారాయణుఁడు నారసింహమూర్తియై యవతరించి కాచెనని భావము.

వనస్పతి రాగలక్షణము:— ఇది నాల్గవ మేళకర్త. శుద్ధ కర్ణాటకరాగము. ఇది సంపూర్ణరాగముగ నుండినను ఇందు సర్వస్వర గమక వరికలు రానేరవు. ఇందుఁగల శుద్ధ గాంధారమును శుద్ధముగనే పలికించవలయును. 'సరిగ' అను తావులో ఋషభమునకు కొంచెము దీర్ఘమునిచ్చి, 'సరీగ' అని పలికించినచో నీ రాగపు కళ చక్కఁగ వెల్లడియగును. అవరోహణమునందు, 'మగరి' అను తావులో శుద్ధగాంధారమును వర్జించి, 'మమారి' అని పలికించుట సంప్రదాయముగ నున్నది. తక్కిన ప్రయోగములను సర్వసాధారణముగ గమక వరికలతో నుపయోగించవచ్చును. ఈ రాగమునందు సాధారణ గాంధారము నుప యోగించినచో రాగకళకు బొత్తిగ మాఱుపు గలుగునని యెఱుంగవలయును. ఎల్లప్పుడును పాడఁదగినది.

ఆరోహణము.	అవరోహణము.
స రి మ ప ధ ని స	స ని ధ ప మ గ రి స

ప.	;	*	పమ	| గా ; రీస్సా	|| సా ;		| ; - సనిధానీ		||
	;	*	పరి	| యా ; చ క	|| మా ;		| ; - మా . ట		||

; * పమ	| గా ; రీసా	|| స నిధని	| సా - స నిధానీ ||
; * పరి	| యా ; చక	|| మా . . .	| . -మా . ట ||
సారీ	| గా మా పా ;	|| ధాపా	| మా గా - సారీ ||
ప దు	| గు రి లో ;	|| జో గ	| డి న - ది . ||
; * పమ	| గా ; - స రి స రి	|| సనిధని	| సా - సనిధాని ||
; * ప రి	| యా; - చ . క .	|| మా . .	| . -మా . . ట ||
సారీ	| గమపా - మపధా	|| ద ధ పప	| మా- పమగా ; ||
ప దు	| గు . రి - లో .	|| జో . గ .	| డి - న . ది ; ||
; * పమ	| గా ; - సారీ	|| సా ;	| ;; - ;; ||
; * పరి	| యా; - చక	|| మా ;	| ;; - ;; ||
అ. ; * నిధా	| , ప - మాగామా	|| ధా ;	| నీ ; సాసా ||
; * వెఱ	| ; పు - న న వ	|| మా ;	| నం; బు న ||

; * ధని | సా ; నీధా || ని సనిధ | ని సరిసరి ; ||
; * వెస | వం ; బున || నే. . . | గో. . . రి ; ||

; * గమ | గా ; - రిసా || నిధనిస | నీధా - పామా ||
; * శ ర | ణా ; - గ త || ర . . . | తు క - నిన్ను ||

ప ధ నీ | ధనిసా - నిధపమ || పధపమ | గా - రిసారి ||
సం. . | త , త - ము.ను . || శ . ర . | ణ - నగ . ||

; * పమ | గా ; - సారి || సా ; | ;; - ;; ||
; * పరి | యా; - చ క || మా ; | ;; - ;; ||

చ. ; * దద | దా - దాధా ; || ధా ; | దాదా - ధాపా ||
; * ఒక | ము - ని కై ; || ద్రౌ ; | ప ది -ద్యా . ||

గామా | పాధానీధా || ధాపా | పామాగా ; ||
ర క | ని ల .యా || శ ర | ణ న గ ; ||

; * ధని	| పా ; - పమగా	|| రిసనీధ	| నీ - సాసాసా ||
; * ఒక	| మా ; - ట , కు	|| వి, భీ,	| , - వ ణుడు ||
సారీ	| గ మపా ; పా	|| దాధని	| స్గా - నిధపా ||
ఓ ,	| ర్వ , లే ; క	|| శ ర ,	| ణ - , నగ ||
; * పధ	| పా ; - మగమా	|| ధా ;	| నీ ; స్గాస్గా ||
; * సక	| లే ; - శ్వ, ర	|| ప్ర ;	| హ్లా; దు డు ||
ధ ని సా	| నిధ - నిసనిధపా	|| ధానీ	| స్గారిస - రీ రీ ||
జా , ,	| లి , - చే, , , ,	|| శ ర	| ణ న , -గాహి ||
; * గిమ	| గా ; - రీసా	|| సనిధని	| పధనీ - ధపమా ||
; * త క	| రు ; - డవై	|| ప్రో, ,	| చి, తి - వే, , ||
ప ధ నీ	| ధనిసా - నిధపమ	|| దధపమ	| గా ; - రిసరీ ||
త్యా ,	| గ, రా - , , జా ,	|| ని , , ,	| మా; - ట, , ||

అవతారిక :— 'అపరాధ సహస్రభాజనం' అనునట్లు అయ్యగారు తమ యపరాధములను ముందుపెట్టుకొని శరణాగతిచేసి నైచ్యానుసంధాన మొనర్చుచున్నారు.

(4) * రసాళి - ఆది.

ప. అపరాధముల నోర్వసమయము - కృపఁజూడుము ఘనమైననా (యప)

అ. చపలచిత్తుఁడై మనసెఱుఁగక యే - † జాలిఁబెట్టుకొని మొఱలనిడిననా (యప)

చ. సకలలోకుల ఫలముల నెఱిఁగి - సంరక్షించుచునుండఁగ న
న్నొకని(బ్రోవఁ దెలియదా కీర్తన శ - తక మొనర్చిన త్యాగరాజుని (యప)

ప్రతి పదార్థము.

ఘనమైన - గొప్పలగు
అపరాధములన్ - నాయొక్క అపచారములను
ఓర్వన్ - సహించుటకు
సమయము - సరియైన కాలము

* 'వనాళి' యని కొందఱు.

† 'జాలి గలుగఁజేసికొని' అని కొందఱు. ఇది అధిక పాఠము.

కృపఁజూడుము - దయతోఁజూడుము
చపలచిత్తుఁడై - చంచలమనసు గలవాఁడనై
మనసు ఎఱుఁగకయే - కరుణారసపూరితమగు నీహృదయమును తెలిసికొనకయే
జాలిఁ బెట్టుకొని - వేసనమును గలుగఁజేసికొని
మొఱలనిడిన - మొఱలఁబెట్టి చెప్పుకొన్న
(నాయపరాధములను నోర్వ సమయము)
సకలలోకులకు - అన్ని లోకములవారిని
ఫలములకు - వారివారి కియ్యవలసిన ఫలములను
ఎఱిఁగి - తెలిసి
సంరక్షించుచుండఁ గను - కాపాడుచుండఁగ
కీర్తన శతకము - నూఱు కీర్తనములను
ఒనర్చిన త్యాగరాజుని - చేసిన త్యాగరాజును
నన్నుఁ నొకని - నన్నొకనిని
బ్రోవఁ దెలియదా? - కాపాడుటకు తెలియదా ?
(అపరాధముల నోర్వ సమయము)

విశేషార్థము :— 'అపరాధములనోర్వ' అనుటవలన 'రావణో నామదుర్వృత్తో రాక్షసో రాక్షసేశ్వరః। తస్యాహమనుజో భ్రాతా విభీషణ ఇతిశ్రుతః॥' అని విభీషణుఁడు శ్రీరాములను శరణుజొచ్చినపుడు తాను మహాదుర్మార్గుఁడగు రావణాసురునియొక్క తమ్ముఁడనియు, అతనివలె తాను నయితము దుర్వృత్తిగలవాఁడనియు, తన యపరాధములను ముందుపెట్టుకొని యాశ్రయించినట్లు అయ్యగారు శ్రీరాములను శరణుచొచ్చి కటాక్షించు మనుచున్నారు.

'సమయము' అనుటవలన 'చంచలంహిమనః కృష్ణః' అనునట్లు కొంచెమైనను స్థిమితము లేని మనస్సు ఏదో యొకసమయమున కొంచెము నిలుకడఁ జెందినపుడు నా పుణ్యపాపములను విచారింపబూని కాలవిళంబ మొనర్చినయెడల ఇఁక ముందెట్లుందునో కావున 'నధర్మనిష్ఠోస్మి న చాత్మవేదీ' అనునట్లు నేను ధర్మాచరణము, ఆత్మజ్ఞానము మొదలగు సుగుణము లేమియు లేనివాఁడనైనను వెనుకముందు చూడక కటాక్షింప సమయమనుచున్నారు.

'కృపఁజూడుము' అనుటవలన యోగ్యుని రక్షించుటకు వాని యోగ్యతయే యుపాయముగ నున్నది. అయోగ్యుని రక్షించుటకు రక్షకుఁడగు నీయొక్క నిర్హేతుక జాయమాన కటాక్షము తప్ప వేఱు మార్గములేదు కనుక నాయొక్క యోగ్యతను పరీక్షించెదనను కాలహరణము సేయక కృపాసముద్రుఁడవగు నీవు నన్నిప్పుడె రక్షింపవలయుననుచున్నారు.

'చపలచిత్తుఁడై ... మొఱలనిడిన' అనుటవలన 'అభయం సర్వభూతేభ్యో దదామ్యేత ద్వ్రతంమమ' అనియు, 'మిత్రభావేన సంప్రాప్తం నత్యజేయం కథంచన' అనియు, 'విభీషణోవా

సుగ్రీవ యదివా రావణస్స్వయం' అనియు, 'సుదుష్టోవాప్యదుష్టోవా కిమేషరజనీచరః' అనియు శ్రీరామచంద్రమూర్తి తన్ను శరణుచొచ్చినవాని అర్హానర్హవిచారము చేయకయే తత్‌క్షణమే రక్షించు ఔదార్యము గలవాఁడైనను, ఉద్దేశ్య గౌరవభయముచేతను, ఉపాయ లాఘవము చేతను స్వకృతదోషభూయస్త్వము అనఁగ తానొనర్చిన పాపభూయిష్ఠముచేతను తన్ను రక్షించునో రక్షింపఁడో యను చపలచిత్తముగలవాఁడై భగవంతుని యుదారస్వభావము నెఱుఁగక తనకై తాను దుఃఖపడుచున్నానని భావము.

'సకలలోక...త్యాగరాజుని' అనుటవలన 'సకలఫలప్రదోహి విష్ణుః' అని యెల్లవారలకు నెల్ల ఫలములనిచ్చు నీవు, నూఱుకీర్తనముల నర్పణమొనర్చి సదానిన్నే భజనము సేయు ఈ త్యాగరాజునొకనికి మాత్రము 'నదేకవర్జం కిమిదంవ్రతంతే' అనునట్లు, రక్షింపఁదలఁచి యుండలేదా?

రసాళి రాగలక్షణము :— ఇది నాల్గవ మేళకైన వనస్పతి రాగమునందు జనించినది. షాడవ ఔడవరాగము గమక వరికలచే రక్తిగలిగి యుండును. ఇందు శుద్ధ మధ్యమ చతుశ్శ్రుతి ధైవతములు రాగచ్ఛాయా స్వరములు. గాంధారము వర్జము. ఎల్లప్పుడును గానము సేయఁదగినది.

ఆరోహణము.	అవరోహణము.
స రి మ ప ధ ని స	స ధ ప మ రి స

'రీసా – ధనిసరి – రిమరీ – సారీరీరీ' మున్నగు దీర్ఘ ఋషభములే ఈ రాగమునకు ముఖ్యమైన కళాస్పదములు. 'ధనిసాధాపా – పధనీసా – సధనీసధప – రిమరి – పమప – ధనిససధప' మున్నగునవి రంజకప్రయోగములు. 'సరిమరి' అను తారస్థాయి మధ్యమమునకు పైని గల స్వర ప్రయోగములచే రాగకళలు చెడిపోవునని యెఱుంగునది.

ప. పాధానీ ; ; - స్సాధాపా	; - పా ; మా	రీమా రీమా	||
అపరా ; ; - ధ ము ల	; - నో ; ర్వ	సమయము	||
పాధా - ధ ని సా; - సాధాపా	మపధా - ధపమా	రీమా రీమా	||
అ ప - రా . . - ధ ము ల	నో . . - . . ర్వ	సమయము	||
పాధానీ ; ; స్సాధాపా	ప ధనిధపామా	రీమారీసా	||
అపరా ; ; ధ ము ల	నో . . . . ర్వ	సమయము	||

ధానీసా ; ; ; రీ రీ	రీమా పా ధా	నీధా - స ధపమ	‖
కృపజూ ; ; ; డుము	ఘనమై .	. న - నా. . .	‖
అ. పాధానీసాం ; రీ రీ ;	సాంరీమా రీ	; రీసాంసాం	‖
చ ప ల చి ; త్తుడై ;	మ న సె ఱుం	; గ క యే	‖
రీ ; సాం - సాంధాపాపామా	పాధానీసాం	దాధాపామా	‖
జా ; లిఁ - జె . ట్టుకొని	మొఱల ని	డి న నా .	‖
చ. పాపాపా - పా ; ; పామా	పా ధా నీ ధా	పామారీ ;	‖
స క ల - లో ; ; కు ల	ఫ ల ము ల	నె ఱి గి ;	‖
ధానీపా ; రీ ; రీ సా	రీమాపామా	పా ; పా ;	‖
సం ర ; క్షిం ; చుచు	నుం . డ	గ ; న ;	‖
పా ధా నీ సాం ; సాం - సాం రీ	మా రీ ; - సాం	; రీపాంసాం	‖
న్నొ క ని బ్రో ; వ - దై లి	య దా ; - కీ	; ర్త న శ	‖

	ధానీసాధా ; ; సామా	; - పాదాధా	సామాపాధా	‖
ఊ	తకమున ; ; ద్భ న	; - త్యా . గ	రా . జు ని	‖

అవతారిక :— ఈ కీర్తనమునందు అయ్యగారు ప్రారబ్ధకర్మముయొక్క బలిమినిగూర్చి చింతిల్లుచున్నారు.

(5) మానవతి - దేశాది.

ప. ఎవరితో నేఁ దెల్పుదురామ - ఈ నాలోనిజాలి (నె)

అ. కవఁగొని సదా భజనసేయఁ - గార్యములన్ని వేఱాయె (నె)

చ. గణనాథుఁ జేయఁగోరఁగఁ - గడు వానరుఁడై తీరెఁగ
గుణమయా మయాంబుద సమీర - గోపాల త్యాగరాజవినుత (ఎ)

Part-I

ప్రతి పదార్థము.

రామా - రామా
ఈనాలోనిజాలిని - ఇటువంటినామనసునందలి దుఃఖ
మును
నేన్ - నేను
ఎవరితోన్ - ఎవరితోను
తెలుపుదున్ - ఎఱుకపఱతును
కవగొని - జతపడి
సదా - ఎల్లప్పుడు
భజనసేయన్ - నీసేవయొనర్చుచుండగ
కార్యములుఅన్ని - అన్ని కార్యములు
వేఱుఆయెన్ - మఱియొకవిధముగ నెఱవేఱెను
(దీనిని నే నెవరితోఁ దెల్పుదును)
గుణమయామయాంబుద సమీర - త్రిగుణవ్యాధి యను
మేఘమునకు గాలివంటివాఁడా
గోపాల! - భూమిని పరిపాలించువాఁడ [వాఁడా
త్యాగరాజవినుత - త్యాగరాజుచే స్తోత్రము సేయబడిన
గణనాథున్ - వినాయకుని
చేయన్ కోరన్ కన్ - చేయఁదలఁపఁగ
కడువానరుఁడై - పెద్దకోఁతియై
తీరన్ కా - తీరఁగదా

విశేషార్థము:— ప్రారబ్ధకర్మమనునది సత్త్వరజస్తమోగుణములచేఁ గలుగు ఉపాధి యనియు ఈ యుపాధిచే మనుజుఁడు చేయు కార్యములు సంకల్పప్రకారముగ నెఱవేఱక విరోధముగఁ బోవుచున్నవనియు, 'దైవీహ్యేషాగుణమయీ మమమాయాదురత్యయా' అను భగవ

ద్వాక్యప్రకారముగ నీ మాయాంబుధిని దాఁటుట మానవునికి సాధ్యముగాదనియు అట్లుండి నప్పటికిని, 'మామేవయే ప్రపద్యంతే మాయామేతాంతరన్తితే' అనునట్లు భగవంతుని ఎల్లప్పుడును పాసించినవానిని పరమదయానిధియైన భగవంతుఁడే దానిని దాఁటునటుల చేయుచున్నాఁడనియు నీకీర్తనమునందుఁ దెలియుచున్నది.

'అయ్యగారి యారాధన విగ్రహములను కావేరిలో వేయఁగా చింతిల్లిన కీర్తనములలో నిది యొకటి'

మానవతి రాగలక్షణము :— ఇది ఐదవ మేళకర్త. శుద్ధ కర్ణాటకరాగము. గమక వరికలచే రక్తి గలిగియుండును. ఇందు ఋషభ గాంధార సమాగమము గలుగునపుడు గమకము లేక శుద్ధముగ నుపయోగించినచో రక్తి గలుగును. ఋషభమును షడ్జముతోఁ జేర్చునపుడు గమకముచే రక్తి గలుగును. మఱియు గాంధార నిషాదములను దీర్ఘముగ వాడుట వలనను రక్తి గలుగును. శుద్ధ గాంధార శుద్ధ మధ్యమములును, చతుశ్శ్రుతి ధైవత కాకలీ నిషాధములును రాగచ్ఛాయా స్వరములు. ఎల్లప్పుడును గానము చేయఁదగును.

ఆరోహణము. — స రి గ మ ప ధ ని స

అవరోహణము. — స ని ధ ప మ గ రి స

'సారిసనిధా - ధనిసరీరీ - సరీగమగా - గాసరిస - సనిధాపమగా - రీరిస - నీసరీపమగా' మున్నగు ప్రయోగములు రాగ రంజకములైన యవి. కొన్ని దినములు నోట పాడియైనను వాద్యమునందు వాయించియైనను సాధించినంగాని ఈ రాగకళలు చక్కఁగ స్ఫురింపవు.

ప. ; * ధానిసా - నిధా - పా ; | ; - పా , మగా | మా ; పా ; ||
; * ఎ వ రి - తో . . - నే ; | ; - దె , ల్పుదు | రా ; మ ; ||

; * ,, - ,, - పధనిధ | ధస - ,, | ,, ||
; * ,, - ,, - నే . . . | . . . - ,, | ,, ||

; * ధనిసారీ - సనిధా - పధనిధ | ,, | ,, ||
; * ఎ . వ రి - తో . . - నే . . . | ,, | ,, ||

;	*	ధనిసాం రీ - ప నిధప - ధ నిసని	నిధ - పా , మ గా	మా ; పా ;	‖
;	*	ఎ . వ రి - తో . . . . - నే . . .	. . - దె , ల్పుదు	రా ; మ ;	‖
;	*	ప ధనీధా - పామాగా ;	రీసారీ ;	గ మ పా ధ నిధ ప	‖
;	*	ఈ . . . - నా . లో ;	ని . . ;	జా . . లి . . .	‖

మప *

. . * (ఎవరితో)

అ. ;	*	పాధా నీ సా ; రీ రీ	; - రీసారీ	సా ; సాసా	‖
;	*	క వ గొ ని ; సదా	; - భజ న	సే ; . య	‖
;	*	,,	,,	సరిసనిదాధా	‖
;	*	,,	,,	సే . . . . య	‖
;	*	,,	,,	సరిసని - ధాపా	‖
;	*	,,	,,	సే . . . . య	‖

	;	*	,,	,,	సరిసనిధపమా	‖
	;	*	,,	,,	సే . . . . . య	‖
	;	*	,,	,,	సా ; రిసరి	‖
	;	*	,,	,,	సే ; . . య	‖
	;	*	గమాగ గా - రీసారీ ;	; - సనిధనిసా	; - సరిసని ధ ప	‖
	;	*	కా. ర్యము - లన్ని. ;	; - జే. . . .	; - టా . . . యొ.	‖
	మప	*				
	. .	*	(ఎకరితో)			
చ.	;	*	దాదా ; - దా ; దాధా	పధనిధ - ధపమా	ప ధనీ - ధనిసా	‖
	;	*	గ జ ; - నా ; . ధు	జే. . . - . . య	గో . . - ర . గ	‖
	;	*	ని నీ ధా , - పామాగా ;	; - రీసారీ	గామాసా ;	‖
	;	*	గడువా , . న రు డై ;	; . డి . .	రొ , గా ;	‖
	;	*	పాధా ని సా ; రీ రీ	; - రీసారీ	సా ; సాసా	‖
	;	*	గు జ మయా ; మయాం	; - బుడగ	వినా ; , ర	‖

;	*	”	”	సరిసనిదాధా ‖
;	*	”	”	మా. . . . ర ‖
;	*	”	”	సరిసనిధాపా ‖
;	*	”	”	మా. . . . ర ‖
;	*	”	”	సరిసనిధపమా ‖
;	*	”	”	మా . . . . . ర ‖
;	*	”	”	సా ; రిసరీ ‖
;	*	”	”	మా ; . . ర ‖
;	*	గమా , గా - గా ; - రి సరీ	; - సనిధనిసా	; - సరిసనిధప ‖
;	*	గో. , పా - ల ; - త్యాగ.	; - రా. . . జ	; - వి. ను. త. ‖

మప *

. . * (ఎవరిలో)

అవతారిక :— ఈ కీర్తనమునందు శ్రీరాములవారియొక్క సౌశీల్యము 'అనఁగ కలసి మెలసి యుండుట' దెలుపఁబడుచున్నది.

(6) తోడి - ఆది.

ప. ఏమని * మాటాడితివో రామ - ఎవరిమనసుకే విధమో తెలిసి (యే)

అ. మామ మఱఁదు లనుజులు తలిదండ్రులు - భామలు పరిజనులు స్వవశమౌట (కే)

చ. రాజులు మునులు సురా సురులు వరది - గ్రాజులు మఱిశూరులు శశిధరదిన
రాజులు లోఁబడినదువను త్యాగ - రాజ వినుత నయ భయముల ముద్దుగ (నే)

ప్రతి పదార్థము.

రామ - రాముఁడా
ఎవరిమనసుకు - ఎవరిమనసునకు
ఏవిధము ఓ - ఎట్టివిధమో (అట్టివిధమును)
తెలిసి - ఎఱింగి
ఏమి అని - ఎట్లని
మాటాడితివి ఓ - మాటలాడితివో

---

* 'మాట్లాడితివో' అను పాఠము వ్యాకరణయుక్తముకాదు.

మామ మఱఁదులు - మామలు మఱఁదులు
అను లు - తమ్ము
తలిదండ్రులు - తల్లి ను తండ్రి
భామలు - స్త్రీలు
పరిజనులు - పరిచారకులు
స్వవశము - స్వాధీనము
బోటకుఁ - అగుటకు (ఏమని మాటాడితివో)
రాజులు - రాజులు
మునులు - ఋషులు
సురాసురులు - దేవదానవులు

వరదిగ్రాజులు - ష్ఠులైన అష్టదిక్పాలకులు
మఱి - ఇంకను
 రులు - పరాక్రమశాలులు
శశిధర దినరాజులు - చంద్రసూర్యులును
త్యాగరాజవినుత - త్యాగరాజుచేతను కొని డ
బడినవాఁడా
నయభయములఁ - న్యాయముతోను భ తోను
లోఁబడి - అణఁగి
నడువను - నడచుకొనను (ఏమని మాటాడితివో)

విశేషార్థము:— 'ప్రియవాదీచ భూతానాం - సత్యవాదీచ రాఘవః' అనియు, స్మిత పూర్వాభిభాషీచ ధర్మం సర్వాత్మనాశ్రితః' అనియు 'ఉత్తరోత్తర యుక్తౌచ వక్తావాచస్పతిర్యథా' 'పూర్వాభాషీచ రాఘవః' అనియు, ప్రియముగ మాటలాడఁదగిన వారలతో ప్రియముగ మాటలాడుటయు, అట్టి ప్రియోక్తి సత్యమై యుండుటయు, అందు చిఱునవ్వు ముందు

పెట్టుకొని యుంచుట అది ధర్మము ననుసరించి ండుటయు, ముందు ముందు యుక్తులకు వశపడక తమ వాక్యమే సిద్ధాంతముగ నుంచుటయు, తానుగ ముందు పలుకరించుటయు, ఇట్లు నానావిధముల అతి మనోహరమై యొప్పారు శ్రీరాములవారి మృదుమధురములగు మాటలనే మంత్రముగఁదలఁచి, ఆశ్చర్యపడియు, మఱియు నివి సర్వజన సంమోహనాస్త్రముగ నున్నవే! ఎల్లరు ఏవిధమగు భేదము లేక వశపడి యుండిరే! అనియు; శస్త్రాస్త్రముల చేత చేయవలసిన కార్యములను గూడ మంచిమాటలచేతనే వశపఱచుకొని న్నాఁడే యని యును; ఇట్లు అవతార ప్రయుక్తమగు సౌలభ్యమునేగాక, 'భీషోదేతి సూర్య ..అగ్నిశ్చేన్ద్రశ్చ' అనునటులు సూర్యచంద్రులు, ఇంద్రాది దిక్పతులు స తము నయు భయములతో వశపడియుండిరే యనియు, అవతారము నప్పుడప్పుడు చూపిన పరత్వ భవ ను దల చియు శ్రీ అయ్యగారు ఆశ్చర్యపడుచున్నారు.

తోడి రాగలక్షణము: ఇది 8-వ మేళకర్త. సర్వస్వర సంపూర్ణ గమక వరిక రక్తిరాగము. పూర్వాచార్యులు ఈ రాగమును శుద్ధ కర్ణాటక రాగమని చెప్పియున్నారు.

అయినను ఇందుపయోగింపఁబడు హిందూస్థాని రాగ మూర్ఛనలవలన జౌత్తరాహ రాగ మనియే చెప్పఁదగినదియై యున్నది. ఆరోహణావరోహణములయందు, సాధారణ గాంధార శుద్ధ మధ్యమ శుద్ధ ధైవతములు రాగచ్ఛాయా స్వరములు. ఇందు 'సరిగమధనిస - సనిధమగరిస' అను షాడవప్రయోగమువలననే విశేషముగ రక్తి గలుగుచున్నది. 'గరిగా' అను ప్రయోగములో చతుశ్శ్రుతి ఋషభములును, 'మగమ' అను ప్రయోగమునందు అంతర గాంధారమును వాడుచున్నారు. ఈ వాడుక శాస్త్రసమ్మతము కానేరదని కొందఱ మతము. ఎల్లప్పుడును గానము సేయఁదగిన రాగము. సాయంకాలములయందు గానము సేయఁదగినదని కొందఱు గ్రంథకారుల యభిమతము.

ఆరోహణము.	అవరోహణము.
స రి గ మ ప ధ ని స	స ని ధ ప మ గ రి స

'గమగా - దధమగా - నిగరిగా - సమాగరిస - ధగరిగా - ధనిరినిధ' మున్నగు ప్రయోగములు రాగరంజకములు. 'సగా' అను ప్రయోగము ధనాసరి రాగకళ గావున ఈప్రయోగము మాత్ర మీ రాగమునందు వర్జింపఁదగినదని యెఱుంగవలయును.

ప. ; * సా , రిసా - నిసనిద - ధా ; | ధానిసా ; | సా ; - సనిదాధా ; ||
; * ఏ , మని - మా . . . - టా ; | డితివో ; | . ; - రా . . మ ; ||

; * నిసారిసా - సా ; నిసరిస - నిదధా ;; | ,, | ,, ||
; * ఏ . మని - మా ; . . . . - టా . ;; | ,, | ,, ||

; * నిసారిసా - సరిగరి - నిసరిస - సనిధా - నిధపమ | ,, | ,, ||
; * ఏ . మని - మా . . . . - టా . . . . . . | ,, | ,, ||

; * ,, | ధాగరిరీ ; | ,, ||
; * ,, | డితి.వో ; | ,, ||

; * సరిసని - ధని - రిసని - ధపమా - గరిసా | సరిగమధా ; | నిసరిస - నిధపమ ||
; * ఎవరి . - మ . . - న . . . - సు . . - కే . . | వి . త . మో ; | తె . లి . - సి . . . ||

పధ *
. . * (ఏమని)

అ. ; * గాం, గగాం - గరిమగగరిసాం | ; - స సరిసాం | నిసనిధ - నిసాం ||
; * మా, నను - జ.దు.ల. ను | ; - జాలుతల్లి | దం . . - డ్రులు ||

; * నిగాంరిసాం - రినిధప - ధాని | సాం - సనిధపమా | పధనిస - నిధపమ ||
; * ధా. మలు - వ. ి. - జ ను | లు - స్వ. వ . శ | మా . . - ట . . . ||

పధ *

. . * (ఏమని)

చ. ; * సాం, నిధా - నిసరిరి - సనిసాధా ; | ; - సాం, ని ధప | పమధప - పమగా ||
; * రా, జాలు - ము.ను. - లు. . సు ; | ; - రా, సుర. | లు. వ. - ర . ది ||

; * పమగా ; - గమా - పధనిస - ని దధా | ; - నిసాంరిసాం | నిధని - సాంసాం ||
; * ౖగా . ; - జాలు - మ.ణి. - శూ. . | ; - రులుళౌ ? | ధ.ర - ది న ||

; * గాం, గగాం - గరిమగగరిసాం | ; - సనిరిసాం | ని సనిధ - నిసాం ||
; * రా, జాలు - లో . . వ . డి | ; - నడువను | త్యా . . - . గ ||

;	*	నిగారిసా - రినిధప - ధానీ	సాసని - ధ పమా	పధనిస - నిధపమ ‖
;	*	రా. జని -ను.త. - నయ	భ య. - ము. ల	ము . . - ద్దు.గ. ‖

పధ *

. . * (ఏమని)

అవతారిక :— ఈ కీర్తనముచే, శ్రీత్యాగరాజ స్వాములవారు ధ్యానయోగంబున శ్రీరామచంద్రుని దివ్యమంగళ విగ్రహము ననుభవించి నాస్తికులను సయితము ఆస్తికుల నొనర్పఁ బూనుచున్నారు.

(7) తోడి - ఆది.

ప. * కద్దనువారికి: గద్దు కద్దని మొఱలనిడు-పెద్దలమాటలు నేఁడబద్ధ † మౌనా (క)

* 'కద్దనవారికి' అని కొన్ని ప్రతులయందుఁ గానంబడియెడి. ఇది దూరాన్వయము గనుక 'కద్దనువారికి' అను ప్రయోగమే సరళమైన యది.

† 'ఔనా' యనుచోట 'ఔనో' యని గాయకులు గాన సౌకర్యార్థముగఁ బాడుచున్నారని యెఱుంగునది.

అ. అద్దంపు * చెక్కిళ్లతో - ముద్దుగారు మోముఁజూడ
బుద్ధి గలిగినట్టి † మా - యొద్ద రావదేమిరా ? (క)

చ. నిద్దుర నిరాకరించి - ముద్దుగాఁ దంబురఁబట్టి
శుద్ధమైన మనసుచే - సుస్వరముతో
పద్ధతప్పక భజియించు ‡ - భక్తుల పాలనము సేయు
§ తద్దయా శాలివి నీవే - త్యాగరాజ సన్నుత (క)

ప్రతి పదార్థము.

కద్దనువారికిఁ - దేవుఁ డున్నాఁడని చెప్పువారికి
కద్దుకద్దు అని-(దేవుఁడు) ఉన్నాఁడు ఉన్నాఁడు అని
మొఱలనిడు పెద్దలమాటలు - మొఱఁబెట్టి చెప్పునట్టి పెద్దవారల పలుకులు

* 'చెక్కిళ్లచే' అని యొకపాఠము. ఇది భావభూయిష్ఠము గా నేరదు. 'చెక్కిళ్లతో' అనునది శుద్ధపాఠము.

† 'మావద్ద' అని పాడుట యశుద్ధము.

‡ 'భక్తపాలనము సేయు' అను పాఠము అన్వయము లోపముగను వ్యాకరణవిరుద్ధముగను ఉన్నదనియెంచుంగునది.

§ 'తద్దయశాలి' యను పాఠము అశుద్ధము.

నేఁడు - ఇప్పుడు

అబద్ధము - ఔనా - అసత్య మగునా ? (ఎప్పటికిని అసత్యముగాదని భావము)

అద్దంపు చెక్కిళ్లతోఁ - అద్దములవంటి చెక్కిళ్లతో

ముద్దుగారు మోముఁ - ముద్దులుమూటగట్టు నీముఖమును

చూడఁ - చూచుటకు

బుద్ధిగలిగినట్టి మాయొద్దఁ - ఆశపడునట్టి మావద్దకు

రావు - అదేమిరా ? ఎందుకురావురా ? రామ !

నిద్దుర - నిదురను

నిరాకరించి - నిలిపి

ముద్దుగఁ - ముద్దుగ

తంబురఁబట్టి - తంబురఁబూని

శుద్ధమైన మనసుచేఁ - నిర్మలమైన మనస్సుచేత

సుస్వరముతోఁ - మంచిస్వరముతో

పద్దుతప్పక - పట్టు విడువక

భజియించు - సేవించు

భక్తుల - భక్తులయొక్క

పాలనముసేయు - రక్షణ మొనర్చు

తద్దయాశాలివి - అట్టి మహాకృప గలవాఁడవు

త్యాగరాజ సన్నుత - త్యాగరాజుచే స్తోత్రము చేయబడు ఓరామ !

నీవే - నీవే

విశేషార్థము :— 'కద్దను...వహాఁ' యనుటవల్ల 'అసన్నేవ సభవతి-అసత్ బ్రహ్మేతివేద చేత్-అస్తి బ్రహ్మేతిచేత్ వేద-సంతమేనం తతో విదుః' అను శ్రుతివాక్యార్థప్రకారముగ దేవుడు లేఁడని చెప్పువాఁడు లేకుండునే గాక దేవుఁ డెప్పటికిని గలఁడని నొక్కి చెప్పుచున్నారు.

'అద్దంపు చెక్కిళ్లతో' అను సరళ ప్రయోగమువల్ల శ్రీరామునియొక్క మోము నిరంతరము ముద్దు గులుకుచున్నదనియు, అట్టి అద్దమువంటి ముద్దు చెక్కిళ్లచే మెండుగ వృద్ధి నొందుచున్నదనియు స్ఫురించుచున్నది.

'నిద్దుర...సన్నుత' నిద్రాహారములను వదలి దృఢవ్రతులై శ్రుతిలయాదులతో సుస్వరపు గానముచే నిరంతరము భగవంతుని భజనము సేయు త్యాగరాజస్వాములవంటి మహానీయుల ముంగల శ్రీరామచంద్రమూర్తి తన ముద్దు గులుకు మోముతో ప్రత్యక్షమగుచున్నాండని భావము.

ప. 1.	; * మానీ ; ధా ; పా ;	మా ; గా ;	; రీసారీ	||
	; * కద్ద ; ను ; వా ;	రి ; కి ;	; కద్దు.	||
	గారిగాసారీస్ని - సా ;	; - సనిధానీ	సా ; సా ;	||
	క . ద్ద . . ని - మొ ;	; - అ . . ల	ని ; డు ;	||
2.	; * మానీ ; ధా ; - ధనిసా	సనిధప - నిధపమ	గరి - రీసారీ	||
	; * కద్ద ; ను ; - వా . .	రి . . . - కి . . .	. . . - కద్దు.	||

Part-I

గారిగాసారీస్నీ - సరిసరి	సరి - సన్నిధాస్నీ	సా ; సా ; ‖
క . ద్ద . ని . - మొ. . .	. . . - అ. . ల	ని ; డు ; ‖
3. ; * మానీ ; ధా ; - ధనిసరీ	గరీసని - రీసనిధ	పమ - గరిసారీ ‖
; * కద్ద ; ను ; - వా. . .	రి . . . - కి . . .	. . . - కద్దు . . ‖
గారీగాసా - సరిగరిరిససా	; - సన్నిధాస్నీ	సా ; సా ; ‖
క . ద్ద . - ని. . . . . మొ	; - అ. . ల	ని ; డు ; ‖
4. ; * మానీ ; దా ; - ధనిసరీ	గమగా , - రీసని	ధప - మగరిసాన్ని ‖
; * కద్ద ; ను ; - వా . .	. . రి , - కి . .	. . - క . . ద్దు . ‖
సారీ - సరిగమగా ; - సరిగరి	సన్ని - సన్నిధాస్నీ	సా ; సా ; ‖
క . - ద్ద . . . ని ; - మొ . . .	. . . - అ. . ల	ని ; డు ; ‖
5. ; * మానీ ; ధా ; - సా ;	; - సనిధాపా	పమగరి - సారీ ‖
; * కద్ద ; ను ; - వా ;	; - రి . . .	కి . . . . - కద్దు ‖

దా ; - ధపమగరీసా - స రిగరి | రిస - సనిధానీ | సా ; సా ; ||
క ; - ద్ద . . . ని . - మొ . . . | . . - అ . . ల | ని ; డు ; ||

; * రీసారీగా - గామా ; | ధాపాధా ; | నినిసా ; ||
; * పెద్ద . ల - . మా ; | ట . లు ; | నే . . ; ||

సరిసా - సరిసరి - నినిసా ; | పాధానిధా | పా - మధపమగమ ||
డ . . - . . . . . - బ . ద్ధ ; | మా . . . | . - నా . . . . . ||

, గ * రీసారీగా ; - మగమప | పమపధ - ధపధని | నిధనిస - సనిసరి ||
; గ * పెద్ద . ల ; - మా . . . | ట . . . - లు . . . | నే . . . - . . . . ||

రీగాసారీ - నినిసా ; | పాధానిసాని | ధప - మధపమగమ ||
డ . . . - బ . ద్ధ ; | మా . . . . | . . . - నా - . . . . ||

, గ *
, . * (ఇచట 5-వ సంగతిని పాడవలెను)

ఆ. 1. ; *	నీసా ; నీ ; ధా ;	; పామాపా	పామా - గామా	॥
; *	అద్దం ; పు ; చె ;	; కి౯్కి . ళ్ల	తో . - . .	॥
; *	సాసా ; ధా , ని - సా , ని	ధానీధానీ	సా ; సా ;	॥
; *	ముద్దు ; గా , . - . , రు	మో . . ము	జూ ; డ ;	॥
2. ; *	నీసా ; నీ ; ధా ;	; పధనీధప	మ గపమగామా	॥
; *	అద్దం ; పు ; చె ;	; కి౯్కి . . ళ్ల	తో	॥
; *	ధాపా ; ధా , ని - సా , ని	ధానీధా నీ	సా ; - సనిధప	॥
; *	ముద్దు ; గా , . - - , రు	మో . . ము	జూ ; - డ . . .	॥
3. ధ; *	నీసా ; ని ; - పధనిస	రిస - నిరిసనిధప	మ ధపమగామా	॥
. . *	అద్దం ; పు ; - చె . . .	. . . - కి౯్కి . . ళ్ల .	తో	॥
; *	ధాపా ; - ధా , ని - సా , ని	ధా ని ధా ని	సా ; - సనిధప	॥
; *	ముద్దు ; - గా , . - . , రు	మో , ము .	జూ ; - డ . . .	॥

4. ధని * సేసా ; ని ; - పధనిసే | రిస - ని రిసనిధప | మధపమ - గమా , ||
. . * అద్దం; పు; - చె. . . | . . - కి్ల. . ళ్ల. | తో . . - . . , ||
; * ధాపా ; - ధా , ని - సా , ని | ధా స - ధాస | సా ; - సా ; ||
; * ముద్దు ; - గా , . - . , రు | మో. - . ము | జూ; - డ ; ||
; * ధాపాధా - నీనీ - సా , రి | గా - గాసారీ | నీని - సా ; ||
; * బుద్ధి . - స. - ర్లి , . | . - న . . | టి. - మా ; ||
సా రిగి - రీసా - నీ సరి - సాని | ధానిసా - నిధా | పాధా - నినిధప ||
యొ. . - . ద్ద - రా. . - . వ | దే . . - . మి | రా . - . . . . ||

మగ *
. . * (కడ్డ) (ఇచట పల్లవి 4-వ సంగతిని పాడుకొనవలెను.)

చ. ; * దాదా ; ధా ; పా ; | ; పామాపా | పామా - గమా , ||
; * నిద్దు ; ర ; ని ; | ; రా . క | రిం . - . చి , ||

;	*	మానీ ; ధా ; పా ;	; పామాపా	పామా - గా ;	||
;	*	ముద్దు; గా ; తం ;	; బు ర .	బ . - ట్టి ;	||
సా	*	దాదా ; ధా ; - పధని	దా - ధపమాపా	పామాగమా ,	||
.	*	నిద్దు ; ర ; - ని . .	. - రా. . క	రిం . . చి ,	||
;	*	మా నీ ; ధా ; పా ;	; పామాపా	పామాగా ;	||
;	*	ముద్దు ; గా ; తం ;	; బు . ర	బ . ట్టి ;	||
సా	*	దాదా ; ధా ; - పధనిసా	, ని - ధ పమాపా	పామా - గమా ,	||
.	*	నిద్దు ; ర ; - ని . . .	, . - రా. . క	రిం . - . చి ,	||
;	*	గామామా - మాదా - ధాని	ధా - ధపమాపా	పామా - గా ;	||
;	*	ముద్దు . - గా . - తం.	. - బు. . ర	బ . - ట్టి ;	||
;	*	దాదా ; ధా ; - పధనిస	రిస - నిరిసనిధప	మధపమగామా	||
;	*	నిద్దు ; ర ; - ని . . .	. . - రా . . క .	రిం. . . . చి	||

;	*	గామాదా - ధాని - సారిస - సనిధా	పా - ధపమాపా	పమగా - గా ;	‖
;	*	ముద్దు . - గా . - . . . . - తం .	. - బు . . ర	బ . . - ట్టి ;	‖
రి	*	రిసారి - గా ; మా ;	పధని - ధపపమ	గా ; - గా ;	‖
.	*	శుద్ధ . - మై ; న ;	మ . . - న . . .	సు ; - చే ;	‖
;	*	రిసారి - గా ; మా ;	పాధా - ధపపమ	పా ; ; ;	‖
;	*	సుస్వ - ర ; ము ;	తో . -	. ; ; ;	‖
;	*	నిసా ; - నీ ; ధా ;	సామా - ధాపా	పామా - గామా	‖
;	*	పద్ధు ; - త ; ప్ప ;	క . - భ జి	యిం . - చు .	‖
;	*	పాపా ; ధానీసానీ	ధా - నీధా నీ	సా ; - సా ;	‖
;	*	భ క్తు ; ల . పా .	. - ల నము	నే ; - యు ;	‖
;	*	నీసా ; నీ ; ధా ;	పధనీ - ధాపా	మధపమ - గామా	‖
;	*	పద్ధు ; త ; ప్ప ;	క . . - భ జి	యిం . . - . చు	‖

;	*	ధాపా ; - ధానిసాని	ధా - నిధా నీ	సా ; - సీ నిధప	‖
;	*	భ క్తు ; - ల .పా.	. - ల న ము	సే ; - యు. . .	‖
ధని	*	నిసా ; ని ; - పధనిసీ	రిసీ - నిరిసీనిధప	మధపమ - గామా	‖
. .	*	పద్దు ; త ; - ప్ప . .	క . - భ . . . జి .	యిం. . . - . చు	‖
;	*	ధాపా ; - ధానిసాని	ధా - నిధా నీ	సా ; - సీ నిధప	‖
;	*	భ క్తు ; - ల . పా.	. - లన ము	సే ; - యు. . .	‖
ధని	*	నిసా ; ని ; - పధనిసీ	రిసీ - నిరిసీనిధప	మధపమ - గామా	‖
. .	*	పద్దు ; త ; - ప్ప . .	క . - భ . . - జి.	యిం. . - . చు	‖
;	*	ధాపా ; - ధా , ని - సా , ని	ధా - నిధా ని	సా ; - సా ;	‖
;	*	భ క్తు ; - ల , . . - పా , .	. - ల నము	సే ; - యు ;	‖
;	*	ధాపాదా - నినీ - సా , రి	గా - గారిసా	నినిసా ;	‖
;	*	త ద్ధ . - యా - శా , .	. - లి , వి	నీ . వే ;	‖

సారిగరిసా - నిసరిసాని	ధానిస - నిధా	పాధానినిధప	‖
త్యా. . గ - రా. . . జ	స . . - . న్ను	తా	‖

మప *

. . * (కద్దను)

అవతారిక:— ఇందు త్యాగయ్యగారు భగవదనుభవముకన్న నిరవధికమైన ఆనందానుభవము లేదనుచున్నారు.

(8) తోడి - రూపకము.

ప. నిను వినా సుఖము గాన - నీరజనయన (ని)

అ. మనసు కెంతో యానంద - మయి మెయి పులకరించఁగ (ని)

చ. రూపము ప్రతాపము శర - చాపము సల్లాపము గల (ని)

2. కరుణారసపరిపూర్ణ - వరద మృదువార్తలు గల (ని)

3. రాగరసిక రాగరహిత - త్యాగరాజభాగధేయ (ని)

శ్రీం. . * ఖ. ల - మం.ను	ద . గు . - ల.	క - యే. . - యు	॥
పా ; ; * ధాపాగా ; మా	పధనీ ; - ధని	సా - ధనిసా - నీ	॥
లూ ; ; * ఖ ల బ ; ద్ధ	ని. కి ; - ని .	జ - దా. . - సు	॥
సా సా సా * సనిధపగా ; మా	,,	,,	॥
డైయులూ * ఖ . ల . బ ; ద్ధ	,,	,,	॥
,, * ,,	,,	,,	॥
,, * ,,	,,	,,	॥

ధానీసాంరిసనీసాం * గాంగాంగరింరింసాం | రిం సంసనినిధ - సని | నిదధపపమ - ధప ||
దై . . . . . . * వి ల సి . . ల్లు | త్యా. . . గ. - రా. | జా. మా . . . - ట. ||
మగమగరిస *
వి . . ని . . * (కడతేర రాదా)

అవతారిక :— ఈ కీర్తనమునందు అయ్యగారు భక్తి కల్పితమగు ఉపచారములను సమర్పించుచున్నారు.

(17) తోడి - రూపకము.

ప. ఆరగింపవే పా - లారగింపవే (రఘు) (ఆ)

అ. వీర జనకజా కర పవిత్రితమౌ వెన్న పా (లా)

చ. సారమైన దివ్యాన్నము - షడ్రసయుత * భక్ష్యములును
దార సోదరాదులతో - త్యాగరాజవినుత పా (లా)

* 'భక్షణములు' అని యొక పాఠము.

ప్రతి పదార్థము.

రఘువీర - రఘువంశములోని వీరుఁడా
'జనకజాకర పవిత్రితమౌ' [సీతయొక్క
జనకజా - జనక చక్రవర్తియొక్క కుమార్తెయగు
కర - హస్తములచేత
పవిత్రితము ఔ - పవిత్రముగ చేయఁబడినవైన
వెన్న, పాలు - వెన్నయును, పాలును
ఆరగింపవే - పుచ్చుకొనుము

సారమైన దివ్యాన్నము-శ్రేష్ఠమగు చిత్రాన్నములను
షడ్రసయుత భక్ష్యములును - ఆఱు రసములతోఁ
గూడిన పిండివంటకములును
త్యాగరాజవినుత - త్యాగరాజుచే నుతింపఁబడినరామ
దార సోదరాదులతో-భార్యయు తమ్ములు మొదలగు
వారలతో
ఆరగింపవే - భుజింపుమా

విశేషార్థము :— దేవతారాధనయందు ఇది భోజ్యాసన ఘట్టము. ఇందు అవసర నివేదనము, మహానివేదనము అని రెండు విధములు. అందు పాలు వెన్న ఫలాదులు అవసర నివేదన పదార్థములు. అందు పాలు వెన్నలను సమర్పించుట లఘువును నాగరకమైనదియు నగుటచే దీనిని సీతాదేవియొక్క శ్రీహస్తముద్వారా సమర్పించుచు స్వతసిద్ధమైన పరమపవిత్రతగల జనకుని కుమార్తెయగు సీత యనియు ఆమె, 'అపిమాం పావయేత్సాధ్వీ' అను నటుల, గంగాది పుణ్యతీర్థముల నయితము పవిత్రముగ చేయఁదగిన పతివ్రతలలో తిలకమనియు, కావున

అట్టి సీతాదేవి కరస్పర్శచే పావనత్వ భోగ్యత్వములు గలిగియున్నవనియును తెలిపి, రఘురాజేంద్రా! ఇవి రాజార్హములైనవి కావున దయయుంచి ఆరగింపుమని ప్రార్థించుచున్నారు.

'సారమైన దివ్యాన్నము' ఇత్యాదులచే మహానివేదనమును సూచింపుచు 'దధ్యన్న మధ్వన్న మరీచ్యాన్నాది' చిత్రాన్నములను, భక్ష్య, భోజ్య, లేహ్య, చోష్య, పానీయములను పంచభక్ష్యములను సమర్పించుచున్నాను. 'దారసోదరాదులతో' అనుటచే భగవచ్ఛేషము; లక్ష్మీ మొదలగు దివ్య మహిషీవర్గమునకును తచ్ఛేషము తదనంతర పరివారమునకును నివేదింపఁదగినదని భావము.

ప. ;	*	సరి	|	గరి - గా ; రీ	||	సా ;	| ; ; - స ని ధా	||
;	*	ఆ.	|	ర. - గిం ; ప	||	వే ;	| ; ; - పా. .	||
, ని	*	సరి	|	,,	||	,,	| ; ; - గ రి స ని	||
, .	*	లా	|	,,	||	,,	| ; ; - పా. . .	||
ధ ని	*	గా	|	గా గా ; - గ మ	||	గా ;	| ; ; - ప మ గ రి	||
. .	*	లా	||	ర గిం ; - ప .	||	వే ;	| ; ; - పా . . .	||

సని *	సా	రీగా ; మా	పా ;	,,
.. *	లా	రగిం ; ప	వే ;	,,
సని *	సా	రీగా ; మా	పధపధ	పా ; - ప మగరి
.. *	లా	రగిం ; ప	వే. . .	. ; - పా . . .
సని *	సరి	ధప - పమగారీ	సా ;	; ; - స నిధని
.. *	లా	ర. - గిం. . ప	వే ;	; ; - పా . . .
సని *	సా	రీగా ; మా	పా , ధ	నీ ; - ధ పమగ
.. *	లా	రగిం ; ప	వే , .	. ; - పా . . .
రిని *	,,		పాధా	నీసా - ధపమగ
.. *	,,		వే .	. . - పా . .
రిని *	,,		పధనిస	రిస - సనిధప - మగ
.. *	,,		వే. . .	. . - . . పా. - . .

	రిని * సా	రీగా ; మా	‖ పధనిస	రిగ - రిని - ధమగరి	‖	
	.. * లా	రగిం ; ప	‖ వే...	... ... - పా...	‖	
	సని *	,,	‖ గారి	నీధా - నిధమగ	‖	
	.. *	,,	‖ వే.	.. - పా..	‖	
	రిని *					(ని రి)
	.. *	(లారగింపవే)				(రకు)
అ.	ధా ;	దా - దాదాధా	‖ పధనిస	రిగ - సారిని	‖	
	వి ;	ర - జనక	‖ జా...	... - కరప	‖	
	సా ;	సా ; ; ;	‖ ; - ;	; ; - ని రి	‖	
	వి ;	త్రి ; ; ;	‖ ; - ;	; ; - రఘు	‖	
	సనిదా	దా - దాదాధా	‖ పధనిస	రిగ - సారిని	‖	
	వి..	ర - జనక	‖ జా...	... - కరప	‖	

గరిరిస | నీ - రిససనిధా || సనిధప | మా - పమ - గరిసని ||
వి... | త్రి - త ... మా || వె... | న్న - ... - పా.. ||

ధని *
.. * (లారగింపవే)

చ. ; * దా | దా - దా ; ధా || పధనీ | ధాపా - గామా ||
; * పా | ర - మై ; న || ది.. | వ్యా. - న్నము ||

పధనీ | ధామా - గామా || పమగా | రీ సా - పాసా ||
ష.. | డ్రస - యుత || భ.. | క్ష్యము - లు ను ||

; * ధా | దాదా ; ధా || పధనిస | రిగ - సారీ నీ ||
; * పా | ర సో ; ద || రా.. | .. - దులతో ||

గ రిరిస | నీ - రీససనిధా || సనిధప | మా - పమగరిసని ||
త్యా.. | గ - రా...జ || వి. ను. | త - ..పా.. ||

ధని *
.. * (లారగింపవే)

అవతారిక :— ఈ కీర్తనమున శ్రీరామచంద్రుని అఘటిత ఘటనా చాతుర్యమును దలఁచుకొని, అట్టి చాతుర్యమును నాయందుమాత్రము చూపుటకు మఱచితివా, యని చింతిల్లుచున్నాడు.

(18) తోడి - ఆది.

ప. చేసినదెల్ల మఱచితివో - ఓరామ రామ (చే)

అ. ఆస గొన్నట్టి న - న్నలయించుటకు మును (చే)

చ. ఆలు నీకైన భక్త - రాలనుచు నాఁడు
ప్రాలుమాలక రవి - బాలుని చెలిమియు (జే)

2. భావతప్పక వి - భీషణుని కొఱకాది
శేషుఁడగు తమ్ముని - పోషించుమని రాజుఁ (జే)

3. రామ శ్రీత్యాగరాజ - ప్రేమావతార సీతా
భామమాటలు దెల్ప - భీమాంజనేయు బ్రహ్మం (జే)

ప్రతి పదార్థము.

ఓ రామరామ - ఓ శ్రీరామరామ
ఆసగొన్నట్టి నన్నుఁ - పూర్వము నీ వొనర్చినకార్యములను దలఁచి ఆసపడిన నన్ను
ఆలయించుటకుఁ - శ్రమ పెట్టుటకు [యంతయును
చేసినది ఎల్లఁ - వారివారికి నీ వొనర్చిన మంచి
మఱచితివి ఓ - ఇప్పుడు నా విషయమున మఱచితివా?
ఆలు - భార్యయగు సీత
నీకైన భర్తరాలు - నీకు ప్రియమైన భర్తరాలు
అనుచుఁ - అని తలఁచుచు
నాఁడు - సీతాన్వేషణము చేయునప్పుడు
ప్రాలుమాలక - వెనుదీయక
రవిబాలుని చెలిమియుఁ - సీతను సంపాదించుటకై సూర్యకుమారుండైన సుగ్రీవుని చెలిమియును
(చేసినదెల్ల మఱచితివా ?)

విభీషణునికొఱకుఁ - విభీషణునకుఁగాను
భాష - (రాజ్య మిచ్చెదనని) చెప్పినమాటను
తప్పకయుఁ - మీఱకయు
ఆదిశేషుఁడగు - ఆదిశేషుని అంశావతారమైన
తమ్మునిఁ - తమ్ముఁడగు లక్ష్మణస్వామినిగూర్చి
పోషించుము - (లక్ష్మణా! నేను విభీషణునకు రాజ్య మిచ్చితినన్నమాటను) కాపాడుము
అని - అని
రాజుఁ - విభీషణుని రాజుగ
(చేసినదెల్ల మఱచితివో ?)
శ్రీ త్యాగరాజ ప్రేమావతార - త్యాగరాజుయొక్క ప్రీతిరూపముగ నవతరించిన శ్రీరామ
సీతాభామమాటలు - సీతాదేవియొక్క ప్రియమగు మాటలను

తెలుపు - తెలియఁజేయునట్టి [నేయుని బ్రహ్మ జేసినది - చిరంజీవియగు బ్రహ్మగఁజేసినది
భీమాంజనేయుఁడు - శత్రు భయంకరుఁడగు ఆంజ (మఱచితివో)

విశేషార్థము :— 'ఆలునీకైన... చెలిమియుఁ జేసినదెల్ల మఱచితివో' అనుటవలన శ్రీరాముని సహధర్మచరిగ నుండు సీతాదేవిని రావణాసురుఁ డపహరించుకొనిపోయిన కాలములో శ్రీరాముని నెడఁబాసినందువల్ల సీతాదేవికిఁ గలిగిన మితిలేని దుఃఖమును బోఁగొట్టుటకై శ్రీరాముఁడు చేసిన కార్యములను అయ్యగారు విమర్శించుచున్నారు.

ఎట్లనిన :- 'అహం హి మతిసాచివ్యం కరిష్యామి నరర్షభ । మిత్రం చైవోపదేక్ష్యామి యువాభ్యాం సంస్కృతోఽగ్నినా' అని రామునిచేత తన కళేబరము దహింపఁబడవలయు నను తలంపుచేత కబంధుఁడు రామలక్ష్మణులఁజూచి, 'అయ్యలు! మీరు నన్ను దహనము చేయుదురేని నేను మీకు బుద్ధితో సాహాయ్యముచేసి మీకు సాహాయ్యము చేయఁగల మిత్రుని దెలిపెదను' అని చెప్పఁగ, రామచంద్రుఁడు సీతాదేవియుండు తావును దెలిసికొనుటకై వాని కళేబరమును అగ్నిలో సంస్కారము చేయలేదా? మఱియు, సర్వజ్ఞుఁడైన రామచంద్రుఁడు,

'శృణు రాఘవ తత్త్వేన యథా సీతామవాప్స్యసి' 'సీతను బడయుటకైన మార్గమును దెలిపెద రామ! వినుము' అని చెప్పఁదొడఁగి సుగ్రీవ వృత్తాంతమును దెలిపి, వానితో సంధిచేసికొనుము అని కబంధుఁడు సెప్పిన మాటలను వేదవాక్కుఁగ నెంచి యటులే పరమ దుర్దశను బొందియుండు కేవలమైన యొక వానరునితో సంధిచేసికొనుటకుఁ బోలేదా? మఱియు 'సర్వలోకస్య ధర్మాత్మా శరణ్యశ్శరణం పురా' అనునట్లు సర్వలోక శరణ్యుఁడైన శ్రీరామచంద్రుఁడు 'శోకాభిభూతే రామేతు శోకార్తే శరణంగతే। కర్తుమర్హసి సుగ్రీవ ప్రసాదం హరియూథప' అని 'సీతాశోక పరతంత్రుఁడై శ్రీరాముఁడు సుగ్రీవుని శరణు చొచ్చుచున్నాఁడు. వాని విషయములో సుగ్రీవుఁడు అనుగ్రహింపవలయును' అని తమ్మునిచే హనుమంతునికిఁ దెలిపింపలేదా? అని భావము.

భాషతప్పక ... రాజుఁ జేసినదెల్ల మఱచితివో' అనుటవల్ల 'త్యక్త్వాపుత్రాంశ్చ దారాంశ్చ రాఘవం శరణం గతః' అని విభీషణుఁడు తనసొమ్ములు స్వతంత్రములను, భార్యలను, బిడ్డలను వదలి శ్రీరామచంద్రుని శరణుచొచ్చిన యప్పుడు, 'దత్తం రాజ్యమిదంమయా'

ఇదిగో నీలంకా రాజ్యము నాచే నీ కియ్యబడినది అని విభీషణునికిఁ జేసిన వాగ్దానమును నెఱవేర్చుటకై రావణ వధము గావించి లంకారాజ్యమును తమ్ముఁడగు లక్ష్మణునిచే విభీషణునికి బట్టము గట్టింపలేదా అని భావము. (ఇచ్చట శ్రీరాములవారి వనవాసము పదునాలుగు సంవత్సరములును బూర్తిగాక యుండినందువలన తాము లంకాపట్టణమున ప్రవేశించుటకు లేకుండెను ; అందుచేత విభీషణ పట్టాభిషేకమును లక్ష్మణునిచేతఁ జేయించెను.

'రామా...బ్రహ్మఁజేసినదెల్ల మఱచితివో' హనుమంతుఁడు లంకనుండి వచ్చి శ్రీరాముల వారికి నమస్కరించి, 'నియతామక్షతాం దేవీం రాఘవాయ న్యవేదయత్' అని చెప్పెను. ఎందువల్లననఁగా, సీతాదేవి క్షేమముగ నున్నది యని చెప్పునంతవఱకు శ్రీరాముడోర్చునో యేమో యను సందేహమువల్ల ముందుగ 'నున్నది' అని చెప్పెను. వెంటనే పతివ్రతగ నున్నది యని చెప్పెను ; ఎందువల్లననఁగా, సీత యుండియు పాతివ్రత్యదోషము గలిగి యుండునేని ప్రయోజనము లేకపోవునని, ఇట్లు సమయస్ఫూర్తితోఁ బలుకు ఆంజనేయుని మాటలను విని శ్రీరాముఁడు సంతసిల్లినందుకు సందియమా? మఱియు, 'మధురా

5. పధనిసరిగ-సరినిసధని-పధమప-గమపధని-సనిధప-మగరి-గరిసని |
చే. . . . . .-సి . . . . . . -న . . . . - . . . . . -దె. ల్ల. -మ. . .-అ. . . |

ధని - సా , ని - సరిగమపధనీ | ధా - ధనిసనిధా - పధనిదధపపమ ||
చితి - వో , . . -ఓ. . . . . . | . -రా . . మ -రా . . . మ. . ||

6. పధనిసరిగ-రిసనిధపమ-పధనిస-రిగరిస-నిధపమ-మగరిస-గరిసని |
చే. . . . . .-సి. . . . . . -న . . . - . . . . -దె.ల్ల . -మ. . . -అ . . . |

ధని - సా , ని - సరిగమపధనీ | ధా - ధనిసనిధా - పధనిదధపపమ ||
చితి - వో , . . -ఓ. . . . . . . | . -రా . . మ - . . రా. మ. . ||

7. పధనిసరిగ-మగరిసనిధ-పమగమపధనిస-నిధపమ-మగరిస-గరిసని |
చే. . . . . .-సి . . . . . . -న . . . . - దె.ల్ల . -మ. . . .- అ . . |

ధని - సా , ని - సరిగమపధనీ | ధా - ధనిసనిధా - పధనిదధపపమ ||
చితి - వో , . . -ఓ. . . . . . . | . -రా . . మ -రా. . . మ. . ||

అ. పధని - ధనిధా - నిసాం - సంనిసాం - ; ; నిధపమ |
ఆ. . - స. . - గొన్న- ట్టి . . - ; ; . . . . |

పధని - ధనిధా - ని | సాం - సంనిసాం ; ; - నిధపమ ||
ఆ. . - స. . - గొ | న్న - ట్టి. . ; ; - . . . . ||

పధని - ధనిధా - నిసాం - సంనిధా - ధనిరింసం - నిధపమ |
ఆ. . - స. . - గొన్న - ట్టి. . - . . . . - . . . . |

పధని - ధనిధా - ని | సాం - సంనిసాం - ధనిరింసంనిధపమ ||
ఆ. . - స. . - గొ | న్న - ట్టి. . - . . . . ||

పధని - ధనిధా - నిసాం - సంనిసాం - ధనిరింసం - నిధ - నిసం |
ఆ. . - స. . - గొన్న- ట్టి. . - . . . . - . . . - న. |

సాంని - రింసం - సంనిధనిసాం ; - సం | ; - ధా ; ధపామ - దాధా ; ||
న్న. - ల. . - యిం. . ; - చు | ; - ట ; కు. . . - ము ను ; ||

చిట్ట. పధనిసరిని - ధనిదధపమ - గరిసనిసా ; ; , - నిధని - సరిగమపమ |

పధనిపధ-మపగమ-గధప-పమగరి | సరిగ-సరినిసని-ధనిసరిగమపధ ||

పధని - పధనిసరి - నిరిసని - సనిధప - పధనిసనిధపమ - గమపధనిసా |

పధనిస - రిగమగరిసాని - ధనిసా | రి-గరిసనిధ-రిసనిధప-సనిధపమ ||

చ. గా , - గారి - సారిగమాపా ; - ధపపమగారిసా |

రా , - మా. - శ్రీ. . . త్యా: - గ. . . రా. జ |

సనిధనీ , సా | రిగామ - పధపధమాపా ||

ప్రే.మా , . | వతార - స్రీ. . . . త్రా ||

సా , మా , ధపధ - నిసి - నిధధా - ధనిసని - సాసా |

భా , మ , మా. - పు. . - లు. . - నై. . . - . లు |

సా॑రి॑గరి॑స - నిసరి॑సని - నిధనిస | నిధ - పధనిధపా - ధపమగ గామా ||

భీ . . . . . - మాం . . . జ . . . | . . - నే . . యు - బ్ర . . . . హ్మ || (చేసి)

(ఇచట చిట్టస్వరమును పాడి పల్లవిని పాడుకొనవలయును)

(ఇతర చరణములును ఇదేమాదిరిగా పాడఁదగినవి.)

అవతారిక :— ఇది శ్రీరామ భజనకీర్తనము.

(19) తోడి - రూపకము.

ప. రే మానస చింతయ శ్రీరామం (రే)

అ. సాకేతనగరనాథం - సమానరహితం మావరం (రే)

చ. గతకామ జనహృదయార్ణవ - కలాధరమిలాధిపం (రే)

2. భక్తాఘపయోధర ప్ర - భంజనం నిరంజనం (రే)

3. వినతా తనయార్తి తమో - విభాకరం శుభాకరం (రే)

4. దేవేశ సమారాధ్యం దిగంబరం చిదంబరం (రే)

5. వందారు బృందారక - వరాభయదం రాఘవం (రే)

6. వరత్యాగరాజార్చిత - పదాంబుజం సదాహితం (రే)

ప్రతి పదార్థము.

రే మానస - ఓ మనస్సా
శ్రీరామమ్ - శ్రీరాముని
చింతయ - ధ్యానము చేయుమా
సాకేత నగర నాథమ్ - అయోధ్యాధిపతియును
సమానరహితమ్ - సమానము లేనివాఁడు నగు
మావరమ్ - లక్ష్మీకాంతుఁడగు (శ్రీరాముని ఓమనసా ధ్యానము చేయుము)
గతకామజన - విరాగులయొక్క
హృదయ - మనస్సనెడు
అర్ణవ - సముద్రములకు
కలాధరమ్ - చంద్రుఁడును
ఇలాధిపమ్ - భూమికి అధిపతియైనవాఁడును నగు (శ్రీరాముని మనసా భజనసేయుము)
భక్త - భక్తులయొక్క
అఘ - పాపమనెడు
పయోధర - మేఘములకు
ప్రభంజనమ్ - పెద్దగాలివంటివాఁడును
నిరంజనమ్ - పాపరహితుఁడును నగు (శ్రీరాముని ధ్యానము చేయుము)

వినతా తనయార్తి తమో విభాకరమ్ - గరుత్మంతుని
  యార్తియనెడి చీఁకటికి సూర్యునివంటివాఁడును

శుభాకరమ్ - శుభమునకు ఆటపట్టైనవాఁడును నగు
  (శ్రీరాముని ధ్యానము చేయుము)

దేవేశ సమారాధ్యమ్-దేవేంద్రునిచే బాగుగ పూజింపఁ
  బడినవాఁడును

దిగంబరమ్ - దిక్కులే వస్త్రముగఁ గలవాఁడును

చిదంబరమ్ - జ్ఞానాకాశుఁడును నగు
  (శ్రీరాముని ధ్యానము చేయుము)

వందారు బృందారక వరాభయదమ్ - నమస్కరించు
  నట్టి దేవతలకు మంచి యభయము నిచ్చువాఁడును

రాఘవమ్ - రఘువంశములో నవతరించిన వాఁడును
  నగు (శ్రీరాముని ధ్యానింపుము)

వర త్యాగరాజార్చిత పదాంబుజమ్ - త్యాగరాజు
  చేత అర్చింపఁబడిన శ్రేష్ఠములగు తామర పూవుల
  వంటి పాదములు గలవాఁడును

సదాహితమ్ - ఎప్పుడును మేలు చేయువాఁడును నగు
  (శ్రీరాముని ధ్యానింపుము)

ప. ;	*	గమ	| గా ; రిసా	‖ సనిధా	| నీ సా ; ; ‖
;	*	రే.	| మా ; న స	‖ చిం .	| త య ; ; ‖
;	*		| ; ; - స రి	‖ గా ;	| గా ; మా ; ‖
;	*		| ; ; - శ్రీ .	‖ రా ;	| . ; మం; ‖

; * పమ | గా ; రీసా || సనిధా | నీసా ; ; ||
; * రే. | మా ; న స || చిం . | తయ ; ; ||

; ; | ; ; - ; సరి || గా ; | గా ; మా ; ||
; ; | ; ; - ; శ్రీ. || రా ; | . ; మం ; ||

; * ధప | గా ; రీసా || సనిధా | నీసా ; ; ||
; * రే. | మా ; న స || చిం . | తయ ; ; ||

; ; | ; ; - ; సరి || గా ; | గా ; మా ; ||
; ; | ; ; - ; శ్రీ. || రా ; | . ; మం ; ||

; * పధ | ని ; ధపమా || గా ; | రీసా ; ; ||
; * రే. | మా; న . స || చిం ; | తయ ; ; ||

; ; | ; ; - ; సరి || గా ; | గా ; మాపా ||
; ; | ; ; - ; శ్రీ. || రా ; | . ; మం . ||

;	*	పధ	నిసాని - ధపమా	గా ;	రీసా ; ;
;	*	రే.	మా.. - న . స	చిం ;	తయ ; ;
;	;		; ; - ; సరి	గా ;	గా ; మాపా
;	;		; ; - ; శ్రీ.	రా ;	. ; మం .
;	*	పధ	నిసరిస - నిధపము	గమపధ	పమ - గరీసా
;	*	రే.	మా. . - న . స .	చిం . .	త . - య. .
;	;		; ; - ; సరి	గమపధ	నిసరిస - నిసనిధ
;	;		; ; - ; శ్రీ.	రా. . .	. . . . - మం. .
పమ	*	పధ	నిసరిస - నిధపము	గమపధ	పమ - గారీసా
. .	*	రే.	మా . . - న . స .	చిం . .	త . - య. .
;	;		; ; - సరి	గమపధ	నిసరిస - నిసనిధ
;	;		; ; - శ్రీ.	రా. . .	. . . . . - మం. .

ధని * సరి | సనిధాపామా || గా ; | ధపపమగా ; ||
. . * శే. | మా . న స || చిం ; | త. య . . ; ||

రి ; | సా ; ; ; ||
. ; | . ; ; ; ||

చ. ; * ధని | సా ; - సాసా || సనిధా | ధానిసాసా ||
; * సో. | తే ; - . త || న . గ | ర నా. ధం ||

సనిరిస | నిధధాపధని || సపపధ | నిసరిస - నిసనిధ ||
న . మా | . న . ర . హి || తం . మా | . . . . - న . . రం ||

పమ * పధ | రిసనిధ - పామా || పమమగ | రిసా ; ; ||
. : * శే. | మా . . - న స || చిం . . | తయా ; ; ||

(ఇతర చరణములును ఇటులే పాడుకొనవలయును.)

అవతారిక :— ఇందు అయ్యగారు, 'నదేహంనప్రాణాన్నచ శుభమశేషాభిలషితం। నచాత్మానం నాన్యత్కిమపి తవశేషత్వ విభవాత్। బహిర్భూతం నాథక్షణమపి సహేయాతు శతదా వినాశం తత్సత్యం మధుమథన విజ్ఞాపనమిదమ్' అని శ్రీయామునాచార్యులవారు భగవంతునకు శేషభూతము కానియెడల దేహముగాని ప్రాణములుగాని నా కోర్కెలేవియుఁగాని ఆత్మగాని మఱి యేమైననుగాని నే క్షణమైన నోర్చను; అవి వేయి విధాల పాడైపోనిమ్ము; ఇదియే నా విజ్ఞాపనము. అని యానతిచ్చినటులు శ్రీరామచంద్రుని కటాక్షమునకు పాత్రులు కానివారు ఎంత గొప్పవారుగాని, భోగులుగాని, యాగశీలురుగాని, రాగరసజ్ఞులుగాని, త్యాగశీలురుగాని, యోగానుష్ఠాన పరులుగాని యెవరైనంగాని యించుకంతయు నుపయోగము లేనివారని నిరూపించుచున్నారు.

(20) తోడి - త్రిపుట.

ప. ఏమిచేసిన నేమి శ్రీరామ - స్వామికరుణ లేనివా రిలలో (నే)

అ. కామమోహదాసులై శ్రీరాముని - కట్టు దెలియలేనివా రిలలో (నే)

చ. ఇమ్ము కలిగిననేమి యిల్లాలికి - సొమ్ము పెట్టిననేమి
కమ్మవిల్తుని కేళి దెలిసియేమి - తమ్మికంటివాని కరుణలేనివారిలలో (నే)

2. సవము చేసిననేమి కలిమిని పుత్రో - త్సవము గలిగిననేమి
భువిలో నన్యబీజ జనితుని గొనియేమి - శివకర శ్రీరాముని దయలేనివారిలలో (నే)

3. మేడగట్టిననేమి యందున లాంతరు - జోడుగట్టిననేమి
చేడియలను మెప్పింపఁ దెలిసియేమి - యీడులేని రాముని దయలేనివారిలలో (నే)

4. రాజ్యమేలిననేమి బహుజనులలోఁ - పూజ్యులైన నేమి
ఆజ్య ప్రవాహముతో నన్నమిడిననేమి-పూజ్యుఁడైన రాముని దయలేనివారిలలో (నే)

5. గురువు తానైననేమి కంటికి మేను - గురువై తోఁచిననేమి
వరమంత్ర మన్యుల కుపదేశించిననేమి-వర త్యాగరాజనుతుని దయలేనివారిలలో (నే)

ప్రతి పదార్థము.

శ్రీరామస్వామి కరుణలేనివారు - శ్రీరామచంద్రుని దయలేనివారు
ఇలలోఁ - భూమియందు
ఏమిచేసినఁ - ఏ కార్యము లొనర్చినను

ఏమి - ఏమి ప్రయోజనము
కామమోహదాసులై - కామమోహములకు లోఁబ
డిన వారై
శ్రీరామునికట్టు - భగవంతునియొక్క నియమము
తెలియలేనివారు - తెలిసికొనఁజాలనివారు
ఇలలోన్ - భూమియందు (ఏమిచేసిన నేమి)
ఇమ్ముగలిగినన్ ఏమి - వసతియున్న నేమి (సుఖము)
ఇల్లాలికిన్ - భార్యకు
సొమ్ముపెట్టినన్ ఏమి - నగలుపెట్టిన నేమి
కమ్మవిల్తునికేళి - మన్మథ క్రీడను
తెలిసినన్ ఏమి - ఎఱింగిన నేమి
తమ్మికంటివాని కరుణలేనివారు - తామర రేకుల
వంటి కన్నులుగల భగవంతుని దయలేనివారు
ఇలలోన్ - భూమియందు
(ఏమిచేసిన నేమి)

సవము - యజ్ఞమును
చేసినన్ ఏమి - చేసి ఏమి
కలిమికిన్ - సంపదకు
పుత్రోత్సవము - పుత్రోత్పతిచేఁ గలిగిన వేడుక
కలిగినన్ ఏమి - కలిగిన నేమి
భువిలోన్ - భూమియందు
అన్యబీజ జనితునిన్ - మఱియొకరి కుమారుని
కొని ఏమి - దత్తు తీసికొని యేమి
శివకర శ్రీరాముని దయలేనివారు - సంపత్కరుఁడగు
శ్రీరాముని కటాక్షము లేనివారు
(ఏమిచేసిన నేమి)
మేడగట్టిన నేమి - మిద్దెలు గట్టియేమి
అందునన్ - అందు
లాంతరు జోడున్ కట్టినన్ ఏమి - లాంతరులను
జతగాఁ గట్టిన నేమి

చేడియలను - స్త్రీలను
మెప్పింప దెలిసి ఏ సంతోషపఱుచుట
దెలిసి ఏమి ప్రయోజన
ఈడులేని రాముని - సమానములేని రాముని
దయలేనివారు - కృపగలిగి యుండనివారు
(ఏమిచేసిన నేమి)
జ్యమేలిన నేమి - రాజ్యమును పరిపాలించిన నేమి
బహుజనులలోన పూజ్యులైన నేమి - అనేకుల మధ్యలో పూజింపఁదగినవారై యుండియేమి
జ్య ప్రవాహముతోన అన్న మిడిన నేమి - నెయ్యి పాఱునట్లు న్న నము చేసియేమి
పూజ్యులైన రా ని దయలేని వారిలలోన - పూజార్హులైన శ్రీరా ముని కృపను ఇలను బడయనివారు
(ఏమిచేసిన నేమి)
గురువు తానైన నేమి - తాను ఆచార్యుఁడై డియేమి
కంటికి మేను గురువై తోఁచిన నే: చూచుటకు మాత్రము డంబముగలిగి యుండిన నేమి
వరమంత్ర మన్యుల కుపదేశించియేమి - మంచి మంత్రములను ఇతరుల కుపదేశించియేమి
వర త్యాగరాజనుతుని దయలేని వారిలలోన - శ్రేష్ఠుఁడైన త్యాగరాజుచే కొనియాడఁబడు రాముని దయ లేనివారు ఈ భూమియందు (ఏమిచేసిన నేమి)

విశేషార్థము :— 'కామమోహదాసులు...' ఇత్యాదులచే సత్యం వద ధర్మంచర' అనునట్లు సత్యమును బలుకుము, ధర్మమును జేయుము నీ వర్ణములకు శ్రమములకు ఉచితమగు కార్యముల నొనర్పుము; అను మొదలుగాఁగల భగవంతుని కట్టడలు అనేకములు గలవు. వీని ననుష్ఠించువారు సత్పురుషులేగాని ఆ కట్టడయొక్క తాత్పర్యమేదియో దానిని గమనింపవలెను.

అనఁగా చేతనుడు స్వతంత్రుఁడు గాఁడు. సర్వ స్వతంత్రుఁడగు భగవంతునకు అన్ని విధముల లోఁబడినవాఁడు. ఇట్టి జీవుఁడు, నేను పరతంత్రుఁడను అను తలంపులేకయే యేధర్మముల ననుష్ఠించినను 'ద్వ్యక్షరస్తు భవేన్మృత్యు స్త్ర్యక్షరం బ్రహ్మణః పదం। మమేతిద్వ్యక్షరో మృత్యు ర్నమమేతిచ శాశ్వతమ్' అనునటులు తాను, తనది అను సంకల్పము మృత్యుప్రాయమైనది. అంతయు భగవంతునిది యనుసంకల్పమే బ్రహ్మపదము. ఇట్టి భావమెవరియందుఁ గలదో వారిపై భగవంతుఁడు కనికరించుచున్నాఁడు. ఈ మర్మము తెలియక యథాశ్రుత గ్రాహులై స్వతంత్రుఁడై ఊరక ధర్మములమాత్ర మనుష్ఠించి నప్పటికిని, 'సర్వస్య వశీసర్వస్యేశానః' అను నటులు సర్వస్వతంత్రుఁడగు భగవంతునకు అన్యస్వాతంత్ర్యగంధముకూడ సహింపఁదగి యుండదు. కావున వీరియందు భగవంతునికి కరుణగలుగదు. ఇవి భస్మాహుతి తుల్యములై యే యుండునని పరమవైదికుల యభిప్రాయము.

'ఇమ్ము గలిగిననేమి - మేడగట్టిన నేమి' ఇత్యాదులచే ఈలోకభోగముల దూషించుచున్నారు. 'సవము చేసిననేమి' ఇత్యాదులచే ఇంద్రాది భోగములకుఁగా యజ్ఞములఁ జేసి

నను, 'అపుత్రస్య గతిర్నాస్తి' అనునటులు పుత్రసంతతి లేనివానికి సద్గతిలేదని తలంచి పుత్ర కామేష్టి యాగములచే పుత్రవంతుఁడైననుగాని, లేక వంశోద్ధారకుఁడని మఱియొకని దత్తునింగ కొన్నను సరియే; వీనిచే పునరావృత్తిగల సుఖముల సంపాదించుటయేగాక, 'యంద్గత్వాన నివర్తంతే తద్ధామ పరమం మమ' అనునటులు ఏచోటఁ బొంది తిరిగి రాగో అది నాయొక్క ముఖ్యస్థానము, అని గీతాచార్యులచే ప్రతిపాదింపఁబడిన పరమపదమును సంపాదింపఁ గలరా? లేరు అని భావము.

'రాజ్యమేలిన నేమి...' ఇత్యాదులచే, 'అష్టాభిర్లోకపాలానాం మాత్రాభిర్నిర్మితో నృపః' అనునట్లు అష్ట దిక్పాలకుల యంశములచే రాజుగఁబుట్టి రాజ్యమును పరిపాలించినను, తాను బహుజనులచే పూజింపఁబడినను, నెయ్యి వెల్లువలు గట్టునటు లన్నదాన మొసంగినను నాది యను అహంభావముతోగక యేమిచేసినను అల్పభోగముల ననుభవించునేగాక భగవత్కటాక్షమునకు పాత్రుఁడై మహానందము ననుభవించునా? అని భావము.

'గురువు తానైన నేమి...' ఇత్యాదులచే తాను ఆచార్యత్వమును బూని వేష భాషలచే గొప్పవాఁ డనిపించుకొని, కడకు మంత్రోపదేశముల నొనర్చినను పైని జెప్పిన మర్మ మెఱుంగని వానికి శ్రీరామ కటాక్షము గలదా? స్వాతంత్ర్య ముడిగిన ప్రపన్నున కొకనికే తప్ప భగవత్కటాక్ష లభ్యమగు పరమపదము ఇతరుల కెవ్వరికిని లేదని ముఖ్యాభిప్రాయము.

ప. ; * పాధా	నీ ;	నిధపా ‖	ధాసా ;	పా ;	ధపపమ ‖
; * ఏ .	మి ;	చే . . ‖	. సి ;	న ;	నే . . . ‖
పా ; ;	; ;	పాధా ‖	మాపధపా	మపధప	పమగమ ‖
మి ; ;	; ;	శ్రీ . ‖	రా . . .	. . . .	మ . . . ‖
2. మా * పాధా	నిసనీ	నిధపా ‖	ధాపా ;	పా ;	ధపపమ ‖
. * ఏ .	మి . .	చే . . ‖	. సి ;	న ;	నే . . . ‖
పాధానీ	సానీ	ధాసా ‖	ధనిసనిధప	మపధప	పమగమ ‖
మి . .	. .	శ్రీ . ‖	రా	. . . .	మ . . . ‖

3. మా * పాధా	నిసా	నిధపా ‖	ధాపా ;	పా ;	ధపపమ ‖
. * ఏ .	మి..	చే. . ‖	. సి ;	న ;	నే. . . ‖
పాధాని	సాని	ధనిసరి ‖	సని - ధనిసని	ధపమప	ధపమప ‖
మి . .	. .	శ్రీ. . . ‖	రా -	. . . .	మ. . . ‖
గమ * ప సని	ధపమా	గా ; ‖	రిగా ;	మాపమ	గరి , ‖
. . * స్వా.	మి. .	క ; ‖	రుణ ;	లే . .	; . , ‖
సా ; ;	; ;	ధనిసరి ‖	గా ; - రి	మా ;	పాధా ‖
ని ; ;	; ;	వా . . ‖	. ; - రి	ల ;	లో . ‖
మా * పధని	ధనిసా	సనిధప ‖	గాగా ;	మాపమ	గరి , ‖
. * స్వా.	మి .	క . . . ‖	రుణ ;	లే . ,	. . , ‖
సా ; ;	; ;	ధనిసరి ‖	గా ; - రి	మా ;	పాధా ‖
ని ; ;	; ;	వా. . . ‖	. ; - రి	ల ;	లో . ‖

మా * పధనీ | ధనిసరి | సనిధప || గాగా ; | మధనీ | ధమగరి ||
. * స్వా. | మి. . . | క. . . || రు ణ ; | తే . . | . . . . ||

సా ; ; | ; ; | ధ॒ని॒సరి || గమపధ-నిస | రిగరిస | ని ధపమ ||
ని ; ; | ; ; | వా . . || . . . . .-ది . | ల. . . | లా . . . ||

గమ *
. . * (నేమిచేసిన)

అ. ; * ధాపా | ధా ; | నీ ; || ; - సా ; | సనిధా | నీ ; ||
; * కా . | మ ; | మో ; || ; - హా ; | దా . . | సు ; ||

సా ; ; | ; ; | నీ రి || సనిధా ; | నీ ; | రిసనిధ ||
లై ; ; | ; ; | శ్రీ . || రా . . ; | ము ; | ని . . . ||

పమ * ధాపా | ధా ; | నీ ; || ; - సా ; | సనిధా | నీ ; ||
. . * కా . | మ ; | మో ; || ; - హా ; | దా . . | సు ; ||

సా ; ; | ; ; | ని రి || సనిధా ; | ని ; | సా ; ||
లై ; ; | ; ; | శ్రీ . || రా. . ; | ము; | ని ; ||
; * పాధా | ని సరిగ | రి - సా || ని , ధా , | ధాని | సారి ||
; * క . | ట్టు . . . | తె - . || లి , య , | తే , | . . ||
సా ; ; | ; ; | నిధపమ || గా , మా , | పధనిస | రిసనిధ ||
ని ; ; | ; ; | వా. . || రి , ల , | లో . . | . . . . ||

పమ *

. . * (నేమిచేసిన)

చ. ; * రిరి | మాగా | గారి || సారి ని | ధా ; | ని ; ||
; * గురు | పు . | తా. || నై . . | న ; | నే ; ||
సా ; ; | ; ; | సారి || గారి ; | గా ; | మా ; ||
మి ; ; | ; ; | కం. || టి కి; | మే ; | ను ; ||

; * మాధా	నీ ;	ధా ;	ధమ - గా ;	గా ;	పమగరి	‖
; * గ గ	వై ;	తో ;	. . . - చి ;	న ;	నే. . .	‖
సా ; ;	; ;	సారీ	గారీ ;	గా ;	మా ;	‖
మి ; ;	; ;	కం .	టికి ;	మే ;	ను ;	‖
; * మాధా	నీ ;	ధా ;	ధమ - గా ;	గా ;	పమగరి	‖
; * గ రు	వై ;	తో ;	. . - చి ;	న ;	నే. . .	‖
సా ; ;	; ;	; ;	; ; ;	; ;	; ;	‖
మి ; ;	; ;	; ;	; ; ;	; ;	; ;	‖
; * పాధా	నీ ;	సా ;	సనిధా ;	నీ ;	ధా ;	‖
; * ప ర	మం ;	త్ర ;	మ. . ;	న్య ;	ల ;	‖
; ధానీ	సా ;	సా ;	నీ , ధా ;	నీ ;	సా ;	‖
; ఉ ప	దే ;	శం ;	చి , న ;	నే ;	మి ;	‖

; * సాధా	నిసరిగ	రిసా	ని , ధా ,	ని ని	సా ;	
; * వర	త్యా .	. గ	రా , జ ,	నుతు	ని ;	
నిసాని	ధాపా	మా ;	గా ; ;	మాధని	ధాపా	
ద . య	తే .	ని ;	వా ; ;	రి ల .	లో .	

మా *

. * (నేమిచేసిన)

(ఇతర చరణములను ఇటులే పాడుకొనవలయును.)

అవతారిక :—ఇందు అయ్యగారు, 'తత్తోయతేత కుశలః క్షేమాయ భవమాశ్రితః। శరీరం పౌరుషం యావన్నవిపద్యేత పుష్కలమ్' అనునట్లు పురుషుఁడు సంసారమందున్నను శరీరము దుర్బలము గాకమునుపే భగవద్గుణానుభవ మొనర్చి మోక్షానంద మనెడి క్షేమమునకై ప్రయత్నింపవలెను, అని ప్రహ్లాదుఁడు చెప్పిన చందముగ కాలము వ్యర్థముగఁ బోకమునుపే శ్రీరామచంద్రుని పాదారవిందముల ధ్యానింపుము అని మనస్సంబోధనముఁ జేసి చెప్పుచున్నారు.

(21) తోడి - చాపు

ప. ప్రొద్దు పోవును శ్రీరాముని - పూని భజింపవే మనసా (ప్రొ)

అ. నిద్దురచేతఁ గొన్నాళ్లు విషయ - బుద్ధులచేతఁ గొన్నాళ్లు ఓ మనసా (ప్రొ)

చ. ప్రొద్దునలేచి త్రితాపములను నరులఁ - బొగడిపొగడి కొన్నాళ్లు పట్టి
యొద్దురీతిఁ గన్నతావుల భుజియించి - యేమి తెలియకయే కొన్నాళ్లు
ముద్దుగఁదోఁచు భవసాగరమున - మునిఁగి తేలుచుఁ గొన్నాళ్లు
పద్దుమాలిన పామరజనులతో వెఱ్ఱి - పలుకులాడుచుఁ గొన్నాళ్లు ఓ మనసా (ప్రొ)

2. ముదమున ధన తనయాగారములఁ జూచి - మదముచేతఁ గొన్నాళ్లు అవి
చెదరినయంత శోకార్ణవగతుఁడై - చింతఁ జెందుటయుఁ గొన్నాళ్లు
ఎదుటిపచ్చఁ జూచి తాళలేక తా - నిలను దిరుగుట కొన్నాళ్లు
ముదిమది దప్పిన వెఱ్ఱితనముచే - ముందు వెనుక తెలియకయే కొన్నాళ్లు (ప్రొ)

3. యాగాది కర్మములను జేయవలెనని - యలసటచేతఁ గొన్నాళ్లు అందు
రాగలోభములతో నపరాధములఁ జేసి - రాజసమునఁ గొన్నాళ్లు
బాగుగ నామకీర్తనములు సేయుటే - భాగ్య మనక కొన్నాళ్లు
త్యాగరాజనుతుఁడైన శ్రీరాముని - తత్త్వము తెలియకయే కొన్నాళ్లు (ప్రొ)

ప్రతిపదార్థము.

ఓ మనసా - ఓ మనసా
నిద్దురచేతన్ - నిద్రచేత
కొన్నాళ్లు - కొన్ని దినములు
విషయబుద్ధులచేతన్ - విషయములం దాశచేత
కొన్నాళ్లు - కొన్ని దినములు
ప్రొద్దుపోవును - కాలము గడచును (గనుక)
శ్రీరామునిన్ - శ్రీరాముని
పూని - పట్టుదల గలిగి
భజింపవే - సేవింపుమా
ప్రొద్దునన్ - ఉదయమున
లేచి - లేచి
త్రితాపములను - తాపత్రయముచేత
నరులన్ - మనుష్యులను
పొగడిపొగడి - కొనియాడి కొనియాడి
కొన్నాళ్లు - కొన్ని దినములు
పట్టియెద్దురీతిన్ - దొంగగొడ్డు చందమున

కన్నతావులఁ - గాంచిన తావులందు

భుజియించి - తిని

ఏమి తెలియక - ఏమియుఁ దెలియక

కొన్నాళ్లు - కొన్నిదినములు

ముద్దుగఁ దోఁచు భవ సాగరమునఁ - ప్రియముగఁ గనిపించునట్టి సంసారమను సముద్రమునందు

మునిఁగి తేలుచుఁ - పడిలేచుచు

కొన్నాళ్లు - కొన్నిదినములు [మూఢ జనులతోఁ

పద్దుమాలిన పామర జనులతోఁ - మరియాదలేని

వెఱ్ఱిపలుకులు - పిచ్చిమాటలు

ఆడుచుఁ - పలుకుచు

కొన్నాళ్లు - కొన్నిదినములు (ప్రొద్దుపోవును)

ముదమునఁ - సంతోషముచేత

ధన తనయాగారములు - ద్రవ్యములను పుత్రులను గృహములను

చూచి - చూచి

మదముచేతఁ - గర్వముచేత

కొన్నాళ్లు - కొన్నిదినములు

అవి - ఆ ధనాదులు

చెదరిన యంతఁ - పోయిన తోడనే

శోకార్ణవగతుఁడై - దుఃఖసముద్రమునఁ బడినవాఁడై

చింతఁ జెందుటయుఁ - చింతిల్లుటయు

కొన్నాళ్లు - కొన్నిదినములు

ఎదుటివచ్చుఁ - ఎదుటివారి క్షేమమును

చూచి - చూచి

తాళలేక - సహింపక

తాఁ - తాను

ఇలను - భూమియందు

తిరుగుట - సంచరించుట

కొన్నాళ్లు - కొన్నిదినములు

ముదిన్ - ముసలితనమునందు
మదితప్పినన్ - చిత్తస్వాధీనత తప్పఁగ
వెఱ్ఱితనముచే - కోపముచే
ముందువెనుక తెలియకయే - మంచి చెబ్బర తెలియకయే
కొన్నాళ్లు - కొన్ని దినములు (ప్రొద్దు పోవును)
యాగాదికర్మములను - యజ్ఞము మొదలగు కార్యములను
చేయవలెనని - ఒనర్చవలయునని
అలసటచేతన్ - శ్రమముచేత
కొన్నాళ్లు - కొన్ని దినములు
అందున్ - అందు
రాగలోభములతోన్ - కోరికతోను, మోహముతోను
అపరాధములన్ - తప్పులను

చేసి - ఒనర్చి
రాజసమునన్ - రాజసముచేత
కొన్నాళ్లు - కొన్ని దినములు
బాగుగన్ - చక్కఁగ
నామకీర్తనములు - భగవన్నామ స్తోత్రములు
చేయుట - ఒనర్చుట
భాగ్యము అనక - అదృష్టము అని భావింపక
కొన్నాళ్లు - కొన్ని దినములు
త్యాగరాజనుతుండైన శ్రీరాముని తత్త్వము - త్యాగరాజుచే కొనియాడఁబడు భగవంతునియొక్క నిజమైనస్థితి
తెలియకయే - గోచరింపకయే
కొన్నాళ్లు - కొన్ని దినములు (ప్రొద్దుపోవును)

విశేషార్థము :— 'పుంసోవర్ష శతంహ్యాయుస్తదర్ధంచాజితాత్మనః । నిష్ఫలం యదసౌరాత్ర్యాం శేతేఽన్ధం ప్రాపితస్తమః ॥ ముగ్ధస్య బాల్యే కైశోరే క్రీడతో యాతి వింశతిః ।

జరయా గ్రస్తదేహస్య యాత్యేకల్పస్య వింశతిః॥ దురాపూరేణ కామేన మోహేనచ బలీయసా। శేషం గృహేషు సక్తస్య ప్రమత్తస్యాపయాతిహి ' అనఁగా పురుషునకు నూఱు సంవత్సరము లాయుస్సు గలిగియున్నను, అందు నిద్రచేత నేఁబదివర్షములు, బాల్య కౌమారములచేత నిరువదివర్షములు, ముసలితనముచేత నిరువదివర్షములు, కామమోహములచేతను పదివర్షములు గడచుచున్నవి, అని ప్రహ్లాదుఁడు చెప్పినటులు అయ్యగారును కాలచక్రమునకు తిరుగుటయే స్వభావము ; అది నిలువదు ; అందు పామరులు దుర్విషయములచేతనే దినములు గడపుకొనుచున్నారు. ఓ మనసా ! 'బాలస్తావ త్క్రీడాసక్తస్తరుణస్తావ త్తరుణీ సక్తః। వృద్ధస్తావ చ్చింతాసక్తః పరే బ్రహ్మణి కోపి నసక్తః ' అనఁగా బాలుర కాటపాటలయందాసక్తి, యౌవనముగల వానికి స్త్రీభోగములయందు ప్రీతి, ముసలివానికి ధనధాన్యాదులయందాశ, ఇందఱకు నిన్ని తెఱంగుల నాశయున్నది కాని పరబ్రహ్మమం దెవనికిని నాశ లేదు, అని శంకరభగవత్పాదులవారానతిచ్చినటులు, నీవు దుర్విషయములచే కాలము గడపక శ్రీరామభజనతోనే కాలక్షేపము చేయుమనుచున్నారు. 'ముద్దుగఁ దోఁచు భవ సాగ

రమునక' అనుటచే ఈ సంసారము సకల కష్టములకు మూలమై, ఇం దనుభవించు కష్టములు నరకమందైనను ఉన్నవో లేవో అని శంకింపఁదగియున్నను, 'కోన్వర్థతృష్ణాం విసృజేత్ । ప్రాణేభ్యోఽపి గరీయసీమ్' అని తన ప్రాణ నాశనమునకైనను ఒప్పించి ధనార్జనమున ఆసక్తియు, తద్ద్వారముగ భోగమునం దభిరుచియుఁ గల్పించుచు తేనెఁ బూసికొని ఆకు నాకినట్లు పర్యవసానమున నించుకంత సుఖమును గల్పించునదియై పామరులకు ముద్దులు గులుకుచున్నదే! ఆహా! ఈ సంసారక్రౌర్య మేమని చెప్పవచ్చునని ఆశ్చర్య మొందుచున్నారు.

'నామకీర్తనములు సేయుట భాగ్యమనక' అనుటచే క్రియాకలాపములచే ఆడంబరముగఁ గనుపించు యజ్ఞాదుల నొనర్చి దానిచేత కీర్తి ప్రతిష్ఠల సంపాదించి కొందఱు నిష్కించనులై గుట్టుగ భజనచేసికొను భాగవతుల యనుష్ఠానము అంత గొప్పదిగాదని భ్రమించుచున్నారు. వారి యభిప్రాయమును నిరాకరించి మనుజునకు భగవద్భజనమునకన్నఁ బరమభాగ్యము లేదని సిద్ధాంత మొనర్చుచున్నారు.

ప. ; * సరి | గా ; || గా , | ధా ; || నిసా | ; - నిరి || సనిధా ; | ధపమాగా ||
; * ప్రొ | ద్దు ; || పో , | వు ; || ను . | ; - శ్రీ . || రా . ; | ము . . ని ||

, రి * సరి | గారి || సాని | ధానీ || సా , | ; - ధ ప || మాగ | గరిసా ||
, రి * పూ | ని భ || జిం . | . ప || వే , | ; - మన || స . | . . . ||

; *
; * (ప్రొద్దుపోవును)

అ. ; * సి | సాసా || సా , | సా - సా || సనిధా ; | ధా ; || ; - సి | సా సా ||
; * ని | ద్దుర || చే , | త - గొ || న్నా . ; | ళ్లు ; || ; - వి | ష య ||

; * సి | సాసా . || సనిధా ; | ధా - ధప || గ రీ | సా - సా || నిధా | ధపమగ ||
; * బు | ద్ధు ల || చే . . | త - గొ || న్నా . | ళ్లు - ఓ || మన | స . . . ||

రిని*
. . * (ప్రొద్దుపోవును)

చ. ; * ధ | పామా ‖ పా , | మగమా ‖ ధధా | గాధా ‖ ధని | సాధా ‖
; * యా | గా ది ‖ క , | ర్మ.ము ‖ ల ను | జే య ‖ వలె | న ని ‖

; * ధని | సాసా ‖ సా , | సా-సా ‖ సనిధా ; | ధా - ; ‖ ; , | సాసా ‖
; * యల | స ట ‖ నే , | త - నా ‖ స్నా. ; | ళ్లు - ; ‖ ; , | అందు ‖

; * ధ | గాధా ‖ ధగా | రీసా ‖ ధని | సాసా ‖ నిధా | రీసా ‖
; * రా | గ లో ‖ భము | లత్రో ‖ సక | రాధ ‖ ములు | జేసి ‖

; * సా | సాసా ‖ నిధా | పమగా ; ; ‖ ప రీ | సా ; ‖ ; , | ; , ‖
; * రా | జ స ‖ ముస | గో . . ; ; ‖ స్నా. | ళ్లు ; ‖ ; , | ; , ‖

; * ధ | పామా ‖ పా , | మగమా ‖ ధగా | గాధా ‖ ధని | ధ ప ధా ‖
; * బా | గ గ ‖ నా , | మ. కీ ‖ ర్త న | ము లు ‖ నే . | యు. జే ‖

; * ని | సాసా ‖ సా , | సా - సా ‖ సనిధా ; | ధా ; ‖ ; , | ; ; ‖
; * భా | గ్యము ‖ న , | క - లా ‖ స్నా.. ; | ళ్లు ; ‖ ; , | ; ; ‖

; * ధ | ధా గా || , రీ | సాసా || ; - ధని | సాసా || నిధా | సిసా ||
; * త్యా | గ రా || , జ | నుతు || ; - డై | న శ్రీ || రా. | ముని ||

; * ని | సాసా || సనిధా ; | నిసా || ని సని | ధపమగ || మపమ | గ రి సా ||
; * త | త్త్వము || తె. లి ; | యక || యే. . | కా. . . || నా౽. | ళ్లు. . ||

, ని *
, , * (ప్రారంభింపుము)

(ఇతర చరణములను ఇటులే పాడుకొనవలయును.)

అవతారిక :— ఇందు అయ్యగారు సామాన్యులవలె ఫలాపేక్ష గలిగి భగవద్ధ్యానమొనరించుట భగవంతునకు ఆయాసము గలిగించుటయే యగును ; కావున నిష్కామముగా ధ్యానించుటయే శ్రేయమని నిరూపించుచున్నారు.

(22) తోడి - త్రిపుట

ప. నే మొఱఁబెట్టిన మదిలోన - నీ కాయాసమేలరా (నే)

అ. ఈ మానవాధములను గోరి - యెల్ల వారలవలె నుండకయు (నే)

చ. తపమొకటి యొనరఁ జేసిననో - దానం బొకటి యడిగిననో
కపటాత్ముఁడనై పలికిననో - కలిహర త్యాగరాజనుత (నే)

ప్రతిపదార్థము

ఈ మానవాధములను - నీచులగు నీ మనుష్యులను
కోరి - కోరి
ఎల్లవారలవలెన్ - అందఱవలెను
ఉండకయున్ - ఉండకగూడ
నేన్ - నేను
మొఱఁబెట్టినన్ - ప్రార్థించఁగా
నీకున్ - నీకు
మదిలోనన్ - మనస్సులోపల
కాయాసము - శ్రమము
ఏలరా - ఎందులకురా
తపము ఒకటి - ఒకతపస్సు
ఒనరన్ - ఒప్పునట్లు
చేసినన్ ఓ - చేసినకైనఁ గదా
దానంబు ఒకటి - ఒకదానంబు

అడిగినఁ ఓ - అడిగినట్లైనఁగదా
12 కపటాత్ముఁడను ఐ - కుటిలమనస్సు గలవాఁడనై
పలికినఁ ఓ - పలికినట్లైనఁగదా
కలిహర - పాపమును పోఁగొట్టువాఁడా

త్యాగరాజనుత - త్యాగరాజుచే కొనియాడఁబడు
రామా (నీ మనస్సునకు శ్రమమా ? అట్లు లేనపుడు
నే మొఱఁబెట్టిన నీ కాయాసమేలర)

విశేషార్థము : ఇందు 'మానవాధములు' ఇత్యాదులచే మనుజుఁడు నరస్తుతిని జేయుట చాల పాపము ; తన శక్తికొలఁది, 'జిహ్వే కీర్తయ కేశవం' అనునటులు భగవంతుని కీర్తించుట చాల సుకృతము. అందు 'ఆర్తో జిజ్ఞాసురర్థార్థీ' అనునటులు పోయిన యైశ్వర్యము రావలయునని కోరువాఁడు, ఆత్మస్వరూపము నెఱుంగఁదలఁచినవాఁడు, సహజ దరిద్రుఁడై ఐశ్వర్యమును గోరువాఁడు, మఱియు వారివారి ఆపదలను బోఁగొట్టు మనువారు అను వీరందఱును దేవుని నోరారఁ గీర్తించి ధ్యానించుచున్నారు గాని ఇట్టి వారలు అంతటి యుత్తమాధికారులు కారని జ్ఞానులయొక్క మతము.

Part - I నిరుపాధికబంధు వగు భగవంతుని స్వభావముగనే ధ్యానింపవలసి యుండఁగ, తమ తమ కార్యముల నెఱవేర్చుకొనుటకుఁగాను కూలికి నమృతముఁ ద్రాగిన చందముగ నుపాసించుచున్నారనియు ; నిరుపాధికబంధువై అడుగకయే యిచ్చునట్టి మహోదారుఁడగు

భగవంతుని అడిగినయెడల వాని మనస్సు కష్టపడుననియు నెంచి, 'తపమొకటి...' ఇత్యాదులచే నొక ఫలము నుద్దేశించి తపము చేయుటయు, దేవునివలన తానొక యీవిని బొందుటకై వాని నాశ్రయించుటయు, మదియం దొకటి పెట్టుకొని దానిని వెలిపుచ్చక కపటప్రపన్నుడై యుండుటయు అను నిట్టి దుశ్చేష్టలు భగవంతుని మనస్సునకు ఆయాసమును గలిగించునవియే. అట్లుగాక స్వరూపానుగుణముగ అయ్యగారు శ్రీరాముని ధ్యానించునపుడు వాని కాయాసము గలుగుటకు కారణము లేదనిభావము.

ప.	సరి	‖ గమ-పా-మా	గా ;	రీసా	‖ , ని - ధ్ధాసీ	సా ;	సనీ - *
	నే .	‖ . . . -మొ-అ	బె ;	ట్టిన	‖ , . . - మది	లో ;	న . - *
2.	సరి	‖ గమ-పమపమ	,,	,,	‖ ,,	,,	,, *
	నే .	‖ . . . -మొ . అ	,,	,,	‖ ,,	,,	,, *
1.	సరి	‖ గమ-పదధప	పమాగ	గాగరి	‖ సరిసరిగమ	రిగారి	సని *
	నీ .	‖ . . . - కా. .	యా .	సము.	‖ ఏ. . .ల .	రా. .	. . * (నే)
2.	సరి	‖ గమ-పధనిధ	పమగ రి	మగగరి	‖ సరిసరిపమ	రిగారి	సని *
	నీ .	‖ . . . - కా. .	యా. .	స . ము	‖ ఏ. . .ల .	రా. .	. . * (నే)

3.	సరి	గమ-పధనిసే	నిధనిధ	పమగరి	,,	,,	,,	*
	నీ.	. . -కా . .	యా . .	స .ము	,,	,,	,,	* (నే)
4.	సరి	గమ-పధ నిసే	రిస-సని	ధప-పమ	గరి - సరిసరి	పమగా	, రి -	*
	నీ.	. . . - కా . .	యా-. .	స. - ము	ఏ. - . . ల.	రా. .	, . -	* (నే)
అ.	పా	ధా - నీసా	నీ - సా	; - సా	రీ - సరిరిస	సరిగరి	సని -	*
	ఈ	. - మా.	న - వా	; - ధ	ము- ల.ను.	గో. . .	రి . -	*
	సా	;-ధనిసరిగా; ;	స-రీని	సా - సా	,,	,,	,,	*
	ఈ	;-మా . . . ; ;	న-వా	. - ధ	,,	,,	,,	*
	సరి	గరిరిస - సని	ధా - నీ	సా - సరి	సరి - సనిధప	పమగరి	సని	*
	ఎ.	. . ల్ల . . - వా	. - ర	అ - వ.	లె. - నుం. .	డ . క.	యు.	*
చిట్ట.	సా	రిగమప - పమ	గరిసని	ధధ-ధని	సా , రి - గమ	గ - రిసని	ధని	*
	సా	రిగమప - ధప	పమగరి	సని-ధని	సా , . - ,,	,,	,,	*

సా || రిగమప - ధని | ధపపమ | గరిసని || సా , - ,, | ,, | ,, *
సా || రిగమపే - ధని | సానిధ | మగరిని || సా , - ,, | ,, | ,, *
సా || రిగమగరిస | నిధనిస | రి-గమప || ధ-పపధ-నిసే | నిధపమ | గమ *
పధ || నిసేరిసేసేరి | గేమేగా | రి-గేరిసే || నిధ-సేనిధప | మ-పమగ | రి ని *

చ. సా || రి - గమ - పమ | గరిసా | రి - రి || గామప - మగ | రిసా | , ని - *
త || ప- మొ - క . | టి.యొ | న - ర || జే . . - సి. | నన్నో | , . . - *

ధా || ; - సే ; | రిసా | సా-సా || రిగారి | సాసా | ; *
దా || ; -నం; | బాక | టి-య || డిగి న | న్నో . | ; *

పా || ధానీసా | నీ - సా | ; - సా || రి - గేరిరిసే | సేరిగేరి | సేని *
క || పటాత్మ్మ | డ- నై | ; - ప || లి - కి .న . | న్నో . . | . . *

సేరి || సేరి - రినిధా | నిసా | సా-నిసే || నీ - ధపమగ | పమగరి | సని *
క . || లి . -హ. ర | త్యా | గ -రా || . . -జ. . . | ను. త. | . . *

అవతారిక :— ఈ కీర్తనమువలన, 'భక్త్యాత్వనన్యయా లభ్యః' అనునట్లు భగవంతుఁడు నిర్మలమగు భక్తికి సులభుఁడనియు, భక్తుల నెట్లైనను కాపాడుననియు మనస్సంబోధనముఁ జేసి అయ్యగారు చెప్పుచున్నారు.

(23) తోడి - చాపు.

ప. ఎందుదాఁగినాఁడో ఈడకురా - నెన్నఁడు దయ వచ్చునో ఓమనస

అ. ఎందుకుఁ జపలత వినవే నా మనవిని - ముందటివలె భక్తులఁ బోషించుట (ఎందు)

చ. అలనాఁడు కనకకశిపుఁడు సిందారు - చలముఁ జేసి సుతుని సకల బాధలఁ బెట్టఁగ మదిని దాళక ని - శ్చలుఁడైన ప్రహ్లాదుకొఱకుఁ గంబములోపల నుండఁగలేదా యారీతి నేఁ (కెందు)

2. మును వారివాహవాహనతనయుఁడు మద - మున రవిజుని జాలఁ గొట్టుటఁ జూచి మనసు తాళఁజాలలేక ప్రేమ - మునఁ బాలనము సేయఁ దాళతరువుమఱుఁగున నిల్వఁగలేదా యారీతిని నేఁ (డెందు)

(డెందు)

3. తొలిజన్మములనాఁడు చేసిన - దుష్కర్మముల నణఁగను జేయ నాఱు శ
త్రులనుబట్టి పొడిసేయ నదియుఁగాక - యిలను జంచల విరహిత నిజభక్త జ
నులను త్యాగరాజును రక్షింప నేఁ (డెందు)

ప్రతిపదార్థము.

ఓ మనసా - ఓ మనస
శ్రీరాముఁడు - శ్రీరామచంద్రుఁడు
ఎందుఁ - ఎచ్చోట
దాఁగినాడు ఓ - దాఁగియున్నాఁడో
ఈడకుఁ రాఁ - ఇక్కడకు వచ్చుటకు
ఎన్నఁడు - ఎప్పుడు
దయవచ్చునో - కృపగలుగునో
చపలత - కలవరము
ఎందుకుఁ - ఏటికి
నా మనవిని - నా విజ్ఞాపనమును
వినవే - వినుమా
మున్పటివలెఁ - పూర్వమునందువలె
భక్తులఁ - భక్తులను
పోషించుటకుఁ - కాపాడుటకు
(నేఁ డెందు దాఁగినాఁడో)
ఆలనాఁడు - అప్పుడు
కనక కశిపుడు - హిరణ్యకశిపుఁడు
నిండారు చలముఁ చేసి - ఎక్కువగ ద్వేషించి
సుతునిఁ - కుమారుఁడైన ప్రహ్లాదుని
సకల బాధలఁ - అన్ని కష్టములను

పెట్టన్ కన్ - పెట్టఁగ

మదిన్ - మనస్సునందు

తాళక - దేవుఁడు సహింపక

నిశ్చలుఁడైన ప్రహ్లాదుకొఱకున్ - చలింపని మనస్సు గల ప్రహ్లాదునికొఱకు

కంబములోపలన్ - స్తంభములోపల

ఉండన్ కన్ లేదా - ఉండలేదా

ఆ రీతిన్ - ఆ చందమున

నేఁడు - ఈ దినమున (ఎందుదాఁగినాఁడో)

మును - మునుపు

వారివాహ వాహన తనయుఁడు - ఇంద్రుని కుమారుఁడగు వాలి

మదమునన్ - గర్వముచేత

రవిజునిన్ - సుగ్రీవుని

చాలన్ కొట్టుటన్ - మిక్కిలి బాధించుటను

చూచి - చూచి

మనస్సు - (భగవంతుని) మనసు

తాళఁజాలలేక - ఓర్వఁజాలక

ప్రేమమునన్ - కరుణతో

పాలనముసేయన్ - కాపాడుటకు

తాళతరువు మఱుఁగునన్ - తాటిచెట్టు చాటున

నిల్వన్ కన్ లేదా - నిలిచియుండలేదా

ఆ రీతిన్ - ఆ విధమున (నేఁడెందు దాఁగినాఁడో)

తొలిజన్మములన్ - పూర్వ జన్మములందు

నాఁడు - అప్పుడు

చేసిన దుష్కర్మములన్ - చేసినట్టి పాపములను

అఱఁగను చేయన్ - అఱఁగఁద్రొక్కుటకును

ఆఱు శత్రువులను - కామక్రోధాదులగు ఆఱు శత్రులను

పట్టి - పట్టి

పొడిసేయన్ - నశింపఁజేయుటకును

అదియుఁగాక - అదియే గాక త్యాగరాజును - త్యాగరాజుని

ఇలను - భూమియందు [తన భక్తకోటిని రక్షింపఁగ - కాపాడుటకు

చంచలవిరహిత నిజభక్త జనులను - స్థిరచిత్తముగల (నేఁ డెందు దాఁగినాఁడో)

విశేషార్థము :— 'సర్వగత్వా దనన్తస్య స ఏవాహమవస్థితః' అనునట్లును, 'ఈశావాస్యమిదగ్ం సర్వం యత్కించ జగత్యాం జగత్' అనునట్లును భగవంతుఁడు సర్వవ్యాపియై అన్నిటను నిండియున్నవాఁడు. ఆ కారణముచేత జీవుని కాపాడుటకై భగవంతుఁడు రాలేదని జీవుఁడు చింతపడవలసిన యావశ్యకము లేదు. ప్రత్యక్షముగ భగవంతుని రూపమును సేవింపవలెనన్న ఆయా సమయోచితముగ భగవంతుఁడు అవతారమునెత్తి జీవునికి దర్శనమిచ్చుచున్నాఁడని అయ్యగారు మనస్సంబోధనముచేసి తెలుపుచు ప్రహ్లాదాది భక్తుల విషయముల నుదాహరింపుచున్నారు.

ప్రహ్లాదుని హిరణ్యకశిపుఁడు బాధించునపుడు, 'తన్ను నిశా...' అనునట్లు ప్రహ్లాదుఁడు తాను బాధనొందక తన్ను బాధించుటకై యుపయోగించిన వస్తువులును భగవదాత్మకము లైనవిగ నుండుటచే భగవంతునితోపాటుగ నవియుఁ దన కనుకూలము లైనవేయని నిశ్చల

చిత్తుండై యుండెను. అపుడు తన సర్వాన్తర్యామిత్వమును వెలిపుచ్చుటకును, ప్రహ్లాదుని వాక్యమును సత్యముగఁ జేయుటకును తత్కాలోచితముగ నరసింహాకృతిని బూని సేవ యొసంగెను.

మఱియు సుగ్రీవుఁడు వాలిచేఁ గొట్టఁబడినవాఁడై యెచ్చటను నుండుటకు సాధ్యపడక, ఋషి శాపముచే వాలి వచ్చుటకు సాధ్యము గాకుండిన, ఋశ్యమూకపర్వతమును జేరి తన కిఁకమీఁద లోకములోని భోగభాగ్యముల ననుభవించుటకు నేవిధమైన యుపాయమును లేదని నిశ్చయించుకొని స్వాతంత్ర్య శూన్యుఁడై యుండినందువలన శ్రీరామచంద్రుఁడు కరుణించి వాని శత్రువైన వాలిని జంపి రక్షించెను.

అటులే జీవుని రక్షించుటకై వారివారి కర్మములు నశించినంగాని భగవంతుని దర్శించుటకు వారి కభిరుచి పుట్టనందున అంతవఱకు వేచియుండవలెననియు, జీవునికి కర్మములు తీరి భగవంతుని రూపమునం దాశగలిగి భగవంతుని రక్షణమును జీవుఁడొప్పుకొన్న స్థిరచిత్తము గల భక్తులకు, దాఁగియున్నవాఁడు తటుక్కున వచ్చినట్టులె దేవుఁడు వచ్చి సేవ నొసంగు ననియు, మనస్సంబోధనము చేసి ఇట్టి పరమ వేదాంతమును అయ్యగారు వెల్లడించుచున్నారు.

ప. ; ; * సా	| రీ ; సా ;	|| ; - సాన్నీ	| నీధా - నీనీ	||
; ; * ఎం	| దు; దా ;	|| ; - గి .	| నా. - . .	||
సా ; ;	| ; ; - ధాన్నీ	|| సా ; ;	| సారీ - సారీ	||
డో ; ;	| ; ; - శ్రీ .	|| రా ; ;	| . . - ము.	||
రిససన్ని * సా	| రీ ; సా ;	|| ; - సాన్నీ	| నీధా - నిసరిస	||
. . . . * డెం	| దు ; దా ;	|| ; - గి .	| నా. -	||
నిధధా ;	| ; ; - ధాన్నీ	|| సా ; ;	| సారీ - సారీ	||
డో . ;	| ; ; - శ్రీ .	|| రా ; ;	| . . - ము.	||
రిససన్ని * సా	| రీ ; సా ;	|| ; - సాన్నీ	| ధన్నిసరి - సన్నిధన్ని	||
. . . . * డెం	| గు; దా ;	|| ; - గి .	| నా. . . -	||
నిధా , ;	| ; ; - ధాన్నీ	|| సా ; ;	| సారీ - సారీ	||
డో. , ;	| ; ; - శ్రీ .	|| రా ; ;	| . . - ము .	||

రిససని̣ * సగ | రీ ; సా ; || ; - సాని̣ | ధ̣ని̣సరి - సని̣ధ̣ని̣ ||
. . . . * డెం | దు; దా ; || ; - గి . | నా. . . - . . . . ||

ని̣ధా̣ , ; | ; ; - ధా̣ని̣ || సాసారీ | రీగారీసా ||
డో. , ; | ; ; - ఈ . || డ కు . | రా. . . ||

రీని̣ * సగ | రీ ; సా ; || ; - సాని̣ | ధ̣ని̣సరి - సని̣ధ̣ని̣ ||
. . * డెం | దు; దా ; || ; - గి . | నా . . - . . . . ||

ని̣ ధా̣ , ; | ; ; - ధా̣ని̣ || సాసారీ | గమపమ - గామా ||
డో. , ; | ; ; - ఈ . || డ కు . | రా. . . - . . ||

మాగా * గా | పమగా - రీ ; || సరీ - రిసని̣ | ధ̣ని̣సరి - సని̣ధ̣ని̣ ||
. . * డెం | దు. . -దా; || . . - గి. . | నా. . . - . . . . ||

ని̣ధా̣ , ; | ; ; - ధ̣ని̣సరి || గాగా ; | గమపమ - గమపమ ||
డో. , ; | ; ; - ఈ. . . || డ కు ; | రా. . . - . . . . ||

మగగా * మప	మపధా - ధపపమ	గమగ - రిసని	ధనిసరి - సనిధని
. . . * డెం	సు . . - దా . .	. . . . - గి . .	నా . . . - . . . .
నిధా , ;	; ; - ధనిసరి	గాగా ;	గమపమ - గమపధ
డో . , ;	; ; - ఈ . . .	డ కు ;	రా . . . - . . . .
నీ ; * ధని	ధా ; - ధపామ	గమా - రిసని	ధనిసరి - సనిధని
. ; * డెం	సు ; - దా . .	. . . . - గి . .	నా . . . - . . . .
నిధా , ;	; ; - ధనిసరి	గాగా ;	గమపమ - గమపధ
డో . , ;	; ; - ఈ . . .	డ కు ;	రా . . . - . . . .
నీ , ధ * ని	సా ; - నిధపమ	గమగ - రిసని	ధనిసరి - సనిధని
. , . * డెం	సు ; - దా . .	. . . . - గి . .	నా . . - . . . .
నిధా , ;	; ; - ధనిసరి	గాగా ;	గమగమ - గమపధ
డో . , ;	; ; - ఈ . . .	డ కు ;	రా . . . - . . . .

నీ , ధ * నీ | సా ; - నిధపమ || గమగ - రిసని | ధనిసరి - సనిధని ||
. , . * డెం | దు ; - రా . . || . . . . - గి . . | నా . . - . . . . ||

నిధా , ; | ; ; - ధనిసరి || గమపధనీ | ధనిసరి - గరిగస ||
డో . , ; | ; ; - ఈ . . . || డ . కు . . | రా . . - . . . . ||

సనిధని * రిస | నిధ నిధ - ధపపమ || గమగ - రిసని | ధనిసరి - సనిధని ||
. . . . * డెం | గు . . . - రా . . || . . . - గి . . | నా . . - . . . . ||

నిధా , ; | ; ; - ధానీ || సాసారి | గామాగా ; ||
డో . , ; | ; ; - ఈ . || డ కు . | రా . . ; ||

గా ; * మా | ప ధపా - ధపమా || మగగా ; | పమగా - రి ; ||
. ; * డె | న్న . . - దు . || డ . యు ; | వ . . - చ్చు ; ||

సా ; ; | ; ; - ధనిసరి || గాగా ; | గమపమ - గమపమ ||
నో ; ; | ; ; - ఈ . . . || డ కు ; | రా . . . - . . . . ||

మగగా * మా	ధా ; - నీ ;	ధా , మా ,	గా ; - పమగా
. . . * నె	న్న ; - డు ;	డ , య ,	వ ; - చ్చు .
రీసారీ	గామా - పాధప	పమగా ;	సారిగ - సా ;
నో . .	. . - ఓ . .	మ . న ;	సా . . - . ;
రీస్ * సా	రీ ; - సా ;	; - సాన్నీ	నీధా - నీ ;
. . * ఎం	దు ; - రా ;	; - గి .	నా . - . ;
సా ; ;	; ; - ; ;	; ; ;	; ; - ; ;
డో ; ;	; ; - ; ;	; ; ;	; ; - ; ;
అ. ; ; * ధా	పా ; - మాపా	మాగామా	నినిధా - పా ;
; ; * ఎం	దు ; - కు .	చ ప .	ల . . - త ;
ధా ; - పధ	నీ ; - ధానీ	సాసానీ	సా ; - సా ;
. ; - విన	వే ; - నా .	మ న .	వి ; - ని ;

; ; * ధా | పా ; - మాపా || మాగామా | నినిధా - పా ; ||
; ; * ఎం | దు ; - కు . || చ ప . | ల. . - త ; ||

ధా ; - పధ | నీ ; - ధానీ || సాసానీ | సా ; - సనిధని ||
. ; - విన | వే; - నా. || మ న . | వి ; - ని . . . ||

సా ; * సని | ధాపామాపా || మాగామా | నినిధా - పా ; ||
. ; * ఎం | దు . కు . || చ ప . | ల. . - త ; ||

ధా ; - పధ | నీ ; - ధనిసని || సాసానీ | సా ; - సనిధని ||
. ; - విన | వే; - నా. . || మ న . | వి ; - ని . . . ||

సారీ * గరి | నిసరిస - ధనిసని || ధపమగమా | నినిధా - పా ; ||
. . * ఎం | దు. . . - కు. . . || చ. ప . . | ల. . - త ; ||

ధా ; - పధ | నీ ; - ధనిసని || సాసానీ | సా ; - సనిధని ||
. ; - విన | వే; - నా . . || మ న . | వి ; - ని . . . ||

సాం ; * నిస	గగరి - రిసాం	సాంసాంనీ	ధా , ని - సాం ;
. ; * ముం	ద . . - టి.	వ లె .	భ , . . . ;
నీధా ;	పధనిధ - ధపపమ	పపమా , గ	గరి , - సా ;
ష్టుల ;	బో . . -	షిం . , .	చు . , - ట ;
సాం ; * నిస	గగరి - రిసాం	సాంసాంనీ	ధానీ - సాంరిసా
. ; * ముం	ద . . - టి .	వ లె .	భ . - . . .
నీధా ;	పధనిధ - ధపపమ	ధపపమమగ	రిగమగ - గరిరిస
ష్టుల ;	బో . . -	షిం	చు . . - ట . . .

సా , ని *

. , . * (కెంటు దాఁగినాఁడో)

చ. ; ; * మగ	మా ; పా ;	ధానీ ;	నిదధా - పా ;
; ; * అల	నా ; డు ;	క న ;	క . . - క ;

మాపా ;	మాగా - మపధప ‖	పమగా ;	రీ ; సా ; ‖
శి వు ;	డు . -నిం. . . ‖	డా . ;	. ; రు ; ‖
; ; * మగ	మా ; పా ; ‖	ధానీ ;	నిధధా - పా ; ‖
; ; * అల	నా ; డు ; ‖	క న ;	క . . - క ; ‖
మాపా ;	మాగా - మపధప ‖	పమగమపధ	పమగా - రీ ; ‖
శి వు ;	డు . -నిం. . . ‖	డా	. . . -రు ; ‖
సా ; * మగ	మా ; పా ; ‖	ధానీ ;	ధానీ - ధనిసా ‖
. ; * అల	నా ; డు ; ‖	క న ;	క . - క . . ‖
సనిధనిసా	సనిధని - సాసా ‖	సనిధాపా	పమగా - రీ ; ‖
శి . వు. .	డు. . . - నిం . ‖	డా . .	. . . -రు ; ‖
సా ; * గరి	గా ; - సా ; ‖	రీస్నీ ;	సరిసా - సానీ ‖
, ; * చల	ము ; - చే ; ‖	. సి ;	సు. . - తు. ‖

ధానీధా	; ; - గామా	గారీ ;	సా ; రీసీ
ని . .	; ; - స .	కల ;	బా ; . .
గారీ ;	గా ; సా ;	సారీసీ	సా ; - సాసీ
ధ ల ;	బె ; ట్టు ;	గ . .	మ ; - ది .
ధానీధా	; ; - ధా ;	నీనీ ;	సా ; - ; ;
ని . .	; ; - తా ;	శక ;	ని ; - ; ;
; ; * స రి	గా ; మా ;	ధా ;	నీ ; - సా ;
; ; * శ్చలు	దై ; న ;	ప్ర ;	హ్లా ; - దు ;
; - ధానీ	సా ; - సానీ	నీనీధా	నీ ; - సా ;
; - కొఱ	కు ; - గం .	బ . .	ము ; - లో ;
; ; * ధని	సరిగరి - రిససని	నీనీధా	రీసా - నిసరీ
; ; * పల	నుం . . -	డగ .	లే . - . . .

సా ; ;	సా ;	నీధా	పమగా - రీ ;	||
దా ; ;	యా;	రీ .	తి . . - నేః	||

సాన్నీ

ందు దాఁగినాఁడో)

(ఇతర చరణములను ఇటులే పాడుకొనవల ను)

అవతారిక ఇందు అయ్యగారు, రామా! నీ వెంత కరుణాశాలివైనను సమర్థుఁడవైనను కొండలవంటి నా పాపములఁ బాపి నీవుమాత్ర మెట్లు రక్షించెదవయ్య? అని స్వాపరాధ ప్రాబల్యమును గుఱించి చింతిల్లుచున్నారు.

(24) ఆహిరి - త్రిపుట

ప. ఎటుల పాడుదునో శ్రీరామచంద్ర

అ. ఎటుల రాపాడుదునో రఘువీర

మటు య సంసార - మందుఁ దగిలిన స నే.

చ. అనుదినమును దార - తనయ వర్గాదుల పా-లనము చేయుటకై-ధనములు కలిగిన
మనుజులఁ బొగడి యార్జిం-చిన పైకములఁజూచి-తనకు సరిలేదని బిగు-వునఁ దిరిగిన న(న్నె)

2. కాయజజనక నా-ప్రాయము లెల్లను - మాయా పూరితులైన-దాయాదులచేత
సాయంపర్యంతము-కాయక్లేశము జెంద-నాయెనుగాని మాని-ధ్యేయ నిన్ను దెలియ లేని న()

3. సతమని బాంధవుల-జతను నమ్మి మదికి-హితవు లేక యో-పతితపావన సం -
తతము త్యాగరాజ-హిత సురనికర పూ-జిత నిన్నే శరణుచొ-చ్చితిఁగాన రామ న (న్నె)

ప్రతిపదార్థము.

రఘువీరా - రఘువంశపు వీరుఁడా !
మటుమాయ సంసారమునఁ - మిక్కిలి మోసము చేయు సంసారమునందు
తగిలినఁ నన్ను - చిక్కిన నన్ను
ఎటులు కాపాడుదువో - ఏవిధముఁ రక్షింతువో
అనుదినమును - ప్రతిదినమును
దారతనయ వర్గాదుల పాలనము సేయుటకై - భార్యాపుత్రులు మొదలగువారిని కాపాడుటకై
ధనములుగలిగిన మనుజులఁ - ద్రవ్యముగల మనుష్యులను
పొగడి - స్తోత్రముచేసి
ఆర్జించిన పైకములఁ - సంపాదించిన ద్రవ్యములను
చూచి - కని

తనకు సరిలేదని - తనకు సమానుఁ డొక్కఁడును లేఁడని

బిగువునన్ - బెట్టుతో

తిరిగిన నన్నున్ - సంచరించిన నన్ను

(ఎటుల కాపాడుదువో)

కాయజజనక - మన్మథుని కన్నతండ్రి

నా ప్రాయములు ఎల్లను - నా వయఃకాలములయందంతను

మాయాపూరితులైన దాయాదులచేతన్ - మోసగాండ్రగు జ్ఞాతులచేత

సాయంపర్యంతము - సాయంకాలము వఱకు

కాయక్లేశమున్ - శరీర కష్టమును

చెందనాయెను కాని - పొందవలసి వచ్చెనే తప్ప

మౌనిధ్యేయ - మునులచే ధ్యానింపఁబడు రామ

నినున్ - నిన్ను

తెలియనైతిన్ - ఎఱుఁగనైతిని

(నన్నెటుల కాపాడుదువో)

సతము అని - స్థిరమని

బాంధవుల జతను - బంధువులతోడును

నమ్మి - నమ్మి

మదికిన్ - మనస్సునకు

హితవు లేక - ఇష్టము లేక

ఓ పతితపావన - పాపులను పవిత్రము చేయువాఁడా

త్యాగరాజహిత - త్యాగరాజున కాప్తుఁడా

సురనికర పూజిత - దేవతల సమూహముచే పూజింపఁబడువాఁడా

సంతతము - ఎల్లప్పుడు

నిన్ను ఏ - నిన్నే

శరణుచొచ్చితిన్ కాన - (నీవే దిక్కని) ఆశ్రయించితిని గాన (నన్నెటుల కాపాడుదువో)

విశేషార్థము :— నా నడతలు నీ యాజ్ఞారూపములగు శాస్త్రములకు బహుదూరములైనవి, అట్టి శాస్త్రానుసారముగ నన్ను శిక్షించి వెనుకఁ గటాక్షించవలె నన్న, 'యద్బ్రహ్మకల్ప నియుతానుభవేప్య నాశ్యమ్' అను నటులు ఒక్కొక్క బ్రహ్మకల్పాంతము ననుభవించినను నా పాపములు దీరునవిగావు; కావున నీవు నీ యాజ్ఞారూపమగు శాస్త్రము మరియాదలను పాలించెదవా? లేక కృపకు లోఁబడినవాఁడవై పైఁ జెప్పిన శాస్త్రనియమము సరకుచేయక నన్నుఁ బాలించెదవా? అనుచున్నారు.

'అనుదినము...' ఇత్యాదులచే నా పొట్టపోసికొనుటకును, భార్యాపుత్రులను కాపాడుటకును ఒక సామాన్యుని, నీవు ఇంద్రుఁడవు, చంద్రుఁడవు, అని స్తుతించి ఇట్టి నీచవృత్తిచే నాలుగు రూకలార్జించి దుర్దానములబట్టి యుంగరముఁ బెట్టుకొని కులికినటులు గర్వించి నాకన్న మిన్నగువా రెందఱో యుండ నాకు సమానుఁడు లేఁడని తిరిగితిని. అనియును, 'కాయజజనక...' ఇత్యాదులచే నా యౌవన కాలమున ధనధాన్యాదులకై దాయాదులతో పోట్లాడి, 'రాత్రిన్దివమపి భిక్షాచర్యా। కలహాయైవాగచ్ఛతి భార్యా। మధ్యే బాంధవ సేవా కార్యా'

అని రాత్రిపగళ్లు తిండికి వెదకికొనుచు, మధ్యమధ్య భార్యతో జగడములాడుచు, వచ్చిన చుట్టముల నాదరించుచు, ప్రతిదినమును ఉదయము మొదలు అస్తమయమువఱకు సంసార కృత్యములయందే కాయక్లేశమును పొందితినిగాని, 'జిహ్వేకీర్తయ కేశవం' అను నటులు నీ గుణానుభవ కైంకర్యములయందు శరీర శ్రమను జేసినవాఁడనుగాను అనియును తెలిపి, ఇట్టి నన్నెటుల కాపాడుదువో యనుచున్నారు.

'సతమని...' ఇత్యాదులచే, తన యౌవన కాలమంతయు అన్యపురుష సంగముతోఁ గడిపి వానిచే ఛీవాట్లుతిని నిరసింపఁబడినదియై సిగ్గు భయములేక వార్ధక్యమున సొంత భర్త దగ్గఱకు వచ్చి, 'పోయిన కాలము పోయినది, ఇంక నీతో నే ననుకూలముగ నుండెదను' అని చెప్పిన ఒక దుర్జాతిస్త్రీ చందముగ, నాకు వలనైనంతవఱకు సంసారమున భార్యాపుత్రులు బంధువులు మొదలగువారితో కలసిమెలసి యుండి అందేమియును పసలేనందున నిప్పుడు నిన్నాశ్రయించితి నని స్వాపరాధమును దెలిపి, ఇట్టి పాపచర్యలు గల నన్నెటుల కాపాడుదువో రామా ! అనుచున్నారు.

ఆహిరి రాగలక్షణము :— ఇది ప్రాక్ప్రసిద్ధమైన అష్టాదశ మేళములలో నెనిమిదవ మేళము. ఈ రాగ మిప్పుడు 8-వ మేళమైన హనుమతోడియందు జన్యమని చెప్పఁబడు చున్నది. మఱియు నిది 20-వ మేళమైన నటభైరవియందు జన్యమని కొందఱు గ్రంథకారుల యభిమతము. అనుభవ ప్రకారముగ నీ రాగమును గమనించునపుడు ఇందు ప్రతిమధ్యమము తప్పఁ దక్కిన స్వరము లన్నియును అచ్చటచ్చటఁ బలుకుచున్నవి. ఈ కారణముచే నీ రాగము యొక్క జనక రాగ మిదియని నిర్ణయించుటకు సాధ్యముగాక యున్నది. ఈ రాగమునందలి మూర్ఛనలను దెలిసికొనుట కనుభవమే ముఖ్య సాధనముగ నున్నది. అట్లుగాక లక్షణములచే లక్ష్యమును సమకూర్చుట యను విషయము సంగీతవిద్వాంసులకే సాధ్యముకానిది యగును. ఎవరైన నీ రాగమును బాడునపుడు ఒకటిరెండు పరియాయములు వినిన వారికి లక్షణమువలన లక్ష్యమును నిర్ణయింప సాధ్యమగును, అందుకుగాను నీ క్రిందఁ గొన్ని ముఖ్యమైన విషయములను వ్రాసితిని. ఈ రాగము రాత్రియందు మొదటి యామములోఁ బాడఁదగినది. ప్రాతఃకాలమునం దీ రాగమును బాడినయెడల నన్నభావము గలుగునని చెప్పుట లోకమునందు వాడుకగనున్నది.

ఈ రాగమున నారోహణావరోహణములయందుఁ గల నిషాధ ధైవత గాంధారములను దీర్ఘముగ వాడుటవలన రాగకళలు గలుగుచున్నవి. దీర్ఘ స్వరములచేతను, స్వల్ప వరికల చేతను నీ రాగము వాడఁదగినదియై యున్నది. ఇది సంపూర్ణరాగముగ నుండినను ఇందు మధ్యకాల మూర్ఛన లెంతమాత్రమును పనికిరావు.

ఆరోహణము.
స రి స గ మ ప ధ ని స

అవరోహణము.
స ని ధ ప మ గ రి స

ఇందు స్వరముల వివరముల నెఱుంగుటకై కొన్ని యంశముల నీ దిగువఁ జూపుచున్నాము:

1. శుద్ధ ఋషభములు :— సరిస - నిసరిరిస - మాగరీ - గరీ మున్నగునవి.

2. చతుశ్శ్రుతి ఋషభములు :— రిరిస - పరిరిస - ధరిరిస మున్నగునవి.

3. సాధారణ గాంధారములు :— సరిగరిస - గారిస - గమగారిస - మపామగారిస - గగారిస మున్నగునవి.

4. అంతర గాంధారములు :— మగమా - మగామప - సమగమమప - గమపధ నిధా మున్నగునవి.

5. శుద్ధ ధైవతములు :— పధనిధా-నిధపమగా-సనిధాప-ధనిధనిధాప మున్నగునవి.
6. చతుశ్శ్రుతి ధైవతములు :— దాధనీపా - ధానీసా - దాధనిసనీ మున్నగునవి.
7. కైశికి నిషాధములు :—ధానిసా-సనిధాప-పధనీధాప-పమపధనీధప మున్నగునవి.
8. కాకలీ నిషాధములు :— నిసరీస - సనిసారీ - నిసనీసా - నిసనిరీ మున్నగునవి.

ఇంక నీరాగమునందుఁ రక్తిగల ప్రయోగముల వివరము :— మాఁగరిస - పనిధాపమ గారిస - సాసనిధాపా - పమపధనీధాప - మపామ - గమాగగా - గరీస - సరీసగామాగరీస - సనిసాస - నిసరీ - సరిరిసా - సనిధానిధాప - పధపమగా - మగరీసా మున్నగునవి.

ప. ; ; * పధ | పా , మ | మా ; || గారీ ; | గా ; | మా ; ||
; ; * ఎటు | ల , . | గా ; || పా. ; | డు ; | దు ; ||

గమగా ; | రీ ; | సా - గమ || పా ; మా | పా ; | ధానీ ||
వో . ; | . ; | . - శ్రీ. || రా ; మ | చం; | ద్ర . ||

ధాపా *
. . * (ఎటుల)

అ. ; ; * ధ ని | సా ; | సా ; || సా , సా , | సా ; | సా ; ||
; ; * ఎటు | ల ; | గా ; || పా , డు , | దు ; | వో ; ||

; ; * ధ ని | సా ; | నీధా || ధానీ ; | ధా ; | పా ; ||
; ; * రఘు | వీ ; | . . || ర . ; | . ; | . ; ||

; ; * ని ధ | నీ ; | సా రీ || సా ; ; | సనిధా | ధానీ ||
; ; * మఱు | మా ; | య . || సం ; ; | సా . | ర . ||

ధాపా - పధ | పమమా | మా ; || పా ; పమ | పధపా | ధానీ ||
. . - మం | దు . . | ద ; || గి ; లి . | న . . | న . . ||

ధాపా *
. . * (నెన్నెటుల)

చ. ; ; * పధ | పా ; | పామా || మగమా ; | గారీ | రీ ; ||
; ; * అను | ది ; | న . || ము, ను ; | దా. | ర ; ||

; ; * సరి	గా ;	రి ;	సా , నీ ;	సా ;	సా ;	‖
; ; * తన	యు ;	ని ;	ర్గ , ము ;	ల ;	పా ;	‖
; ; * సరి	గా ;	మా ;	పాపామా	ధాపా	ధానీ	‖
; ; * లన	ము ;	సే ;	యుట .	కొ ఱ	కు .	‖
ధాపా * పధ	పా ;	పామా	పా ; ;	ధాపా	ధా ;	‖
. . * ధన	ము ;	లు .	గ ; ;	లి .	న ;	‖
; ; * నిధ	నీ ;	సాం ;	సాంసాం ;	సాం ;	సాం ;	‖
; ; * మను	జు ;	ల ;	బాగ ;	డి ;	యా ;	‖
సాం ; - ధని	సాం ;	సాం ;	సాంనిధా	ధా ;	ధానీ	‖
ర్జుం ; - చిక	పై ;	క ;	ముల .	జూ ;	చి .	‖
ధాపా * సని	సాంరీ	సాం ;	సాం , సని	ధా ;	ధానీ	‖
. . * తన	కు .	న ;	ర , తే .	వ ;	ని .	‖

ధాపా - పధ	|	పామా	|	గా ;	||	పాపామా	|	పాధప	|	ధానీ ||
. . - బిగు	|	వు .	|	న ;	||	ది రి .	|	గి న .	|	న . ||

ధాపా *
. . * (నెన్నటుల)

(ఇతర చరణములను ఇటులే పాడుకొనవలయును.)

అవతారిక :— ఇందయ్యగారు, 'యన్మనసా ధ్యాయతి తద్వాచావదతి తత్క్రియయాకరోతి' అనునటులు శ్రీరామచంద్రుని పూజా కైంకర్యములను మనస్సుచే ననుభవించుచు, నోరారఁ బాడుచు, చేతులారఁ జేయుచు, 'ఏకస్స్వాదు నభుంజీత' అనునటులు ఇట్టి యానందమును తా నొక్కఁడే యనుభవింపఁగూడదు గాన తనతోఁ జేరిన భక్తుల నెల్లరను సంభోధించి శ్రీరాముని పూజింపుఁడని పురికొలుపుచున్నారు.

(25) ఆహిరి - చాపు.

ప. చల్లరే రామ - చంద్రునిపైని పూలఁ (జ)
చ. సొంపైన మనసుతో - నింపైన బంగారు - గంపలతో మంచి - చంపకములను (జ)

2. పామరతనుమాని - నేమముతో ర - మా మనోహరునిపైని - దామరపూలఁ (జ)
3. ధాతృవినుతుఁడైన - సీతాపతిపైని - జేతులతోఁ బారి-జాత సుమములను (జ)
4. ఈ జగతిని దేవ - పూజార్హమౌ పూల - రాజిలో మేలైన - జాజి సుమములను (జ)
5. అమిత పరాక్రమ-ద్యుమణి కులార్ణవ - విమలచంద్రునిపై హృ-త్కుముద సుమములఁ ()
6. అనయము జనన మ - రణములు లేకుండ - మనసారఁ ద్యాగరా - జ నుతునిపైని (జ)

ప్రతిపదార్థము.

రామచంద్రునిపైని - శ్రీరామచంద్రునిమీఁద
పూలన్ - పుష్పములను
చల్లరే - చల్లుదురు గాక
సొంపైన మనసుతోన్ - సంతోష చిత్తముతో
ఇంపు ఐన - అందమైన
మంచి చంపకములను - మంచి చంపక పుష్పములను
బంగారు గంపలతోన్ - బంగారు గంపలయందునించి (చల్లరే)

పామరతనుమాని - అజ్ఞానమును తొలఁగించుకొని
నేమముతోన్ - నియమముతోడ
రమా మనోహరుపైని - లక్ష్మీనాథునిపైని
తామరపూలను - పంకజములను (చల్లరే)
ధాతృ వినుతుఁడైన సీతాపతిపైని - బ్రహ్మచే నమస్కరింపఁబడిన శ్రీ సీతారామునిపైని
చేతులతోన్ - కరములచే

పారిజాత సుమములను - పారిజాత పుష్పములను
(చల్లరే)
ఈ జగతిని దేవపూజార్హమౌ - ఈ లోకమునందు
దేవపూజకు యోగ్యమైన
పూలరాజిలోఁ - పుష్ప సముదాయములలో
మేలైన - మేటియైన
జాజిసుమములను - జాజి పుష్పములను (చల్లరే)
'అమిత ... పైని'
అమిత పరాక్రమ - మితిలేని పరాక్రమముగల
ద్యుమణి కులార్ణవ-సూర్యవంశమనెడు సముద్రమునకు
విమలచంద్రునిపైని - మలినములేని చంద్రునివంటి
శ్రీరామునిపైని
హృత్కమల సుమములను - హృదయమనెడి తామర
పూవులను (చల్లరే)
అనయముఁ - తఱచుగా
జననమరణములు లేకుండఁ-పుట్టుచావు లేకుండుటకై
మనసారఁ - మనస్సు తృప్తిఁ జెందునటులు
త్యాగరాజనుతునిపైఁ - త్యాగరాజుచే కొనియాడఁ
బడిన శ్రీరామునిపైని
(చల్లరే ... పూల)

విశేషార్థము :— 'పామరతను' ఇత్యాదులచే, లక్ష్మీదేవి మనస్సును సయితము హరించునట్టి భగవంతుని పూజించునపుడు మీ మనస్సులకు అన్యవస్తువులపైని పామరత్వ మెట్లు గలిగె? హా! హా!! మీ యజ్ఞానపటిమము! సర్వము నాకర్షించి వశపఱచుకొను భగవంతుఁడు సయితము మిమ్ము సంసారమునుండి తొలఁగించి మీ పామరత్వమును

మాన్పింపఁజాలక పోయెనే! ఇట్టి మీ పామరత్వము నింకనైన మానుఁడు. 'తులసీ కాననం యత్ర యత్ర పద్మవనాని చ' అనునటులు భగవంతునకు నిత్య నివాసయోగ్యములుగ నున్న తామరపుష్పములతో వానిని పూజింపుఁడు. మఱియు మీ మనస్సుల నన్యవిషయములకుఁ బోనీక శ్రీమన్నారాయణునియందే నియమముగ నిలుపుఁడు, అని పరులకు ఉపదేశము చేయుచున్నారు.

'చేతులతో' 'పాణిద్వంద్వ సమర్చయ' అనునటులు భగవంతుఁడు మీకు శరీరాంగములుగ నిచ్చిన చేతులకు ముఖ్యముగఁ జేయవలసినపని భగవదర్చనమేగదా? దీనిఁబాసి వేఱు కృత్యము లొనర్చుట, 'శస్త్రే శత్రుజయాయ నైజగురుణా దత్తేఽథ తేనైవచేత్పుత్రో హంతి నిజం శిరః' అనునటులు, తండ్రి శత్రునాశనము చేయుటకై రాజకుమారుని కిచ్చిన ఖడ్గము చేతనే ఆ రాజకుమారుఁడు తన గొంతు కోసికొన్న చందమగును గదా? అని భావము.

'అమిత పరాక్రమ...' ఇత్యాదులచే మహాపరాక్రమ సంపన్నమై చతుస్సముద్ర ముద్రితమగు భూమండలమును పాలించిన సూర్యవంశపు రాజులలో అగ్రగణ్యుఁడగు శ్రీరామ రాజును సంతోషపెట్టుటకు మనఃపుష్పములే తప్ప నితర పుష్పంబు లెవ్వియును తగవని కేవల

మానస పుష్పమును నిరూపించుచున్నారని యొక భావము. మఱియుఁ జంద్రునకుఁ గలువ పువ్వులవలె శ్రీరామచంద్రునకు మనస్సులనెడి కలువపూవులు మిక్కిలి ప్రియములైనవి యని మఱియొక భావము. 'విమలచంద్రా' అనుటచే సాధారణములగు కలువపూవులు సకలంక చంద్రుని సంతోషపెట్టినను బెట్టునేమో గాని, అకలంక చంద్రునివంటి రామచంద్రునకు మనఃకుముదములే కావలయునని భావము.

ప.	;	*	ప	| ధప - పమ	|| గమా	| గరిసా	||
	;	*	చ	| ల్ల. - రే.	|| రా.	| మ. .	||
	;	*	రి	| గారీ	|| సా ,	| రి సరీ	||
	;	*	చం	| ద్రుని	|| పై ,	| పూ.ల	||
	;	*	ప	| ధప - పమ	|| గమా	| గ రీస	||
	;	*	చ	| ల్ల. - రే.	|| రా.	| మ . .	||
అ.	;	*	ధ	| నీసా	|| సాసా	| రిసి రీ	||
	;	*	సొం	| పైన	|| మ న	| సు.లో	||

; * సే	సాసా	‖ సనిధా ;	ధా ; ధనీధ	‖
; * నిం	పైన	‖ బం . ;	గా ; రు. .	‖
పా - ధ	నీసా	‖ ని సానిధా	ధా ; - ధనీధ	‖
. - గం	పల	‖ తో . . .	మం ; - చి. .	‖
పా - ప	పమమామా ;	‖ మపమ	పా ; ధనీధ	‖
. - చం	ప . . క ;	‖ ము. .	ల ; ను. .	‖

పా

. (చల్లరే రామ)

(ఇతర చరణములను ఇటులే పాడుకొనవలయును.)

అవతారిక :— ఇందు అయ్యగారు, శ్రీరామా ! నీ స్వధర్మమునందే నీ వుందువని నమ్మి సేవించితిని. ఇప్పుడు చూడ నీ యనుష్ఠానము, నీ యభిప్రాయమునకు వేఱై నట్లున్నది. ఇంక నీవు స్వధర్మమును విడువక నన్ను గాపాడుమని ప్రార్థించుచున్నారు.

(26) పున్నాగవరాళి - ఆది.

ప. ఇది నీకు మేరగాదురా శ్రీరామ నా - మది తల్లడిల్లెనురా (ఇ)

అ. పదిలముగాఁ గొల్చిన - భావము వేఱై యున్నది (ఇ)

చ. గతిలేనివారిని గడతేర్చు దైవమని - పతితపావన నమ్మితి శ్రీరామ ని-
న్నతి వేగమున వేఁడితి సంతతము స - మ్మతిని నిన్నే కోరితి శ్రీరామ (ఇ)

2. పరమ దయాళువని పాలన సేతువని - సరగున దేవరాయ కొల్చిన నాపైఁ
గరుణ లేదని కన్నీరాయెఁ జూచి నీమనసు - కరఁగ దెందుకురా ఓ సీతారామ (ఇ)

3. అన్నిట నిండవే యమృతానందఘన - మన్నన సేయరాదా శ్రీరామా నీ
కెన్నరాని పుణ్యము రాదా శ్రీత్యాగరాజ-సన్నుత నీవాఁడనుగాదా శ్రీరామా సీతారామ()

ప్రతిపదార్థము.

పదిలముగన్ - భద్రముగ

కొల్చినన్ - సేవింపఁగ

భావము - (నీ) యభిప్రాయము

వేఱైయున్నది - మున్నున్న విధముగ లేదు

ఇది - ఇట్లుండుట

నీకున్ మేరగాదురా - నీకు ధర్మము గాదురా

శ్రీరామా - శ్రీరామ
నా మది - నామనస్సు
తల్లడిల్లెనురా - తన్నుకొనుచున్నదిరా
పతితపావనా - పాపులను పవిత్రులఁ జేయువాఁడా
గతిలేని వారినిఁ - దిక్కులేని వారిని
కడతేర్చు దైవము అని - గట్టెక్కించు దేవతయని
నమ్మితిఁ - నమ్మియుంటిని
శ్రీరామా - శ్రీరామ
నిన్నుఁ - నిన్ను
అతివేగమునఁ - మిక్కిలి త్వరతోను
వేఁడితిఁ - స్తోత్రము చేసితిని
సంతతము - ఎల్లప్పుడును
సమ్మతిని - ఇష్టముచేత
నిన్ను ఏ - నిన్నే
కోరితిఁ - ఆశగొంటిని (శ్రీరామ ఇది నీకు మేర గాదు)

దేవరాయా - దేవతలకెల్ల దైవమా
పరమ దయాళువు అని - మిక్కిలి దయగలవాఁడనియు
పాలన సేతువు అని - కాపాడెద వనియు
సరగునఁ - తటాలున
కొల్చిన నాపైఁ - సేవించిన నామీఁద
కరుణలేదని - నీకు దయ లేదని
కన్నీరు ఆరెనోఁ - నాకుఁ గంటనీరు గారెను
చూచి - ఇట్లేడ్చుచున్న నన్ను చూచి
నీ మనసు - నీ మనస్సు
ఎందుకు కరఁగదురా - ఏల మెత్తఁబడదురా (శ్రీరామా
ఇది నీకు మేరగాదురా)
అద్భుతానందఘన - ఆశ్చర్యమగు ఆనందముచే
నిండినవాఁడా
అన్నిటఁ నిండవు ఏ - అన్నిచోట్ల నుండవా
మన్నన సేయరాదా - నన్నాదరింపరాదా

శ్రీరామా - శ్రీరామా
నీకుఁ - నీకు
ఎన్నరాని పుణ్యము - పరిమితిలేని పుణ్యము
రాదా - కలుగదా
త్యాగరాజ సన్నుత - త్యాగరాజుచేఁ గొనియాడఁ బడినవాఁడా
నీవాఁడను కాదా - నీకు సొంతవాఁడను కానా?
శ్రీరామ సీతారామ (ఇది నీకు మేరగాదురా)

విశేషార్థము :— శ్రీరామా! దిక్కులేనివారల కెల్లరకు నీవే దిక్కనియు, వారి కెన్ని పాపములున్నను నీవు కటాక్షించిన మటుమాయమగు ననియు నమ్మి వెనుక ముందు యోచింపక, 'ఆజగామ ముహూర్తేన' అనునటులు అలనాఁడు విభీషణుఁడు లంకారాజ్యమును వదలి తటాలున వచ్చి, 'సర్వలోక శరణ్యాయ రాఘవాయ మహాత్మనే' అని సమస్తలోకమునకు దిక్కగు శ్రీ రామచంద్రా! యని ప్రార్థించినట్లు, అన్నియు వదలి నిన్నే నుతించి, ఆ భావ మెప్పటికిని మార్చక నిన్నే కోరియుంటిని. నీవు మాత్రము నీ భావమును మార్చినటులున్నది. ఈ విషయము మఱియొకనితో నేను చెప్పుకొనవలెనన్న, 'తం దేవతానాం పరమంచ దైవతం' అనునటులు నీవే మొదటి దేవుఁడవు గాన మఱెవరితో చెప్పుకొందును. పరమదయాళువగు నీవు పాలించనందుకు అమృతము పులిసినట్లాయెనని నాలో నేను క్రుంగి యేడ్చుచున్నాను.

ఈ నాదుఃస్థితిని జూచియైనను నీకు దయరాదా? నేఁ జూడలేదనుటకు నీవు లేనితావును గలదా? సదానందమయుఁడవగు నీకు నా దుఃఖమునుజూడ శక్యమగునా? కావున నేది యెట్లున్నను నీ సొమ్మును నీవు బాగుజేసికొనుటకై నేను జెప్పవలెనా? ఈ అనన్యగతికుని కటాక్షించుట, 'సమహాత్మా సుదుర్లభః' అనునటుల తగిన భక్తుఁడు దొరకలేదే యని వెదకికొను నీకు ఇది లాభముకాదా. ఇట్లుండ నీ యభిప్రాయము ఎందుకు వేఱై యుండవలెను? ఆ మర్మము తెలియక తల్లడిల్లుచున్నానని భావము.

పున్నాగవరాళి రాగలక్షణము:— ఇది 8-వ మేళమైన హనుమతోడి రాగమునందుఁ బుట్టినది. నిషాదాంత్య రాగము. అనఁగా మంద్రస్థాయి నిషాధమునుండి మధ్యస్థాయి నిషాధమువఱకును గానము చేయఁదగినది. మఱియు నీ రాగము మంద్ర నిషాధము మొదలు మధ్య ధైవతమువఱకే పాడఁదగినదని కొందఱు గ్రంథకారుల మతము. అయినను క్షేత్రజ్ఞుఁడు మొదలగు ప్రసిద్ధ వాగ్గేయకారకులు ఈ రాగమును నిషాదాంత్యముగ మధ్య నిషాధమును చేర్చియే గానము చేసినటులు గీత కీర్తనాదులచే తెలియుచున్నది. ప్రకృతము

నందును ఈ వాడుకయే గనఁబడుచున్నది. అదియునుం గాక యీ రాగమునకు మధ్యస్థాయి యందుఁ గల ధైవత సంకలితమైన నిషాదమే ప్రధాన రాగకళగ నున్నది. అందుచే నీ నిషాదమును వర్జించుట యుక్తము కానేరదు. మంద్రస్థాయియందు దీర్ఘ గాంధార మధ్యమములును, కైశికీ నిషాద సంకలిత శుద్ధ ధైవతమును రాగచ్ఛాయా స్వరములు. ఎల్లప్పుడును గానము చేయఁదగినదని కొందఱి మతము. రాత్రికాలమునందు గానము చేయఁదగినదని కొందఱి మతము. ఈ రాగములో 'గరిగా' అను చోట చతుశ్శ్రుతి ఋషభము పలుకును. గమక వరికలచే రక్తి గలిగియుండు రాగము.

ఆరోహణము.	అవరోహణము.
ని స రి గ మ ప ధ నీ	ని ధ ప మ గ రి స ని

'గారిసనీ - గరిగా - గమామగా - గమపాపా - ధనిధాపా - ధనీధపాము - సగరిగా - నిగారిస - సపామగారిస - మద్ధాపపమగా మున్నగు ప్రయోగములు రాగరంజకములైన యవి.

ప. ; * గగ - గాగా - గరిగా , - సరిగారి | గా ; ; - ధప | మాపధపా ; - మగగరి ||

; * ఇది - సమ - మే. ర , - గా.దు. | రా ; ; - శ్రీ. | రా . . . ; - మ . . . ||

సరి * ,, | ,, | ,, ||

.. * ,, | ,, | ,, ||

సా * రి గరీసా - నీ ; - సరిగమ | ,, | ,, ||

నా * మదితల్ల - డి ; - ల్లై. ను. | ,, | ,, ||

,, *

,, * (ఇది నీకు)

అ. ; * మమమామా - మా - ధ పమగగా | ; - గా , మపా | పమమగ - గ రి రి స ||

; * పదిలము - గా - గో. ల్చి. న | ; - భా , వము | వే. డ్జై. - యున్న . . ||

నీ *

ది * (ఇది నీకు)

చ. ; * గాగాగా - గా ; గరిగా | ; - మాపాధప | మాధాపమగా - గరిసని ||

; * అన్నిటి - నిం ; డ. వే | ; - అద్భుతా. | నం . ద . . - ఘ. న. ||

; * ,, | ; మాపానినిధప | ,, ||
; * ,, | ; అద్భుత.... | ,, ||

; * సరిగ రిరిస - నీ నీ - సరిగరి | గా ; ; - ధ ప | మాపధపా, మ - మగగరి ||
; * మ.న్న. న. - నేయ - రా. . | దా ; ; - శ్రీ. | రా . . . , . . - మ . . . ||

సని * సరిగరిసా - నీ నీ - స రి - గరి | గా ; ; - ధప | మాపధపామా - మగగరి ||
నీ . * కెన్నరాని - పుణ్య - ము. - రా. | దా ; ; - శ్రీ.. | త్యా . . . - గ . రా ||

సని * సరి - గ రిసా - రి ససనినీ - సరి | గా ; ; - మప | ధనిధప - మగగరి ||
జ . * స. - న్న. త - నీవా. డను - గా . | దా ; ; - సీ. | తా . . . - రా.మ. ||

సని *
. . * (ఇది నీకు)

(ఇతర చరణములను ఇటులే పాడుకొనవలయును.)

అవతారిక :— ఇందు అయ్యగారు భగవంతు నాశ్రయించి అస్థిరములగు నీ భోగ భాగ్యము లేమియు వలదు, 'త్వత్పాదపద్మ ప్రవణాత్మ వృత్తేః ర్భవంతి సర్వే ప్రతికూల రూపాః' అనునటులు నీ పాదారవిందములయం దభిరుచి గొన్నవానికి గృహక్షేత్రాదులన్ని యును ప్రతికూలములుగ నగుచున్నవి. కావున బ్రహ్మాదిసేవ్యమగు నీ పాదారవింద మొక్కటితప్ప నితరమేమియు వలదని వేడుచున్నారు.

(27) పున్నాగవరాళి - ఆది.

ప. హరిహరి నీయొక్క దివ్య పా - దార వింద మియ్యవే (హ)

అ. ధరనుగలుగు భోగ భాగ్యమెల్లను - తథ్యముగాదు సుమీ శ్రీకృష్ణా (హ)

చ. సనక సనందన శ్రీనారద శుకా - ద్యున మునులెల్ల నుతించ
వనజనయన బ్రహ్మాది సంక్రందన - ఘనులెల్ల సేవించ
మును వేదపురాణాగమ శాస్త్ర - ములయందెల్ల చరించ
ఘనసమునీల నిరంజన నిర్గుణ - కనికరముగ త్యాగరాజు భావించ (హ)

ప్రతిపదార్థము.

శ్రీకృష్ణా - శ్రీకృష్ణా
ధరను - భూమియందు [భవము లన్నియును
కలుగు భోగభాగ్యములు ఎల్లను - ఉన్నట్టి భోగాను
తథ్యము - సత్యము
కాదుసుమీ - కాదు సుమా
హరిహరి - హరిహరి (ఆహా!) [మొక్కటి మాత్రమే
నీయొక్క దివ్య పాదారవిందము - నీ పాదారవింద
ఇమ్మువే - కటాక్షింపుమా
సనక...ఎల్లన్ - సనకసనందనాదులు, నారదులు,
 శ్రీశుకుఁడు, అర్జునుఁడు, మునులు అందఱుగూడ
నుతించన్ - కొనియాడుచుండఁగ
వనజనయన - తామరరేకులవంటి కన్నులుగలవాఁడా
బ్రహ్మాది సంక్రందన ఘనులు ఎల్లన్ - బ్రహ్మ మొదలు
 కొని ఇంద్రుఁడు మఱి గొప్పవార లెల్లను

సేవింపన్ - సేవించుచుండఁగ
మును - ముందుగ
వేదపురాణ...ఎల్లన్ - వేదములు పురాణములు ఆగమ
 ములు శాస్త్రములు బ్రహ్మవిద్యలయం దెల్లను
చరించన్ - (నీ పాదము) తిరుగుచుండఁగ
ఘనసమనీల - మేఘముతో సమానమైన నల్లనికాంతి
 గలవాఁడా
నిరంజన - పాపరహితుఁడా
నిర్గుణ - హేయగుణములు లేనివాఁడా
కనికరమునన్ - మిక్కిలి ప్రేమతో
త్యాగరాజు - త్యాగరాజు
భావింపన్ - తలఁచుచుండఁగ
హరిహరి - ఆహా! (నీ దివ్య పాదారవిందము నిమ్మువే)

విశేషార్థము :— తత్త్వజ్ఞు లెల్లరును భగవంతుని పాదములనే కొలుచుచున్నారు. బ్రహ్మేంద్రాదులు సయితము భగవంతుని పాదములనే సేవించుచున్నారు. 'సర్వే వేదా యత్పదమామనంతి' అనునటులు వేదములన్నియు వాని పదమునే చెప్పుచున్నవి. కావున ఇంతకు మించిన సత్త్వగల పదార్థము మఱియొక టేమిగలదు ? 'ఆబ్రహ్మభువనాల్లోకాః పునరావర్తినోఽర్జున' అనునటులు చతుర్ముఖబ్రహ్మాదిపదము లన్నియు నశించునవియే గదా ? కావుననే, 'నపరిలషన్తి కేచిదపవర్గమపీశ్వర తే చరణ సరోజహంసకుల సంగ విసృష్టగృహాః' అనునటులు ఉత్తమాధికారులైనవారు భగవంతుని పాదారవిందములయందును తత్కైంకర్యమునందును రుచిగొని మోక్షమును సయిత మపేక్షింపరు. మఱి వారి యభిప్రాయ మేమన్న, 'దివివా భువివా మమాస్తువాసో నరకేవా నరకాన్తక ప్రకామం - అవధీరిత శారదారవిందౌ చరణౌ తే మరణేఽపి చింతయామి' అను నటుల స్వర్గముగాని భూలోకముగాని నరలోకముగాని ఎక్కడైనను సరియే. వారికి స్థానమును గుఱించి విచారములేదు. శరత్కాల తామరస పుష్పములవలె అతి మనోహరమగు భగవంతుని పాద పద్మముల నెడఁబాయక భావించుచున్నం జాలును.

'యస్త్వయా సహసస్వర్గో యస్త్వయా నిరయోవినా' అనునటులు, రామా! నిన్నుఁ గూడుటయే స్వర్గము, నిన్నుఁ బాయుటయే నరకము అని సీత చెప్పినటులు భగవంతుని పాద కైంకర్యము గలిగినదియే పరమపదము. అది లేకున్న, ఆ పరమపదము నయితము వారి కుపేక్షింపఁ దగినదే యని సిద్ధాంతము. ఈ భావములన్నియు, 'హరిహరి! నీయొక్క దివ్య పాదారవింద మియ్యవే' అను వాక్యముచే వెల్లడింపఁబడుచున్నవి.

ప.	;	*	గ రిగా గా గా ; గ రి గా	, - రిగా ; రి	పా ; ; ;	‖
	;	*	హ రిహ రి నీ ; యొ. క్క	, - ది . ; వ్య	పా ; ; ;	‖
	;	*	గా , రి సాస్నీ ; సా పా	పమగా	రిసస్నీ - సా ;	‖
	;	*	దా , రవింద ; మియ్య	వే . .	. . . - . ;	‖
అ.	;	*	మమామమా - మామా - మా గా	గా - పా ; పా	పా ; పా - ధని	‖
	;	*	ధ ర ను గ - లు గు - భో .	గ - భా ; గ్య	మొ ; ల్ల - ను.	‖
	ధప	*	,,	,,	పా ; పాపా	‖
	. .	*	,,	,,	మొ ; ల్ల ను	‖

;	*	పనిధాపా - పా ; ధాపా	పమగా ; - పమ	గా ; రిసస	‖
;	*	తధ్య. ము - గా ; దు సు	మి. . ; - శ్రీ.	కృ ; ష్ణ. .	‖
;	*				
;	*	(హరిహరి)			

చ.	;	*	గరిగాగా - గా ; గాగా	రీ - గామా , గ	రీసా - సాసా	‖
	;	*	సనక స - నం ; దన	. . - శ్రీనా , .	రద - శుకా	‖
	సా	*	రిగారిసా - సా ; సాసా	గారీగా ;	; ; ; ;	‖
	.	*	ద్యుజమును - లె ; ల్లను	తించ . ;	; ; ; ;	‖
	;	*	గరిగాగాగాగా - గా ;	మా ; మగగా	గా ; గీసా	‖
	;	*	వనజనయన - బ్ర ;	హ్మా ; ది . సం	క్రం ; దన	‖
	సా	*	రి గారీ , సా ; - సాసా	గారీగా ;	; ; ; ;	‖
	.	*	ఘనులె , ల్ల ; - నే .	విం . చ ;	; ; ; ;	‖

;	*	గ రిగా ; గాగాగా ;	; మా , మగా	గా ; రీ సా	‖
;	*	మునువే ; దపురా ;	; ణా , గమ	శా ; స్త్రం ·	‖
నీ	*	రి గా రీ , సా ; సానీ	గారీగా ;	; ; ; ;	‖
·	*	ము ల యు , దె ; ల్ల చ	రిం. చ ;	; ; ; ;	‖
;	*	మమాపమా - మా ; గాగా	పా ; పాపా	పా ; పా - ధని	‖
;	*	ఘనసమ - నీ ; లని	రం ; జన	ని ; ర్గు - ణ.	‖
ధప	*	”	”	పా ; పాపా	‖
· ·	*	”	”	ని ; ర్గు ణ	‖
;	*	పనిధాపా - పాపా - పా ;	పా - మా ; పా	గా ; రి స నీ	‖
;	*	కనికర - ముగ - త్యా;	గ - రా ; జు	భా ; వించు	‖
;	*				
;	*	(హరిహరి)			

(ఇతర చరణములను ఇటులనే పాడుకొనవలయును.)

అవతారిక :— ఇందు అయ్యగారు, ఈ సంసారులు సాధారణముగ భగవంతుని తెలియఁజాలరనియు, అట్లు కొందఱు తెలిసికొన్నను, 'యేప్యన్య దేవతా భక్తా యజన్తే శ్రద్ధయాన్వితాః। తేఽపి మామేవ కౌన్తేయ యజన్త్యవిధి పూర్వకం' అనునటులు ఇతర దేవతలను పూజించువారు నయితము ఆస్తికులే; వారును నన్నే పూజించుచున్నారు. అయినను చట్టము నెఱుంగక పూజించుచున్నారు, అని గీతాచార్యులు ప్రసాదించినటులు సులభమగు సిద్ధమార్గము నెఱుంగలేక గర్వులై భక్తిగలవారలై కొందఱు; యోగులము మా కేగతి యని కొందఱు; దొంగభక్తిచే కొందఱు; ఇట్లు పలువురు పలువిధములుగా నుండిరే గాని, నిజమైన భక్తి నెఱింగినవారు లేరుగదా? ఆహా! అట్టివా రెవరురా యని వెదకుచున్నారు.

(28) పున్నాగవరాళి - చాపు.

ప. ఎవరు తెలియఁ బోయెదరు - వివరములేని పూజలు చేసెదరు (ఎ)

చ. ముదమునఁ బరుల సొకలకుఁ బర - సుదతుల కాసించి తాము కూటికొఱకు
నుదరము నింపుకొనుటకుఁ జాల - నారనారఁ దిరిగెద రావలకు (నె)

2. కన్నతోత్తులమాట మీఱలేక - యన్నదమ్ముల తల్లిదండ్రుల నేర
మెన్నలే పనిగాని సారముగఁ - బన్నగశయన నీ పదము నమ్మెదరా (యె)

3. ఆలుబిడ్డలను నమ్మెదరు వారి - కాసించి పరుల * కొంపల బొంకెదరు
కాలునిప్రోలు జేరెదరు అందు - కష్టముఁ జెంది భువిని బుట్టెదరు (ఎ)

4. పెద్దలతోఁ గల్లలాడి రామ - బుద్ధిలేని ధనికులఁ దగ వేఁడి
వద్దన వారితో మోడిచేసి - ప్రొద్దుపోవుట గాని పతితులఁగూడి (యె)

5. ఈసున మరియాద లేదు నిందు - కాసు గల్గినవాని కన్నిట వాసు
ఆస నీయెడఁ గల్గఁబోదు నిజ - దాసులెవరో కనఁ జేతఁగాదు (ఎ)

6. పన్నగ మనకే శక్తి యని - అన్ని కల్లలనుచు దొంగ భక్తి
అన్న యిదేటి విరక్తిరామ - కన్న తండ్రీ యిదియా పేతయుక్తి (ఎ)

* 'ముంచెదరు' అని యొకపాఠము.

7. యోగులు మేనెఱుఁగలేక తమ - కే గతియని ధ్యానింతురుగాక
భోగిశయన యేలుకోక రామ - త్యాగరాజుపై నింత పరాక (యె)

ప్రతిపదార్థము.

ఎవరు - ఎవరు
తెలియఁ బోయెదరు - తత్త్వము నెఱుంగఁగలరు
వివరములేని పూజలు - విమర్శనజ్ఞానములేని పూజలను
చేసెదరు - ఒనర్చెదరు
ముదమునఁ - సంతోషముచేత
పరుల రూకలకుఁ - ఇతరుల రూపాయలకును
పరసుదతులకుఁ - పరస్త్రీలకును
తాము - తమరు
కూడుటకుఁ - చేరుటకై
ఆసించి - ఆశపడి
చాలఁ - బాగుగ
ఉదరము - పొట్టను
నింపుకొనుటకుఁ - పూరించుకొనుటకును
ఊరఁ ఊరఁ - ఒక్కొక్క యూరియందును
తిరిగెదరు - సంచరించెదరు
ఆవఱకుఁ - ఆ నిజమైన భక్తిని సంపాదించువఱకును (ఎవరు తెలియఁబోయెదరు)
కన్నతొత్తులమాట - చూచిన లంజెలమాటను (కంటఁబడిన లంజెలందఱి మాటలను)
మీఱలేక - మించఁజాలక
అన్నదమ్ముల - అన్నదమ్ములయొక్కయు
తల్లిదండ్రుల - తల్లిదండ్రులయొక్కయు

నేరము ఎన్నుటవి - తప్పును గమనించుటయే
పని కాని - పనితప్పు
సారముగ౯ - సత్తుగ
పన్నగశయన - శేషశయనా
నీ పదము - నీపాదములను
నమ్మెదరా - పూని తలఁచెదరా
ఆలు బిడ్డలను - భార్యా సుతులను
నమ్మెదరు - నమ్ముచున్నారు
వారికి౯ - వారలకు
ఆశించి - ఆశపడి
పరుల కొంపల౯ - ఇతరుల యిండ్లయందు
బొంకెదరు - అసత్యమాడెదరు
కాలునిప్రోలు - యమునియొక్క పట్టణమును
చేరెదరు - చేరెదరు
అందు౯ - అచ్చటను
కష్టము - శ్రమను
చెంది - పొంది
భువిని - భూమియందు
పుట్టెదరు పుట్టుచున్నారు
రామ - రామ
పెద్దలతో౯ - జ్ఞానవృద్ధులతోడను
కల్లలు ఆడి - అబద్ధములు పలికి
బుద్ధిలేని ధనికుల౯ - తెలివిలేని ధనికులను
తగ౯ - తగునట్లు
వేఁడి - కొనియాడి
వద్దు అన౯ - కొనియాడవద్దనంగా
వారితో౯ - ఆ ధనికులతోడ
మోడిచేసి - పట్టుపట్టి

పతితులఁ గూడి - పాపాత్ములనుచేరి
ప్రొద్దుప్రోవుటకాని - కాలము గడచుటయే తప్ప
(ఎవరు తెలియ బోయెదరు)
ఈసునఁ - ఈర్ష్యచేత
మరియాద - కట్టు
లేదు - లేదు
నిండుకాసు కలిగినవానికిఁ - ధన మధికముగ నున్న వానికి
అన్నిటఁ - అన్నివిధములచేత
వాదు - అపనింద
ఆస - ఆశ
నీ యెడఁ - నీ విషయమున
కల్గఁబోదు - కలుగఁబోదు
నిజదాసులు - సత్యమైన భక్తి గలవారలు
ఎవరో - ఎవరో

కనఁ - చూచుటకు
చేతఁ గాదు - శక్యము కాదు
(ఎవరు తెలియఁ బోయెదరు)
పన్నుగఁ - స్థిరముగ
మనకుఁ ఏ - మనకే
శక్తి అని - సామర్థ్యమున్నదని
అన్ని - అన్నియు
కల్లలు అనుచును - అబద్ధములని చెప్పుచు
దొంగభక్తి - కపటపు భక్తి
అన్నా - అబ్బా (ఆశ్చర్యార్థకము)
ఇది ఏటివిరక్తి - ఇది యెక్కడి వైరాగ్యము
రామ - రామ
కన్నతండ్రి - నన్నుఁ గన్నవాఁడా
ఇది ఆ - ఇదియా (యుక్తి)
పేదయుక్తి - సత్తులేని యుక్తి (ఎవరు తెలియఁబోయెదరు)

నోగులు - నోగులు
మేను నెఱుంగలేక - ఒడలు దెలియక
తమరె ఏ - తమరు మాత్రమే
గతి అని - గతి గలదని
ధ్యానింతురు కాక - ధ్యానము చేయుచుందురుగాక
భోగిశయన - శేషశయనా
రామ - రామా
ఏలుకోక - (నన్ను) కాపాడుకొనక
త్యాగరాజుపైని - ఈ త్యాగరాజుమీఁద
ఇంత - ఇంతటి
పరాకు ఆ - పరధ్యానమా (అజాగ్రత్తయా)

విశేషార్థము:—ఇందు ప్రథమచరణము మొదలు నాల్గవ చరణాంతము సంసారుల యొక్క దుఃస్థితిగూర్చి చెప్పుచున్నారు. ఎట్లన, 'నన్దన్త్యుదిత ఆదిత్యే - నన్దన్త్యస్తమితే రవౌ' అని, సూర్యోదయమైన తోడనే తెల్లవాఱిన దనియు అస్తమయమయిన తోడనే రాత్రి వచ్చినదనియు ఆయా కాలోచిత భోగములకై ఆశపడుచు 'సర్వేజనాః కాంచన మాశ్రయంతి' అనునటులు ఎట్టి అకృత్యములైనం జేసి ద్రవ్యము నార్జింప వలయుననియు, రూకలేనివాఁడు పోఁక చేయఁడనియు. 'సురూపత్వైవ వరణీయతా హేతుః' అనునటులు కుల గోత్ర విచారము ఇంచుకయులేక చక్కఁదనమునుమాత్రమే సాధనముగఁ బెట్టుకొని పరస్త్రీల నాసించుచు, 'ఋణం కృత్వా ఘృతం పిబేత్' అనునటులు అప్పైనం జేసి నెయ్యి త్రాగవలయు

నను చందమున ధర్మాధర్మ విచార మించుకైన లేక యేదియో యొక విధమున పొట్టఁ బూడ్చుకొనుడు, 'మాతృ దేవోభవ, పితృదేవోభవ' అనునటుల ప్రత్యక్షదేవతలుగ నున్న తల్లిదండ్రులు మొదలగు వారి, ఆప్తుల మాటలను నిరాకరించి 'విటనటగాయక ... అను నటులు సర్వోచ్ఛిష్ట భాజనమగు కన్నుతొత్తుల మాటలనే వేదవాక్యములుగ నెంచి మీఱలేక కొందఱుంపురనియు, మఱికొందఱు, 'ఋణానుబంధ రూపేణ పశుపత్ని సుతాలయాః' అనునటులు ఋణానుబంధముగ నుండు భార్యాపుత్రులు మొదలగు వారలను సత్యమని నమ్మి వారి పోషణకై పుణ్యపాప విచారము లేక పెద్దలతో సయితము చెప్పరాని యబద్ధములఁ జెప్పుచు, ధనికుల నాసించి, 'నీ వింద్రుఁడవు, చంద్రుఁడవు' అని స్తుతించుచు వారు కాలితో చూపి చెప్పిన కార్యములను తలతో వహించి చేయుచు, పాపుల సాంగత్య మొనర్చి యీ లోకమున ప్రొద్దుపుచ్చి జన్మమరణాదిబాధల నొందుచునుందురు. ఈ రెండు తెగలవారును కేవల సంసారులు. ఇట్టి వీరు తమ యుత్తమగతికై ప్రయత్నింపనే ప్రయత్నింపరు. కావున శ్రీరాముని వీరు తెలిసికొనఁజాలరు గదా అని అభిప్రాయము.

ఇంక 'ఈసున మరియాద లేదు' మొదలు కీర్తనాంతమువఱకు ఈ సంసారులలోనే భగవద్భక్తులుగ నున్న సామాన్యాధికారులను కొందఱను గుఱించి చెప్పుచున్నారు. 'యస్యాస్తి విత్తం సనరః కులీనః స పండితః స శ్రుతవాన్గుణజ్ఞః । సఏవ వక్తా సచ దర్శనీయః' అనునటులు ద్రవ్యము గలిగినవాఁ డెవఁడో వాఁడే సత్కులజుఁడు, పండితుఁడు శాస్త్రజ్ఞుఁడు, మంచి సెబ్బరల నెఱింగినవాఁడు, వాచాలకుఁడు, గౌరవింపఁ దగినవాఁడు అను చందమున నెట్టి యప్రయోజకుఁడైనను ధనము గలిగియుండినచో ఖ్యాతిగలదని కాసుపైని మాత్రము ఆసను విడువక భక్తవేషమును గౌరవము కొఱకై వేసికొని నిజముగు భాగవతోత్తముల గమనించలేక తాము శ్రీకృష్ణు వేషమును ధరించిన పౌండ్రక వాసుదేవునివలె దొంగభక్తి గలవారగుటచే తమతోపాటి ల్లరును దొంగభక్తి గలవార లనుచును, 'శబ్దాదిభోగ నిరత శ్శరణాగతాఖ్యస్స్వతోపద భక్తఇవ శిష్ట జనౌఘమధ్యే మిథ్యాచ రామి' అనునటులు తామంతయు నెఱింగినవారి చందముగ ప్రసంగించుచు మనసున లేని శరణాగతుల నొనర్చి మాటలచేత మాత్రము వైరాగ్యమును చూపుచు, శిష్టులుగ నుండు పెద్దలయొక్క సంఘమున తాము

పెద్దల మనిపించుకొనుటకై తిరుగుచుందురు. ఇంతమాత్రమను యుక్తిచేత వీరు పెద్ద లగుదురా ? కారు. మఱియుఁ గొందఱు యోగాభ్యాసపరులు నీ పాదారవిందముల నిశ్చల చిత్తులై ధ్యానింతురుగాని వారు తమవలె భగవత్స్వరూపమా నన్యు లెఱుఁగరనియు, తమకే గతి యనియు సాభిమానులై యుందురు. ఇఁక నీ త్యాగరా జన్ననో, పైని జెప్పిన వారలలోఁ జేరక కేవలము నీకృపకు కాచుకొనియున్నవాఁడు. ఇంతటి యజాగ్రత్త ఎందులకు ? కటాక్షింపరాదా. ఇంతియేగాక నిజముగ నీ స్వరూప రూపగుణ విభూతులకు నిన్ను ఆరాధించు ప్రకారములను ఎవ రెఱుఁగగలరు అని భావము.

ప.	సాస	పామా	గరీ	పా , ని	సరీ	గా ;	, ;	; ;
	ఎవ	రు తె	లియ	బో , .	యెద	రు ;	, ;	; ;
	పపా	పాపా	పా ,	ధాపా	మమా	ధపమా	గరీ	సాస్ని
	వివ	ర ము	లే ,	నిభూ	జల	జే .	సెద	రు .
చ.	పధా	పాపా	మగా	రిసస్ని	సరీ	గా ;	, ;	సాసా
	ముద	ము న	పరు	ల.రూ	కల	కు ;	, ;	పర

15-A

పపా | పాపా ॥ పా , | ధాపా ॥ మా , | పామా ॥ గరీ | సాస్ని ॥
సుద | తుల ॥ కా . | సించి ॥ తా , | ముకూ ॥ డుట | ను . ॥

మమా | మామా ॥ మగా | గాగా ॥ గమా | పా ; ॥ , ; | పాపా ॥
ఉద | ర ము ॥ నిం . | పు ట ॥ కొఱ | కు ; ॥ - ; | చాల ॥

పా , | పాపా ॥ , పా | ధాపా ॥ పపా | ధ పమా ॥ గగా | రి సని ॥
నూ , | ర నూ ॥ , ర | ది రి ॥ గెద | రా . . ॥ వఱ | ను . . ॥

(ఇతర చరణములను ఇటులే పాడుకొనవలయును.)

అవతారిక :— ఇందు అయ్యగారు భగవద్భజనముకన్న భాగవత భజనము చాల శ్రేష్ఠమనియు, 'త్వద్భృత్యభృత్యపరిచారక భృత్య భృత్య భృత్యస్య భృత్య ఇతి మాం స్మర లోకనాథ' అనునటులు భగవద్దాసులకు దాసులుగ నున్న వారియొక్క భాగ్యమును ఇంతని నిర్ణయించుటకు బ్రహ్మాదులకు సయితము శక్యముగాదనియుఁ దెలిపి, తమ భాగవత నిష్ఠను వెల్లడించుచున్నారు.

(29) పున్నాగవరాళి - చాపు.

ప. ఇంత భాగ్యమని నిర్ణయింప బ్ర - హ్మేంద్రాదుల తరమా (ముని) (ఇం)

అ. చింతనీయ శ్రీరాఘవ నిను మదిఁ - జింతించు సుజనులఁ బూజించినవారి (ఇం)

చ. మతిహీనులైన నెమ్మదిలేని వారైన - నతి పాప కృతులైన నెన్నటికి స -
ద్గతిరాని వారైన శ్రీరామ - శ్రుతి పురాణనుత ప్రతిలేని నిను స -
న్నుతిసేయు భక్తుల * జతగూడిన వారి - (ఇం)

2. సారెకు మాయ సంసారమందుఁ జాల - దూటినవారైనఁ గామాదులఁ
బూరిత మతులైన సకలవేద - సార నిన్ను మన -
సార నమ్మిన సుధా - పూరచిత్తుల సేవ కోరినవారి (ఇం)

3. ధర్మచేల నీదు మర్మము తెలియని - కర్మ మార్గులైనఁ ద్యాగరాజ
ధర్మరహితులైన లోకములు - నిర్మించిన నీదు
శర్మము స్మరియించు - నిర్మల మతుల శర్మమెంచినవారి (ఇం)

* 'జతకూడిన' అను జాగాలో 'శతకూడిన' అని యొక పాఠాంతరము.

ప్రతిపదార్థము.

మునిచింతనీయ శ్రీరాఘవ - మునులచే ధ్యానింపఁ
బడు శ్రీరామా
నినుఁ - నిన్ను
మదిఁ - మనసునందు
చింతించు సుజనులఁ - ధ్యానించు భక్తులను
పూజించిన వారిది - పూజ చేసినవారిది
భాగ్యము - అదృష్టము
ఇంత అని - ఇంత మాత్రమని
నిర్ణయింప - నిరూపించుటకు
బ్రహ్మేంద్రాదుల తరము ఆ - బ్రహ్మకుఁగాని
ఇంద్రుఁడు మొదలగువారికిఁగాని శక్యమా ?
మతిహీనులైనఁ - బుద్ధిలేని వారైనను
నెమ్మదిలేని వారైనఁ - స్థిరచిత్తములేని వారైనను
అతి పాపకృతులైనఁ - మిక్కిలి పాపముచేసిన
వారైనను
ఎన్నటికిఁ - ఎప్పటికిని
సద్గతి రానివారు అయినఁ - మోక్షముఁ బొందఁ
దగనివారుగ నున్నను
శ్రుతిపురాణనుత - వేదపురాణములచేత కొనియాడఁ
బడు
శ్రీరామ - శ్రీరామా
ప్రతిలేని నినుఁ - సాటిలేని నిన్ను
సన్నుతి సేయు భక్తుల జతగూడినవారిది - స్తోత్రము
చేయునట్టి భాగవతులతోఁ జేరినవారిది
(ఇంత భాగ్యమని నిర్ణయించుటకు ఎవరికి శక్యమని
భావము)

సారెకుఁ - మాటికిని

మాయ సంసారమంబునఁ - మోసపు సంసారమున

చాలఁ - మిక్కిలి

తూఁటినవారు అయినఁ - ప్రవేశించిన వారైనప్పటికిని

కామాదులఁ - కామాదులచే

పూరితమతులు అయినఁ - నింపఁబడిన మనస్సుగల వారైనప్పటికిని

సకల వేదసార - సమస్త వేదములయొక్క సత్తుగ నున్నవాఁడా

నిన్నుఁ - నిన్ను

మనసారఁ - మనస్సు నిండుగ

నమ్మిన సుధాపూర చిత్తులసేవ - నమ్మినట్టి అమృత ప్రవాహమువంటి మనస్సుగల భాగవతులయొక్క సేవను

కోరినవారిది - ఆసగొన్నవారిది

(భాగ్యము ఇంతని నిర్ణయించుటకు ఎవరి తరమని భావము)

ధర్మచేల - బంగారు వస్త్రముగలవాఁడా

నీదుమర్మము - నీయొక్క గుట్టును

తెలియని కర్మమార్గులైనఁ - ఎఱుంగని కర్మానుష్ఠానపరులైనప్పటికిని

త్యాగరాజ ధర్మరహితులు అయినఁ - త్యాగరాజుచే ననుష్ఠింపఁబడు ధర్మముగనున్న భక్తి ప్రపత్తులు లేని వారలైనను

లోకములఁ - లోకములను

నిర్మించిన నీదు కర్మము - పుట్టించినట్టి నీయొక్క గుణానుభవముచే గలుగు సుఖమును

స్మరియించు నిర్మల మతుల కర్మము - ధ్యానించునట్టి మంచి మనస్సుగల భాగవతులయొక్క ఆనందమును

ఎంచినవారిది - తలఁచినవారిది

విశేషార్థము:—ఇందు పంచమోపాయ మను పేరుగల భాగవత నిష్ఠను వెల్లడిచేయు చున్నారు. భగవన్నిష్ఠ గలుగుట యెల్లరకును సులభసాధ్యమనియు, తనువలె కరచరణాదులతోఁ గూడి ఆహార నిద్రాది వ్యవహారములు గలవారై యుండుటచే మనుజులకు భాగవతులయందు సామాన్య ప్రతిపత్తి గలుగునుగాని విశేషభక్తి గలుగుట దుర్లభమనియు; అట్టి నిష్ఠను సంపాదించిన వారల భాగ్యమును నుడువ బ్రహ్మాదులకును శక్యము కాదనియు; నుడువు చున్నారు. 'అతి పాపకృతులైన నెన్నటికి సద్గతిరాని వారైన', 'శ్రుతిపురాణనుత ప్రతి లేని నిను సన్నుతిసేయు భక్తుల జతకూడినవారు' అనుటచే, 'న తత్సమశ్చా భ్యధికశ్చ దృశ్యతే' అనునటులు సమానుఁడును అధికుఁడును లేని భగవంతుఁడు 'తేషాం సతత యుక్తానాం భజతాం ప్రీతి పూర్వకమ్। దదామి బుద్ధియోగం తం' అనునటులు తన్ను భజించువారికి బుద్ధిబలము నధికముగ నిచ్చి వారిచే సత్కార్యములను జేయించి పదవి నిచ్చుచున్నాఁడనియు, అట్లు కానివారిని, 'క్షిపామ్యజస్ర మశుభా నాసురేష్వే వయోనిషు' అనునటులు రాక్షసయోనులందుఁ బుట్టించి వారిచే దుర్మార్గపు పనులను చేయించుననియు,

నిట్టి పుణ్యపాప విచారమొనర్చుచు, ఈ శాసనమును మార్చుటకుఁగాని, వలదని చెప్పుటకుఁగాని యెవ్వరికిని శక్తిలేదనియు, ఇందుచే, 'పునర్దరిద్రః పునరేవ పాపీ' అనునటులు దారిద్ర్యము వల్ల పాపమును, పాపమువలన దారిద్ర్యమును గలుగుచున్నవనియును, ఇట్టి యెడతెగని పాపముఁగల వీరికి యెన్నటికిని సద్గతి గలుగకుండవచ్చుననియును, ఆనుషంగిక, ప్రాసంగిక సుకృతములలో దేనినైన గమనించి పురుషార్థము నియ్యవలెనను తలంపు గలిగియుండు భగవంతు నాశ్రయించి కృతార్థులై వెలయుట శ్రమసాధ్యమనియును భావము.

'భక్తిక్రీతో జనార్దనః' అనునటులు, భగవంతుఁడు భక్తులయొక్క భక్తికి నమ్ముడు వోయి, 'ధనం మదీయం తవ పాదపంకజమ్' అనునటులు తన పాదారవిందములను సయితము భక్తునియొక్క మూలధనముగ నేర్పఱచి కృపావశ్యుఁడై, అన్యులు తనకెంత యపకార మొనర్చినను సహించుచు, 'మద్భక్తం శ్వపచం వాపి నిన్దాం కుర్వన్తి యే నరాః। కల్ప కోటిశతేనాపి నక్షమామి కదాచన' అనఁగా నా భక్తుఁడు కుక్కమాంసము తినువాఁడైనను

వానిని నిందించినయెడల నే నోర్చను; కోటికల్పాంతములకైనను వానిచే పాపముల ననుభవింపించియే తీరుదును; అనునంతటి ప్రీతికలవాఁడై స్వాతంత్ర్య మంతయు నుడిగింపఁ జేసికొని భక్తులకు సర్వస్వాతంత్ర్య మొసంగియున్నాఁడు. కావున అట్టి భక్తుల నాశ్రయించిన యెడల నెట్టి సంసారులైనను సులభముగ మోక్షము నొందఁగలరు. ఆ భక్తులును గుణదోష విచారము చేయక తల్లివలె కేవల ప్రీతిపరులై తమ్మునాశ్రయించిన వారిని కటాక్షించు చున్నారు. కాఁబట్టి భగవంతునివలన కాఁజాలని కార్యముగూడ భాగవతులవలన సులభముగా నెఱవేఱుచున్నది. అట్టి భాగవతుల నాశ్రయించినవారి భాగ్యమే భాగ్యముగాని భగవంతుని నాశ్రయించిన వారి భాగ్యము నయితము అంత గొప్పదిగాదని అయ్యగారు సూచింపుచున్నారు.

అనఁగా 'యద్వా భాగవతాభిమానవసతి' అనునటులు, మనుజుఁడు స్వశక్తిచేత సాధింపఁదగిన ధర్మానుష్ఠానము లన్నియుఁ బోయినవాఁడై యచేతనమువలె నత్యంత పార

తంత్రము గలిగి యుండినఁగాని యొక భాగవతుని గొప్ప చేసి శరణు పొందఁడు; ఇట్టి జ్ఞానమును సంపాదించుటయే సమస్త శాస్త్రముల తాత్పర్యము; కావున చూపులకు నిది సులభముగ నున్నను అనుష్ఠానమున భగవన్నిష్ఠకన్న చాల గొప్పదియని యెఱుంగవలయును.

ప. , * గా | మాపా || , పా | పాపా || , - మా | పాధప || పధమ | గరిసా ||
, * ఇం | త భా || , గ్య | మ ని || , - ని | ర్ణ . యిం || ప . . | . . . ||

ని̣ * సా | సా - పా || , పా | ప నిధా || ప - మా | ,, || ,, | గరిసా ||
. * ఇం | త - భా || , గ్య | మని . || . - ని | ,, || ,, | బ్రం . ||

ని̣ * రి గ | రి సా | స ని̣ | సరిగరి || గా . | ; - ధప || మగరి | సా ; ||
. * హ్మేం | ద్రా , || దుల | త. ర. || మా , | ; - . . || . . . | . ; ||

ని̣ *

, * (ఇంత భాగ్య)

అ. , * మా | మామా || , ; | మగగా || , - గా | మాపా || , ; | ప నిధా ||
, * చిం | త నీ || , ; | య. శ్రీ || , - రా | ఘు వ || , ; | ము. ని ||

ప * ,, || పపా | పనిధా ||
. * ,, || ని ను | మ. ది ||

ప * గా | గాగా || గపా | ధపధా || , - పా | పాధప || ధ పమ | గరిసా ||
. * చిం | తించు || సు జ | న. ల || , - బూ | జిం , || చి న . | వారి. ||

ని *
. * (దింత భాగ్య)

చ. , * గగ | గాగా || గా , | గాగా || గగా || పమగా || గ రి | సాని ||
, * మతి | హీను || లై , | న నె || మ్మది || లే . ని || వా. | లై న ||

, * రి గ | రిసా || స ని | స రిగరి || గా , || ; - పా || మగా | రిసని ||
, * అతి | పాప || కృతు | లై... || న , || ; - ఎ || న్నటి | కి . స ||

, * రిగ | రీసా ‖ రి స్నీ | స రిగరి ‖ గా , | ; – ధప ‖ మా , | గ రిసన్ని ‖
, * ద్గతి | రాని ‖ వా. | రై... ‖ న , | ; – శ్రీ. ‖ రా , | మ... ‖

, * మమ | మామా ‖ , మా | మగగా ‖ , గగ | మాపా ‖ పపా | పా ; ‖
, * శ్రుతి | పు రా ‖ , ణ | ను . త ‖ , ప్రతి | లే ని ‖ ని ను | స ; ‖

, * మగ | గాగా ‖ గామా | ధపధా ‖ , పప | పాధప ‖ ధపమ | గ రిసన్ని ‖
, *న్నుతి | సేయు ‖ భ . | క్తు. ల ‖ , జత | గూడి. ‖ న . . | వా. రి . ‖

, *
, * (దింత భాగ్య)

(ఇతర చరణములును ఇటులే పాడుకొనవలయును.)

అవతారిక:—ఇందు అయ్యగారు శ్రీరామచంద్రుని స్తోత్రముచేసి భజనము చేయుచున్నారు. (ఇందుఁగల తెనుఁగు చరణములు అయ్యగారి రచనముకాదు. ఇది దివ్యనామ సంకీర్తనము కనుక నెవరో యీ చరణములను వ్రాసి చేర్చినారని తోఁచుచున్నది.)

(30) పున్నాగవరాళి - చాపు.

ప. తవదాసోహం తవదాసోహం - తవదాసోహం దాశరథే (త)

చ. వరమృదుభావ విరహితదోష - నరవరవేష దాశరథే (త)

2. సరసిజనేత్ర పరమపవిత్ర - సురపతిమిత్ర దాశరథే (త)

3. నిన్నుఁ గోరితిరా నిరుపమశూర - నన్నేలుకోరా దాశరథే (త)

4. మనవిని వినుమా మఱవ సమయమా - ఇనకుల ధనమా దాశరథే (త)

5. ఘనసమనీల మునిజనపాల - కనకదుకూల దాశరథే (త)

6. ధర నీవంటి దైవము లేఁడంటి - శరణనుకొంటి దాశరథే (త)

7. ఆగమవినుత రాగవిరహిత - త్యాగరాజనుత దాశరథే (త)

ప్రతిపదార్థము.

దాశరథే - దశరథరామా

అహం - నేను

తవదాసః - నీదు దాసుఁడను

వరమృదుభావ - శ్రేష్ఠమైన మెల్లనిమాటలు గలవాఁడా

విరహితదోష - దోషము లేనివాఁడా

నరవరవేష - శ్రేష్ఠమైన మానుష వేషముదాల్చిన వాఁడా

దాశరథే - దశరథరామా

సరసిజనేత్ర - తామర రేకులవంటి నేత్రములు గల వాఁడా

పరమపవిత్ర - మిక్కిలి పరిశుద్ధమైనవాఁడా

సురపతిమిత్ర - ఇంద్రునకు స్నేహితుఁడా

దాశరథే - దశరథరామా

నిరుపమశూర - సమానములేని శౌర్యముగలవాఁడా

నిన్నేఁ గోరితిరా - నిన్ను వలచియున్నానురా

దాశరథే - దశరథరామా

నన్నేలుకోరా - నన్ను కాపాడురా

దాశరథే - దశరథరామా

ఇనకులధనమా - సూర్యకులముయొక్క భాగ్యమా

మఱవ సమయమా - మఱచుటకు సమయమా (కాదు. కనుక)

మనవిని వినుమా - నా మనవి నాలకింపుమా

ఘనసమనీల - మేఘమువంటి నల్లని శరీరముగలవాఁడా

మునిజనపాల - మునిజనములను పాలించువాఁడా

కనకదుకూల - బంగారు చేలమును ధరించినవాఁడా

దాశరథే - దశరథరామా

ధరన్ - భూమియందు

నీవంటిదైవము - నీసరివేల్పు

లేఁడంటిన్ - లేఁడంటిని (కావున)

దాశరథే - దశగథరామా

శరణనుకొంటిన్ - నిన్నే శరణు చొచ్చితిని

ఆగమవినుత - వేదాగమములచేత నుతింపఁబడినవాఁడా

రాగవిరహిత - రాగద్వేషములు లేనివాఁడా   దాశరథే - దశరథరామా

త్యాగరాజనుత - త్యాగరాజుచే నుతింపఁబడినవాఁడా

ప. ; * గరిగా ; గా ; గా ;	గారిగా ;	గా ; గా ;	‖
; * తవదా ; సో ; హం;	త వదా ;	సో ; హం ;	‖
; * పపపా ; పా ; ధాపా	పాధాపామా	గారిసాసా̣	‖
; * తవదా ; సో ; హం.	దా . శ ర	థే ...	‖
; * ని̣ని̣ని̣ ; ని̣ ; ని̣ ;	సాసాసా ;	సా ; సా ;	‖
; * తవదా; సో; హం;	త వ దా ;	సో ; హం;	‖
; * పపపా ; పా; ధాపా	మాధాపామా	గారిసాసా̣	‖
; * తవదా ; సో ; హం .	దా . శ ర	థే ...	‖
; * గరిగాగాగా ; గా ;	గారిగాగా	గా ; గా ;	‖
; * వరమృదుభా ; షా ;	వి రహి త	దో ; షా ;	‖

; * పపపాపాపా ; ధాపా | మా ; పామా | గారీసాస్నీ ||
; * సర వ ర వే ; షా . | దా ; శ ర | థే . . . ||

; *

; * (తవదాసోహం)

(ఇతర చరణములును ఇటులే పాడుకొనవలయును.)

అవతారిక:—ఈ కీర్తనయందు, అయ్యగారు శ్రీరాములవారిని సంబోధనముచేసి, తాము ఉత్తమగతినిఁ బొందుటకైన కార్యము లేమియునుం జేయక దినములను వ్యర్థముగఁ గడపినాఁడనని యును, అట్లు తానుచేసిన యపరాధములను మన్నించి తన్ను కాపాడవలయుననియు ప్రార్థించు చున్నారు.

(31) పున్నాగవరాళి - చాపు.

ప. పాహి కల్యాణ సుందర రామ మాం (పా)

చ. చదివిన వాఁడనుగాను రామ - బుది బుద్ధియనుచుఁ దెలియఁగలేను (పా)

2. భజియించుటకు బుద్ధిలేక రామ - బతిమాలి తిరిగితి నిందాఁక (పా)

3. దినదిన ముదరముకొఱకు రామ - ధనికులఁ గాచితి నీవఱకు (పా)

4. ఆలు సుతులపైని ప్రేమ నీ ప - దాల నుంచఁగన్నైతి రామ (పా)

5. సంసారసుఖము సతమని నామ - సార మెఱుఁగ మఱచితిని (పా)

6. విషయాదులను రోయలేక విఱ్ఱ - వీఁగి మోసపోతి నిందాఁక (పా)

7. నేరమెంతో చేసితిని ఏమి - నేరమనుచు వేఁడితిని (పా)

8. శుకసన్నుత నన్నుఁ గన్నతండ్రి - యొకసారి శరణనుకొన్న (పా)

9. తమ్మికన్నుల రఘువీర నిను - నమ్మితి నన్నేలుకోర (పా)

10. నిను నమ్మువారలకు మేలు చాలు - నీపాదసేవ వెయివేలు (పా)

11. సాకేతరామ నామీఁద దయ - లేకుండుటిది మరియాద (పా)

12. శరణ్య కోసలరాజ రామ - పరిపాలిత త్యాగరాజ (పా)

ప్రతిపదార్థము.

కల్యాణ సుందరరామా - అనంతకల్యాణ గుణములతోఁ గూడుకొన్న అందమైన శ్రీరామా
మామ్ - నన్ను
పాహి - కాపాడుము
రామ - శ్రీరామా
చదివిన వాఁడను కాను - నేను చదువులు నేర్చినవాఁడను కాను
ఇది బుద్ధియనుచుఁ - ఇది మంచిదియని
తెలియఁ లేను - ఎఱుఁగలేను
భజియించుటకుఁ - నిన్ను భజనముచేయుటకు
బుద్ధిలేక - జ్ఞానము లేనివాఁడనై
బతిమాలి - ప్రయోజనములేక
ఇందాఁకఁ - ఇంతవఱకును

తిరిగితిఁ - అల్లాడితిని
దినదినము - ప్రతి దినమును
ఉదరముకొఱకుఁ - కడుపు నింపుటకై
ఈవఱకుఁ - ఇంతవఱకును
ధనికులఁ కాచితిఁ - ద్రవ్యము గలవారలను కాచియుంటిని
రామ - శ్రీరామ
ఆలుసుతులపైని ప్రేమ - భార్య బిడ్డలపైని ప్రేమను
నీ పదాలఁ - నీ పాదములయందు
ఉంచఁ ఐతిని - పెట్టకపోతిని
సంసారసుఖము - ఈ సంసారమునందలి (తుచ్ఛ) సుఖమును
సతము అని - నిత్యమని తలఁచి

నామసారముఁ - నీనామ భజనమునందలి రుచిని

ఎఱుఁగఁ - తెలిసికొనుటకు

మఱచితిని - మఱచిపోతిని

విషయాదులను - కామాదులను

రోయలేక - తొలఁగించుకొనలేక

విఱ్ఱవీఁగి - మహతఁజెంది

ఇంతదాఁకఁ - ఇంతవఱకును

మోసపోతిఁ - మోసపోతిని

నేరము - అపరాధము

ఎంతో చేసితిని - ఎంతయో చేసితిని

ఏమి నేరమనుచుఁ - నేనేమి తప్పులు చేసితినని

వేఁడితిని - ప్రార్థించుకొంటిని

శుకసన్నుత - శ్రీ శుకునిచేత నుతింపఁబడినవాఁడా

ననుకన్నతండ్రి - ననుఁగన్నతండ్రీ

ఒకపారి - ఒకసారియైనను

శరణు అనుకొన్నఁ - శరణు చొచ్చితిని అనిన నన్ను (కాపాడరాదా)

తమ్మికన్నుల రఘువీర - తామర రేకులవంటి కన్నులుగల రఘువీరుఁడా

నిన్నుఁ - నిన్ను

నమ్మితిఁ - నమ్మినాను

నన్నేలుకోర - నన్నేలు కొనుము

నిన్నుఁ - నిన్ను

నమ్మువారలకు - నమ్మువారలకు

మేలు - క్షేమము

రామా - శ్రీరామా

నీ పాదసేవ - నీ పదారవిందసేవ

వెయివేలు - అనంత సంపదలు

చాలున్ - సమృద్ధి
సాకేతరామ - సాకేతరాముఁడా
నామీఁదన్ - నామీఁదను
ప్రేమ లేకుండుటయిది - ఇట్లు కరుణమాలి యుండుట
మరియాద - ధర్మమా
శరణ్య - రక్షకుఁడా
కోసలరాజ - కోసల దేశాధిపుఁడా
పరిపాలిత త్యాగరాజ - పరిపాలింపఁబడిన త్యాగరాజు గలవాఁడా
రామ - శ్రీరామా!

విశేషార్థము:—ఇందు, 'చదివిన వాఁడనుగాను' ఇత్యాదులచే అయ్యగారు, శ్రీరామ! నేను చదువులేనివాఁడనుగాన జ్ఞానము నెటులు సంపాదింపఁగలను. నీవు కృపాసముద్రుఁడవై నన్ను పాలించినంగాని నేను కడతేరుటకు మఱియొక యుపాయము లేదనుచున్నారు. 'దినదిన ముదరమునకై యరుగన్' ఇత్యాదులచే, శ్రీరామా! నేను భార్యబిడ్డలయం దాసచే ధనికులను గాచి యుండి ద్రవ్యము నార్జించుచుంటినిగాని నినుఁ బొందుటకై యొక మంచికార్యము నైనను చేయ లేదు. ఇట్టి నన్ను ఎటులు ప్రోచెదవో? అనుచున్నారు.

'నేరమెంతో చేసితిని' ఇత్యాదులచే, శ్రీరామా! నేను అనేక దుష్టకార్యములను చేసినది మాత్రమే గాక, నేనేమి తప్పుచేసితిని? అని సర్వజ్ఞుఁడవగు నియొద్దనే కల్లలాడితిని. ఇట్టి అపరాధి నగు నన్ను నీవు కృపావశుఁడవై కాపాడవలయునే గాని వేఱొక యుపాయము లేదనుచున్నారు.

'శుకసన్నుత' ఇత్యాదులచే, శ్రీరామా! నేను ఇదివఱకును నిన్ను స్మరింపకయే యుండినను, నీవే రక్షకుండ వని యెఱింగి ఇదిగో శరణాగతి చేసితిని. శరణాగతి చేసిన వానిని కాపాడుట నీదు సంకల్పము. అట్లుండు నపుడు నాతప్పులను గమనింపక నీ సంకల్పమును గమనించి నన్ను కాపాడ వలయు ననుచున్నారు.

ప.	, * గా	| గాగా	‖ గా,	| గాగా	‖	రిసా	| రి గరి	‖ గరి	| గా ;	‖
	, * పా	| హి క	‖ ల్యా,	| ణ సుం	‖	ద ర	| రా. .	‖ మ.	| మాం;	‖
	, * గమ	| పాపా	‖ పా ,	| ధాపా	‖	మమా	| ధ పమా	‖ సాన్ని	| సాన్ని	‖
	, * పా.	| హి క	‖ ల్యా,	| ణ సుం	‖	ద ర	| రా. .	‖ మ.	| మాం	‖
చ.	, * గగ	| గాగా	‖ గాగా	| గ రి	‖	గ రి	| గా ;	‖ , ;	| గాగా	‖
	, * చది	| వి న	‖ వాద	| ను .	‖	గా.	| ను ;	‖ , ;	| రామా	‖
	, * పప	| పాపా	‖ పా ,	| ధాపా	‖	మమా	| మధపా	‖ గరి	| సాన్ని	‖
	, * ఇది	| బుద్ధి	‖ య ,	| ను చు	‖	దెలి	| యు. గ	‖ లే.	| ను .	‖

(ఇతర చరణములును ఇటులే పాడుకొనవలయును.)

అవతారిక:— ఈకీర్తనయందు, అయ్యగారు, శ్రీరామచంద్రునియొక్క దివ్యమంగళ విగ్రహమునందలి సౌన్దర్యములు అపరిమితము లనియు, ఒక్కొక్క అవయవ సౌందర్యమును జూచువారు ఆ సౌందర్యమును పూర్తిగ ననుభవింపఁజాలక యా సౌందర్య సముద్రమునందు మునిఁగి పోవుటవల్ల మఱియొక అవయవ సౌందర్యమును జూచుట కశక్తు లగుచున్నారనియును చెప్పి, శ్రీ సీతాలక్ష్మణభరతశత్రుఘ్నాంజనేయుల యనుభవమును నుదాహరణముగఁ జూపుచున్నారు.

(32) అసావేరి - ఆది.

ప. † లేకయా నిన్నుఁ జుట్టుకొన్నారు - ఏకహృదయులై నిత్యానందము (లే)

అ. శ్రీకర కరుణాసాగర నిరుపమ - చిన్మయా శ్రితచింతామణి నీయెడ (లే)

చ. సౌందర్యములలో సుఖము సీతమ్మకు - సౌమిత్రికి కనుల జాడల సుఖము తే

† 'లేకనా' అను పాఠము గ్రామ్యము.

2. సుందరముఖమున సుఖము భరతునికి - సుజ్ఞాన రూపమున సుఖము రిపుఘ్నునికి (లే)

3. చరణ యుగమునందు సుఖమాంజనేయునికి - వరగుణ త్యాగరాజ వరదఆనందము (లే)

ప్రతిపదార్థము.

శ్రీకర - సంపత్కరుఁడా

కరుణాసాగర - దయాసముద్రుఁడా

నిరుపమ - సమానము లేనివాఁడా

చిన్మయా - జ్ఞానస్వరూపుఁడా

శ్రిత చింతామణీ - ఆశ్రయించినవారికి చింతామణీ వలె సకల కోర్కెల నొసంగువాఁడా

నీయొడఁ - నీయొద్ద

ఆనందము - నిత్యమైన ఆనందము

లేకయా - లేకయా

ఏకహృదయులై - ఏకచిత్తము గలవారలై

నిన్నుఁ - నిన్ను

చుట్టుకొన్నారు - ఆశ్రయించుకొని యున్నారు

సీతమ్మకుఁ - సీతాదేవికి

సౌందర్యములలోఁ - నీదు సౌందర్యములన్నిటియందు

సుఖము - ఆనందము

సౌమిత్రికిఁ - లక్ష్మణునికి

కనుల జాడలలోఁ - కంటి జాడలలో

సుఖము - ఆనందము

భరతునికిఁ - భరతునికి

సుందర ముఖమునఁ - అందమైన ముఖమునందు

సుఖము - ఆనందము

రిపుఘ్ననికిన్ - శత్రుఘ్ననికి

సుజ్ఞాన రూపమునన్ - జ్ఞాన స్వరూపమునందు

సుఖము - ఆనందము

ఆంజనేయునికిన్ - హనుమంతునికి

చరలుయుగమునందున్ - నీదు చరణయుగమునందు

సుఖము - ఆనందము

వరగుణ - మంచిగుణములు గలవాఁడా

త్యాగరాజవరద - త్యాగరాజునకు వరముల నిచ్చు
వాఁడా

ఆనందము - ఆనందము

(లేకయా నిన్నుఁ జుట్టుకొన్నారు)

విశేషార్థము. —ఈకీర్తనయొక్క అను పల్లవియందుండు, శ్రీకర, కరుణాసాగర, నిరుపమ, చిన్మయా, శ్రిత చింతామణి, అను ఐదుపదములచే, సీత, లక్ష్మణుఁడు, భరతుఁడు, శత్రుఘ్నుఁడు, ఆంజనేయుఁడు అను నీ యైదుగురును క్రమముగాననుభవించుచు నానందమును సూచింపుచు వానిని కీర్తనయొక్క చరణములందు విమర్శించుచున్నారు.

'సౌందర్యములలోన్' ఇత్యాదుల, 'కన్యావరయతే రూపం' అనగా, నొకకన్యక తనకు నాథుఁడుగ నుండువాఁడు అందగాఁడుగా నుండవలయునని కోరుట సహజముగ నున్నది. కనుక, సీతాదేవియును శ్రీరాముని సౌందర్యములయందు మిక్కిలి ఆనందము గలిగినదియై ఆ యానంద సముద్రము

నందు మునింగి తేలుచున్నదని భావము. ఇందు కుదాహరణముగ అశోకవనికయందు సీతాదేవి హనుమంతునిగూర్చి శ్రీరాముల యోగక్షేమములను విచారింపఁ బూనినపుడు, ముఖ్యముగ విచారింప వలసిన యనేక విషయము లుండఁగ, 'రూపం రామస్య కీదృశమ్ । కథమూరూకథం బాహూ' అనఁగా శ్రీరాముని సౌందర్య మెట్టిది? వారి తొడలును, భుజములును, ఎట్లుండును? అని శ్రీరామ సౌందర్యములను గూర్చియే మొట్టమొదట కుశల ప్రశ్నముచేసెను. అందుచేత సీతాదేవికి శ్రీరామ సౌందర్యముల ననుభవించుటకన్న మేలైన యొక ఆనందము లేదని భావము.

'సౌమిత్రికి కనులజాడల సుఖము' అనుటచే లక్ష్మణుండు సదా శ్రీరామ కైంకర్యముననందే ఆసక్తి గలిగి యుండువాఁడగుటచే ఏ సమయమున నేకార్యమును జేయుటకై శ్రీరాముఁడు కనుగీఁటునో యని శ్రీరాముని కనుజాడను జూచుచు నానందించు చున్నాఁడని భావము.

'సుందర ముఖమున సుఖము భరతునికి' అనుటచే, భరతుఁడు దనకు లభించిన రాజ్యమును తా ననుభవింపనోపక శ్రీరామునికే సమర్పించి, శ్రీరాముఁడు రత్నమయమైన సింహాసనమునందు కొలు వమరియుండు తఱి నతని ముఖారవింద సేవను జేయవలయునను సంకల్పముతో పదునాలుగు

సంవత్సరములు నితయ వ్రతుఁడై యుండి అటులే శ్రీరాముని పట్టాభిషేకముగాంచి శ్రీరామచంద్ర ముఖారవింద సేవా దురంధరుఁడై యుండి పరమానందము ననుభవించెనని భావము.

'సుజ్ఞాన రూపమున సుఖము రిపుఘ్నునికి' అనుటచే, శత్రుఘ్నుఁడు, 'శత్రుఘ్నో నిత్య శత్రుఘ్నః' అనఁగా నిత్య శత్రువులైన కామక్రోధాదులను జయించి, 'విజ్ఞానఘనః ప్రజ్ఞానఘనః' అను నటులు భగవంతునియొక్క జ్ఞానానంద స్వరూపము ననుభవించువాఁడు కావున, వాఁడు స్వరూపానంద సుఖము ననుభవించు చున్నాఁడనిభావము.

"చరణయుగమునందు సుఖమాంజనేయునికి' అనుటవల్ల, 'తవామృతస్యందిని పాదపంకజే నివేశితాత్మాకథ మన్యదిచ్ఛతి' అను నటులు, దేవామృతమునకుఁ దుల్యమగు శ్రీరామచంద్ర పాదారవిందముల నాశ్రయించినవాఁడు మఱియొక వస్తువునం దానంద మున్నదని తలఁచునా? అటులే శ్రీరాముని పాదయుగము నాశ్రయించి ఆంజనేయుఁడు సదానందానుభవిగ నున్నాఁడనిభావము.

అసావేరి రాగలక్షణము:—ఈ రాగము 8-వ మేళమైన హనుమతోడియందు జన్యము. ఔడవ సంపూర్ణరాగము. అవరోహణమును సంపూర్ణముగను వక్ర సంపూర్ణముగను పాడుట

వాడుకలో నున్నది. శుద్ధ ఋషభ సాధారణ గాంధార శుద్ధ ధైవతములు రాగాచ్ఛాయా స్వరములు. ఆరోహణమునందు గాంధార నిషాదములు వర్జింపఁ దగినయవి. ఎల్లప్పుడును గానము సేయఁదగినది. 'గరిమా' అను ప్రయోగమునందు చతుఃశ్రుతి ఋషభము కొన్ని సందర్భములయందు పలుకును.

అరోహణము.	అవరోహణము.
స రి మ ప ధ స	1. స ని ధ ప మ గ రి స.
	2. స ని స ప ధ మ ప రి గా రి స.

ప. ;	*	రీ ; మా - పా ; - ధపధా	; - మపప ధపా	మా , గగరిసా ‖
;	*	లే ; క - యా; - నిన్ను	; - జు. ట్టు. కొ	న్నా, ...రు ‖
;	*	రిమరీమా - పా ; - ధపధా	,,	మా ; - పాధప - మపమగ ‖
;	*	లే. . క - యా; - ని .న్న	,,	నా ; - ... - . . రు. ‖
రిస	*	,,	; - సనీ సపా	,, ‖
. . .	*	,,	; - జు. ట్టుకొ	,, ‖

రిస *	గారీమా - పా ; - పధస్నా	,,	,,	‖
. . *	లే . క - యా; - ని . న్న	,,	,,	‖
రిస *	గారీమా - పా ; - పాధాసరీగ్గా	రీస్నా - సనీస పా	మాపానినిధప - మపగా	‖
. . *	లే . క - యా ; - ని . న్న .	. . . - జు.ట్టుకొ	న్నా. . . . . - . . ద	‖
రిస *	రిగారిసా - సరి స్నీ సా ;	; - రిమపా ;	మా ; పధపా - మపగా	‖
. . *	ఏక .హృ - ద. యులై ;	; - ని . త్యా ;	నం ; . . . - ద . ము	‖
రిస *	,,	; - రిమ పధస్నా	నిసీపధ - మపగా	‖
. . *	,,	; - ని . త్యా .	నం . . - ద . ము	‖
రిస *	,,	; - రిమ పా ;	మా , గ - గరిసా	‖
. . *	,,	; - ని . త్యా ;	నం , . - ద. ము	‖

; *

; * (లేకయా)

అ. ;	*	పమాపధా - సాసాకీసా	; - రిగారిసా	రిసిరిని - సాసిప	‖
;	*	శ్రీ . క ర - క రుణా.	; - సా. గ ర	ని . రు. - ప . మ	‖
;	*	మా , పధా - సాసాగిరిగా	,,	,,	‖
;	*	శ్రీ , క ర - క రు .ణా . ,	,,	,,	‖
;	*	,,	; - గిరిషుగిరిసి	,,	‖
;	*	,,	; - సా. గ . ర .	,,	‖
;	*	పా , ప పా - రీపమ - ధపధా	; - ప ధ::ధపా	; ; - ; ;	‖
;	*	చి , న్మయా - శ్రిత - చిం .	; - తా.మణి .	; ; - ; ;	‖
;	*	,,	,,	; ; - గరిమప	‖
;	*	,,	,,	; ; -	‖
రిస	*	పా , ప పా - గరిమా - పధసా	,,	మా ; పాధప - మ పగా	‖
. .	*	చి , న్మయా - శ్రిత - చిం .	,,	నీ ; . . . - యొ. డ	‖

రిస	*	పా , ప పా - రిమపధ - సాంరిగరిసా ; - స నీసిపా	,,	
. .	*	చి , న్మయా - శ్రి. త. - చిం . . . ; - తా .మణి	,,	
రిస	*			
. .	*	(లేకయా)		
చ. ;	*	పమాపధా - సాంసారిసా ; - రిగారిసా	రిసిరిని - సాంసా	
;	*	సౌందర్య - ము ల లో. ; - సుఖము నీ	త . . . - మ్మ ను	
;	*	,, - రిసా - గ రిగా ; - గగారిసా	,,	
;	*	,, - ముల - లో. . ; - సుఖమునీ	,,	
;	*	పాపా ; - గ రిపమ - ధపధా ; - ప ధనిధపా	మా ; పాధప - మపగా	
;	*	సామి ; - త్రి.కి. - కనుల ; - జా. . డ ల	సు ; ఖ , . - ము. .	
రిస	*			
. .	*	(లేకయా)		

(ఇతర చరణములను ఇటులే పాడుకొనవలయును.)

అవతారిక:—ఇందు అయ్యగారు భక్తు లవతరించుట భగవంతుని కల్యాణగుణములను నోరారఁ జెప్పుటకే యని భక్తజన్మ ప్రయోజనమును నిరూపించుచున్నారు.

(33) అసావేరి - ఆది.

ప. ఏపనికో జన్మించితినని నీ - వెంచపలదు శ్రీరామా నే (నే)

అ. శ్రీపతి శ్రీరామచంద్ర నీ - * చిత్తమునను తెలియదా నే (నే)

చ. వాల్మీకాదిమునులు † నరులు నిను - వర్ణించిరి నాయానదీరునా
మేల్మియై యుండు సద్భక్తులు - మెచ్చుదురే త్యాగరాజనుత నే (నే)

ప్రతిపదార్థము.

శ్రీరామా - శ్రీరామా
నేను - నేను
ఏ పనికిన్ ఓ. - ఏకార్యమునకుఁగానో
జన్మించితిన్ అని - పుట్టితినని
నీవు - నీవు
ఎంచవలదు - తలఁచవద్దు

* 'చిత్తానికి' అనునది గ్రామ్యపాఠము. † 'ఘనులు' అని పాఠము.

శ్రీపతి - లక్ష్మీనాథా
శ్రీరామచంద్రా - శ్రీరామచంద్రా
నీచిత్తమునకుఁ - నీమనస్సునకు
తెలియదు ఆ - తెలియదా
వాల్మీకాదిమునులు - వాల్మీకి మొదలు గాఁగల మునులును
నరులు - మనుష్యులును (పండితులును)
నినుఁ - నిన్ను
వర్ణించిరి - కొనియాడిరి (దానిచేత)
నాయాస - నాయొక్క యాశ
తీరునా - తీరునా? (తీరదు)
మేల్మి ఐ - (ఆవర్తనము) శ్రేష్ఠమైనదియై
ఉండుఁ - ఉండును
త్యాగరాజనుత - త్యాగరాజుచే కొనియాడఁబడు రామ
సద్భక్తులు - ఉత్తములగు భక్తులు
మెచ్చుదురు ఏ - ఈ విషయమును శ్లాఘింతురా

విశేషార్థము:—లోకములో జీవులు వారివారి కర్మఫలానుభవమునకుఁగాఁ బుట్టి తదనుగుణమగు నేదియో యొక కార్యము నొనర్చుచున్నారు. అటులే నే నీలోకభోగము ననుభవించుటకై పుట్టితి ననుకొంటివా? కాదు! 'జాయమానం హి పురుషం యం పశ్యేన్మధుసూదనః । సాత్త్వికస్తు విజ్ఞేయస్స వై మోక్షార్థచింతకః' అన్నట్లు జీవుని పుట్టించునపుడే నీవు వానిని కటాక్షించి నంగదా వాఁడు సాత్త్వికుఁడై సంసారమునం దసహ్యము తోఁచి మోక్షమునం దభిలాష గలవాఁ

డగుచున్నాఁడు. శ్రీపతీ! లక్ష్మీపురుషకారముచే నాకిట్టి సన్మార్గమును జూపిన నీకు ఈమర్మము దెలియదా? అమ్మ పుట్టిల్లు మేనమామదగ్గఱ పొగడిన చందమున నేను భక్తుఁడను, నిన్ను నుతించుటకుఁ బుట్టినవాఁడను అని సర్వజ్ఞుఁడవగు నీకుఁ దెలుపవలయునో? అక్కఱలేదు. కావున నాకు నీ వీ జన్మ మొసఁగినది నోరార నిన్ను కీర్తించుటకే గాన నా యథాశక్తి నిన్ను స్తోత్రము చేయుచున్నానని భావము.

"నీ స్తోత్రమున కేమి కొదవ, 'ప్రాచేతసస్త్వాదికవిః' అనునటులు కవులలో నగ్రగణ్యుఁడై, 'మచ్ఛందాదేవ తు బ్రహ్మన్ప్రవృత్తేయం సరస్వతీ' అనునటులు సరస్వతిని సాక్షాత్కారమున నిడుకొని కవితాధోరణిని ప్రసరింపఁజేయువాఁడై, 'వేదః ప్రాచేతసాదాసీత్సాక్షాద్రామాయణాత్మనా' అనునటులు వేదమును రామాయణముగ మార్చిన వాల్మీకిభగవానులు మొదలగు మునులు మఱియు పండితోత్తములగు కొందఱు మనుష్యులును వారివారి శక్తికొలఁది నుతించి యుండిరే! ఇఁక నీ వొనర్చవలసిన దేమియున్నది?" అనినయెడల, ఎవఁ డన్నముఁడినునో వానికి ఆఁకలి దీఱునుగాని వేఱొకరునికిఁ దీరునా? అటులే వాల్మీక్యాదులు నుతించిన నాయాకదీఱునా? 'వైకుంఠముఁ బొగడను

వక్త్రంబు వక్త్రమే ఘమఘమధ్వనితోఁడి ఢక్కగాక, చక్రి చింతనలేని జన్మంబు జన్మమే తరళ సలిల బుద్బుదంబుగాక. విష్ణుభక్తి లేని విబుధుండు విబుధుఁడే పాదయుగముతోఁడి పశువుగాక' అనునటులు నిన్ను మనసార ధ్యానించి నోరారఁ గీర్తింపకున్న నాజన్మము జన్మమా? కావున నీ భజన యొనర్చి నాజన్మసాఫల్య మొనర్చుకొనెదను, అని అయ్యగారు భగవద్గుణానుభవమునకన్న జన్మసాఫల్య మొందించుటకై వేఱొక సాధనము లేదని నిరూపించుచున్నారు.

ప.	;	*	రీ , రిమా – పా ; ; – పమ	| పా ; – ; ;	| పమధపా – గరి స	‖
	;	*	ఏ , ప ని – కో ; ; – జ .	| న్మ ; – ; ;	| చి . తి . – నని .	‖
	;	*	రీ , రిమా – పా ; ; – పమ	| పధపధమపగా	| ,,	‖
	;	*	ఏ , ప ని – కో ; ; – జ .	| న్మం.	| ,,	‖
	;	*	గరీమమా – పధసా ; సరి	నిసపధమపగా	| ,,	‖
	;	*	ఏ . ప ని – కో . ; జ .	| న్మ	| ,,	‖
	;	*	,, – పధసరిగా – సరి	| ,,	| ,,	‖
	;	*	,, – కో . . . – జ .	| ,,	| ,,	‖

౨౮

; * గా , రిసా - స్రీరిసా ; - | గరిపమధపనిధ | మామాపాధప - మగరిస ||
; * ఎం , చవ - లదుశ్రీ ; - | రా. . .... | మా . .... - నే ... ||

; *
; * (నేపనికో)

అ. ; * నిస్సాంపధా - స్సాం , స్సాం , స్సాం | స్సాం ; - ర్గిగిర్రిస | ; - సనిధపధా ||
; * శ్రీ . పతి - శ్రీ , రా , మ | చం ; - ద్రా. . | ; - నీ.... . ||
; * స్సాం , ససా - రినిసప - ధపధా | ; - గ రిపమధప | నినిధపగారిస ||
; * చి , త్తము - న . ను. - దె. లి | ; - యు.దా . . | నే..... ||

; *
; * (నేపనికో)

చ. ; * పా , పా , - ధాపాధా | ; - పధాపమా | రీగా , రిసా ||
; * వా ; ల్మి , - కా . ది ; | ; - మునులున | రులు , నిను ||

; * గా , రిసా - సరిస్నీసా ;	; - రిగ రీమా	పా ; - ధపధా	‖
; * వ , ట్టిం. - చి.రినా ;	; - యా. ప	దీ ; - ను.నా	‖
; * నిస్ాంపధా - సా ; స్ాంసా	; స్ాంరిగిరిసి	స్ాం ; - సినిధా	‖
; * మేల్మిమై - యుం; డు .	; సద్భ. . . .	క్తు ; - లు. .	‖
; * పధా ర్సిసా - ర్సినిసిప - దధపా	ధా - గరిపమాధప	నినిధప - గారిస	‖
; * మెచ్చుదు - రే. . . - త్యా.	గ - గా. . జ	నుత . - నే. .	‖

నిస *

. . * (నేపనికో)

(ఇతర చరణములును ఇటులే పాడుకొనవలయును.)

అవతారిక:— ఇందు శ్రీరామభక్తిలేని జన్మము వ్యర్థమని అనేక దృష్టాంతములతో నిరూపించుచు ఈ జన్మము పోకమునుపే అట్టి భక్తిని సంపాదింపవలయునని సమయము గౌరవమును గూడఁ దెలుపుచున్నారు.

(34) అసావేరి - చాపు.

ప. సమయము దెలిసి పుణ్యము లార్జింపని - కుమతియుండియేమి పోయియేమి (స)

అ. సమతతోడి ధర్మము జయమేకాని - క్రమముతో మనవిని వినవే ఓమనస (స)

చ. సాసమా కవితలవిని వెఱ్ఱివాఁడు - సంతోష పడియేమి పడకేమి
చేరెఁడేసి గ్రుడ్డికన్నులు బాగుగఁ - దెఱచియేమి తెఱవకుండియేమి (స)

2. తురకవీధిలో విప్రునికిఁ బానకపూజ - నెరయఁజేసియేమి చేయకుండియేమి
ధరనీని ధనకోట్ల యజమానుఁడు - దాఁబ్రతికియేమి దయ్యమైననేమి (స)

3. పదము త్యాగరాజ నుతునిపైఁ గానిది - పాడియేమి పాడకుండియేమి
ఎదను శ్రీరామభక్తియులేని నరజన్మ - మెత్తియేమి యెత్తకుండియేమి (స)

(ఇది సులభశైలి గనుక దీనికి ప్రతిపదార్థము వ్రాయలేదు.)

విశేషార్థము:— 'దుర్లభో మానుషో దేహో దేహినాం క్షణభంగురః' అనునటులు

మనుష్యజన్మ మెత్తుట చాలదుర్లభము. ఇట్టి జన్మసమయము తటస్థించినపుడే మనుజుఁడు సుకృతము నార్జింపవలయును. అట్లు ఆర్జింపని బుద్ధిహీనుఁడు ఉండిన నేమి పోయిన నేమి?

సమయము గౌరవ మెఱుఁగని అట్టివాని మనుగడ తురకల బాజారులో బ్రాహ్మణులకై వడపప్పు పానకములు చేసినటులును, మూర్ఖునకు కవిత్వ రసమును వినిపించినటులును, భగవంతునకంటె అన్యదేవతలను స్తోత్రము చేసినటులును వ్యర్థమని నిరూపించుచు, ఈ శరీరముపోక మునుపే సత్కథాకాలక్షేప మొనర్పవలయుఁగాని మించిన తరువాతను చింతించిన నించుకంతయు ప్రయోజనము లేదనియు, అది గతజలసేతుబంధముంబోలిన దనియు నానతిచ్చుచున్నారు.

ప.	, * రి రి	మామా ‖	పపా	ధాపా ‖	ప మా	పా , మ ‖	మా ,	గరిసా ‖
	, * సమ	యము ‖	తెలి	సి పు ‖	ణ్యము	లా , . ‖	ర్జిం ,	ప. ని ‖
	, * రిగ	రీ - సా ‖	, సా	స రిసా ‖	, - రిమ	పాధప ‖	మా ,	గరిసా ‖
	, * కుమ	తి - యుం ‖	, డి	యే.మి ‖	, - పో.	యియే. ‖	మి ,	. . . ‖
అ.	, * పమ	పాధా ‖	సీసా	సాసా ‖	, - రీగీ	రీసా ‖	స నీ	సాసా ‖
	, * సమ	త తో ‖	డి ధ	ర్మము ‖	, - జయ	మే. ‖	కా.	. ని ‖

, * పధ | సాం సాం ‖ నిసని | ధపధా ‖ , - పమ | పా ధ ప ‖ మగా | రీసా ‖

, * క్రమ | ముతో ‖ మున. | వి. ని ‖ , - విన | వే యో. ‖ మన | స. ‖

చ. , * పా | పాపమ ‖ గ గా | సరిగా ‖ , - సరి | గారి ‖ సా , | రీసా ‖

, * సా | ర మా ‖ కవి | త. ల ‖ , - విని | వెత్తి ‖ వా , | . డు ‖

, * రిరి | మామా ‖ పపా | ధప ధా ‖ , - పధ | పామా ‖ పా , | ; ; ‖

, * సం | తోష ‖ ప డి | యు. ‖ , - పడే | కే . ‖ మి , | ; ; ‖

, * పమ | పాధా ‖ సిసా | సాంసాం ‖ , - రిగి | రీసా ‖ సి నీ | సాంసాం ‖

, * చే. | ర డే ‖ . పి | గ్రు డ్డి ‖ , - క. | న్నులు ‖ బా. | గు గ ‖

, * ప ధ | సాంసాం ‖ నిధా | ధపధా ‖ , - మా | పాధప ‖ గా , | రీసా ‖

, * తెలి | చి యే ‖ మి తె | లి. వ ‖ , - కుం | డి . . ‖ యే , | మి. ‖

(ఇతర చరణములును ఇటులే పాడుకొనవలయును.)

అవతారిక:—ఇందు అయ్యగారు, 'ఆత్మానం మానుషం మన్యే రామం దశరథాత్మజమ్' అనునటులు దేవత్వము దాచిపెట్టి దశరథ మహారాజునకు కొమారుడై పుట్టి రామరాజని పేరు పెట్టుకొన్నది మావంటి భక్తులతో కలసి మెలసి మాట్లాడుటకు గదా? శ్రీరామా ఏల నీ సౌశీల్యమును దాచుచున్నావు అని ప్రార్థించుచున్నారు.

(35) ధన్యాసి - ఆది.

ప. రామాభిరామ మనసు - రంజిల్ల బల్కరాదా (రా)

అ. ఈమహిని వెలసిన - దేల సదా నాతో (రా)

చ. బంగారు మేటి పాన్పుపై - భామామణి జానకి
శృంగారించుకొని - చెలువొంద నిన్నుఁ గని
పొంగుచు మల్లెవిరులఁ - బూజించు వేళ శ్రీహరి
సంగీతము పాడుమని - స్వామి త్యాగరాజుతో (రా)

ప్రతిపదార్థము.

రామా - స్త్రీలకు
అభిరామ - మనోహరమైనవాఁడా
ఈమహినిఁ - ఈభూమియందు
వెలసినది - అవతరించినది
ఏలా - ఎందులకు
సదా - ఎల్లప్పుడు
నాతోఁ - నాతో
మనసు - మనస్సు
రంజిల్లఁ - సంతోషించునట్లు
పల్కరాదా - మాట్లాడరాదా
శ్రీహరీ - శ్రీహరీ
బంగారుమేటి పాన్పుపయిఁ - బంగారు మయమగు మంచిపడకమీఁద
భామామణిజానకి - స్త్రీరత్నమగు సీతాదేవి
శృంగారించుకొని - అలంకరించుకొని
చెలువు ఒందఁ - చక్కఁదనము ప్రకాశించునటులు
నిన్నుఁ - నిన్ను
కని - చూచి
పొంగుచుఁ - ఉత్సాహమొందుచు
మల్లెవిరులఁ - మల్లె పువ్వులచేత
పూజించు వేళఁ - పూజించుసమయమున
స్వామి - ప్రభూ ! రామా
త్యాగరాజుతోఁ - త్యాగరాజుతోడను
సంగీతము పాడుము అని - ఒకపాటుపాడుమని
(మనసురంజిల్లఁ బల్కరాదా)

విశేషార్థము:—త్యాగయ్యగారు సీతారాములకు అంతరంగ కైంకర్యమును చేయఁదలఁచి, 'తమూసహాసీన మనస్తభోగిని ప్రకృష్ట విజ్ఞాన బలైకధామని' అనునటులు విజ్ఞానమయుఁడగు, ఆదిశేషుఁడను దివ్య పర్యంకమున సీతాదేవితో కూడి వేంచేసి యుండ సీత దివ్యాలంకార మొనర్చుకొని, నిన్ను విలాసమగు చూపులచేఁ జూచి నీపైని పూలుచల్లి నిన్నానందసముద్రమున ముంచు వేళ నాతో 'ఉడుత భక్తి' యనునటులు దాసుఁడు కోరుచున్న గానకైంకర్యమును చేయుమనా మది సంతోషించునటులు, ఇంచుక యానతి యియ్యరాదా అని ధ్యానయోగముచేత భగవంతుని యేకాంత సేవోత్సవమును అనుభవించుచున్నారు.

ధన్యాసి రాగలక్షణము:—ఇది 8-వ మేళమైన హనుమతోడియందు జనించినది. ఆరోహణమునందు ఋషభ ధైవతములు వర్జ్యము. అవరోహణము సంపూర్ణము. ఇందు సాధారణగాంధార కైశికీ నిషాదములు రాగచ్ఛాయా స్వరములు; మొదటి యామమునందుఁ బాడఁదగినది. ఈ రాగమును వేంకటమఖి 20-వ మేళమునందు జన్యమని చెప్పియున్నారు. 20-వ మేళమునకుఁ గల చతుఃశ్రుతి ఋషభము ఇం దెచ్చటనుఁ గనఁబడలేదు. ఇందుచే వేంకటమఖియొక్క అభిప్రాయ

మిదియన్ని తెలియరాదు. మఱియు, 'గరిగా' అను ప్రయోగము నందైనను చతుశ్రుతి ఋషభము పలుకవచ్చుననినన్‌ో ఈరాగమునందీ ప్రయోగము అసంభావితముగ నున్నది.

ఆరోహణము.	అవరోహణము.
స గా మ ప నీ స	స ని ధ ప మ గ రి స

'మగారిస - సగామా - మగరిస - పనిసానిధపమగరిస - నిసగామగరిస - మున్నగునవి రాగ రంజకములు.

ప. ; ; ; *	స్వసా - గా ; మా -	పా ; ; - గా	; ; - మాపా ‖
; ; ; *	రా. - మా ; భి -	రా ; ; - మా	; ; - మ న ‖
2. మగరీసా *	,,	పమగమపా - గా	,, ‖
సు. . . *	,,	రా... - మా	,, ‖
3. ,, *	,,	పానీ ; - ధ ప	మగా, - మాపా ‖
,, *	,,	రా. ; - మా.	. . ; - మ . ‖

4. ,, * ,, | పనిస్సా ; - సని | ధపమగ ,, ‖
,, * ,, | రా . ; - మా. | ... . - ,, ‖

5. ,, * ,, | పనిసరిసరి - సని | ,, ‖
,, * ,, | రా . . . . - మా | ,, ‖

6. ,, * ,, | పనిస్సాగా - రిస | నిధపమ - మాధప ‖
,, * ,, | రా . . - . . | . . . . - మ న. ‖

7. ,, * సా ; సనిధాపా | సనిసా ; - నీ | సాగా ; మప ‖
,, * రం ; జి . . ల్లా | బ . . ; - ల్కా | . గ ; - రా. ‖

8. ధప-మగరిస * నీసా - గా ; మా | గమపనిసని - సగి | రిసనిధ - పమధప ‖
. .-వ . . . * రా. - మా ; భి | రా. . . . . - మా | . . . . - మ. న. ‖

9. మగరీసా * పా ; సనిధాపా | సనిసా ; స గ | మా - గమపా - ధప ‖
సు. . . * రం ; జి. . ల్లా | బ . . ; ల్కా | . - గ . . - రా. ‖

	పామగరిస	*				
	. దా . .	*	(రామాభిరామా)			
అ.	; ; ;	*	గామాపా ; నీ	నిధపా ; - పా	నీసాంరి - రి	‖
	; ; ;	*	ఈ . మ ; హి	ని . . ; - వె	. ల . - సి	‖
	సాం ; ;	*	,,	,,	,,	‖
	స ; ;	*	,,	,,	,,	‖
	సాంనిధపమ	*	గామా - పానీ నీ	సనిధాపా - పా	,, .	‖
	స . . .	*	ఈ . - మ . హి	ని . . . - వె	,,	‖
	రిసనిధపమ	*	,,	,,	,,	‖
	. . . . .	*	,,	,,	,,	‖
	సనిగాం ;	*	మగరిసరినిధప - నీ	సాం ; ; - సని	ధపమగా , - మప	‖
	స . . ;	*	దే . . . . ల . . - స	దా ; ; - . .	. . . నా , - లో	‖

ధపమగరిస *
...... * (రామాభిరామ)

చ. ; ; ; *	పా ; పా ; పా	మపధప - మాపా	; - గా ; మా‖ ‖
; ; ; *	బం ; గా ; రు	మే. . . . - . .	టి - పా ; న్న ‖
పా ; ; *	పా ; పా ; పా	గా ; ; - మప	ధా - పమగారి ‖
పై ; ; *	భా ; మా ; మ	ణి ; ; - . . .	. - జా. న . ‖
సా ; ; *	సా ; ; మా ;	మా ; గా - మా	; - మాపా - పమ ‖
కి ; ; *	శ్యాం ; ; గా ;	రిం ; . - చు	; - కొ . - . . ‖
గా ; ; *	గామా - పనిధాపా	గా ; - పామా	ధాపామా - మగ ‖
ని ; ; *	చెలు - వొం. ద	గ ; - ని .	న్ను . . - . గ ‖
రిసా ; *	గామాపానీ నీ	నీధాపా - పా	నీసాంర్ - నీ ‖
ని . ; *	పొం. గు . చు .	మ . . - త్రై	. వి . - రు ‖

సా ;	;	*	సానీ- గా ; గా	| గరిసా , - సా	| ; సనిధాపా ||
ల ;	;	*	బూ - జిం ; చు	| వే . . , - శ	| ; శ్రీ . . . ||
రిసా	;	*	గా ; గా ; మా	| గాగారి - సా	| ; - సనిధాపా ||
హరి	;	*	సం ; గీ ; త	| . ము . - పా	| ; - డు . . . ||
నీసా	;	*	గా ; రిసా - సని	| ధప - నీసాసని	| ధపగా ; - మప ||
మని	;	*	స్వా; మి . - త్యా	| . . . - గ . . .	| . . . ; - జు. ||
ధపమగరిస		*			
. . తో . .		*	(రామాభిరామ)		

అవతారిక: — ఇందు అయ్యగారు, 'సకృద్గీతాంభసి స్నానం సంసారమలమోచనమ్' అనఁగా, ననేకపర్యాయములు గంగాస్నాన మొనర్చుటకన్న నొక్కసారి భగవద్గీతయను నీటియందు స్నాన మొనర్చినయెడల సంసారమనెడి మురికి నిశ్శేషముగ నశించు ననునటులు శ్రీరామధ్యానమే శుద్ధ

మయిన స్నానముగాని శరీరముయొక్క మురికిని మాత్రము పోఁగొట్టు తక్కిన దశవిధ స్నానము లెవ్వియు ఈ ధ్యానస్నానమునకు సాటిగా వనుచున్నారు.

(36) ధన్యాసి - ఆది.

ప. ధ్యానమే వరమైన గంగా - స్నానమే ఓ మనసా (ధ్యా)

అ. వానసీట ¶ మునుఁగమునుఁగ లోని - - ద్రోహ † మను కలుపోనా (ధ్యా)

చ. పరధన నారీమణులను దూఱి - పరనిందలఁ బరహింసల మీఱి
ధరను వెలయు శ్రీరామునిగోరి - త్యాగరాజు దెలిసికొన్న రామ (ధ్యా)

ప్రతిపదార్థము.

మనసా - ఓమనస్సా
ధ్యానము ఏ - శ్రీరాముని దలఁచుటయే
వరమైన గంగాస్నానము ఏ - శ్రేష్ఠమైన గంగానదిలో
చొనర్చిన స్నానముగదా

వానసీటన్ - వర్షముచేఁ గలిగిన నీటియందు
మునుఁగన్ మునుఁగన్-స్నానము చేయఁగాఁ జేయఁగా
లోనివంచన - మనస్సులోని కపటమును
ద్రోహము - దుష్టచింతయును

¶ 'మునిఁగి మునిఁగి లోని' అని యొక పాఠము. † 'మదాహంకారము పోనా' అని యొక పాఠము.

అను కఱ - అనెడు మురికి
పోఁ ఆ - పోవునా (పోదు)
పరధన నారీమణులను - ఇతరుల ద్రవ్యమును స్త్రీలను
దూఱి - నిరసించి
పరనిందలఁ - పరదూషణలను
పరహింసలఁ - పరులను బాధించుటను
మీఱి - అతిక్రమించి
ధరను - భూమియందు
వెలయు శ్రీరామునిఁ - వెంచేసియుండు శ్రీరాముని
కోరి - ఆశించి
త్యాగరాజు - త్యాగరాజు
తెలిసికొన్న రామధ్యానము ఏ - యెఱిఁగిన శ్రీరామ
స్మరణమే
(పరమైన గంగాస్నానము)

విశేషార్థము:—మనుష్యునకు శరీరమలము సులభముగఁ బోవును. అందులకు స్నానము మొదలగు సాధనములుగలవు. పరులను వంచించుట, పరుల కపకార మొనర్చుట పరస్త్రీలను పరధనములను ఆశించుట అనునవి మనోమలములు. ఇట్టి మనస్సునఁ బట్టిన మురికిని బోఁగొట్టుటకు గంగాది నదీ స్నానము లెవ్వియు సాధనములుగావు. కావున, 'గోవిందేతి సదా స్నానమ్' అనునటులు భగవద్ధ్యానమను స్నానమే గొప్ప స్నానమని అయ్యగారు మనస్సంబోధన చేసి నిరూపించు చున్నారు.

ప. ; * మగామ - పధపధమాపా- ;; - పని | సా ; - సానిధ | పమ - పా ; - పాధప ||
; * ధ్యా. న - మే . . . . - ;; - వర | మై ; - . . న | . . - గం ; - గా . . ||

పమ * గా , మ - ,, - పని | సారిసనీసా - ; నిధ | ,, ||
. . * ధ్యా, న - ,, - వర | మై . . . . - ; న . | ,, ||

,, * గా , మ - పనిపా - నీ ;; - సని | సగరి - సా ; - నిధ | పమపా - పాధప - పాధప ||
,, * ధ్యా, న - మే . - - , ;; వర | మై - . ; - న . | . . గం - గా. . - . . . ||

పమ * గా , మపా - నిసనిధ - పమ - ధప | మా , గగరీ , - సా ; | గామాగమపా - పా ; పాధప ||
. . * స్నా, న మే - . . . . . - ఓ. - మన | సా , . . . , - . ; | రా . . . . - మ ; . . . ||
పమ * గా , మ - పనిపా - నీసా ; - నిస | సమగాగారిసా ;-నిధ | పమ - పా ; - పనిసని ||
. . * ధ్యా, న - మే . - . . ; - వర | మై. . . . . ; - న. | . . - గం ; - గా . . ||

ధపామ *గా,మ-పనిసరిసనిపాధాపా;-పమ-ధప| మా , గ - గరీ , - సా ; | గమపని - సానిధ ||
. . . *స్నా, న - మే . . . . . . ;-ఓ.-మన| సా , . - . . , - . ; | రా. . . - మ . . ||

పమ * ,, | ,, | గమపనిసా ; - సనిధపపాధప ||
.. * ,, | ,, | రా. . . . ; - మ. . . . . . ||

మపామ *
. . . * (ధ్యానమే)

అ. ; * నీనిప - నీసాసని - గాగా | గమాగ-గరీ ,-రీసా | నినిసా - సనిసా ||
; * వాన - నీ . .ట - ము ను | గ . . .ము. , - నుగ | లో . - . . ని ||

; * రీససా - రీనినీ - పనిపా - పసినీనీ ; | సరీసా - నిసానిధప | మామా - గామాపాధప ||
; * శం. . - చ. స - ద్రో. -హా. . . ; | మ. . - ను. కఅ. | పో . .. నా . . . . ||

పమ*
. . * (ధ్యానమే)

చ. ; * పసా - ధపా - పాధప - మపమగ | ; - గమాప నీ | సనిధప - మపమగ ||
; * పర - ధన - నా. . - రీ . . . | ; - మణులను | దూ. . - . . .తి ||

; * గమ-స్తానిధాపా-మాగాపమగా-రీసా | ; - నిసా - గమా | పధపధపామా - పధమప ||
; * పర ..నిం, ... ద . . . . . -బగ | ; - హిం - సల | మా. . . . - . . టి . ||

ధరను వెలయు శ్రీరామునిగోరి త్యాగరాజు దెలిసికొన్న రామ

(అనుపల్లవివలెనే పాడుకొనవలయును.)

అవతారిక:— ఇందు త్యాగయ్యగారు రామచంద్రా! నీ భక్తులతోపాటు నన్నును, భేదము లేక చూడుమనియు నేను నీవాడనే యనియు వేడుచున్నారు.

(37) ధన్యాసి - రూపకము.

ప. శ్యామసుందరాంగ-సకల శక్తివి నీవేర (శ్యా)

అ. తామసరహిత గుణసాంద్ర - ధరను వెలయు రామచంద్ర (శ్యా)

చ. దుష్టదనుజ మదవిదార - శిష్టజన హృదయవిహార
ఇష్టదైవము నీవేర - యిలను త్యాగరాజునేలు (శ్యా)

ప్రతిపదార్థము.

శ్యామసుందరాంగ - మేఘమువలె నీలమైన చక్కని శరీరముగలవాఁడా

తామసరహిత - తమోగుణము లేనివాఁడా

గుణసాంద్ర - సుగుణములచేత దట్టమైనవాఁడా

ధరను - భూమియందు

వెలయు రామచంద్రా - అవతరించి వేంచేసియున్న రామా

సకలశక్తిప - సమస్తశక్తులు గలవాఁడవు

నీవేర - నీవే యనుట

దుష్టదనుజ మదవిదార - దుర్మార్గులయు రాక్షసులయు మదమును బోగొట్టువాఁడా

శిష్టజన హృదయవిహార - మంచివారల మనస్సునందు విహరించువాఁడా

ఇష్టదైవము - నాకుల దేవతవు

నీవేర - నీవేనురా

త్యాగరాజు - త్యాగరాజను, ఈదాసుఁడు

వేఱ - నివాఁడుగాఁడా ?

విశేషార్థము:— శుద్ధ సత్త్వమయుఁడవై సకల కళ్యాణగుణాకరుఁడ వగు నీవు, 'ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే' అనునట్లు దుష్టులను సంహరించుటకును, శిష్టులను పాలించుటకును రామచంద్రుఁడవై అవతరించి, 'రామస్య లోకరామస్య' అనునట్లు సర్వజనులు మోహింపఁదగిన శ్యామసుందర దేహుఁడవై భయంకరులగు రాక్షసులఁ దునుమాడి అఘటనఘటనాశక్తుఁడ

వగు నీవు దాసుని పాపములను నశింపఁ జేయఁజాలగ పేనినిమాత్రము వేఱుగఁ జూడవచ్చునా? కులదైవమవగు నీకు, ఇది తగునా? అని తమ ఆర్తిని దెలుపుచున్నారు.

ప. ;	*	పా	|	పాగా ; మా	‖	పా ;	|	పా ; పా ;	‖
;	*	శ్యా	|	మసుం ; ద	‖	. ;	|	రాం; X ;	‖
;	*	ధా	|	,,	‖	,,	|	నీ ; - సనిధప	‖
;	*	శ్యా	|	,,	‖	,,	|	. ; - X . . .	‖
మా	*	ధా	|	,,	‖	,,	|	పా ; పా ;	‖
.	*	శ్యా	|	,,	‖	,,	|	. ; X ;	‖
;	*	మగ	|	మాపా ; పా	‖	మగపమ	|	ధప - మగరిసా	‖
;	*	సక	|	ల ళ ; త్రి	‖	వి . నీ .	|	. . . వే . . ర	‖
;	*	ధా	|	పాగా ; మా	‖	పా ;	|	పా ; పా ;	‖
:	*	శ్యా	|	మ సుం; ద	‖	రాం;	|	. ; X ;	‖

; * మగ | మాపానీ - సని ‖ ధప - పమ | ధపమగరిసా ‖
; * సక | ల శ . - క్తి. ‖ వి. - నీ . | . . వే. . ర ‖

; * ధా | పాగా ; మా ‖ పా ; | పా ; పా ; ‖
; * శ్యా | మ సుం; ద ‖ రాం; | . ; గ ; ‖

అ. ; * గాం | గాంగాం - గాంమగ ‖ గరిసాం | సాంసాం ; నీ ‖
; * తా | మ స - ర . హి ‖ త . గు | ణ సాం; ద్ర ‖

సగరిస | రిస - సనిరిసని ధ ‖ పనిసని | ధప - ధపమగరిస ‖
ధ . ర . | ను. - వెల. . .యు ‖ రా . . | మ. - చం . . ద్ర ‖

నిస *
. . * (శ్యామ)

చ. ; * పా | పాపాపాపా ‖ మామా | మా - పమగాగా ‖
; * దు | ష్ట దను జ ‖ మ ద | వి - దా. . ర ‖

; * గా | మాపానీసాం || సనిధా | పా - పమగారిస ||
; * శ్రీ | ష్ట జ నహృ || ద . య | వి - హా. . ర. ||
; * గాం | గాంగాం ; గాం || మగిపమ | గాం- రీ ; సాం ||
; * ఇ | ష్ట దై ; వ || ము. నీ . | . - వే ; ర ||
సనిగిరి | రిసి - సి నిరిసనిధ || ప నిసని | ధప- ధపమగరి స ||
ఇ . ల . | ను. - ద్యా. . గ. || రా. . . | జు.- వే. ... అ ||

.స *
.ని * (శ్యామ)

అవతారిక:—ఇందు అయ్యగారు సర్వాకాల సర్వావస్థలయందును, సకల కార్యముల కును, శ్రీరాముని దయతప్ప వేఱేగతి లేదనుచున్నారు.

(38) ధన్యాసి - రూపకము.

ప. ఎందుఁబాయరాదయ - యినకులతిలకా దయ (ఎం)

అ॥ ఇందువదన కుందరదన - మందరధర నీదయ (ఎం)

చ॥ శాంతభూష భక్తపోష - శరణ శేషశాయి (ఎం)

2. శ్రితశరణ్య సురవరేణ్య - కృతసుపుణ్య ధన్య దయ (ఎం)

3. నాగరాజధరనుతనుజ - త్యాగరాజవరద దయ (ఎం)

ప్రతిపదార్థము.

ఇనకులతిలకా - సూర్యవంశమునకు తిలకమువంటివాఁడా
దయ - నీకృప
ఎందుకు - ఏవిషయమునందును
పాయరాదు అయా - విడిచిపెట్టఁదగదయ్యా
ఇందువదన - చంద్రునివంటి ముఖముగలవాఁడా
కుందరదన - మల్లెమొగ్గలవంటి పలువరుస గలవాఁడా
మందరధర - మందర పర్వతమును మోసినవాఁడా
(ఎందుఁ బాయరాదయ)

శాంతభూష - ఓర్పు ఆభరణముగఁ గలవాఁడా
భక్తపోష - భక్తులను పోషించువాఁడా
శరణ - రక్షకుఁడా
శేషశాయి - ఆదిశేషుని మీఁద పవ్వళించువాఁడా
(ఎందుఁ బాయరాదయ)
శ్రితశరణ్య - ఆశ్రితులకు దిక్కైనవాఁడా
సురవరేణ్య - దేవతలలో శ్రేష్ఠుఁడా
కృతసుపుణ్య-చేయఁబడిన మంచి పుణ్యముగలవాఁడా

ధన్య - కృతార్థుఁడా
దయ - నీ యనుగ్రహము
(ఎదుట పాయరాదయా)
నాగరాజధరనుత - శివునిచే కొనియాడఁబడువాఁడా
అజ - జన్మములేనివాఁడా
త్యాగరాజవరద - త్యాగరాజునకు వరము లిచ్చువాఁడా
(ఎందుట పాయరాదయ)

విశేషార్థము:—ఇందు బ్రహ్మాదిదేవతలు మొదలు మనుష్యులవఱకును భగవంతునిదయ, ఆవశ్యక మైనదనియు, 'మందరధర' అను విశేషణముచే ఆపత్కాలములయందు స్నేహితునివలె వచ్చి రక్షించువాఁడని, అమృత మథన కాలమున మందరగిరి మునుగునపుడు కూర్మావతార మెత్తి పర్వతము నుద్ధరించిన వృత్తాంతమును సూచింపుచున్నారు. మఱియు, ఇందువదన, కుంద రదన, శాంతభూష, భక్తపోష, అను విశేషణములచే భక్తులు దగ్గఱఁ జేరుటకు రుచి పుట్టించునట్టి శాంతి మొదలగు గుణములేగాక, 'చంద్రకాన్తాననం రామ మతీవ ప్రియదర్శనమ్' అనునటులు చంద్రునివలె, ఒరులమనస్సును రంజిల్లఁజేయు ముఖముగలిగి చూచువారలకు తనివి దీరనిరూప సంపదయుఁ గలిగి ఆశ్రిత సులభుఁడై యుండువాఁడనియు, మఱియు 'శేషశాయి, సురవరేణ్య, నాగ రాజ ధరనుత, అజ' ఇత్యాది విశేషణములచే, 'అజోఽపి సన్నవ్యయాత్మా భూతానామీశ్వరోఽపిసన్'

అనియు, 'తన్దేవతానాం పరమంచ దైవతమ్' అనియు, 'తమీశ్వరాణాం పరమం మహేశ్వరమ్' అను నట్లు కర్మప్రయుక్తమగు జన్మము లేక సమస్తభూతములకును, అధిపతియై దేవతలకెల్ల నధిదేవతయు ఈశ్వరుల కందఱకును ఈశ్వరుఁడై శేషశయనమునఁ బవళించి భక్తులయొక్క రక్షణ చింతచే యోగనిద్రఁబూని ఒద్దఁ జేరినవారి కార్యముల నెఱవేర్చఁగల మహాపర్వతమును గూడ ఇంక అయ్యగారు వెల్లడించుచున్నారు.

ప. ; * సా | సా - నీధాపా || మాగా | రిసా ; ; ||
; * ఎం | దు - బా. యు || రా . | దయ ; ; ||
; * నీ | పాగా ; మా || పా , ని | ; - సా , - రిసని ||
; * ఇ | న ను ; ల || తి , ల | ; - కా , - ద .య ||
ధప * నీ | సా - స నిధాపా || మా ; | పమగారిసా ||
. . * ఎం | దు - బా. . య || రా ; | ద . యు, . ||
; * నీ | పాగా ; మా || పనిసగి | రిస - నిధపమగమ ||
; * ఇ | న ను ; ల || తి. ల. | . . - కా. ద . యు. ||

	పని *	స్ాం	| స్ాం - స నిధాపాం	‖ గాం ;	| పమగారిసాం	‖
	- . *	ఎం	| దు - బాం . . య	‖ రాం ;	| ద . య. .	‖
చ.	; *	గ్ాం	| గాంగాంగాంగ్ాం	‖ గాంమగి	| రిసి - నిధపాంనిసి	‖
	; *	ఇం	| దు వ ద న	‖ కుం . .	| ద . - ర. ద న.	‖
	సాం ;		| సాం - సినిధాపాం	‖ పమగాం	| రిస - గాంమపనీ	‖
	మం ;		| ద - ర . ధ ర	‖ నీ . .	| ద. - య . . .	‖
	; *	స్ాం	| గాం - స నిధాపాం	‖ గాం;	| పమగారీసాం	‖
	; *	ఎం	| దు - బాం. . య	‖ రాం ;	| ద. య. .	‖

(ఇతర చరణములును ఇటులే పాడుకొనవలయును.)

అవతారిక:—ఇందు అయ్యగారు భక్తిలేనియెడల సంగీతజ్ఞానమున్న మాత్రమున సద్గతి లేదనియు, ఇంతియేగాక కేవల వాక్యార్థ జ్ఞానముచేతను భక్తిలేకున్నయెడల ప్రయోజనము లేదనియు తేటపఱచుచున్నారు.

(39) ధన్యాసి - ఆది.

ప. † సంగీతజ్ఞానమున భక్తివినా - సన్మార్గముగలదే మనసా (స)

అ. భృంగి నటేశ సమీరజ ఘటజ మ - తంగ నారదాదు లుపాసించు (స)

చ. న్యాయాన్యాయములు దెలియును జగములు
మాయామయము లని తెలియును దుర్గుణ
కాయజాది షడ్రిపుల జయించు
కార్యము దెలియును త్యాగరాజునకే (స)

ప్రతిపదార్థము.

మనసా - మనస్సా
భక్తివినా - భక్తిలేక
సంగీతజ్ఞానమునన్ - సంగీతజ్ఞానముచేతను
సన్మార్గము - మంచిగతి
కలదు ఏ - ఉన్నదా
'భృంగి...దాదులు'
భృంగి - భృంగీశ్వరుడు (నంది)
నటేశ - నటరాజు (శివుడు)

† 'సంగీతజ్ఞానమున భక్తివినా' అనుపాఠము అశుద్ధము.

సమీరజ - ఆంజనేయుఁడు

ఘటజ - అగస్త్యుఁడు

మతంగ - మతంగ మహాఋషి

నారదాదులు - నారదుఁడు మొదలగు వారలు

ఉపాసించు సంగీతజ్ఞానముచేఁ - ఉపాసనచేయు సంగీత జ్ఞానముచే (భక్తివినా సన్మార్గముగలదా)

త్యాగరాజునకే - త్యాగరాజునకే

న్యాయాన్యాయములు - మంచి చెడ్డలు

తెలియును - తెలియును

జగములు - లోకములు

మాయామయములు అని - మాయచే నిండినవని

తెలియును - తెలియును

దుర్గుణకామాదిషడ్రిపులఁ - చెడుగుణములగు కామాది యారుశత్రువులను

జయించుకార్యము - ఓడించుపని

తెలియును - తెలియును

(అయినను సంగీతజ్ఞానముచే భక్తివినా సన్మార్గముగలదా)

విశేషార్థము:—'హరికీర్తిం వినైవాన్యద్ బ్రాహ్మణేన నరోత్తమ। భాషాగానం నగాతవ్యం తస్మాత్పాపంత్వయా కృతమ్' అనునటులు భగవద్గుణానుభవము లేక కేవల భాషాపదములచే సంగీతమును బాడుట పాపమే యగును. కావున భగవద్భక్తి లేక సంగీతమున నెట్టి విద్వాంసుఁడైన చెలంగినను సద్గతి లేదనియు, అట్లయిన భృంగీశ్వరుఁడు నటరాజు మతంగ నారదాదులు సదా సంగీతమును పాడువారలుగదా! వారికి సద్గతి లేదా? అనినచో సంగీతమనునది భగవద్భక్తి కేర్పడిన

తాధాన సాధనము. వారును, అట్టి హరికీర్తనములే సంగీతముగా, ఉపయోగించిరి గాని వేఱొక దానిని నొకప్పుడును పాడినవారలు గారనిభావము.

'న్యాయాన్యాయములు' ఇత్యాదులచే శాస్త్రజ్ఞానము సయితము భక్తి లేకున్నయెడల సద్గతి నియ్యదనియు, 'వేదభారభరాక్రాంతః స వై బ్రాహ్మణగార్దభః' అనఁగా అర్థజ్ఞానము లేక కేవల మూలముమాత్రము వేదమును పఠనము చేసినవాఁడు వేదమనెడు బరువును మోయు నొక గాడిదెవంటి వాఁడని చెప్పినటులు భక్తి లేక న్యాయాన్యాయములు దెలిసి జగము మాయామయ మని యెఱింగి కామక్రోధాదులను జయించు నుపాయము దెలిసికొన్నను, 'ఆమ్నాయాన్యసనాన్యరణ్యరుదితం వేదవ్రతాన్యన్వహం । మేదశ్ఛేదఫలాని పూర్తవిధయః సర్వే హుతం భస్మని । తీర్థానామవగాహనాని చ గజస్నానం వినా యత్పద । ద్వంద్వాంభోరుహసంస్మృతి ర్విజయతే దేవ స్సనారాయణః' అనునటులు వేదపాఠములు, వ్రతములు, ఇష్టాపూర్తములు, తీర్థస్నానములు మొదలగునవి యన్నియు శ్రీమన్నారాయణునిపాదారవిందములపై భక్తి లేనియెడల వ్యర్థములు

కావున, ఎట్టి శాస్త్రజ్ఞానము సయితము భగవద్భక్తి యున్ననే సద్గతి నిచ్చును. లేకున్న నీ విద్యాభ్యాసము లన్నియు చెప్పులు కుట్టుకొనుట కభ్యసించినటులని భావము.

ప. ; * స్సా , నిధప - మపధపమాపా ; - పమగామా | పా ; ; - గా | , మపా - నీ ; ||
; * సం , గీ . . - త . . . . జ్ఞా ; - న . . ము | న ; ; - భ | , క్తి వి - నా ; ||
; * సనిసప - ధపధమ - పా - గామాగమపా | , మ - గగరీ , స | గమపని - సనిస్సా ||
; * స. . . - న్మా. . - ర్గ - ము . . . . | , . . - గలదే, . | మ. న. - సా . ||
; * స్సా , నిధప - మపధపమాపా ; - పమగామా | పా ; ; - గా | , మపా - నీ ; ||
; * సం , గీ . . . - త . . . . జ్ఞా ; - న . . ము | న ; ; - భ | , క్తి వి - నా ; ||
; * సనిసప - ధపధమ - పా - గామాగమపా | , మ - గగరీ , స - | గమపని - స్సారిస - స్సారిస ||
; * స . . . . - న్మా. . - ర్గ - ము. . . . | , . . - గ.ల , దే - | మ. న. - సా . . . - . . . ||
స్సా * స్సా , నిధప - మపధపమాపా ; - పమగామా | పా ; ; - గా | , మపా - నీ ; ||
; * సం , గీ . . . - త . . . . జ్ఞా ; - న . . ము | న ; ; - భ | , క్తి వి - నా ; ||

; ✻ సనిసప - ధపధమ - పా - గామాగమపా | , మ - గగరి , స - | గమపనిసని - గా ||
; ✻ స . . . . - న్మా . . - ర్గ - ము . . . . | , . . - గలదే , . . | మ. న. . . - సా ||

; ✻ గరిసనిధప - మపధపమాపా ; - పమగామా | పా ; ; - గా | , మపా - నీ ; ||
; ✻ సం . గీ . . . - త . . . . జ్ఞా ; - న . . ము | న ; ; - భ | , క్తి వి - - ; ||

; ✻ సనిసప - ధపధమ - గా - గామాగమపా | , మ - గగరి ; | సా ; - ; ; ||
; ✻ స . . . . - న్మా . - ర్గ - ము . . . . | , . . - గలదే; | . ; - ; ; ||

అ. ; ✻ ధా , పమా - మపధపపమగా - రీసా | ; - నీ సాగమా | పాగమ - పమపా ||
; ✻ భృం, గి న - టే. . . . . శ - స . | ; - మా. ర జ | ఘట . - జ . . ||

; ✻ ,, | ,, | ,. - పనిసా ||
; ✻ ,, | ,, | ,, - . జ మ ||

; ✻ గరిసా - రిసరినిసా - ధపపమ | పా - పమగమపా | గమపని - సగా , ||
; ✻ తంగ . - నా . . ర - దా . . | దు - లు.పా. , | పిం. . . - చు. , ||

; *

; * (సంగీత జ్ఞానమున)

చ. ; * గమగమపమ - దధపా , - ప గా | రిస - నిసాగమా | పాగమపమపా
; న్యా. యా . - న్యా , - యము | లు. - తెలియును | జగ . . ములు

; * గమా పా ని - స ని ధ ప - పమగా | రిస - నిస ని ధపా | మగపమ - ధప - గా
; * మా. యాను - యా. మా . . ల . ని | . . - తెలియు. ను | దు . . . - . ర్గ - ఇ

; * నిధాపధా - మపధపపమగా ; - రిసా | ; - నీసాగమా | పాగమపమపా
; * కా. యజా . . . . ; - డి వ | ; - ప్రిడిపులను | జ యిం . . చు

; * ,, | ,, | పాగమ - పనిస్గా
; * ,, | ,, | జ యిం . . చు

; * గిరిస్గా - రిసిరినిస్గా - ధప ధ మ | పా - ప మగమపా | గమపని - సిగా ,
; * కా. ర్య - ము. . . . తె - లి. యు. | ను - త్యా.గ . రా | జు. న. - కే . ,

; *

జి ; * (సంగీత జ్ఞానమున)

అవతారిక:—'ఆచార్యస్స హరిస్సాక్షాత్' అనునటుల ఆచార్యుఁడు ప్రత్యక్షముగ నున్న భగవంతుఁడు. ఆ గురుఁడు చిల్లగింజ నీటియందలి బురదను బోఁగొట్టినచందముగా జీవులయందలి పాపములను బోఁగొట్టువాఁడు, శ్రీరామా ! అట్టి ఆచార్యరూపుఁడవగు నీవు నామనస్సు చంచల మయినదని విచారింపకుము. నీమది, నిర్మలముగను, నిశ్చలముగను ఉన్నదిగావున నాదోషము లేమి చేయఁగలవు. నన్ను విడనాడకుమని అయ్యగారు ప్రార్థించుచున్నారు.

(40) ధన్యాసి - చాపు.

ప. నీ చిత్తము నిర్మలము - నిశ్చలమని నిన్నే నమ్మినాను (నీ)

అ. నాచిత్తము వంచన చంచలమని - నను విడనాడకుమీ శ్రీరామ (నీ)

చ. గురువు చిల్లగింజ - గురుఁడే భ్రమరము - గురుఁడే భాస్కరుఁడు - గురుఁడే పరుసవేది
గురుఁడే యుత్తమగతి-గురువు నీవనుకొంటి - ధరను దాసునిబ్రోవఁ-త్యాగరాజనుత (నీ)

ప్రతిపదార్థము.

శ్రీరామ - శ్రీరామా
నీ చిత్తము - నీ మనస్సు
నిర్మలము - మురికిలేనిది
నిశ్చలము - చలింపనిది
అని - అని
నిన్నుకే ఏ - నిన్నే
నమ్మినాను - నమ్మితిని
నాచిత్తము - నామనస్సు
వంచన చంచలము - కపటముచేత చలించునది
అని - అని
నన్నుకే - నన్ను
విడనాడకుమీ - విడువ వలదయ్యా
త్యాగరాజనుత - త్యాగరాజుచే కొనియాడఁబడురామా
గురువు - గురుఁడు
చిల్లగింజ - చిల్లగింజవంటివాఁడు
గురుఁడే - ఆచార్యుఁడే
భ్రమరము - తుమ్మెదవంటివాఁడు
గురుఁడే - గురుండే
భాస్కరుఁడు - సూర్యునివంటివాఁడు
గురుఁడే - గురువే

పరుసవేది - పరుసవేది యనుమూలిక
గురుఁడే - ఆచార్యుఁడే
ఉత్తమగతి - సద్గతినిచ్చువాఁడు
ధరను - భూమియందు
దాసునిక్ - దాసునిఅనఁగాశిష్యుని
ప్రోవక్ - కాపాడుటకు
గురువు - అట్టిఆచార్యులు
నీవు అనుకొంటిక్ - నీవనియే తలఁచితిని

విశేషార్థము:—'గురురేవ పరంబ్రహ్మ గురురేవ పరాగతిః। గురురేవ పరావిద్యా' అనియు 'తస్మాత్త దుపదేష్టాసౌ। తస్మాద్గురుతరో గురుః' అనియునుండుటచే గురువే పరబ్రహ్మము. బ్రహ్మవిద్యయుగురువే. అన్నివిధముల రక్షకుఁడును గురువే. ఆత్మోజ్జీవన హేతువగు మంత్రము నుపదేశించుటచే, ఇంతకన్న గొప్పవాఁడు మఱియొకఁడు లేఁడు. అని అందుచే గురుదైవములు అభేదముగ ననుభవింపఁదగినవారు. చిల్లగింజ నీటియందలి బురద నెత్తిన చందముగ గురువు శిష్యుని మనస్సునందలి మురికి నెత్తివేయువాఁడు. తుమ్మెద ఒకానొక పురుగును దెచ్చి కొంతకాలమునకు తన రూపము గలిగించినటులే పాపియగు శిష్యుని తనవలె సుకృతిని చేయువాఁడు. సూర్యుఁడు చీఁకటిని బోఁగొట్టినటులే యీ జీవుని నావరించి యుండు అజ్ఞతనుఁ బోఁగొట్టువాఁడు. పరుసవేది సామా

స్పర్శలోహమును బంగారుగాఁ జేయునటులే యొకబద్ధపురుషుని ముక్తపురుషునిగాఁ జేయువాఁడు. కావుననే, 'గుశబ్దస్త్వన్ధకారస్స్యాత్ । రుశబ్దస్తన్నిరోధకః । అంధకార నిరోధిత్వాత్ గురురిత్యభిధీయతే' అనఁగా 'గు' అనువర్ణముచే ప్రతిపాదింపఁబడు పాపమును, 'రు' అనువర్ణముచే నిరోధించువాఁడని, నిర్వచనము. కావుననే సకల పాపములను బోఁగొట్టి సకలవిధముల రక్షకమైనవాఁడు గురువే. నీవే ఆగుణవుగ నున్నవాఁడవు. కావున నీగురుధర్మమును విడనాడక నీవు నిశ్చలచిత్తుఁడవై యుండఁగా చంచలచిత్తము నీరక్షణోద్యోగమునకు బాధకముగాదు కాఁబట్టి స్వధర్మమును విడనాడక నన్ను కాపాడుమని అయ్యగారు వేఁడుచున్నారని భావము.

ప. , * గమ	పామా	గ మా	గరిసా	ని̣సా	గా ;	, ;	మా ;
, * నీ .	చి .	త్తము	ని . .	ర్మల	ము ;	, ;	. ;
,,	పధమప	,,	,,	ని̣సా	గాగా	, ;	మాపా
,,	చి. . .	,,	,,	ర్మల	ము .	, ;	. .
,,	,,	,,	,,	,,	గాగా	గమా	పాపా
,,	,,	,,	,,	,,	ము ని	శ్చల	మ ని

, * పని । సనిధప ॥ మగా । గా ; ॥ మాపధపా । గరిసా ॥ , ; । ; ; ॥

, * ని. । న్నే. . ॥ న . । మ్మి; ॥ నా... । ను. . ॥ , ; । ; ; ॥

అ. , * గా । మాపా ॥ ని నీ । ధా ; ॥ పనీ । సానీ ॥ ససా । సాసా ॥

, * నా । చి . ॥ త్రము । వం ; ॥ చన । చం. ॥ చల । మ ని ॥

, * గా । మా ; ॥ మ నీ । నిధపా ॥ ,, । ,, ॥ ,, । ,, ॥

, * నా । చి ; ॥ త్రము । వం . ॥ ,, । ,, ॥ ,, । ,, ॥

, * గమ । పనీ, ॥ సనీరిసా । నినిధప ॥ పనీ । సగరిస ॥ రినీ । సాసా ॥

, * నా. । చి. , ॥ త్ర. . ము । వం. . ॥ చన । చం . . ॥ చల । మ ని ॥

, * నిస । మగరిస ॥ నిధా । పమగమ ॥ పా । ; – పస ॥ నిధప । మగరిస ॥

, * నను । వి . డ . ॥ నా. । డ . కు. ॥ మీ । ; – శ్రీ. ॥ రా. । మ... ॥

, * గమ

, * నీ. (చిత్రము)

చ. , * ప ధ | పామా ‖ గా, | మాపా ‖ ; - ప ని | సనిదప ‖ మగా | రీసా ‖
, * గురు | వే చి ‖ ల్లి | గిం జ ‖ , - గురు | వేఁభ్ర. ‖ మ . | రము ‖
, * ని స | గామా | , ప మ | గరిసా ‖ , - ని స | గమపా ‖ పపా | పాపా ‖
, * గురు | డే భా | , స్క. | రు డు ‖ , - గురు | డే. ప ‖ రుస | వే ది ‖
, * గ గ | మా పా | ని నీ | ధాపా ‖ , - ప ని | సగరిస ‖ సరిని | సాసా ‖
, * గురు | డే యు | త్తమ | గ తి ‖ , - గురు | వృ. నీ . ‖ వను. | కొంటి ‖
, * నిస | మగరిస | రి నీ | సాసా ‖ సా, | నిధపమ ‖ గా , | రీసా ‖
, * ధర | ను .. దా | సు ని | బ్రో వ ‖ ద్యా, | గ . రా ‖ జ , | నుత ‖

అవతారిక:—ఇందు త్యాగయ్యగారు, 'తేనవినా తృణాగ్రమపి నచలతి' అనఁగా భగవంతుని ఆజ్ఞ లేక ఒకగడ్డి పరకయు కదలదు. అనునటులు నిరంకుశమగు నాజ్ఞను వహించి సృష్టిమొదలు కొని మోక్షము నిచ్చువఱకు నేకదీక్షనుబూనినవాఁడవు. నేనీదాసులకు దాసుఁడనని దగ్గఱఁజేరితిని. అట్టి వానిని రక్షించుటకేల సందేహమని వేఁడుచున్నారు.

(41) ధన్యాసి - చాపు.

ప. శ్రీరామ దాసదాసోహం అన - నీరజనేత్ర నీకేల సందేహం (శ్రీ)

చ. గట్టుకానరాని గుంట రామ - పట్టుక దాటఁ నీపేరు తెప్పాట (శ్రీ)

2. కామాది నక్ర బాధ దీర్ప - రామయ్య నీచేతి చక్రము లేద (శ్రీ)
3. చలచిత్తమను నలలకు రామ - కలదు నీ వామహస్తమ్మేలతలకు (శ్రీ)
4. మదమత్సరము లనుగజము లకు నీ - పదకమలాంకుశ రేఖ అంకుశము (శ్రీ)
5. శోకాదు లనుపర్వతము లకు - నీకరాంకితవజ్ర రేఖ వజ్రము (శ్రీ)
6. అహమను జడత్వ మణఁచి ప్రోవ - సహజమౌ నీచేతి శరములు తలఁచి (శ్రీ)
7. దుష్కర్మములను మబ్బుతెగయ నేయ - నిష్కల్మష పవనజుడుండు సదయ (శ్రీ)
8. జనన మరణములను సుడిని నిల్ప - ఘనమైన నీ యాజ్ఞసంకునే వడిని (శ్రీ)
9. జాతి కొక్కరు కూడినారము ప్రీతి - చేతఁ జెలిమిఁ గొంటిమి నామసారము (శ్రీ)

10. పన్నగ భవ మతిఘోరము రామ - నిన్ను వినా అన్యదైవములను గోరము (శ్రీ)
11. వరగుణ రాజాధిరాజ రామ - పరమపావన పాలితత్యాగరాజ (శ్రీ)

ప్రతిపదార్థము.

నీరజనేత్ర - తామర రేకులవంటి కన్నుగలవాఁడా
శ్రీరామా - ఓరామా
అహం - నేను
దాసదాసః - నీదాసులకు దాసుఁడను
అన్నన్ - అని చెప్పుచుండఁగా
నీకున్ - నీకు
సందేహము - అనుమానము
ఏల - ఎందుఁకు
రామ - ఓరామ
గట్టుగాన రానిగుంట - ఒడ్డు గనుపించని సంసారమనెడి గుంటను
పట్టుగాన్ - దృఢముగా
దాఁటన్ - దాఁటుటకు
నీపేరు - నీనామము
తెప్ప అంట - పడవయఁట
(శ్రీరామదాస)
రామయ్య - శ్రీరామా
కామాది నక్రబాధన్ - కామము మొదలుగాఁగల ఆఱు శత్రువులనెడి మొసళ్ళయొక్క బాధను
తీర్పన్ - తీర్చుటకు
నీచేతిచక్రము - నీకరమున వెలయుచున్న చక్రాయుధము
లేద - లేదా

జి రామ - శ్రీరామా

చలచిత్తమను నలలకున్ - చంచల చిత్తమనెడి తరంగములకు

నీవామహస్తము - నీయెడమచేయి

కలదు - ఉన్నది (కావున)

తలఁకు వేల - భయమెందులకు ?

మదమత్సరములను గజములకున్ - మదముమత్సరము అను ఏనుఁగులకు

నీపద కమలాంకుశరేఖ - నీపాద కమలమునందలి అంకుశాకారముగల రేఖ

అంకుశము - అంకుశమే

శోకాదులను పర్వతములకున్ - శోక మోహములనెడి కొండలకు

నీ కరాంకిత వజ్రరేఖ - నీ హస్తములందు చిహ్నితమైన వజ్రమను రేఖయే

వజ్రము - వజ్రాయుధమువంటిది

అహమను జడత్వము - నేను అనెడి మాంద్యమును

అణఁచి - అణఁగఁద్రొక్కి

ప్రోవన్ - ప్రోచుటకు

సహజమౌ నీచేతిశరములు - కూడనున్న నీచేతి బాణములను

తలఁచి - ఆలోచించి

దుష్కర్మములను మబ్బు - పాపములనెడు మబ్బును

ఎగయనేయన్ - ఎగురఁగొట్టుటకు

సదయ - దయతోఁగూడిన రామా

నిష్కల్మష పవనజుండు - పాపరహితుఁడైన ఆంజనేయులు

ఉండన్ - ఉండును (శ్రీరామ)

జననమరణములను సుడిని - పుట్టుచావులనెడి సుళ్లను

నిల్పన్ - నిలుపుటకు

ఘనమైన నీ యాజ్ఞను - గొప్పదియగు నీశాసనమును

వడిని - ప్రవాహవేగమునుగా

నేఁ అందుకఁ ఏ - నేను అనువాఁడను (శ్రీరామా)
బాలికఁ - కులమునకు
ఒక్కరు - ఒకరు
కూడినారము - చేరితిమి
ప్రీతిచేతఁ - ప్రేమచేత
నామసారము - నీనామమందలి సత్త్వమను
తెలిసికొంటిమి - తెలిసికొన్నాము (శ్రీరామా)
పన్నుగఁ - పట్టుగా
భవము - సంసారము
అతిఘోరము - మిక్కిలి భయంకరమైనది

నిన్నుఁ వినా - నిన్ను తప్ప
అన్యదైవములఁ - ఇతర దేవతలను
కోరము - వేఁడము (శ్రీరామ)
వరగుణ - శ్రేష్ఠములైన గుణములు గలవాఁడా
రాజాధిరాజ - రాజులకెల్ల రాజైనవాఁడా
రామ - రామ
పరమపావన - మిక్కిలి పవిత్రమైనవాఁడా
పాలిత త్యాగరాజ - పాలింపఁబడిన త్యాగరాజు గల వాఁడా (శ్రీరామ)

విశేషార్థము:—సంసారము సముద్రమును బోలియున్నది. సముద్రమునందు మొసళ్లవలె నిందు కామాదులును, అందు అలలవలె నిందు చపలచిత్తములును, అందు నీటిమేసుంగులవలె ఇందు మదమత్సరములును, అందు కొండలవలె ఇందు శోకాదులును, అందు జడత్వమువలె ఇందు నేననుతలంపును, అందు సుళ్లవలె ఇందు జననమరణములునుఉన్నవి. ఇట్టి పెద్దసముద్రమునందలి వస్తు

జాలముల స్వరూపమును నాశనముచేయుటకు తగిన కొన్ని సాధనములు నీ కడ నున్నవి. ఎట్లన, 'చక్రాక్రాన్తే గజేన్ద్రే' అనునటులు గజేంద్రునిబట్టి బాధించిన మొసలినిజంపిన చక్రాయుధము ఈ మొసళ్లను జంపలేదా అని భావము.

'చాపమానయ సౌమిత్రే' అనునటులు, లక్ష్మణా! ధనుస్సు తెమ్మా, అని చాచిన నీ యెడమ చెయ్యి అంతటి సముద్ర తరంగముల నిలిపియుండ ఈ యలలను నిలుపలేదా.

'ఏనుఁగునకు అంకుశ' మనునటులు ఈ యేనుఁగులను జంపుటకు నీ పాదమునందలి అంకుశ రేఖ లేదా.

పర్వతములకు వజ్రాయుధమువలె ఈ పర్వతముల నఱుకుటకు నీ కరమునందలి వజ్రరేఖ లేదా.

'శరాంశ్చాశీవిషోపమాన్, సముద్రం శోషయిష్యామి' అనునటులు సముద్రము తేమ లేకుండఁజేయునీ బాణములు ఈ నాజడత్వము నణఁచలేవా.

ప్రవాహముచేఁ గలిగిన సుళ్లను ప్రవాహమే నిలుపునటులు నీ యాజ్ఞచేఁ గలిగిన జనన మరణములను నీయాజ్ఞ నిల్పలేదా,

కావున, అట్లే యీ సంసారమందలి కష్టములను బాపి యీ సముద్రమును దాటింపఁజేయుటకు, 'విష్ణుపోతం వినా నాన్యత్కించి దస్తి పరాయణమ్' అనునటులు నీవు తప్ప వేఱొక తెప్ప లేదు. నీవు సర్వాంతర్యామిగ నున్నను సులభముగ మావంటివారలకు దొరకవు గావున, 'వైకుంఠ నామగ్రహణ మశేషాఘహరం విదుః' అనునటులు సకలపాపహరమగు నీ పేరునే తెప్పగ పెట్టుకొని 'శ్వపచః పతితః కిరాతకోవా' అనునటులు కుక్కమాంసము తినువాఁడు, కిరాతకుఁడు, మఱి యేవర్ణమువారలయినను భక్తులైనయెడల వారిని జేరి, అన్యదేవతల తెరువునకుఁ బోక సారమగు నీ నామమునే సదా ధ్యానించుచున్నాము అని అయ్యగారు పాడుచున్నారు.

ఇందుచే, 'మోక్షమిచ్ఛే జ్జనార్దనాత్' అనునటు లితరదేవతలు వారిచేతనైన స్వల్ప ఫలముల నియ్యఁగలరనియు, సంసారనిస్తారకమైన మోక్షము నిచ్చుటకు శ్రీమన్నారాయణుఁడు తప్ప వేఱొకఁడు శక్తుఁడు కాఁడనియు తెలియుచున్నది.

ప. , * ధా	| పామా	‖ గా ,	| రీసా	‖ ని̣సా	| గా ;	‖ , ;	| మాపా	‖
, * శ్రీ	| రా మ	‖ దా ,	| సదా	‖ సో.	| హం ;	‖ , ;	| అ న	‖

, * మగ | మాపా ‖ పా , | పాపా ‖ మా , | గా-పమ ‖ గా , | రీ సా ‖
, * నీ . | ర జ ‖ నే , | త్ర నీ ‖ కే , | ల -సం ‖ దే , | హం ‖
చ. , * గమ | పామా ‖ , - గా | రీసా ‖ నిసా | గా ; ‖ , ; | మాపా ‖
, * గ . | ట్టుగా ‖ , - న | రాని ‖ గుం | ట ; ‖ , ; | రా మ ‖
, * గా | మాపా ‖ నీ , | సనిధప ‖ మగా | గా-పమ ‖ గా , | రీసా ‖
, * ప | టుగ ‖ దా, | టు. నీ. ‖ పే. | రు - తె. ‖ ప్పం , | టు. ‖

(ఇతర చరణములును ఇదే మాదిరిగా పాడఁదగినవి.)

అవతారిక:—ఇందు అయ్యగారు 'సీతారామా! భక్తు లాశ్రయింపఁ దగిన కళ్యాణగుణము లుండుటచే నిన్నాశ్రయించితిని నన్ను కాపాడఁదగిన కృపాది గుణములుండియు నన్నేల కాపాడవు?' అని వేఁడుకొనుచున్నారు.

(42) శుద్ధసీమంతిని - ఆది.

ప॥ జానకీరమణ భక్తపారి - జాత పాహి సకలలోకశరణ (జా)

అ. గానలోల ఘనతమాలనీల - కరుణాలవాల సుగుణశీల (జా)

చ. రక్తనళినదళనయన నృపాల - రమణీయానన ముకురకపోల

భక్తిహీనజనమదగజజాల - పంచవదన త్యాగరాజపాల (జా)

ప్రతిపదార్థము.

జానకీరమణ - సీతాదేవికి మనోహరమైనవాఁడా
భక్తపారిజాత - భక్తుల పాలిటి కల్పవృక్షమా
సకలలోకశరణ - సమస్తలోకములను రక్షకుఁడా
గానలోల - సంగీతప్రియుఁడా
ఘనతమాలనీల - గొప్పదగు చీఁకటి చెట్టువలె నల్లనైనవాఁడా
కరుణాలవాల - కరుణకు స్థానమైనవాఁడా
సుగుణశీల - మంచిగుణములు, స్వభావముగలవాఁడా
పాహి - కాపాడుము
రక్తనళిన దళనయన - ఎఱ్ఱ తామర రేకులవంటి నేత్రములు గలవాఁడా
నృపాల - రాజా
రమణీయానన - అందమైనముఖము గలవాఁడా
ముకురకపోల - అద్దములవంటి చెక్కిళ్లుగలవాఁడా
'భక్తి...పంచవదన'
భక్తిహీన - భక్తిలేని
జన - మనుష్యులనెడు
మదగజ - మదపుటేనుంగులయొక్క

జాల - సమూహమునకు త్యాగరాజపాల - త్యాగరాజును కాపాడువాఁడా

పంచవదన - సింహమువంటివాఁడా

విశేషార్థము:—ఘనతమాలనీల, రక్తనళిన దళనయన, రమణీయానన, ముకురకపోల, సకల లోక శరణ, భక్తపారిజాత, అనునీ విశేషణములచే, ఓరామా ! నీవు, ఒకటికన్న నొకటి పరభాగములైన అవయవ సౌందర్యములచే నొప్పిన దివ్యమంగళవిగ్రహమును గలవాడవు. 'త్రిజగతామేకాధిపే' యనునటులు శత్రుమిత్ర విభాగములేక యెల్లరకు రక్షకుఁడవై, అందు భక్తులకు విశేషించి కల్పవృక్షమువలె కోరిన కోర్కెల నిచ్చువాఁడవై వారు పాడెడి పాటలకు సొక్కి, సోలుచు కొండంత దోషములసంయుతము గోరంతగఁ జూపెట్టు కృప మొదలగు స్వభావ గుణములుగలవాఁడవు. నీదుదివ్యమంగళ విగ్రహమును, స్వభావగుణములను యీనన్ను ఆశ్రయించుమని వ్యామోహ పెట్టుచుండఁగా నిన్నాశ్రయించితిని. 'ఈశ్వరస్సర్వభూతానామ్.' అనునటులు సమస్తభూతములకు నియామకుఁడనై కర్మానుసారము రక్షించు నేను నీవాశగొన్న మాత్రమున నిన్నెట్లుకాపాడెద ? అనినచో, భక్తిహీన, ఇత్యాదులచే, 'యేహ్యభక్తా జనార్దనే' అనునటులు వర్ణాశ్రమాచార

ధర్మము లెన్నిగల వారలైనను నీయందు భక్తిలేనియెడల వారే శూద్రులనియు, శూద్రులైనను నీ యందు భక్తిగలిగిన, 'విప్రా భాగవతా స్స్మృతాః' అనఁగా వారే విప్రులు, భాగవతులు అనియు ప్రసిద్ధిగదా? అటులే నీయందలి భక్తి మహిమచే దోషరహితుఁడుగ నుండువానిని రక్షించుట కేమి యోచన అనిభావము.

జానకీరమణ, అను విశేషణముచే నాయం దలిదోషములనుగాని నీయందలి స్వాతంత్ర్యమును గాని తలయెత్త నీయకుండుటకు నాతల్లి సీత ప్రక్కనే యున్నది. ఇట్టి రక్షణసామగ్రి యంతయు చేరియుండినందున దాసుని రక్షించుట సుకరమని అయ్యగారు శ్రీరామునితో హెచ్చరిక చేయు చున్నారనిభావము.

శుద్ధ సీమంతిని రాగలక్షణము:—ఈ రాగము 8-వ మేళమైన హనుమత్తోడియందు జనించి నది. షాడవరాగము. నిషాదము వర్జ్యము. సాధారణ గాంధార శుద్ధ ధైవతములు రాగచ్ఛాయా సర్వములు. ఎల్లప్పుడును గానము సేయఁదగినది.

ఆరోహణము.	అవరోహణము
స రి గ మ ప ధ స.	స ధ ప మ గ రి స.

ప. గా ; రీసా ; ; ; - ధా. | సాసా ; - సా | రీగా ; మా ||
జా ; న కీ ; ; ; - ర | మ ణ ; - భ | క్తపా ; ర ||

పా ; పా - పాధాపా - మాగా | గా - మపధపపమ | గా - గరిసారీ ||
జా ; త - పా . హి - స క | ల - లో. . . . క | . - శ. రణ ||

2. గా; రీ - సరిగరి - రిససా - ధా. | సాసా ; - పా | రీ గా ; మా ||
జా ; న - కీ ... - ... - ర | మ ణ ; - భ | క్తపా ; ర ||

పాధాపా - మాపామా - గారీ | గా - మపధపపమ | గరి - సారీగా ||
జా , త - పా . హి - స క | ల - లో. . . . క | . . - శ రణ ||

పమ - గారీసరిగరి - రిససా - ధా. | సాసా ; ; | ; ; ; ; ||
జా. - . నకీ ... - ... - ర | మ ణ ; ; | ; ; ; ; ||

అ. పా ; పా - పా ; పా - మాపా | ధా - సో ; సో | రీగా - రీసో ||
గా ; న - లో ; ల - ఘ న | త - మా ; ల | నీ . - ల . ||

2. ,,	,,	సరిగరి - గారిస	‖
,,	,,	నీ . . . - ల . .	‖
,,	,,	సా ; ; సా	‖
,,	,,	నీ ; ; ల	‖
గా , రీ , సా ; సా - ధాపా	ధా - పధపామా	గారీసారీ	‖
క , రు , ణా ; ల - వా .	ల - సు. గు ణ	శీ . . ల	‖
,,	ధా - మగపమధప	దధపమగరిసరి	‖
,,	ల - సు. గు. ణ.	శీ . . ... ల.	‖
గా ; రీసా			‖
(జా; న కీ రమణ)			‖
చ. మా ; మా - మామామా - మాగా	మాధాపామా	ప మగారీసా	‖
ర ; క్త - న ళి న - ద ళ	న య న నృ	పా . . . ల	‖

సరిగమ - పమగా - రీ ; సాసా | సాద్గాపారీ | గా ; మామా ||
ర . మ. - ణీ. . - యా; న న | ము కు రక | పో ; . ల ||

పా ; పా - పా ; పా - మాపా | మాపాధాసో | ṡగారిసో ||
భ ; క్తి - హీ ; న - జ న | మ ద గ జ | జా . . ల ||

గో ; ṡ - గోṡసో - ధాసో | ధా - మగపమధప | దధపమ - గరిస రి ||
పం ; చ - వ ద న - త్యా . | గ - రా . . . . జ | పా . . - . . . ల ||

గా ; రీసా ||
(జా; న కీ రమణ) ||

అవతారిక.—ఇందు త్యాగయ్యగారు, బూటకపు భక్తులు రామభక్తి మార్గమును నిజముగా కనలేరనియు, లోకులు వారివేషమును జూచి మోసపోవుచున్నారనియును నిరూపించుచున్నారు.

(43) ధేనుక - దేశాది.

ప. తెలియలేరు రామ - భక్తిమార్గమును (తె)

అ. ఇల నంతటఁ దిరుగుచును - గలువరింతురేగాని (తె)

చ. వేగ లేచి నీట మునిఁగి భూతిఁ బూసి - వ్రేళ్ళనెంచి వెలికి శ్లాఘనీయులై
† బాగుగ విత్తార్జనలోలురై - రే గాని త్యాగరాజనుత (తె)

ప్రతిపదార్థము.

ఇలన్ - భూమియందు
అంతటన్ - అన్నిప్రదేశములయందును
తిరుగుచున్ - తిరుగుచును
కలువరింతురు ఏ కాని - కలువరించెదరే కాని
భక్తిమార్గమును - భక్తిమార్గమును
తెలియలేరు - తెలిసికొనఁజాలరు
(లోకులని) అధ్యాహారము

వేగన్ - వేకువనే
లేచి - నిదురలేచి
నీటన్ - నీటియందు
మునిఁగి - స్నానముచేసి
భూతిన్ పూసి - విభూతిని పూసికొని
వ్రేళ్లనెంచి - వ్రేళ్లను లెక్కపెట్టి
వెలికిన్ - బయటికి

† 'బాగుపైక మార్జన అనునొక సామాన్య పాఠముగలదు.

శ్లాఘనీయులై - కొనియాడఁ దగినవారై
బాగుగ - చక్కఁగా
విత్త - ద్రవ్యముయొక్క
ఆర్జన లోలురు ఐరి ఏ కాని - సంపాదించుట యందు ఆసక్తిగలవారలైనారే తప్ప
త్యాగరాజ నుత - త్యాగరాజుచే కొనియాడఁ బడు
రామ - శ్రీరామ (భక్తిమార్గమును తెలియలేదు)

విశేషార్థము:—'మీనః స్నానపరః ఫణీ పవనభు ఙ్మేషస్తు పర్ణాశనో। నీరాశీ కిల చాతకః ప్రతిదినం శేతే బిలే మూషకః। భస్మోద్ధూళనతత్పరః ఖలు ఖరో ధ్యానాధిరూఢో బకః' అనఁగా, స్నానమే మోక్షసాధనమన్న, చేఁప సదా స్నాన మొనర్చుచున్నది. వాయుభక్షణమే మోక్ష సాధనమన్న, పాము ఎల్లపుడును గాలిని తినుచున్నది. పర్ణభక్షణ మెక్కువన్ననో మేఁక ఆకులనే మేయుచున్నది. జలపానమే శ్రేష్ఠమన్ననో చాతకము సదా నీరే త్రాగుచున్నది. బిలనివాస ముత్తమ మన్ననో ఎలుక యెపుడును బిలమునఁనే నివసించుచున్నది. విభూతి పూఁత యెక్కువ యన్ననో గాడిద సదా బూడిదయందే పొర్లాడుచున్నది. ధ్యానము సదా మంచి సాధనమన్ననో కొంగ సదా యోజనతోనే యున్నది. అనుసటులు, లోకులు ప్రొద్దుప్రొద్దున

లేచి నీట మునిఁగి విబూదిపూసి వ్రేళ్ల లెక్కపెట్టి జపమొనర్చిన మాత్రమున నుత్తములయిరా? కారు. ఇటువంటివారలు పరులను వంచించి ద్రవ్యార్జనమందు మాత్రము శ్రేష్ఠులయిరి. 'జ్ఞాన ప్రధానం తపః' అనునటులు నిశ్చలమగు జ్ఞానముచేతనే భగవద్భక్తి నార్జింపవలనే గాని బూటక మగు తపస్సులచే నిజమైన భక్తి రాఁబోదు. అట్టి జ్ఞానులెవరో వారే పరమాత్మ నెఱుంగుదురు గాని అన్యుల కసాధ్యమని అయ్యగారు తెలుపుచున్నారు.

ధేనుక రాగలక్షణము:—ఇది 9-వ మేళకర్త సర్వస్వర సంపూర్ణ గమక వరిక రక్తి రాగము. ప్రాతః కాలమునందు గానము సేయఁదగినది. సాధారణగాంధార కాకలీ నిషాదములు రాగచ్ఛాయా స్వరములు. ఇందుఁ గల గాంధారమును కొంచెము దీర్ఘముగ నుపయోగించినచో రక్తి గలుగును. ఈ రాగమును వేంకటమఖిగారు భిన్నషడ్జమని చెప్పియున్నారు.

ఆరోహణము.	అవరోహణము
స రి గా మ ప ధ ని స.	స ని ధ ప మ గా రి స.

ప. ; ; ; * ప ధపమ - గా ; రీ | సా , సా , - నీ | సారిగామా ‖

; ; ; * తెలియ. - లే ; రు | రా , మ , - భ | క్తిమాం గ్గ ‖

గా , మా , * ,, | ,, | ,, ‖

ము , ను , * ,, | ,, | ,, ‖

పాపమగమ * ,, | ,, | ,, ‖

ము . ను. . * ,, | ,, | ,, ‖

పధానీ , * ధ పమా - గా ; రీ | ,, | ,, ‖

ము. ను , * తెలియ - లే ; రు | ,, | ,, ‖

పా , పా , * ,, | రి , సా , - ; | ; ; - ; ; ‖

ము , ను , * ,, | రా, మ , - ; | ; ; - ; ; ‖

అ. ; ; ; * దాధానీ ; నీ | స్గాం ; ; - స్గాం | రిగ్గాంరిస్గాం ‖

; ; ; * ఇ ల నం; త | టు ; ; - ది | గురు. . ‖

నీధాపా * ,, | ,, | ⸱రిసరిగా⸱ ||
చుసు . * ,, | ,, | రుగు. . . ||

సనిధాపా * ,, | ,, | ,, ||
చు. ను. * ,, | ,, | ,, ||

సా , సా , * సరిసనిధా ; నీ | సా ; ; - ధని | సనిధాపామా ||
చు , ను , * క. లు. వ ; రెం | తు ; , - రే. | . . గా . . ||

గా , మా , *
. , ని , * (తెలియలేరు)

చ. ; ; ; * పాపాపా ; మా | ధపధా ; - ప ధ | పమగా ; రీ ||
; ; ; * వేగ లే ; చి | నీ . ట ; - ముని | గి . భూ ; తి ||

సా , సా , * పామాగా ; రీ | సన్నీసా , - సా | రీగా ; మా ||
బూ, ని , * ప్రేళ్ల నెం ; చి | పలికి , - శ్లా | ఘనీ ; యు ||

పా ; ; * దాధానీ ; నీ | సాం ; ; సాం | రీగాంసాంర్రీ ||
తై ; ; * బా గుగ ; వి | త్యా ; ; ర్జ | న లో . లు ||
సాం ; ; * సరిసనిధా ; నీ | సాం , సాం , - ధని | సనిధాపామా ||
రై ; ; * శే...గా ; వి | త్యా, గ , - రా | . ... జ ||
గా , మా , *
ను , త , *

అవతారిక:—ఇందు త్యాగయ్యగారు, రామా! లోకులు నాభక్తిని, నన్నును అసూయచే పరిహసించుచున్నారు. నీవును అందుకుఁ దగినట్లుపేక్షించినటులే తోఁచుచున్నది. ఇట్లు స్వీయ, పరకీయ విభాగము లేకుండుట న్యాయమా? అనుచున్నారు.

(44) భిన్నషడ్జము - దేశాది.

ప. సరివారిలోనఁ జౌక చాలదా? నాం (స)
అ. పొరుగిండ్ల వారలచేతి - పూజ జూచిచల్లనాయెనా (స)

చ. తారుమారుపలుకు వారిలోఁ - దత్తరింపఁగఁ జూడ న్యాయమా (న)

పారమార్థికుల దుఃఖజాలమును - బాపలేద శ్రీత్యాగరాజనుత (న)

ప్రతిపదార్థము.

నా - నాయొక్క

పరివారిలోనఁ - సమానులలోపల

చాక - చులకన

చాలదు ఆ - చాలదా

పొరుగిండ్ల వారల చేతిపూజ - పొరుగింటివారి చేయు పూజ

చూచి - చూచి

చల్లన ఆయెఁ ఆ - చల్లగ నాయెను

తారుమారు - తల్లక్రిందుగా

పలుకు వారిలోఁ - మాట్లాడువారిలోపల

తత్తరింపఁ గఁ - నేను విచారపడునట్లు

చూడఁ - నీవు చూచుట

న్యాయమా - యుక్తమా

పారమార్థికుల దుఃఖజాలమును - నిజమైన భక్తి గల వారలయొక్క చింతాసముదాయమును

శ్రీత్యాగరాజనుత - భక్తి సంపదగల త్యాగరాజుచే కొనియాడఁబడు రామా

బాపలేదు ఆ - పోఁగొట్టలేదా

విశేషార్థము: పొరిగిండ్ల వారిచే [illegible] జ ఇత్యాదులచే, 'స్తోష్యామి నః కులధనం కుల వతఙ్ఙ్' అమనటు [illegible] కు పైతృక ధన [illegible] ను, కులదేవతగను నమ్మి సదా పూజించుచున్న సంగతి

విచారింపకయే యిరుగింటి పొరుగింటివారలు చేయు కొంచెపాటి పూజలకే తృప్తిఁ జెందితివా? తారు ఇట్లు తనవాఁడు, పరుఁడు అను విచారణములేక, నీ వుండ నా మనస్సెట్లు తల్లడిల్లును! తారు మారుగాఁ బలుకువారితోపాటు నేనును నిన్ను గుఱించి చెప్పవలసి యుండునుగదా? అని భావము.

'సరివారిలోన నిత్యాదులచే, శ్రీరామా! 'దన్తి గౌతమవధూ విభీషణ ద్రౌపదీ ప్రభృతి దీనరక్షిణా, రఘుసేతువిమలం యశోమయాదీన యాదవ్యమలినీకరిష్యతే' అనునటుల గజేంద్రుఁడు, అహల్య, విభీషణుఁడు, ద్రౌపది మొదలైనవారలను ఆపదనుండి తొలఁగించి, అప్పుడు సంపాదించిన నీకీర్తి అపరిమితమై యున్నది. దీనుఁడనై ధైర్యముతో నీ పాదారవిందములను నమ్మిన నన్ను కాపాడనియెడల నన్ను సరివారలలో అవమానపఱచుటయే గాక నీ వార్జించిన కీర్తియు మలినమైనయదిగాఁ జేయుదువు అని భావము.

భిన్నషడ్జ రాగలక్షణము:—ఇది 9-వ మేళమైన ధేనుకయందు జనించినది. వక్ర సంపూర్ణ రాగము. శుద్ధ ఋషభ సాధారణ గాంధార కాకలీ నిషాదములు రంగచ్ఛాయా స్వరములు. ఎల్లప్పుడును గానము చేయఁదగినది. ఈ రాగముయొక్క ఆరోహణమునందు 'గరిమా' అను ప్రయోగమును, అవరోహణమునందు 'సనిసధ' అను ప్రయోగమును గనఁబడుచున్నవి.

ఆరోహణము.

స రి గ రి ప మ ప ని స.

అవరోహణము.

స ధ ప మ గ రి స.

ప. ; ; ; * సారీ - సా ; మా | పా , పా , - ధా | సామాగారీ ||

; ; ; * స రి - వా ; రి | లో , న , - జే | శ చా . ల ||

సా , రీ ని * సరిగా - రీపామా | ,, | ,, ||

దా , నా. * స. రి - వా. రి | ,, | ,, ||

,, * ,, | పనిపనిసా - ధా | ,, ||

,, * ,, | లో. . న - జా | ,, ||

,, * ,, | పనిపనిసరి - సరి | గరి - సారిసా ||

,, * ,, | లో. . న . - జా | క . - చా . ల ||

ధపా మగరి * ||

దా. నా.. * (సరివారి)

అ. ; ; ; *	పానీసారినీ	సా ; ; - సా	రిగారిసా ‖
; ; ; *	పొరుగిం . డ్ల	వా ; ; - ర	లచే . . ‖
ధాపామా *	,,	,,	,, ‖
తి . *	,,	,,	,, ‖
రీ , సా , *	రీసా - ధాపామా	పానీసా - రీ	సాధాపామా ‖
ది , . , *	ఘరాజ - చూ , చి	చ . ల్ల - నా	. . . రు ‖
గా , రిసని *			
నా , . . . *	(సరివారి)		
చ. ; ; ; *	పాపాపా ; మా	ధా ; ; - పధ	పమగా ; రి ‖
; ; ; *	తొరు మా ; అు	గా ; ; - బలు	ము. వా ; రి
సా , నీ . *	,,	పనిసా ; - ప ధ	,, ‖
లా . , . , *	,,	గా . ; - బలు	,, ‖

సారీ ;	*	గరిపమగా ; రి	సా ; ; - రీ	రి - పా ; మా ‖
లో. ;	*	ద. త్త. రిం ; ప	గ ; ; - జూ	డ - న్యా; య ‖
ధపాధా ,	*	పానీసా ; నీ	సా , సా , - సరి	గాసారినీ ‖
మా. . ,	*	పార మా; రిధ	ఖ , ల , - దు:	ఖ జా. ల ‖
సా , సా,	*	రీసాధాపామా	పానీసా - సరి	సాధాపామా ‖
ము , ను ,	*	బాప లే . ద	శ్రీ . . . - త్యా	గ రా. జ ‖
గా , రీసని	*			
ను , త..	*	(సరివారి)		

అవతారిక:—ఇందు త్యాగయ్యగారు సద్యోమోక్షమునకై భగవంతు నాశ్రయించెను. భగవంతుఁ డొనర్చు ప్రారబ్ధ కర్మ విచారముచే తనకు పరాకుచేసినట్లు దోఁచఁగా, రామా! నా ప్రార్థనను వినియు విననట్లు నటించి కాలహరణ మొనర్చిన నీకేమి ఫలము ? ఒక్కొక జీవుని నత్యంత శీఘ్రముగ నుజ్జీవింపఁ జేసినంగదా నీకు కీర్తియని హెచ్చరిక చేయుచున్నారు.

(45) జుజాహుళి - ఆది.

ప. పరాకు చేసిన నీకేమి - ఫలము కలిగెరా పరాత్పరా (ప)

అ. సురావనీసురాప్త మా - వరాజరాపఘన నాయెడ (ప)

చ. ముదాన నీదు పదారవింద - ములను బట్టి మ్రొక్కఁగ లేదా
నిదానరూప దరిదాపు లే - దుదార శ్రీ త్యాగరాజనుత (ప)

ప్రతిపదార్థము.

పరాత్పరా - సర్వాధికారివగు శ్రీరామా
(సురావనీ సురాప్త)
సుర - దేవతలకును
అవనీసుర - బ్రాహ్మణులకును
ఆప్త - హితుఁడవయినవాఁడా
మావరా - లక్ష్మీనాథుఁడా
(అజరాప ఘనా)

అజర - ముసలితనములేని
అపఘనా - దివ్యమంగళ విగ్రహముగలవాఁడా
నాయెడన్ - నా విషయమున
పరాకు - అజాగ్రతను
చేసినన్ - చేసినయెడల
నీకున్ - నీకు
ఏమిఫలము - ఏమిలాభము

కలిగెఁ రా - కలిగెనయ్యా

ముదానఁ - సంతోషముతో

నీదు పదారవిందములను - తామరపూలవంటి నీదు పాదములను

పట్టి - ఆశ్రయించి

మ్రొక్కఁగఁ లేదా - నమస్కరింపలేదా

నిరాకారరూప - అనికారణమైన రూపముగలవాఁడా

ధీర - తెగువగలవాఁడా

శ్రీత్యాగరాజనుత - త్యాగరాజుచే కొనియాడఁబడువాఁడా

దరిశనాప్తి - ఒక్క దగ్గఱఁ గనుపించుట (కన్పట్టుటలు)

లేదు - లేదు

విశేషార్థము:— ఇందు అనుపల్లవిచే, రామా! నీవు సురలకును, భూసురులకును ఆప్తుఁడవు మఱియు నాతల్లియగు లక్ష్మి నిన్ను ఎడఁబాయక యున్నది. 'అచింత్య దివ్యాద్భుత నిత్య యౌవన స్వభావ లావణ్య మయామృతోదధిం' అనునటులు, అవాఙ్మానస గోచరమైన చక్కఁదనముగల నిత్య యౌవన దివ్యమంగళ విగ్రహమును, 'భక్తానాం త్వం ప్రకాశసే' అనునటులు భక్తులకుగా ధరించి ప్రకాశించుచున్నావు. ఇట్టుండియు దొరకక దొరకక ఒకభక్తుఁడు దొరకినప్పుడు ఏల మీనమేషములలెక్కించి కాలహరణ మొనర్చుచున్నావని భావము.

మఱియు (చరణముచే) ఒద్దఁ జేరిన నేమి? శరణాగతుల కుండవలసిన లక్షణములన్నియు చక్కఁ

గనున్నం గదా రక్షింతునంటివేని, సర్వమును విడిచి నీపదములనే పట్టి యుంటినిగదా ? చేతులను బట్టి అడుగుకొన్నను, నీవు విదలించుకొని పోవచ్చును అట్లు గాక 'స భ్రాతుశ్చరణౌ గాఢం నిపీడ్య రఘునందనః' అనునట్లు నీవరణ్యమున కేఁగునప్పుడు నీతమ్ముఁడు నీ పాదములను పట్టినట్లు లే నేనును పాదములే పట్టి యున్నానుగదా ? ఆనాఁడు నీతమ్ముని కార్యము నెఱవేర్చు టేల ? ఇప్పుడు నన్ను విడనాడు టేల ? నీ యుపేక్షా భావము చూడఁగా, ఏనాఁటికిని నేను గట్టెక్కునట్లు దోఁచ లేదే ! యాచకుల కోర్కెలను ముందువెనక యోజింపక నెఱవేర్చు ఉదారస్వభావుఁడవైన నీవును, ఇట్లు మథనపడఁదగునా ? ఏల పరాకని భావము.

జుజాహులి రాగలక్షణము:— ఇది షాడవ సంపూర్ణరాగము. 13-వ మేళమైన, 'గాయకప్రియ' అను రాగమునందు జనించినది. శుద్ధ మధ్యమ శుద్ధ ధైవతములు రాగచ్ఛాయాస్వరములు. ఋషభము వర్జ్యము. ఎల్లప్పుడును గానము చేయఁదగినది.

ఆరోహణము.	అవరోహణము.
స మ గ మ ప ధ ని స.	స ధ ని ధ ప మ గ స.

N. B:—ఈ రాగమునందు, 13-వ మేళకర్త ప్రకారముగ నుండవలసిన శుద్ధధైవత శుద్ధ నిషాదములు ఇప్పటి వాడుకయందుఁ గనబడఁలేదు. ఇప్పుడు ఇందు కైశికీ నిషాద చతుశ్శ్రుతి ధైవతములే ఉపయోగింపఁ బడుచున్నవి.

ప. ధానీ ; ధా - పా ; - ; ;	‖ మాగా - సా ;	| మాగా - మా ; ‖
ప రా; కు - జే ; - ; ;	‖ సి న - నీ ;	| కే . - మి ; ‖
2. ధానీ ; ధా - పధనిధపా ; -	‖ మాగా - పా ;	| పా ; - ; పా ‖
ప రా; కు - జే.... ; -	‖ సి న - నీ ;	| కే ; - ; మి ‖
మాగామా - పానీధా - సనినిధ	‖ మానీ - ధా నీ	| సా ; - ధనిసా ‖
ఫ ల ము - గ లి గె - రా..	‖ పరా - . త్ప	| రా ; - . . . ‖
అ. మాధా ; నీ - సా ; - ; ;	‖ సా ; - ; ;	| నిసరిస - నిధపమ ‖
సు రా ; వ - నీ ; - ; ;	‖ . ; - ; ;	| . . . . - . . . . ‖
,,	‖ పాసా ; - సా	| మా ; - ; ; ‖
,,	‖ సం రా ; - త్త	| మా ; - ; ; ‖

మగపమ - మాగా - సా ; ; ;	; - సామాగా	సా , ష - గాసా
వ . ర . - . జ - రా ; ; ;	; - ప ఘ న	నా , . - యెడ
చ. పాపా ; పా - పా ; ; పా	మగపమ - మా , గ	మా ; - ; మా
ముదా ; న - నీ ; ; డు	ప. దా. - . , ర	విం ; - ; ద
మాగాసా - మాగామా - పా ;	నీ ధా - సనినిధ	పా ; - ; ;
ము ల సం - ప . ట్టి - మ్రొక్క	క్రగ - లే. . .	డా ; - ; ;
మాధా ; నీ - సా ; సా - ధా	నీసా ; - సా	మా ; ; - మా
ని దా ; న - రూ ; ప - ద	రి డా ; - పు	లే ; ; - డు
మగపమ - మా , గసా ; ; ;	మాగాసా - సా	, ష - మాగాసా
ఉదా. ర - శ్రీ , . . ; ; ;	త్యా . గ - రా	, . - జ ను త

అవతారిక:—ఇం దయ్యగారు తా మొనర్చు రామచంద్రుని కైంకర్యమునకు విఘ్నము గలిగిన యొక సమయమున “భగవంతుఁడు ఒకల కార్యముల సంగతము తన పనిగఁ జూచుకొని స్వకార్యమునైనఁ జూడు చేసికొని కటాక్షించువాఁడు. అట్టివాఁడు నాయెడల ఇపుడు కరుణమాలియున్నవాఁడు మఱియు ‘బ్రహ్మవిదాప్నోతి పరం’ అనగా బ్రహ్మజ్ఞానము గలవాఁడు పరబ్రహ్మమును బొందుచున్నాఁడు అని యున్నది. అట్టి బ్రహ్మము నెఱుంగక అన్యథా జ్ఞానముగలిగి శ్రీరాముఁడు గానివాని నే రాముఁడని తలఁచియుంటినో ? లేక నేనొనర్చు పూజలే విధివిహితము కాలేవో ? ఇట్టి వైపరీత్య మేదైన నుండవచ్చు. లేకున్న నన్నేల కరుణింపఁడు” అని చింతిల్లుచున్నారు.

(46) వకుళాభరణము - త్రిపుట.

ప. ఏరాముని నమ్మితినో నే - నేపూలఁబూజ చేసితినో (ఏ)

అ. వారము నిజదాస వరులకు రిపులైన - వారి మదమణఁచు శ్రీరాముఁడు కాఁడో (ఏ)

చ. ఏకాంతమున సీత సోకార్చి జో కొట్ట - కాకాసురుఁడు చేయు చీకాకు సైరించు
కోక మదిని దయలేక బాణము నేసి - యేకాక్షుని జేయు సాకేతపతి గాఁడో (ఏ)

2. దారపుత్రులయొద్దఁ జేరనీక రవిసు - మారుని వెలుపటఁ బాఱఁదోలి రుమఁ (ఏ)
జేరఁ జేరినట్టి తారానాయకుని సం - హారము చేసిన శ్రీరాముఁడు గాఁడో

3. రోషమున నాడుభాషలనుపని వి - భీషణుఁ డావేళ ఘోషించి శరణన (ఏ)
దోషి రావణు మదశోషకుఁడైన ని - ర్దోష త్యాగరాజ పోషకుండు గాఁడో

ప్రతిపదార్థము:

ఏ రామునిన్ - ఏ రాముని
నమ్మితినో - నమ్మితినో
నేన్ - నేను
ఏ పూలన్ పూజ - ఎటువంటి పూవులచేతను పూజ
చేసితినో - ఒనర్చితినో
వారము - మాటికిని
నిజదాస వరులకున్ - తనభక్తశ్రేష్ఠులకు
రిపులైనవారి మదము - శత్రువులైనవారియొక్క మదమును
అణఁచు శ్రీరాముఁడు - పోఁగొట్టు శ్రీరాముఁడు
కాఁడో - కాఁడేమో
ఏకాంతమునన్ - రహస్య సమయమున
సీత - సీత
సాపాటువోర్చి - కాకాసురుఁడు పెట్టుకష్టమును సహించి
జోకొట్టన్ - నిద్రపుచ్చఁగా
కాకాసురుఁడు చేయు చీకాకు - కాకాసురుఁడు పెట్టు శ్రమను

సైరించుకోక - ఓర్చుకొనక
మదిని - మనస్సునందు
దయలేక - కృపలేక
బాణముఁ ఏసి - బాణము ప్రయోగించి
ఏకాక్షునిఁజేయు సాకేతపతి - కాకాసురుని ఒంటికంటి
వానిగా చేయు శ్రీరాముడు
కాదు ఓ - కాదేమో
రవికుమారునిఁ - సుగ్రీవుని
దారపుత్రులయొద్దఁ - భార్యాపుత్రుల సమీపమున
చేరనీక - చేరనీయక
వెలుపటఁ - బైట
పాఁదోలి - వెడలఁగొట్టి
రుమఁ - రుమయను సుగ్రీవుని భార్యను
చేరఁ - చేరుటకు
చీరినట్టి తారానాయకునిఁ - పిలిచినట్టి వాలిని
సంహారముచేసిన శ్రీరాముఁడు - చంపినట్టి శ్రీరాముఁడు

కాదు ఓ - కాదేమో
రోషమునఁ - ఆగ్రహముచేత
అడుబాసలను - పలుకునట్టి పలుకులను
విని - విని
విభీషణుఁడు - విభీషణుఁడు
ఆ వేళఁ - ఆ సమయమున
ఘోషించి - అఱచి
శరణు అనఁ - రామా నీవే దిక్కనఁగా
'దోషి...పోషకుఁడు'
దోషిరావణు - పాపియగు రావణునియొక్క
మదశోషకుఁడైన - మదమును పోఁగొట్టినవాఁడును
నిర్దోష - పాపరహితుఁడైన
త్యాగరాజ పోషకుఁడు - త్యాగరాజును పోషించునట్టి
రాముఁడు
కాదు ఓ - కాదేమో

విశేషార్థము:—'వారము' ఇత్యాదులచే భగవంతుఁడు, 'దేవానాం దానవానాంచ సామాన్య మధిదైవతం' అనునటులు దేవతలకును రాక్షసులకును, పొత్తుగనుండు దైవమయ్యును తన భక్తులకు అపకార మొనర్చుటచే శత్రుమిత్ర భేదమును వహించియున్నవాఁడు. ఉదాహరణముగ 'ద్విషదన్నం నభోక్తవ్యం ద్విషన్తం నైవ భోజయేత్ । పాండవాన్ద్విషసే రాజన్ మమప్రాణాహి పాణ్డవాః' అనునటులు దుర్యోధనుఁడు విందుచేయునపుడు కృష్ణుఁడు, దుర్యోధనా! నీవు శత్రుఁడవు. నీ అన్నము తినఁగూడదు. ఏలయన, నాకు ప్రాణసమానులగు పాండవులను ద్వేషించితివి గదా? అని చెప్పి తన భక్తులయందు ప్రీతిని, భక్త విరోధులయందు ద్వేషమును జూపలేదా? నే నమ్మిన భగవంతుఁడు వాఁడే యైనయెడల కైంకర్య విరోధులగు నా శత్రువుల మదమణఁచి నన్నేల కరుణింపఁడు అనిభావము.

ఇందలి మూఁడు చరణములచే మూఁడు దృష్టాంతములు దెలుపుచున్నారు.

ఏకాంతమున నిత్యాదులచే, 'పరిశ్రమార్త్తౌ సుప్తౌచ రాఘవౌ జక్షే వ్యహాంచిరమ్ । పర్యాయేణ ప్రసుప్తశ్చమమాజక్షే భరతాగ్రజః' అనగా, చిత్రకూటాద్రియందు సీతారాములు,

ఒకరి యొడిలో నొకరు తలయుంచుకొని విహరించువేళ రాముఁడు సీత తొడపై యుంచుకొని పరుండి నిద్రించుచుండఁగా కాకాసురుఁడు సీతను, 'స యసః పర్యతుండయాత్' నగా స్తన మాంసమును గోరి ముక్కునఁ బొడిచినను తన భర్తకు నిద్రాభంగము గలుగునే యనుశంకచే కాకాసురుఁడు పెట్టు కష్టములను సహించుకొనుచున్నను, 'తతస్సముత్థితో రామో ముక్తైశ్శోణిత బిన్దుభిః' అనగా, శ్రీరాముఁడు స్తనమండలమునుండి రాలు రక్తబిందువులు తన తక్కిలిపైఁ బడఁగా నులిక్కిపడి లేచి మనస్సున దయాకు నించుకంతయు నవకాశమీయక, 'కేన తే నాగనాసోరు! విక్షతం వై స్తనాన్తరం। కః క్రీడతి సరోషేణ పంచవక్త్రేణ భోగినా॥' అనగా, ఓసీ! ఎవఁడు నీ స్తనమండలమును వ్రణమండలముగఁ జేసెను? అయిదుతలలు గలిగిన క్రూరసర్పముతో నెవఁడు ఆటలాడుచున్నాఁడు? అని మిక్కిలి గ్రహించి బ్రహ్మాస్త్రమును ప్రయోగింపఁగా వాఁడు ముల్లోకములు దిరిగి వేఱొక్కదిక్కు గానక శ్రీరాముల పాదములప్రక్కఁ బడఁగా సీత, 'సతం నిపతితం భూమౌ శరణ్యశ్శరణాగతమ్। వధార్హమపి కాకుత్స్థః కృపయా పర్యపాలయత్॥' అనగ నాథా! వీఁడు చంపుట కర్హుడైనను శరణాగతుఁడై వచ్చి నీ పాదములయొద్ద వ్రా

లెను గనుక వీనిని కరుణతో రక్షింపుము అని పురుషకార మొనర్చ కాకాసురు నొకకంటిని మాత్రముగొట్టి వానిని రక్షించిన రాముఁడు నన్నేల రక్షింపడని భావము.

‘దారపుత్ర’ ఇత్యాదులచే వాలి, సుగ్రీవుని భార్యాపుత్రులయొద్ద లేకుండ నిల్లు వెడలఁగొట్టి రుమను జేపట్టినందులకు శ్రీరాముఁడు, ‘రుమాయాం వర్తసే కామాత్ స్నుషాయాం పాపకర్మకృత్’ అనియు ‘ఔరసం భగినీం వాపి, భార్యాం వాప్యనుజస్య యః। ప్రచరేతు నరః కామాత్ తస్య దండో వధఃస్మృతః’ అనగా, ఓవాలి, నీవు తమ్మునిభార్యయగు రుమను కామపరవశుఁడవై అనుభవించితివి. అట్టి నీకు వధయే దండము. అని, వానిని వధించి సుగ్రీవుని కాపాడిన రాముఁడు నన్నేల కాపాడడని భావము.

రోషమున ఇత్యాదులచే విభీషణుఁడు, ‘ప్రదీయతాం దాశరథాయ మైథిలీ’ అన్నా! రావణా! సీతాదేవిని శ్రీరామునికి సమర్పింపుమని హితము నుపదేశింపఁగా, ‘త్వాంతు ధిక్కులపాంసనమ్’ అనగా, ఛీ! విభీషణా! మనకులము చెడఁ గొట్టితివి; అని నిందించిన రావణునిమాటలు విన్నతోడనే లంకారాజ్యమును సర్వమును వదలి వచ్చి, ‘సర్వలోకశరణ్యాయ రాఘవాయ

మహాత్మనే' సమస్తలోకములకు దిక్కగు రామా! నిన్ను శరణు చొచ్చితినని మొఱవెట్టఁగా విభీషణునియందలి పక్షపాతముచే దుర్మార్గుఁడగు రావణుని జంపితివిగదా? ఇట్లు నీవు కాకాసురుని, ఏకాక్షునిగాఁ జేయుటయు, వాలిని రావణాసురుని వధించుటయు నీ యాశ్రితులయందలి ప్రేమ చేతనే గదా? నీవా రాముఁడవైనచో నిన్నాశ్రయించిన, యీ త్యాగరాజుపైని ప్రీతిచే నా విరోధి నిరసనముమాత్ర మేల చేయవు? కావున నీ వా రాముఁడవు గా వేమో యని అయ్యగారు శంకించుచున్నారని భావము.

వకుళాభరణ రాగలక్షణము:—ఇది 14-వ మేళకర్త. సర్వసర్వ సంపూర్ణ గమక వరిక రక్తిరాగము. అంతర గాంధార కైశికీ నిషాదములు రాగచ్ఛాయా స్వరములు. ఈ స్వరములను దీర్ఘముగఁ బలికించినచో రాగకళ చక్కఁగ స్ఫురించును. ఎల్లప్పుడును పాడఁదగినది.

ఆరోహణము.	అవరోహణము.
స రి గ మ ప ధ ని స.	స ని ధ ప మ గ రి స.

ప,	;	;	*	సరి | గా ;	| మా ;	‖ పధా - ధపమ	| గామా ;	| గారీ	‖
	;	;	*	వి. | రా ;	| . ;	‖ ము. - ని. .	| న .	| . .	‖

గమాగరీ | సా ; | ; ; ‖ ; ; ; | సారీ | సాస్ని ‖
మ్మి౹తి | నో | | ; ; ‖ ; ; ; | నే . | . . ‖

దా.స్ని * | సరి గా – రిగ | మా ; ‖ పధనిధపమ | గామా | గారీ ‖
. . * ఏ. | రా – . . | . ; ‖ ము. . ని. . | న . | . . ‖

గాపమగరి | సా ; | ; ; ‖ ; ; ; | సరిగమ | పమగరి ‖
మ్మితి. . . | నో ; | ; ; ‖ ; ; ; | నే. . . | . . . . ‖

సనిధని * సరి | గా – రిగ | మా ; ‖ పధనిసనిధ | పధనిధ | పమగరి ‖
. . . . * నే. | రా – . . | . ; ‖ ము. . ని. . | న . . . | . . . . ‖

గమపమగరి | సా ; | ; ; ‖ ; ; ; | సరిగమ | పమగరి ‖
మ్మి . . . | నో ; | ; ; ‖ ; ; ; | నే. . . | . . . . ‖

సనిధని * సరి | గమపా | ధనిసా ‖ సనిధపమా | గమపమ | గమగరి ‖
. . . * నే | శ్రూ . | ల. . ‖ బూ. . . | జ. . . | చే . . . ‖

గాపమగరి | సా ; | ; ; ‖ ; ; ; | సరిగమ. | పమగరి ‖
నీ తి . . . | నో ; | ; ; ‖ ; ; ; | నే . . | . . . . ‖

సనిధని *
. . . . * (నేరాముని)

అ. ; ; * దా | ధా ; | ధపపమ ‖ పదధా ; | నీ ; | సా ; ‖
; ; * వా | ర ; | ము . . ‖ ని . జ ; | ధా ; | స ; ‖

సనిధప * దా | ధా ; | నిధపమ ‖ పధనిసనిధ | ధనిసస | సాసా ‖
. . . . * వా | ర ; | ము . . ‖ ని.జ. . . . | దా . . | . స ‖

; ; ; - సరి | గా ; | మగరిసా ‖ సరిసా ; | నీధా | ధా ; ‖
; ; - వ రు | ల ; | కు . . . ‖ రి . పు ; | శై. | న ; ‖

; ; * ధని | సా | రిసిసని ‖ సనిధా ; | నీ ; | సా ; ‖
; ; * వా | రి | మ . . . ‖ ద . మ ; | ణ ; | చు ; ‖

; ; * స్గా | సనిధా | మా ; ‖ మా , గా , | గమపమ | గమగరి ‖
; ; * శ్రీ | రా . | . ; ‖ ము , డు | గా . . | .... ‖

సనిధని *
డో . . * (ఏరాముని)

చ. ; ; * పా | పా ; | పా ; ‖ ధపమా ; | పమగా | మగరీ ‖
; ; * ఏ | కాం; | త ; ‖ ము. న ; | స్థి . . | త . . ‖

; ; * గమ | పధనీ | ధా ; ‖ పాదధమప | గామా | గరిరీ ‖
; ; * స్తో. | త్రో . | ర్చి ; ‖ జో.... | న్గా . | ట్ర. . ‖

; ; * స రి | గమపా | మా ; ‖ గమపమపధ | దధపమ | గ రిసని ‖
; ; * కా. | శా. . | సు ; ‖ ర. . డు. . | సే... | యు... ‖

; ; * ధని | సారీ | గా ; ‖ గమపధపమ | గాగరి | రీసా ‖
; ; * చీ. | కా . | కు ; ‖ పై... . | రిం. . | . చు ‖

; ; * దా | ధా ; | ధపపమ || ధపాధా , | నీ ; | సా ; ||
; ; * కో | క ; | మ... || ది . ని , | ద ; | య ; ||

సనిధప * దా | ధా ; | నిధపమ || పధనిసనిధ | ధనిసని | సాసా ||
.... * కో | క ; | మ... || ది . . ని . . | ద... | య . ||

; ; - సరి | గా ; | మగరిస || సరిసా ; | నీధా | ధా ; ||
; ; - లే . | క ; | బా... || ణ . ము ; | నే . | ని ; ||

; ; * ధని | సా ; | రిససని || సనిధానీ | సా ; | సా ; ||
; ; * ఏ. | కా ; | ద్దు... || జే. . . | ని ; | న ; ||

; ; - సా | సనిధా | పా ; || మా , గా , | గమపమ | గమగరి ||
; ; - సా | కే . . | త ; || ప , తి , | కా. . . | . . . . ||

సనిధని *
డో . . * (ఏరాముని)

(ఇతర చరణములును ఇటులే పాడుకొనవలయును)

అవతారిక:—ఇందు త్యాగయ్యగారు సంగీతవిద్యావిశారదులగు భాగవతోత్తముల కెల్లరకు నమస్కరించి గానవిద్యావైభవమును వెల్లడించుచున్నారు.

(47) మాయామాళవగౌళ - ఆది.

ప. విదులకు మ్రొక్కెద సంగీత కో (వి)

అ. ముదమున శంకర కృత సామనిగమ - విదులకు నాదాత్మక సప్తస్వర (వి)

చ. కమలా గౌరీ వాగీశ్వరీ విధి - గరుడధ్వజ శివ నారదులు
అమరేశ భరత కాశ్యప చండీ - శాంజనేయ గుహ గజముఖులు
సుమృకండుజ కుంభజ తుంబురు వర - సోమేశ్వర శార్ఙ్గదేవ నంది
ప్రముఖులకుఁ ద్యాగరాజ వంద్యులగు - బ్రహ్మానంద - సుధాంబుధి మర్మ (వి)

ప్రతిపదార్థము.

సంగీతకోవిదులకున్-సంగీతమున పండితులగు పెద్దలకు
మ్రొక్కెదన్ - నమస్కరించెదను
ముదమునన్ - సంతోషముతో
శంకర కృత సామనిగమ విదులకున్ - శివునిచే పాడఁబడిన సామవేదమును నెఱింగినవారలకును

నాదాత్మకసప్తస్వరవిదులకున్ - ధ్వనిరూపముగ నున్న సరిగమపధని అను ఏడు స్వరముల నెఱింగినవారలకు

మ్రొక్కెదన్ - నమస్కరించెదను

'కమలా. . .నారదులు'

కమల - లక్ష్మీదేవియు

గౌరీ - పార్వతియు

వాగీశ్వరీ - సరస్వతియు

విధి - బ్రహ్మయు

గరుడధ్వజ - విష్ణువును

శివ - శివుఁడు

నారదుఁడు - నారదుఁడును

'అమరేశ. . .గజముఖులు'

అమరేశ - ఇంద్రుడును

భరత - భరతాచార్యుఁడు

కాశ్యప - కాశ్యపుఁడు

చండీశ - చండికేశుఁడును (ప్రమథ గణములలో నొకఁడు)

ఆంజనేయ - ఆంజనేయుఁడు

గుహ - కుమారస్వామి

గజముఖులు - విఘ్నేశ్వరుఁడును

'సుమృకండు. . .వంద్యులకు

సుమృకండుజ - మార్కండేయుఁడు

కుంభజ - అగస్త్యుడు

తుంబురు - తుంబురుఁడు

వరసోమేశ్వర - సోమనాథుఁడు (రాగవిబోధము రచించిన వాఁడు)

శార్ఙ్గదేవ - శార్ఙ్గదేవుఁడు (సంగీత రత్నాకరమును రచించినవాఁడు)

నంది - నందియు (వాగ్గేయకారకుఁడు)

ప్రముఖులకున్ - మొదలైన పెద్దలకును

త్యాగరాజ వంద్యులగు - త్యాగరాజుచే నమస్కరించఁ దగిన వారలైన
బ్రహ్మానంద సుధాంబుధి మర్మవిదులకున్ - బ్రహ్మానంద మనెడు పాలసముద్రముయొక్క మర్మము నెఱింగిన పెద్దలకును
మ్రొక్కెదన్ - నమస్కరించెదను

విశేషార్థము:—‘సామవేదాది దంగీతం సంజగ్రాహా పితామహాః’ అనునటులు సామవేదసారమును సంగీతశాస్త్రముగా ప్రవర్తింపఁజేసెను. ఆ గానవిద్య ఏడుస్వరములచే నొప్పి సామాన్యులకు సయితము పాడఁదగినదియై, ‘శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తిగానరసం ఫణీః’ అనునటులు శిశువేమి, పశువేమి పాములనుసయితము ఆనంద మొందింపుచున్నది. అట్టి సంగీత శాస్త్రమునందు బ్రహ్మాదిదేవతలును అగస్త్య నారదాదిదేవ ఋషులును, మార్కండేయాది ఋషులును, తుంబురు కిన్నరులును, శార్ఙ్గదేవాది వాగ్గేయ కారకులును మిక్కిలి అభిరుచి గలవారలై దాని నెల్లెడల ప్రవర్తింపఁ జేయుచు భగవంతుని కల్యాణగుణములను పాలతో చక్కెరచేర్చిన చందముగ నీ సంగీతముతోఁ జేర్చి పాడుచు అందుచేఁ గలుగు బ్రహ్మానందమనెడి పాలసముద్రమునందు మునిఁగి తేలుచు దాని మర్మ మెఱింగినవారలై యున్నారు.

,, | ; గరిసా-నిసరిస | నిసరిససనిధా - పధనిధపమగమ ||
,, | ; సం. . -గీ . . . | . . . . త . . - కో. . . . . . ||

గరిసని *
. . . . * (విడువలకు)

ఆ. ; * నిధాపమా - పాధానీసా | ; - నిధాపమా | పాధానీ - సారిస ||
; * ముదమున - శం . క ర | ; - ముదమున | శం. క - ర . . ||

నిస * ,, - పాధానీ - సరిగరి | రిససా - ,, | ధాపాపధనీ-ధనిసానిసరిగ ||
. . * ,, - శం . క - ర . . . | . . . - ,, | శం . . . . - క. . ర . . . ||

రిససా * నిధాపమా - పాధానీసా | ; - సరిగా ; | మాగా , రిసా ||
. . . * ముదిమున - శం. క ర | ; - కృతసా ; | మ ని , గ మ ||

; * ,, | , | మాగా , రిగా ||
; * ,, | , | మ ని , గమ ||

త్యాగరాజ వంద్యులగు - త్యాగరాజుచే నమస్కరించఁ దగిన వారలైన   మనెడు పాలసముద్రముయొక్క మర్మము నెఱింగిన పెద్దలకును

బ్రహ్మానంద సుధాంబుధి మర్మవిదులకుఁ - బ్రహ్మానంద   మ్రొక్కెదఁ - నమస్కరించెదను

విశేషార్థము:—‘సామవేదాది దంగీతం సంజగ్రాహ పితామహః’ అనునటులు సామవేదసారమును సంగీతశాస్త్రముగా ప్రవర్తింపఁజేసెను. ఆ గానవిద్య ఏడుస్వరములచే నొప్పి సామాన్యులకు సయితము పాడఁదగినదియై, ‘శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తిగానరసం ఫణీః’ అనునటులు శిశువేమి, పశువేమి పాములనుసయితము ఆనంద మొందింపుచున్నది. అట్టి సంగీత శాస్త్రమునందు బ్రహ్మాదిదేవతలును అగస్త్య నారదాదిదేవ ఋషులును, మార్కండేయాది ఋషులును, తుంబురు కిన్నరులును, శార్ఙ్గదేవాది వాగ్గేయ కారకులును మిక్కిలి అభిరుచి గలవారలై దానినెల్లెడల ప్రవర్తింపఁ జేయుచు భగవంతుని కల్యాణగుణములను పాలతో చక్కెరచేర్చిన చందముగ నీ సంగీతముతోఁ జేర్చి పాడుచు అందుచేఁ గలుగు బ్రహ్మానందమనెడి పాలసముద్రమునందు మునిఁగి తేలుచు దాని మర్మ మెఱింగినవారలై యున్నారు.

,, | ; గరిస్తా-నిసరిసి | నిసరిసినిధా - పధనిధపమగమ ||
,, | ; సం. . -గీ . . . | . . . . త . . - క్తో. . . . . . ||

గరిసని *
. . . . * (విదులకు)

అ. ; * నిధాపమా - పాధానీస్తా | ; - నిధాపమా | పాధానీ - స్తారిస ||
; * ముదమున - శం . క ర | ; - ముదమున | శం. క - ర . . ||

నిసి * ,, - పాధానీ - సరిగరి | రిససా - ,, | ధాపాపధనీ-ధనిస్తానిసరిగ ||
. . * ,, - శం . క - ర . . . | . . . - ,, | శం . . . . . - క. . ర . . . ||

రిసిస్తా * నిధాపమా - పాధానీస్తా | ; - సరిగా ; | మాగా , రిస్తా ||
. . . * ముదిమున - శం. క ర | ; - కృతసా ; | మ ని , గ మ ||

; * ,, | , | మాగా , రిగా ||
; * ,, | , | మని , గమ ||

; * మమాగిగా - మగరిస - నిధనిస | ; - నిసానిధప | ధపమగ - పమగరి ||
; * వి దు ల ను - నా. . . . - దా . . | ; - త్మకి స. . | ప్త . . . - స్వ. . . ||

సని * ,, - నీధానిసరిస | స - సానీ - ధపమ | గమపధ-నిసనిధ-పధపమ-గమపమ ||
ర . * ,, - దా. . . . . | . . - త్మకే - స. . | ప్త. . . - . . . -స్వ. . - . . . . ||

గరిసని *
ర. . . * (విదులకు)

చ. ; * ధపధా ; - నీధపమ - ధపధా | ; - పధని - ధపమ | గామా - గమపమగరి-గమా ||
; * కమలా ; - గా. . - . . . రి | ; - వా. - గీ . . | శ్వ . - రి . . . . . -విధి ||

; * ధపధా ; - పధనిసనిధపమ - ధపధా | ; - నిసని - ధపమ | ,, ||
; * కమలా ; - గా . . . . - . . రి | ; - వా . - గీ. . | ,, ||

; * గమగమపా - దధపమ - గమగరి | సని - సా , రిగా | మా ; - ; ; ||
; * గరుడ . . - ధ్వ.జ . - శి . వ. | . . - నా , రదు | లు ; - ; ;

ప్రతిపదార్థము.

పరమాత్మని పాదములను - భగవంతునియొక్క పాదములను
పలుమారు - అనేక పర్యాయములు
చిరకాలము - చాలకాలము
తులసీ దళములచేఁ - తులసి దళములచేత
సంతోషముగాఁ - ఆనందము గలుగునట్లుగా
పూజింతుఁ - పూజ చేయుదును
'సర..ముల్'
సరసీరుహ - తామరపువ్వులు
పున్నాగ - పొని సంపెంగపూలు
చంపక - సంపెంగపూలు
పాటల - పాటల పువ్వులు
కురువక ఎఱ్ఱ గోరంటపువ్వులు
కరవీర - గన్నేరుపువ్వులు
మల్లికా - మల్లెపువ్వులు
సుగంధరాజ సుమముల్ - సుగంధరాజములనెడి పువ్వులు
ధరఁ - భూమియందు (కలవో)
ఇవి - ఈపువ్వులు
ఒకపర్యాయము - ఒకసారి (మఱియొక పర్యాయము)
ధర్మాత్ముని - ధర్మ స్వరూపుఁడును
సాకేత పురవాసునిఁ - అయోధ్యా పట్టణమునందు వేంచేసియున్నవానిని
'వరత్యాగరాజనుతుఁ'
వర - శ్రేష్ఠమైన
త్యాగరాజ - త్యాగరాజుచే
నుతుఁ - స్తోత్రము చేయఁబడిన
శ్రీరామునిఁ - శ్రీరాముని (తులసీదళములచేఁ)

; * మమాగిగా - మగరిస - నిధనిస | ; - నిసానిధప | ధపమగ - పమగరి ||
; * వి దు ల కు - నా. . . - దా. . | ; - త్మ:స. . | ప్త . . - స్వా. . . ||

సని * ,, - నీధానిసరిస | స - సానీ - ధపమ | గమపధ-నిసనిధ-సధపమ-గమపమ ||
ర. * ,, - దా. . . . . | . - త్మక - స. . | ప్తా. . - . . --స్వ. . -. . . . ||

గరిసని *
ర. . . * (విదులకు)

చ. ; * ధపధా ; - నీధపమ - ధపధా | ; - పధని - ధపమ | గాసా - గమపమగరి-గమా ||
; * కమలా ; - గా. . - . . రి | ; - వా. - గీ . . | శ్వ. - రి . . . . .-విధి ||

; * ధపధా ; - పధనిసనిధపమ - ధపధా | ; - నిసని - ధపమ | ,, ||
; * కమలా ; - గా . . . . - . . రి | ; - వా . - గీ. . | ,, ||

; * గమగమపా - దధపమ - గమగరి | సని - సా , రిగా | మా ; - ; ; ||
; * గరుడ . . - ధ్వజ . - శి . వ. | . . - నా , రదు | లు ; - ; ;

ప్రతిపదార్థము

పరమాత్ముని పాదములను - భగవంతునియొక్క పాదములను

పలుమాఱు - అనేక పర్యాయములు

చిరకాలము - చాలకాలము

తులసీ దళములచేఁ - తులసి దళములచేత

సంతోషముగాఁ - ఆనందము గలుగునట్లుగా

పూజింతుఁ - పూజ చేయుదును

'సర...ముల్'

సరసీరుహ - తామరపుష్పములు

పున్నాగ - మాని సంపెంగపూలు

చంపక - సంపెంగపూలు

పాటల - పాటల పుష్పములు

కురవక ఎఱ్ఱ గోరంటపుష్పములు

కరవీర - గన్నేరుపుష్పములు

మల్లికా - మల్లెపుష్పములు

సుగంధరాజ సుమముల్ - సుగంధరాజములనెడి పుష్పములు

ధరఁ - భూమియందు (కలవో)

ఇవి - ఈపుష్పములు

ఒకపర్యాయము - ఒకసారి (మఱియొక పర్యాయము)

ధర్మాత్మునిఁ - ధర్మ స్వరూపుఁడును

సాకేత పురవాసునిఁ - అయోధ్యా పట్టణమునందు వేంచేసియున్నవానిని

'వరత్యాగరాజనుతుఁ'

వర - శ్రేష్ఠమైన

త్యాగరాజ - త్యాగరాజుచే

నుతుఁ - స్తోత్రము చేయఁబడిన

శ్రీరామునిఁ - శ్రీరాముని (తులసీదళములచేఁ)

విశేషార్థము:—'తులసీదళములచే...' ఇత్యాదులచే, భగవంతుఁడు పత్ర పుష్ప సముదాయములలో మిక్కిలి శ్రేష్ఠమగు తులసీదళములచే చేయఁబడు అర్చనవలన మిగుల తృప్తి నొందుచున్నాఁడనియు, తులసీదళము చిక్కకపోయిచో పుష్పపూజలచేతను తృప్తి నొందుచున్నాఁడనియు భావము. మఱియు అనేక పుష్పములచే చేయఁబడు పూజకన్న తులసీదళ మొక్కటిచే చేయఁబడు పూజయందు శ్రీమన్నారాయణుఁడు తృప్తినిఁజెందుచున్నాఁడనుట ప్రశస్తము.

ప. నీధా　| పామాగామా　|| ధ పపమ　| గారీసాస్ీ　||
తుల　| సీ. ద ళ　|| ము. ల.　| చే. సం.　||

సా రీ　| గాగాగా ;　|| గామధ　| పధ – మపగామా　||
తో.　| వ ము x ;　|| బూ. .　| . . – జిం. . తు　||

నీధా　| పామాగామా　|| ధ పపమ　| గారీసాస్ీ　||
తుల　| సీ . ద ళ　|| ము. ల.　| చే . సం.　||

సారీ　| గాగాగా ;　|| గామా　| గాగా – రిసస్ీ　||
తో.　| వ ముగ ;　|| అ.　| . . – సం.　||

,,	,,	,,	గా ; – రిసన్ని
,,	,,	,,	; ; – సం.
,,	,,	,,	నిధపమ – గరిసని
,,	,,	,,	. . . . – సం. .
,,	గాగా – గమపధ	నిసిరిసి	,,
,,	పమ – గ . . .	. . . .	,,
సారి	గాగాగా ;	గమపధ	నీ – ధపమగమా
తో.	వ ముగ ;	బూ. .	. – జిం. . తు
పాధా	పామా – గామా	పధమప	గమగా – రిసన్ని
తుల	సీ . – ద తే	ము. ల.	చే. . – సం.
సరిగరి	గమపమ – పధనిధ	ధనిస్సా	సని – ధప – మగమా
తో. . .	వ. ము. – గ. . .	బూ.	. . – జిం – . . తు

ని నిధా	సనిధప - నిధపమ	ధ పపమ	గమగా - రిసనీ
తు, ల	సీ . . - ద. ళ .	ము. ల.	చే. . - సం.
సరిగమ	పధనిస - రిసాని	స నీధ	నిధాప - పమగమ
తో. .	మ.ము. - గ . .	బూ. .	జి. . - . . తు.
పాధా	పామా - గామా	పధపమ	గమగా - రిసనీ
తు ల	సీ . - ద ళ	ము. ల.	చే. . - సం.
సారి	గారిగా ;	సా ;	; ; - ; ;
తో.	మముగా;	. ;	; ; - ; ;
అ. నీ నీ	నీ ; - నీసా	నీగ్	సా ; రిసా
పలు	మా; - .అు	చిర	కా ; లము
నీసా	నీసా - నీసా	నీసరి	సారిగ - రిసనీ
పలు	మా. - . అు	చిర.	కా - ల, ము

నీ నీ	నీ స్గా - నీస్గా	నిసరీ	గిమగారీస్గా
పలు	మా. - . బు	చి. ర	కా. . లము
నీస్గా	నీస్గానీరీ	గారీ	గిమపమగిరిస్గా
ప లు	మా. .బు	చీ ర	కా. . . ల . ము
నీస్గా	నీస్గా - నీరీ	గారీ	గామగిరీసని
ప లు	మా. - . రు	చి ర	కా . ల . ము.
సనిసరీ	సని - ధని స రిసని	ధనిస్గా	నీధాపామా
ప . ర .	మా - . . త్మ. ని.	పా. .	దము ల ను
చ. పాధా	పధపధ - మాపా	పమగమ	పా - ప మగామా
స ర	సీ . . . - రుహ	పు . . .	. -న్నా . . గ
ధపపమ	గారీ రి సన్రీ	సారీ	గామాగామా
చం. .	ప కపా. .	టల	కు రు వ క

గామా	పధనీస్సానీ	ధపమా	గా - గాగరిసని
క ర	వీ. . . ర	మ. .	ల్లి - కా. . . సు
గారి	గామాధామా	గ రిగమ	గ రి , - ; ;
గం.	ధ రా . జ	సు. మ.	ముల్ , - ; ;
పాధా	పామా - మాపా	మగమా	పాధాపాధా
ధ ర	ని వి - ఖ్యా క	న . రి	యా. యము
ధనిసరి	స్సా - నిధపాధా	ధ నిస్సా	నీ - స్సా ; స్సా
ధ . . .	ర్మా- . . త్ముని	సా. .	. - కే ; త
పాధా	సరిగాగ్రిస్సా	రిస్సాని	స నిధా - నీస్సా
పు ర	వా. . సుని	శ్రీ . .	రా. . - ముని
గ్రిసని	ధనిసరి - సనిధని	ధనిస్సా	నీ - ధపపమగమ
వర .	త్యా. . - . . గ-	రా .	జ -ను. తు. ని.

అవతారిక:—ఇందు అయ్యగారు భగవంతుని స్వభావ గుణములను, విగ్రహ గుణములను భూషణాదులను తలంచి పలచి తా ననుభవించుటకై శ్రీరాములను ప్రార్థించుచున్నారు.

(49) మాయామాళవగౌళ - దేశాది.

ప. మేరుసమానధీర వరద రఘు - వీర జూతము రారా మహా (మే)

అ. సారసార ఒయ్యారపు నడలను - నీరద కాంతిని నీ ఠీవిని మహా (మే)

చ. అలకలముద్దును తిలకపుతీరును - తళుకుం జెక్కుల్తోఁ దనరు నెమ్మోమును
గళమున శోభిల్లు కనకభూషణముల - దళిత దుర్మానవ త్యాగరాజార్చిత (మే)

ప్రతిపదార్థము.

మహామేరుసమానధీర - గొప్ప మేరువు పర్వతముతో సమానమైన ధైర్యము గలవాడా
వరద - వరము లిచ్చువాడా
రఘువీర - రఘువంశమున శ్రేష్ఠమైన వాడా శ్రీరామా

సారసార - సారములో సారమైన వాడా
ఒయ్యారపునడలను - విలాసగమనములను
నీరదకాంతిని - మేఘమువంటి శరీరచ్ఛాయను
నీఠీవిని నీ - నీటును
చూతును - సేవించెదను

రారా - రారా

అలకలముద్దును - ముంగురులయొక్క అందమును

తిలకపుతీరును - కస్తూరి తిలకముయొక్క చక్కఁదనమును

తళుకుఁ జెక్కుల్తోడ - తళుక్కున ప్రకాశించు చెంపల తోడను

తనరు నెమ్మోమును - ఒప్పియుండుముఖమును

గళమునఁ - కంఠమునందు

శోభిల్లు కనకభూషణములఁ - ప్రకాశించు బంగారు నగలను

దళిత దుర్మానవ - చంపఁబడిన దుష్ట మనుష్యులు గలవాఁడవైనను

త్యాగరాజార్చిత - త్యాగరాజుచే పూజింపఁబడినవాఁడవును అగు రామా

(మేరుసమాన)

విశేషార్థము:— భగవంతుని అనంతకళ్యాణ గుణములు స్వరూపములనియు స్వభావ గుణములనియు విగ్రహములనియు మూఁడువిధములుగా విభజింపఁబడి యున్నవి. ఇందు స్వభావ గుణములను అలంకారములనా మాత్ర మనుభవించుచున్నారు.

మేరుసమానధీర, వర, ఇత్యాదులచే స్థైర్యము, యాచకుల కోర్కెలను కోరియు కోరక మునుపే యిచ్చునట్టివంటి యౌదార్యము, ఆశ్రితులపాపములను గాని, శత్రువులనుగాని, నశింపఁ జేయునట్టి వీర్యము మొదలగు స్వభావ గుణములు వెల్లడింపఁబడినవి. నీరదకాంతి, ఒయ్యారపు

నడలు, వీనిచే, 'నీలమేఘనిభం' అని నల్లని మేఘముతో సమానమైన దివ్యమంగళ విగ్రహమును, ఆవిగ్రహమునకు తగినటులు 'మత్తమాతంగ గామినం చతుర్గతిః' అనునటులు ఏనుగు సింహము, పెద్దపులి, వృషభము అను వీనియొక్క నడకలవంటి నడకలు గలవాడును; అట్లు నడుచునప్పుడు, 'అంజన పుంజ శ్యామకుంతలం' అనునటులు కాటుక రాశివలె నల్లనైనట్టి ముంగురులును పూర్ణ చంద్రునివంటి ముఖమున ప్రకాశించు కస్తూరితిలకమును, పళపళ మెఱయు చెక్కిళ్లను, కంఠమున నొకటితోనొకటి పెనుచుకొని యుండు కనకాభరణములును, సేవింప నాసగొని, తానుబోయి శ్రీరాముని సేవించిన ఈ నడక వైచిత్రము గనుపింపదుగాన, రామా! నీకు కొంచెము ప్రయాస మైనను నీవే రమ్ము; అని అయ్యగారు ప్రార్థించుచున్నారు

ప. ;	*	రిసని - సారి - గా ; ; - మగ	| రిస - రి సనిసారి	| గా; ; - మగ ‖
;	*	మే. - రు స - మా ; ; - న.	| . . . - మే. . రుస	| మా ; ; - న. ‖
రిస	*	రిసని - సారి - గరిగా ; - మగ	| రిస - ,,	| గ రిగా ; - మగ ‖
. .	*	మే. - రుస - మా . ; - న.	| . . - ,,	| మా. . ; - న. ‖

౮

రిస * రిసని - సారి - గరిమగమప - గమపమ | గారిస- ,, | గరిమగపమ - గమపమ ||
.. * మే. - రుస - మా ... - న ... | ... - ,, | మా. . . . - న ... ||

గారిస * రిసని -సారి-గమపమ-గమపమ-గా మా-గరి | సా ,, | గమపమ - గమపమ-గామా-గరి ||
... * రుస-మా. -. ... - . . . . - . . -న. | . ,, | మా . . - . . . . - . . -న. ||

సా * రిసని - సారి - గమనినిధప - గరి | సా ,, | గమనినిధప - గరి ||
. * మే. - రుస - మా ... - న . | . ,, | మా..... - న . ||

సా * రిసని - సారి - గరిసా ; - మగ | రీ - గమగమపధ | పధమపా , - గ మ ||
. * మే. - రుస - మా . ; - న . | . - ధీ . . రవ . | ర . దా. , - మహా ||

గరి * సనీ - సారి - గరిగా ; - మగ | రీ - గమగమపధ | పధపపా - గమా ||
.. * మే - రు స - మా . ; - న . | . - ధీ . , రవ . | ర . దా. - రఘు ||

; * పా , ధ నీ - రిసరిరిసని - ధ ని | సరి - సా , నిధా | పాధప - మాపమ - గామగ-రీగరి ||
; * వీ , రచూ- తు. . . . . . - ను . | . . - రా , రావ | హా . .- . . . . - . . . . - . . . ||

రిస *
. . * (మేరు సమాన)

అ ; * ధా , పమా - గమగరి - సరిమగ | మా - గమప - మపధ | నిసనిధ - నిసనిధ ||
; * సా , ర . - సా . . - ర . ఓ. | . - య్యా. - రఫు . | న . డ. - ల . . . ||

పా * ధా , పమా - గమపమ - గమపమ - గరిగగ | ,, | నిసనిధ - పధనిని ||
ను * సా , ర . - సా . . - . . . . - ర. ఓ. | ,, | న . డ. - ల . . . ||

సా * పా , ధనీ - రిసరిరిసని - ధని | సరి - సా , నిధా | పాధప - మాపమ - గామగ - రిగరి ||
ను * నీ , రద - కాం. . . . . - తి. | ని . - నీ , కీ . | వి . . - . . . - . . . - ని. . ||

రిస *
. . * (మేరు సమాన)

చ. ; * పధాపమా - గారిగామా | ; - పధాపమ | గమపమగారి - గగమా ||
; * అ ల క ల - ముద్దు. ను | ; - అ ల క ల | ము. . . . . - ద్దు. ను ||

;	*	పధాపమా - పమగరి - గమరీ	; - సన్ఁసరి	గరిమగ - పమగా ‖
;	*	అలకల - ము. . - ద్దు. ను	; - తిలకపు	తీ. . . - రు . ను ‖
;	*	గమాపధా - పమగా - రి సని	; - సరిగ మా	పాధాధపపమ - ధాపా ‖
;	*	తళుకుజె - క్కు. ళ్ల - తో. .	; - దనరుచె	మ్మో. . . . . - ము ను ‖
;	*	దధా - పమా - గమగరి - సరిగమ	పా - గమాపధా	నిసనిధ - పధనిని ‖
;	*	గళే - ముచ - శో. . . - భి. . .	ల్లు - కనక భూ	ష. ణ. - ము . . ‖
సా	*	పధానిసా - రిసరిరిసని - సా	; - సా , నిధా	పధపమ - గమగరి ‖
ల	*	దళిత ను - ర్మా. న . - వ	; - త్యా, గరా	జా . . . - ర్చి. త. ‖
సని	*	సన్ఁసారి - గా ; మా ;	మగరిసా ;	; ; - ; ; ‖
. .	*	మే. రుస - మా ; న ;	. . . . ;	; ; - ; ; ‖

అవతారిక:—ఇందు త్యాగయ్యగారు, మంచివారలను ఎల్లరు రక్షింతురు, దుర్మార్గులను స్వతంత్రులగు రాజులును రక్షింపఁబూనరు. రాజకుమారుఁడైనను దుర్మార్గుఁడైనచో రక్షింపఁ

బడును. ఇట్లుండ, శ్రీరామచంద్రా! నీ వెంతటి కృపానిధివైనను దుడుకుపనులకెల్ల పుట్టి నిల్లుగ నున్న నన్నెట్లు రక్షింతువు? విచారించ నాతిప్పుల విచారింపక రక్షించవలసినదే గాక గమనింప బూనిన, ఇంచుకంతయు నాయెడ నొప్పులేదని, తన దుర్మార్గముల నొక పట్టిగ వ్రాసి అప్పగించు చున్నారు.

(50) గౌళ - ఆది.

ప. దుడుకుగల నన్నే దొర - కొడుకు బ్రోచురా ఎంతో (దు)

అ. కడు దుర్విషయా కృష్టుడై - గడియగడియకు నిండారు (దు)

చ. శ్రీవనితా హృత్కుముదాబ్జా - వాఙ్మానస గోచర (దు)

2. సకల భూతములయందు నీవై - యుండగ మదిలేక పోయిన (దు)

3. చిరుతప్రాయమునాడె భజనామృత - రసవిహీన కుతర్కుడైన (దు)

4. పరధనములకొఱకు నొరుల మదిని - కరగ బలికి కడుపునింప దిరిగినట్టి (దు)

5. తనమదిని భువిని సౌఖ్యపు జీవనమే - యనుచు సదాదినములు గడిపెడి (దు)

6. తెలియని నటవిట ♦ శూద్రులు వనితలు - స్వవశమౌట కుపదేశించి సంత -
సిల్లి స్వరలయంబు లెఱుంగకయు - శిలాత్ములై సుభక్తులకు సమానమను (దు)

7. దృష్టికి సారంబగు లలనా సదనా - ర్భక సేనామిత ధనాదులను
దేవదేవ నెర నమ్మితిని గాకను పదాబ్జ భజనంబు మఱచిన (దు)

8. చక్కని ముఖ కమలంబును సదా - నా మదిలో స్మరణ చేయుక దు -
ర్మదాంధ జనులకోరి పరితాప - ములచే తగిలి నొగిలి దుర్విషయ
దురాశలను రోయలేక సతత - మపరాధినై చపల చిత్తుడైన (దు)

9. మానవతను దుర్లభ మనుచు నెంచి - పరమానంద మొంద లేక
మదమత్సర కామలోభ మోహములను - దాసుడై మోసబోతి గాక
మొదటి కులజుడగుచు భువిని - శూద్రుల పనులు సల్పుచును ఉంటినిగాక
నరాధములను కోరి సారహీన - మతములను సాధింప తారుమారు (దు)

♦ 'క్షుద్రులు' అని యొక పాఠము.

10. సతులకై కొన్నాళ్లాస్తికై - సుతులకై కొన్నాళ్లు ధన -
తతులకై తిరిగితినయ్య - త్యాగరాజాప్త ఇటువంటి (దు)

ప్రతిపదార్థము.

ఎంతో దుడుకుగల నన్నుఁ - మిక్కిలి దుర్మార్గముగల నన్ను
ఏ దొరకొడుకు - ఏరాజు కొమారుఁడు
ప్రోచుఁ రా - ప్రోచురా (కాపాడునురా)
కడుఁ - మిక్కిలి
దుర్విషయ - చెడువిషయములచేత
ఆకృష్టుఁడై - లాగఁబడినవాఁడై
గడియ గడియకుఁ - ఒక్కొక్క గడియకు
నిండారు దుడుకుగల నన్నుఁ - నిండిన దుర్మార్గముగల నన్ను (ఏదొరకొడుకుప్రోచురా?)

'శ్రీ...అబ్జ'
శ్రీవనితా - లక్ష్మీదేవియొక్క
హృత్ - మనస్సనెడు
కుముద - కలువ పువ్వునకు
అబ్జ - చంద్రునివంటివాఁడా
అవాఙ్మానసగోచరా - వాక్కునకు మనస్సునకు గోచరము కానివాఁడా (దుడుకు)
సకల భూతములయందుఁ - సకల ప్రాణులయందును
నీవు ఉండఁగ - నీవే అంతర్యామివిగా వేంచేసియుండఁగా

మదిలేకపోయిన - బుద్ధిలేకపోయిన (నన్నెవరు రక్షింతురు)

(దుడుకుగల)

చిఱుతప్రాయమునాఁడు ఏ - చిన్నతనమునందే

'భజన...తర్కుఁడై'

భజన - నీ సేవయనెడి

అమృతరస - అమృతరసము

విహీన - బొత్తుగ లేకుండుటచేత

కుతర్కుఁడు ఐన - దురూహలు గలవాఁడనై యుండిన (నన్నెవఁడు రక్షించును)

(దుడుకుగల)

పరధనముల కొఱకు - ఇతరుల సొత్తుకొఱకు

ఒరులమది - అన్యుల మనస్సును

కరఁగ - కరఁగునట్లు

పలికి - చెప్పి

కడుపునింపక - పొట్ట పూడ్చుకొనుటకు

తిరిగినట్టి - తిరుగుచుండునట్టి

(దుడుకుగల)

తనమదిని - నా మనస్సునందు

భువిని - భూమియందు

సౌఖ్యపు జీవనము ఏ అనుచుఁ - సుఖమైన బ్రతుకే యనుచు

సదా - ఎల్లప్పుడును

దినములు గడపెడి - దినములు లెక్క పెట్టునట్టి

(దుడుకుగల)

తెలియని నటవిట క్షుద్రులు - ఏమియు యెఱుంగని నటులు విటులు క్షుద్రులును

వనితలు - స్త్రీలును

స్వవశము అవుటకు - నాకు లోఁబడుటకు

ఉపదేశించి - బోధించి

సంతసిల్లి - సంతోషించి

స్వరలయంబులు - స్వరమును తాళమును

ఎఱుంగకయు - తెలియకయును

శిలాత్ముండవు ఐ - రాతివంటి మనస్సుగలవాండవై

సుభక్తులకుఁ - మంచి భక్తులకు

సమానము అను దుడుకుగల నన్నుఁ - సాటి యను

నట్టి దుర్మార్గముగల నన్ను (ఎవండు రక్షించును)

దేవదేవ - దేవతలకు దేవుండా

దృష్టికిఁ - చూపునకు

'సారంబు. . .ములను'

సారంబను - శ్రేష్ఠమనుచున్న

లలనా - స్త్రీలు

సదన - గృహములు

అర్భక - పుత్రులు

సేనా - సైన్యములు

అమిత ధనాదులును - లెక్కకెక్కువయగు ద్రవ్యము

మొదలైనవానిని

నెరనమ్మితిని కాక - స్థిరమని బాగుగ నమ్మితినే తప్ప

నీ పదాబ్జ భజనంబు - నీ పాద కమలముల సేవను

మఱచిన - జ్ఞాపకము లేకయుండిన (నన్నెవఁడు బ్రోచును)

(దుడుకుగల)

చక్కనిముఖ కమలంబును - తామర పువ్వువంటి

చక్కని నీ ముఖమును

సదా - ఎల్లప్పుడును

నా మదిలోఁ - నా మనస్సులోపల

స్మరణచేయక - తలఁపక

దుర్మదాంధ జనులఁ - గర్వముచే కన్నుగానని వారిని

కోరి - గోరి

పరితాపములచేతఁ - కష్టములచేత

తగిలి - చిక్కి

సొగిలి - శ్రమనొంది

దుర్విషయ దురాశలను - చెడుభోగములయందలి పేరాశలను

రోయలేక - విడువఁజాలక

సతతము - ఎల్లప్పుడును

అపరాధినై - తప్పులు చేయువాఁడనై

చపల చిత్తుఁడై - స్థిరచిత్తము లేనివాఁడనై
(దుడుకుగల)

మానవతనువు - మనుష్యదేహము

దుర్లభము అనుచుఁ - దొరకుట కష్టమైన దనుచు

ఎంచి - తలఁచి

పరమానందము - మిక్కిలి సంతోషమును

అందలేక - పొందఁజాలక

మద. . .లకుఁ - మదము, ఈర్ష్య, ఆశ, లోభము, మోహ మనువానికి

దాసుఁడు ఐ - లోఁబడిన వాఁడనై

మోసపోతిఁ గాక - మోస మొందితినే తప్ప

మొదటికులమునఁబుట్టి - బ్రాహ్మణ కులమునపుట్టి

భువిని - భూమియందు

శూద్రుల పనులు - శూద్రులుచేయు కార్యములను

సల్పుచును - చేయుచును

ఉంటినిగాక - ఉంటినే తప్ప

నరాధములను - నీచమానవులను

కోరి - కోరి

సారహీన మతములను - సారములేని యితర మతములను

సాధింపఁ - సాధించుటకు

తాలిమాలి దుడుకు - తలక్రింద దుర్మార్గముగల నన్ను (ఎవడు బ్రోచును)
సతులకై - స్త్రీలకై
కొన్నాళ్ళు - కొన్నివాళ్ళు
ఆస్తికిఁ ఐ - సొత్తునకుఁగా
సుతులకుఁ ఐ - పుత్రులకుఁగా
కొన్నాళ్లు - కొన్నిదినములు
ధన తతులకుఁ ఐ - ధన సమూహములకై
తిరిగితిఁ అయ్య - సంచరించితి నయ్యా
త్యాగరాజాప్త - త్యాగరాజునకు హితుఁడవగు శ్రీరామా
ఇటువంటి దుడుకుగల నన్నుఁ-ఇట్టి దుర్మార్గముగల నన్ను
ఏ దొరకొడుకు బ్రోచురా - ఏరాజు కుమారుఁడు గాపాడునురా

విశేషార్థము:—సీతాపతి ! నీవు సర్వాంతర్యామివై యుండఁగా, 'యథాహ్యక్షేత్రజ్ఞా హిరణ్యనిధిముపర్యుపరి సంచరంతః న విన్దేయుః' అనఁగా ఖనిజశాస్త్రపరిచయము లేనివారు పైపైని దిరుగుచు వారి యడుగులక్రింద నున్న బంగారు, రత్నముల గనులను తెలిసికొనలేని చందముగా నిన్నుఁ దెలిసికొనక చిన్నతనమునుండియు కుప్రశ్నలు చేయుచు పరదార పర ద్రవ్యాదులకును లోకమునందలి పెద్దపెద్ద పేరులకును నాసపడి నటవిటజనులతోఁ జేరి కాలమునంతయు దుర్విషయములచేతనే కడపిన పరమదుర్మార్గుని ఎవ్వఁడు గాపాడును?

'యాన్తినాయ ప్రవృత్తస్య తిర్యఞ్చోపి సహాయతామ్ । అపన్థానన్తుగచ్ఛన్తం సోదరోపి విముంచతి' అనఁగా న్యాయమార్గమునఁబోవువారికి మృగములుపక్షులు సయితము సాహాయ్యమొనర్చుచుండును. దుర్మార్గమునఁ బోవువానిని తోడఁ బుట్టినవాఁడుకూడ వదలి పెట్టుచున్నాఁడు. ఈ న్యాయముచే కడు దుడుకుగల నన్ను, 'అదండ్యాన్దండయన్ రాజా దండ్యాం శ్చైవాప్యదండయన్ । అయశోమహదాప్నోతి నరకంచాధిగచ్ఛతి' అనఁగా దండింపఁదగనివారలను దండింపుచు దండింపఁదగినవారల దండింపకయుండు రాజు గొప్పఅపకీర్తిని నరకమును పొందుచున్నాఁడని శాస్త్రము ఘోషింపుచుండ శాస్త్రమునకు లోఁబడినరాజులు గాని, మఱియు నితరదేవతలుగాని మఱెవరుగాని యెట్లు రక్షింపఁగలరు.

కావున సర్వస్వతంత్రుఁడవై, 'యత్త్వత్ప్రియం తదిహ పుణ్యమపుణ్యమన్యత్' అనఁగా నీ కిష్టమైనది పుణ్యము నీ కిష్టము కానిది పాపము అని నిరూపించు నీవు రక్షింపవలెఁగాక మఱే దొరకొడుకు రక్షించునురామా? అని త్యాగయ్యగారు ప్రార్థించుచున్నారని భావము.

గౌళ రాగలక్షణము:—ఇది 15-వ మేళమైన మాయామాళవ గౌళయందుఁ బుట్టినది. వక్ర షాడవరాగము. ధైవతము వర్జ్యము. అవరోహణమునందు వక్ర గాంధార శుద్ధ ఋషభ శుద్ధ మధ్యమ కాకలీ నిషాదములు రాగచ్ఛాయా స్వరములు. ఎల్లపుడును గానము సేయఁదగినది.

ఆరోహణము. — అవరోహణము.

సా రి గ మ రి మ ప ని స — స ని ప మ రి గ రి స

ప. రీ రీ – పమపా ; – మపమగమా – | రిసరీ – పమగమ | రీ ; – రిన్రిసా ||
దుడు – కు. . ; – గ . ల . . . – | న. . . – న్నే. . | దొ; – ర . . ||

సారిమా – రిమపా – మాపనిపానీ – పామా | మా ;– మా ; – | పమగమ – రిరిపమ ||
కొ . డు – కు . . –బ్రో. . . . . – . చు | రా ;– . ; – | ఎం... – తో . ||

అ. ర్రీర్రీర్రీ ; ర్రీసా – సర్రిమా | మా – సర్రిసార్రి | సనిసా – నీసా – ||
కడుదు ; ర్విష – యా . | . – కృ . . . | ష్టు. . – డై . . ||

ర్రీమర్రీస – స ర్రిసని – నిసనిప – పనిపమ | రిమపని – సనిసా – | పమమా – రిరిసస ||
గ . డి. – య. . . – గ . డి. – య . . | కు. . . – నిం . – | డా. . – రు. . . ||

రీరీసా – నిసరీ – సాసా – స ని | పాపపప – పాప | పనిపా – పపనిస ||
శ్రీ. . – వనితా – హృ . – త్కుము | దాబ్జఅవా – జ్మా | న . స – గో.చర ||

చ. రిరి ససా , – రి స రిమామ – సరిమా | ని స రి రిమా – సరి | గా , మ – రి రి సస ||
సకలభూ , – తములయందు – నీ. వై | యుండ.గా. – మది | లే ,.క – పోయి. న ||

2. స రిరిపమా – రి రి ససాన – రిపమా | రి స – నిపరిసాస – | పమా మ – రిరిస ||
చిఱుత ప్రా – యము. నా డే – భజనా | మృత – ర సవిహీన – | కుత ర్క – డై. . ||

3. పపమమ – రి రి స స – రి ప మమరి స – రిప | మ – రిపమ – నిస రిమ | , మ – రిరిససాస ||
పరధ న – ములకొఱ – కొరుల . మది – కర | గ – బలికి – కడుపునిం | , ప – దిరిగి న ట్టి ||

4. నిప – మపని – రి మ పనీ – పనీ | సా – రి మ పనిసా – | సనిప మ – రిరి సస ||
తన – మదిని – భువిని సౌ – ఖ్యపుజీ – వన | మే – యనుచుసదా – | దినములు – గడపెడి ||

5. రి రి పప – రిరిమమ – స స రి రి – పని సరి – | పమమ రి సస – ని ప | పమాని – పనిసరి ||
తెలియని – నటవిట – క్షుద్రులు – వని తలు – | వశ . మగా . ట – రుప | దేశించి – సంత సి ||

రిమ – రి సనిసారి – మ రిగ్రి సని – రిస | , స నిప – సనీ ప | మరి – నిపామరి స ||
ల్లి . – స్వరలయంబు – లెఱుంగ కయు – శిలా | , త్ముడై. – సుభక్తు | లకు – సమానమను ||

6. సారి రిసాసా - రిస రిగమా - రిప | మాపని - పామా - | ప నిపమా - రి రి స ||
సృష్టికిసారం - బగులలనా - సర | నార్భక- సే నా - | వి తథనా - దులను ||

స్ధా - పస్ధనిపా - రిస్ధనిపా - స్ధ నిపమ | , - నిపమరీ సస - | పస్ధాని - పమ రిస ||
దే - శ . . దే- వనెరన - మ్మితినిగా | , - కమపదాబ్జభ- | జనంబు - మఱచిన ||

7. పాప- మరి స - రిమపామరిస - రి రీ | మా - స రమా - ని స్ధ | రిగామరీ - సరి ||
చక్ర- నిముఖ - కమలంబును. - సదా | నా - మదిలో - స్మర | ణచేయక - దు. ||

సపా స - పమరిసాస - నిపపా - పస్ధ | నిపా - పమరి - పమ | ని - పా , స్ధనిస్ధా - ||
ర్మదాంద - జనులకోరి - పరితా - పము | లచే - తగిలి - నొగి | లి - దు , ర్విషయ - ||

రిగ్రిమరిమ - స్ధరిమగ్రిస్ధ - నిపని - స్ధ | రిస్ధానిప మ - రి మ | పనీ ప - మమరిస ||
దురాశలను - రోయలేక - సతత - మ | పరాధిరై. - చప | లచిత్తు - డై . న. ||

8. సారిస - నిసరీ రి స - ని స రిమామ - | సరిమా - రిమస - రి | , స - సాసా ; - ||
మానవ - తనుదుర్లభ - మనుచునెంచి- | పరమా - నం.ద - మొం | , ద - లే క ; - ||

ప పమారిస - రిమప - రీ మ - రి ప మ | రి స - పామ రి - సరి | మరీ స - సాసా ||
మదమత్సర - కామ - లోభ - మోహము | లకు - దాసుడై - మో | సపోతి - గా క ||

ప నిప - ప నిప - మపమ - రిపమ - రి మ ప ని | పని సీ - రీమపని - | ప మరిస - సాసా - ||
మొదటి - కులజు - డగుచు - భువిని - శూద్రు. ల | పనులు - సల్పుచును - | ఉంటిని - గా క - ||

సస్సాసి - రీమరిరీమ - సి నీమ రీసి | ని పని సి - రీస్సాసి | నిప - పామరీ స ||
న రాధ - ములనుకోరి - సార . హీన | మదముల - నుసాధిం | ప. - తాలుమాలు ||

9. రి పపమ - గమరిస - నిసరిమ - రిమపా | రిమపా - రీ మా | రీసా - పమపమ ||
సతుల. - . . కై - కొ . . - . . . | న్నా. - ళ్లా. | స్త్రీకై - సు. తు. ||

గమరిస - సనిపా - నిసరిమ - రిమపని | పా ; - పా ; | పమమా - పమమా ||
ల . . . - కై. . - కొ. . . . - . . . . | న్నా; - ళ్లు ; | ధ . . - న . . ||

రీ రీ రీ రీ - సరిమా - సరిమా - | రీసరి - సనిపా | సా ; - సా . ||
ఖ్యాతులక్తై - తి. రి - గి. . - | తి. . - న . . | యాత్ర; - . ; ||

సమరిస - సరిసని - దసనిప - పనిపమ	రిమపని - సనిపమ	మగమా - రిరిసస	‖
త్యా . . - గ . . . - రా . . . - జా . .	ప్ర . . . - ఇ.టు.	వం . . - టి . .	‖

అవతారిక:—ఇందు త్యాగయ్యగారు శ్రీరాములవారి అనుగ్రహబలమే గాని యితర గ్రహముల బల ముండినను ఏమియు నుపయోగము లేదనుచున్నారు.

(51) రేవగుప్తి - దేశాది.

ప. గ్రహబలమేమి శ్రీరాముని - గ్రహబలమే బలము (గ్ర)

అ. గ్రహబలమేమి తేజోమయ వి - గ్రహమును ధ్యానించు వారికి నవ (గ్ర)

చ. గ్రహపీడలఁ బంచపాపముల నా - గ్రహములుగల కామాదిరిపుల ని -
గ్రహము సేయు హరిని భజించు - త్యాగరాజునకు రసికాగ్రేసరులకు (గ్ర)

ప్రతిపదార్థము.

గ్రహబలము - సూర్యాది గ్రహములయొక్క బలము   ఏమి - ఏమి యుపయోగము

'ఏకోవిష్ణుర్మహద్భూతమ్' అనునటులు భూతముల కన్నిటికంటెను పెద్ద భూతమైన భగవంతుని నిజమైన శక్తి నెఱుంగనివారికి, ఈ చిల్లర గ్రహములయొక్క కటాక్ష మావశ్యకమై యుండును. ఇది విచారింపఁగా రాజానుగ్రహ సంపాదించుకొన శక్తి లేనివారలు బంట్రౌతులు [illegible]దల [illegible]న వారిని ఆశ్రయించునటు లున్నది. ఏలయన, కింకుర్వన్తి గ్రహాస్సర్వే శనిభౌ మః [illegible]డం [illegible] ఏకాదశస్థే గోవిన్దే' [illegible]నునటుల తేజో మః [illegible] గ్రహాః [illegible] ఏకాదశస్థానమునగు మనస్సునం[illegible] [illegible]సిలి కొని ధ్యానించువారి! శని, కుజుఁడు [illegible]ల [illegible] గ్రహాః [illegible]మాత్రము ఏమి చేయఁగలవు ?

'స్వర్ణస్తేయీ సురాపాయీ బ్రహ్మఘ్నో గురుతల్పగః ... తత్సంసర్గస్తు పంచమః' [illegible]నునటులు బంగారు దొంగిలించుట, కల్లుత్రాగుట, బ్రాహ్మణునిజంపుట, గురుపత్నిని గూడుట, [illegible]కార్యము లొనర్చు నలుగురతో చేరుట అను పంచ మహాపాతకములను, కామ క్రోధ లోభ [illegible]హ మద మత్సరములును, 'హరిర్హరతి పాపాని దుష్టచిత్తైరపిస్మృతః అనిచ్ఛయాపి సంస్పృష్టో దహత్యేవ హి పావకః' అనునటులు నిప్పుచూడక త్రొక్కినను కాలు గాల్చిన చందముగ భగవ[illegible] [illegible]నిమీఁదను ప్రీతి లేక 'హరి' యని స్మరించినమాత్రమున నశింపఁజేయుచున్నాఁడు ఈ మర్మము [illegible]సి భగవంతునే

ధ్యానించు త్యాగరాజును గాని, త్యాగరాజువంటి భక్తాగ్రేసరులనుగాని ఏగ్రహములు, ఏపాపములు, ఏ పిశాచములుగాని యేమియు చేయఁజాలవనియు; 'ధ్యేయో నారాయణస్సదా' అనునటుల సదా ధ్యానము చేయఁదగినవాఁడు శ్రీమన్నారాయణుఁడే యనియు నింకను అయ్యగారు వెల్లడించుచున్నారు.

రేవగుప్తి రాగలక్షణము:— ఇది 15 వ మేళమునందుఁ బుట్టినది ఔడవరాగము. ఆరోహణావరోహణములయందలి మధ్యమ నిషాదములు వర్జ్యములు. శుద్ధ ఋషభ అంతర గాంధార శుద్ధ ధైవతములు రాగచ్ఛాయా స్వరములు. రాత్రియందు నాల్గవ యామమునందు పాడఁదగినట్లు కొందఱమతము. ఎల్లప్పుడును పాడఁదగినది. ఈ రాగమునకు 'రేగుప్తి' అనియు నొక నామము గలదు.

ఆరోహణము.

స రి గ ప ధ స

అవరోహణము.

స ధ ప గ రి స

ప. ;	*	ధాపాధగా-పగ-పాధప-గా,పగారీ	రీ - సారిసపా - ధాపాధా	సా ; ; ;	‖
;	*	గ్రహ బల... -మే. -- . ,. . .	మి- శ్రీ ... - రా . .	మా ; ; ;	‖

”	”	సారీసరిగా - ; ; ‖
”	”	మా.... - ; ; ‖
”	”	సారీ-సరిగా-రిగపా-గపధప ‖
”	”	మా..- ... - . . - .... ‖
ధా * గ గాపధాపా - పాపగాపాధ - ధప	గరి - సారిపసా - ధ̣పధ̣	సా ; ; ; ‖
ను * గ్రహబల మే - . . . . . . - బల	ము - శ్రీ . . . - రా . .	మా ; ; ; ‖
అ. ; * పగాపధా - సాఁ ; ; సాఁ	; - పగాపధా	సాఁ ; ; సాఁ ‖
; * గ్రహబల - మేఁ ; ; మి	; - గ్రహబల	మేఁ ; ; మి ‖
”	ధప - పగాపధా	” ‖
”	.. - గ్రహబల	” ‖
ధప * పగాధపధా-సాఁ-ధసరిసా-సరిగరి-సాఁ	”	సాఁ-ధసరిస-సరిగరి-సాఁ ‖
.. * గ్రహబల -మేఁ- .... - .... -మి	”	మేఁ- .... - .... -మి ‖

ధప * పగా - పధా - సా - ధసిరిసి - రిసా | ; - సిసిరిసా - సిరిగా ;-| రిరిగిరి - సాధప ||
. . * గ్రహ - బల - మే - . . . . - .మి | ; - తే . . . - జో . ;-| మ.య. - . వి . ||

పా * ధపాధ గా - పాధా - సిసిరిసిరి ; | ; - రిసిసిధపమ | రిసిరిధ - సిధసిధ ||
. * గ్రహమును - ధ్యా . - నిం. . . . ; | ; - చు. . వా . | రి . కి . - స . వ. ||

పగ *
. . * (గ్రహబల)

చ. ; * గగపా ; - ధాపా - గపధా | పా-గా, ప - ధపా , - గప | గా-గ ధపపగా-గాగాగరి ||
; * గ్రహపీ; - డ ల - బం . | చ - పా, . - . . , - ప. | . -ము.ల , . - నా . . . ||

; * ధపాధగా - పగగరి - సారి - రిససా | ; - రి సారి | గాపా - పసిసా - సాధా ||
; * గ్రహములు - గ. ల. - కా. - . . . | ; - మా. ది | రి పు - ల. , - ని . ||

; * పగపా - ధాసాసా ; - రిసి | రి - గా - రిసిసా - ; | సాధా - ధపసగ - ధాపా ||
. ; * గ్రహము - సే . యు ; - హరి | ని - భ - జిం. . - ; | చు. - . . . . - త్యా . ||

ధగగా * గపాపధా - సా ; - ధసరిసరి ; | ; - రిససి - ధపధ | రిసరిధ - సధసధ ||
గ . . * రాం జువ - రు ; - ర . సి. . ; | ; - కాం . - గ్రే . | స . రు. - ల. కు. ||

పధ *
. . * (గ్రహబల)

అవతారిక:—ఇందు త్యాగయ్యగారు శ్రీరాములవారి బాణప్రభావమును గురించి మనస్సునకు బోధించుచున్నారు.

(52) సావేరి - ఆది.

ప. రామబాణ త్రాణ శౌర్య - మేమని ¶ తెలుపుదురా ఓ మనసా (రా)

అ. భామ కాసపడు రావణు మూల - బలముల నేలఁగూలఁ జేయు (రా)

చ. తమ్ముఁడు బడలినవేళ సురరిపు - తెమ్మని చక్కెర పంచీయఁగఁ గని
లెమ్మనుచును నింద్రారి పల్కనమ - యమ్మని లేవఁగా

¶ 'పొగడుదుర' అని యొకపాఠము.

సమ్మతితో నిలఁబడి కోదండ పు - జ్యా ఘోషమ్ము లశనులఁజేసి తా -
నెమ్మదిగల తోడును జూచెనురాని - జమ్ముగఁ ద్యాగరాజ నుతముగు　　(రా)

ప్రతిపదార్థము.

మనసా - ఓ మనస్సా
రామబాణత్రాణ శౌర్యము - శ్రీరాముల బాణముల రక్షించుశక్తి
ఏమి అని - ఎటువంటిదని
తెలుపుదురా - బోధింతురా
భామ కాసపడు రావణు మూలబలము-సీతాదేవికై ఆశపడు రావణాసురుని మూలబలములను
నేలన్ - భూమియందు
కూలఁజేయు రామబాణత్రాణ శౌర్యము - పడఁగొట్టినట్టి శ్రీరామబాణ ప్రభావము (ఏమని)

తమ్ముఁడు - లక్ష్మణస్వామి
బడలిన వేళన్ - శ్రమ నొందిన సమయమున
సురరిపు - రావణాసురుఁడు
చక్కెర తెమ్ము అని - చక్కెరను తెమ్మని పలికి
పంచి యియ్యన్ - పంచియియ్యఁగా
కని - చూచి
ఇంద్రారిన్ - ఇంద్రవైరియగునొక రాక్షసుని
లెమ్ము అనుచున్ - లెమ్మనుచు
పల్కన్ - పల్కఁగా
సమయమ్ము అని - చక్కెర పంచుటకు తగిన సమయమని

లేవన్ గాన్ -(ఆ రాక్షసుఁడును) లేవఁగా
తాన్ - తాను (రాముఁడు)
సమ్మతితోన్ - నిండు మనస్సుతో
నిలఁబడి - నిలిచి
కోదండపు జ్యాఘోషమ్ములు - ధనుష్టంకారములను ధ్వనులను
ఆశనులన్ - పిడుగులుగా
చేసి - చేసి
సొమ్మదిగలతోడును - స్తిమితముగల లక్ష్మణుని
చూచెనురా - చూచెనురా
నిజమ్ముగన్ - నిజముగ
త్యాగరాజనుతమగు రామబాణ త్రాణ శౌర్యము - త్యాగరాజుచే కొనియాడఁబడు శ్రీరామబాణ రక్షణ ప్రభావము (ఏమని దెలుపుదురా)

విశేషార్థము:—మహావీరుఁడగు లక్ష్మణుఁడు యుద్ధమున బడలిపోఁగా రావణాసురుఁడు సంతోషముచే శర్కర పంచిపెట వలయునని కూడ యోజించెను. ఆ సమయమున శ్రీరాముఁడు దృఢమనస్సుతో నిలఁబడి ధనుష్టంకారములు చేయుచు యుద్ధము చేసి రావణాదుల నోడించెను. అంతఁగొంతసేపటికి తెప్పిఱిలి స్తిమితమనస్కుఁడైన లక్ష్మణుని జూచి సంతోషించెను.

అనఁగా ఎంతటి మహావీరులకుఁగూడ నాపద వచ్చినప్పుడు నిరంకుశముగా రక్షించునది శ్రీరామబాణము తప్ప మఱియొకటిగాదు. కావుననే రామబాణ మమోఘమని లోకోక్తిగలదు.

విభీషణుఁడును, ' యావన్న గృహ్ణంతి శిరాంసి బాణా రామేరితా రాక్షసపుంగవానామ్ । వజ్రోపమా వాయుసమానవేగాః ప్రదీయతాం దాశరథాయ మైథిలీ' అనఁగా అన్నా ! రావణా ! శ్రీరామబాణములు వజ్రాయుధముల వంటివి, వాయువేగము గలవి, అవి యీరాక్షసుల ప్రాణములు దీయక మునుపే సీతను శ్రీరామునకు సమర్పింపుము అని మహాప్రాజ్ఞుఁడుగాన మొట్టమొదటనే శ్రీరామబాణప్రభావమును వెల్లడిచేసెను.

సావేరి రాగలక్షణము:—ఇది 15 వ మేళమైన మాయామాళవ గౌళయందు జనించినది. షాడవ సంపూర్ణ రాగము. అంతర గాంధార శుద్ధ మధ్యమ శుద్ధ ధైవతములు రాగచ్ఛాయా స్వరములు. ఈ రాగమునందుఁగల అంతర గాంధార కాకలీ నిషాదములు ఒకశ్రుతి తక్కువగనే పలుకును. అట్లుండినఁ గాని యీరాగకళలు చక్కఁగ స్ఫురింపవు. పూర్వాచార్యులు లక్షణ గీతములయందలి సాధారణ గాంధార కైశికీ నిషేదములనే ఉపయోగించినటులును తెలియుచున్నది. 'సనిప' అను ప్రయోగమునందు కాకలీ నిషాదమును, ' సరిగమగా ' అను ప్రయోగమునందు అంతర గాంధారమును శుద్ధముగఁ బలుకును. ఇతర సందర్భములయం దెల్ల నీ రెండు స్వరములును కొంచెము తక్కువగనే పలుకునను విషయము అనుభవ వేద్యము.

ఆరోహణము.
స రి మ ప ధ స

అవరోహణము.
స ని ధ ప మ గ రి స

సరిగరి - గారిగరీ - రీమపధమాగరి - పధనిధపమగరి మున్నగునవి రాగ రంజకములు.

ప. ; * గగరిసా - సా ; సన్నిధా - రిసరీ	; - సరిమాపమ	పా ; ; - సా	‖
; * రా. . మ- బా ; . . . - . . ణ	; - త్రా. ణ .	శా ; ; - ర్య	‖
2. ధపమా * ,, - ససరిససన్నిధా - రిసరీ	,,	,,	‖
... * ,, - బా.... . - . . ణ	,,	,,	‖
3. ,, * ,,	,,	పధస్సా ; - నిధ	‖
,, * ,,	,,	శా . ; - ర్య	‖
4. ధపపమ * ,,	,,	పధ - స్సారిగి - రిసనిధ	‖
.... * ,,	,,	శా - ... - . . ర్య	‖

౭. ,, * ,, | ; రిసరిమపా | పాధా - ధపపమ - ధపధా ||
,, * ,, | ; త్రా . ణ | శౌ . - . . . . - . . ర్య ||

; * పధారీస్సా - గరీస్సా - నిపధా | స్సా ; ; - స్సా | నినిధా - నినిధమ ||
; * మే. మని - తె. లు - పు. డు | రా ; ; - ఓ | ... - మ. న . ||

గరి * గరిగరిసా - సనిధారీస్సా | ; - రిరిపమపధ | పాధా - ధపపమ - ధపధా ||
స * రా. . మ - బా . . ణ | ; - త్రా . . ణ | శౌ . - . . . . . - . . ర్య ||

; * పధా - రిస్సా - గరిస్సా - నిపధా | నిసరిసి - రి ; - స్సా | నిదధా - ని నిధమ ||
; * మే. - మని - తె . లు - పు.డు | రా . . - . ; - ఓ | . . . - మ. న. ||

గరి * గరిగరిసా - సనిధా - రీసా | ; - రిరిపమపా | పాధాధపపమ - ధపధా ||
స. * రా. . మ - బా . - . ణ | ; - త్రా . ణ | శౌ . . . . . . - . . ర్య ||

; * పధా - రిస్సా - గరిస్సా - నిపధా | సరిగరి - గా ; - రిసి | నిదధా - ని నిధమ ||
; * మే. - మని - తె. లు - పు.డు | రా . . - . ; - ఓ. - | . . . - మ. న. ||

గ8 *

స. * (రామబాణ)

అ. ; * దాధాపా ; - పామధధా | ; - పధానిధా | సా ; ; - నిధ ||
; * భామ కా ; - స . ప డు | ; - రావణు. | మూ ; ; - ల. ||

పమ * దాధా-పాధా-ధపపమ-పాసదధా | ,, | ,, ||
. . * భామ -కా . - . . . . . - స . పడు | ,, | ,, ||

పమ * ,, | ,, | సాపధసా - నిధ ||
. . * ,, | ,, | మూ. . . - ల. ||

పమ * ,, | ,, | సా ; - నిసరిస ||
. . * ,, | ,, | మూ; - ల . . . ||

రీ * రిగారిసా - నిసరిసనిధపమ పాధా | రిసక్రి - ధపధా | పా ; - ధనిధప ||
. * బల ముల - నే. . . . . - . ల | గూ . - ల . . | జే ; - యు. . ||

గరి * ,, - ధపధా | నిసరిసరి ; - మపధపధా ; | ,, ||
.. * ,, - .. ల | గా ...; - ల .... ; | ,, ||

గరి * ,, | ,, | పమపధ - ని నిధమ ||
.. * ,, | ,, | జే ....- యు. . ||

గరి *
.. * (రామబాణ)

చ. నిధని ప - ధపధమ - దధపధ - ధ నిపధ | సాని ధ - ప మ గరి | సారిమపమ - పమ ||
తమ్ముడు - బడలిన - వే. ళ. - సురరిపు | తెమ్మని - చక్కెర | పంచి. యగ - గని ||

మరిపమ - ధ పధా - ధాపమగా - రిస | ధా సరి - పా, మ | గా, రి - సా ; ||
లెమ్మను - చును ఇం- ద్రారిపల్క - సమ | యమ్మని - లే, వ | గా, . - . ; ||

సరిగరిసా - ధపపమ - సానిదధప | ధ రిసా - ని ధ ప ని | ధప - పధసిసిసా ||
సమ్మతితో - నిలబ డి - కోదండపు | బ్యా.ఘో-షమ్ములకి | నుల - జే. . సితా ||

సరిగసి - రిసస - గ రిస్సా నిదధా | ధరిస్సా నిధ - రీ | స - దాధ- పప గ రి ||
నెమ్మది - గలతో - డునుజూ చెనురా | ని . జమ్మగ - త్యా | గ - రాజ- నుతమగు ||
రి *
. * (రామబాణ)

అవతారిక:— ఇందు అయ్యగారు, రామా! నీవును ధనవంతులనే యాదరించెదవా నావంటి దరిద్రుని కటాక్షింపవా యని న్యాయనిష్ఠురము లాడుచున్నారు.

(53) సావేరి - దేశాది.

ప. దరిదాపులేక వేఁడిన - దయరా దేమో శ్రీరామ (ద)

అ. కరిధనములు కలిగినఁ - గరుణించి ప్రోతు వేమో (ద)

చ. అలనాఁడు నిర్జరవైరి బా - లునిజూచి బ్రోచితివి గాని
వలచి పదముల నమ్మిన - వరమీయఁ దోచునా త్యాగరాజు (ద)

ప్రతిపదార్థము.

శ్రీరామ - ఓరామ
దరి - గట్టు
దాపు - దగ్గఱనుగూడ
లేక - కనుపింపక (వేఱుగతిలేక)
వేడినఁ - స్తోత్రముచేయఁగా
దయరాదు - కృపగలుగదు
ఏమో - ఏమికారణమో
కరిధనములు - ఏనుంగులు, ద్రవ్యములు
కలిగినఁ - కలిగియుండినచో
కరుణించి - కటాక్షించి
ప్రోతువు ఏమో - కాపాడెద వేమో

అలనాఁడు - అప్పుడు
నిర్జరవైరిబాలునిఁ - ప్రహ్లాదుని
చూచి - చూచి
ప్రోచితివి కాని - కాపాడితివిగాని
కలచి - ఆశపడి
పదములఁ - నీపాదములను
నమ్మినఁ - నమ్మఁగా
వరమీయఁ - వరమిచ్చుటకు
తోఁచునా - తోఁచునా
త్యాగరాజు - త్యాగరాజు
(దరిదాపులేక)

విశేషార్థము:— 'సర్వధర్మాన్పరిత్యజ్య' అనునటులు అన్నిటిని పదలి గత్యంతరము లేక నీ పాదములనే ఆశ్రయించినవారిపైని కరుణ రాకయున్నది. కృష్ణా! నీ వాక్యమును నీవే మీఱే

దవా ? లేకున్న శ్రీమంతులకై యాసపడుట యేల, 'పత్రం పుష్పం ఫలం తోయం యో మే భక్త్యా ప్రయచ్ఛతి' అనునటులు ఆకుగాని, పుష్పముగాని, పండుగాని, ఉదకముగాని భక్తిపూర్వకముగ నర్పించినయెడల పరమానంద మొందుచున్నానని పల్కిన నీకు ధనములపైని ఆశ యుండఁదగునా ? మఱియు ఉభయవిభూతినాథుఁడ వగు నీకు ఈ యల్పములగు నైశ్వర్యములు లక్ష్యములా ? కాదు. అయినను ప్రకృతము నన్ను కటాక్షింపకుండుటకు వేఱొక కారణము దొరకనందున 'కోహ్యర్థతృష్ణాం విసృజేత్' అనునటులు లోకములో ధనాశ లేనివాఁడు లేఁడు గావున నీవును అట్టివారితోపాటు ధనికులనే కటాక్షింపవలెనని యోజించుచుంటివేమో యని నా మనస్సునకు తృప్తిగా నేనొక కారణము గల్పించుచున్నానని భావము.

మఱియు 'సిగ్గరబాలుని' అనుపదముచే సాధువులై, సదా నీ పదారవిందముల నమ్మిన మంచివారి వంశములోఁ బుట్టిన నన్ను రక్షించుట కష్టముగ నున్నది. దేవతలకు విరోధియై, దురాచరణపరాయణుఁ డగు హిరణ్యకశిపునిపుత్రుని రక్షించుట పరమసులభముగ నున్నది. ఆహా ! ఏమియీ న్యాయము ! 'అయినవారికి ఆకులలోను కానివారికి కంచములో' నన్నట్లున్నదే ! ఇది

డి నీ స్వాతంత్రియమును జూపుటయూ లేక భక్తుండుగాని ధనికునైనను రక్షించెదను, రాజునైనను రక్షించెదను కాని, త్యాగరాజునుమాత్రము రక్షింపనని కంకణము గట్టుకొని యుంటివా ? అని త్యాగయ్యగారు భగవంతునితో న్యాయ నిష్ఠురము లాడుచున్నారని తాత్పర్యము.

ప. ; ; ; * రీస్రాధా ; - పమ | గారిరీ - సని | ధా - సా , రిమా ||
; ; ; * ద రి దా ; - పు. | లే . . - క . | . - వే , . డి ||

పాధా ; * రీసా - నిధనిధపమ | గరిగరీ , - సని | ధా - రిపారిమా ||
న . ; * ద రి - దా . . పు. | లే. . . , - క. | . - వే. . డి ||

పాధా ; * ,, | ,, | ధా - సరిమపధని ||
. . ; * ,, | ,, | . - వే. . . డి. ||

ధాపమపధ * సరిగా - రిసనిధపమ | రీ ; ; - సని | ధా - రిపారి - ధా ||
న . . . . * డ . రి దా. . . . పు. | లే; ; - క. | . - వే. . - డి ||

పమధా ; * దాధా - పధనిధపమ | గ రిగ - రిసనిధా | ; - సరిపమ - ధసి ||
న . . ; * డ య - రా. . . . | డే. . - మో. . | ; - శ్రీ. . . - రా. ||

నిధపమపధ * (సరిగాం)
మా. . . . * (ద . రి)

అ ; ; ; * పాధా - సాం ; సాం | సాసరి ; - రి | సాం - సాసరిసాం ||
; ; ; * క రి - ధ ; న | ము. . ; - లు | . - క . ల్గి ||

నిధానిపమ * ,, | ,, | ; - ధసరిగరిస ||
న . . . . * ,, | ,, | ; - క . . . . ల్గి ||

,, * ,, | ని ధసనిధా - మా | ; మపధా - రిస ||
,, * ,, | ము. . . - లు | ; క . . - ల్గి . ||

,, * పాధా - సాం ; - రి | గాంగాంరి - గాం | ; రి ; - సాం ||
,, * క రి - ధ ; - న | ము . . - లు | ; క ; - ల్గి ||

ధసరిగస * రిసాం - సనిధాపమ | పధసాం ; - ని ధ | పధప - ధసరిగగ ||
న . . . . * క రు - ణిం . చి. | బ్రో . ; - తు . | . . . - వే . . . . ||

రీ ; ; * (దధరిసీనిధపమ) |
హో ; ; * (దరి . దా. పు.) |

చ. ; ; ; * సారిగారిరి | సా ; ; - రీ | పమ - పాధపపమ ||
; ; ; * అలనా.డు | ని ; ; - ర్జు | ర . - వై . . రి . ||

గరిగరిసధ * ,, | ,, | పమ - పధసా - నిధ ||
బా. . . . * ,, | ,, | ర . వై . - రి . ||

పమగరిసధ * సారి మ గ రీ రీ | గగరిసనిధ - సరి | ,, ||
బా. . . . . * అలనా . డు. | ని . . . . . - ర్జు. | ,, ||

,, * సారిగా - సారీసా | ధా ; ; - రీ | సరిరి - పామధప ||
,, * లు . ని - జా. చి | బ్రో ; ; - చి | తి. . - వి. గా ||

ధా ; ; * పాధా - పాపమ - ధప | ధా - ; ; పా | ధా - సనిదాధా ||
ని ; ; * వల - చి. . - ప. | ద - ; ; ము | ల - న . మ్మి ||

సా ; ;	*	సనిధా - దాపమ - ధప	ధా - ; ; - పా	,,
న ; ;	*	వ . ల - చి . . - ప.	ద - ; ; - ము	,,
సరిగరిసని	*	ధాసా - నిధపమ - ధప	,,	,,
న	*	వ ల - చి. . . - ప	,,	,,
సరిగా ;	*	రిసాసి నిధా - పధ	సానిధ - పధనిధ	పమ - గరిగరిసస
న . . ;	*	వ ర మీ. య - తో.	. .చు- నా. .	. . - త్యా. గ.
రి రిపమదధ	*			
రా. . . .జు	*	(దరిదాపు)		

అవతారిక:—ఇందు త్యాగయ్యగారు, 'దైవీహ్యేషా గుణమయీ' అనునటులు గుణత్రయముచేఁ గలుగు మదమత్సరాదు లనెడి తెర నామనసునం దడ్డపడి మంచివిషయము నొకదానినిఁ గూడ కనుపడకుండఁ జేయుచు బాధింపుచున్నది. వేంకటాచలపతీ! 'యవనికా మాయయా జగన్మోహినీ' అనునటులు నీ స్వరూప, రూప, గుణ, విభూతులను లోకులకుఁ జూపక లోకుల నడువల్ల

నన్నిటియు నీకుఁ జూపుచు విచిత్రమై వెలసియుండు నీ సన్నిధి తెరను తీసి నీ దివ్యమంగళ విగ్రహ సేవను భూరిదాన మొసర్చినటులు నాకు కన్నుల పండువుగ ప్రసాదింపుమా యని వేఁడుచున్నారు.

(54) గౌళిపంతు - ఆది.

ప. తెర తీయఁగరాద నాలోని - తిరుపతి వెంకట రమణ మత్సరమను (తె)

అ. పరమపురుష ధర్మార్థ మోక్షములఁ - బాఱఁదోలుచున్నది నాలోని (తె)

చ. మచ్చె మ్మాఁకలిగొని గాలముచే - మగ్నమైన రీతి నున్నది
అచ్చమైన దీప సన్నిధిని మఱుఁ - గడ్డపడి చెఱచినట్లున్నది (తె)

2. ఇరవొందఁగ భుజియించు సమయమున - నీఁగ దగులురీతి నున్నది
హరిధ్యానము సేయువేళఁ జిత్త - మ్మంత్యజువాడకుఁ బోయినట్టున్నది (తె)

3. వాగురయని తెలియక మృగగణములు - వచ్చి తగులురీతి నున్నది
వేగమె నీ మతము ననుసరించితిఁ - త్యాగరాజనుత మదమత్సరమను (తె)

ప్రతిపదార్థము

తిరుపతి వేంకటరమణా - తిరుపతియందు వేంచేసియుం
డు వేంకటేశ్వరా !

నాలోని - నాలోపలనుండు

తెర - తెరను

తీయఁ గఁ రాదా - తీయరాదా

మత్సరమను తెర - మత్సరమనెడు తెరను

తీయఁ గఁ రాదా - తీయగ రాదా ?

పరమపురుష - పురుషోత్తముఁడా

నాలోని తెర - నాయందలి తెర

ధర్మార్థమోక్షములఁ - ధర్మము, అర్థము, మోక్షము
అను పురుషార్థములను

పాఱఁదోలుచున్నది - పోఁగొట్టుచున్నది

ఇరవు ఒందఁ గఁ - చక్కఁగా

భుజియించుసమయమునఁ - భోజనముచేయు కాలమున

ఈఁగ తగులు రీతిఁ - ఈఁగ యడ్డ పడు చందమున

ఉన్నది - (తెర) అడ్డపడుచున్నది

హరిధ్యానము సేయువేళఁ - భగవంతుని ధ్యానించు సమ
యమున

చిత్తమ్ము - మనస్సు

అంత్యజువాడకుఁ - మాలపల్లెకు

పోయినట్లు - పోయిన చందముగ

ఉన్నది - తెర కలఁత నొందించుచున్నది

మత్స్యము - చేఁప

ఆఁకలిగొని - ఆఁకలిగొని

గాలముచేఁ - గాలముచేత

మగ్నమైనరీతిఁ - మునిఁగిన చందముగ

ఉన్నది - ఉన్నది (తెరచే నాస్థితియట్లున్నది)
అచ్ఛమైన దీపసన్నిధిని - స్వచ్ఛమగు దీపముసెదుట
మఱుఁగు - చాటు
అడ్డపడి - క్రమ్మి
చెఱిచినట్లు - కాంతిని పాడుచేసిన చందముగ
ఉన్నది - నా జ్ఞానమును మూయుచున్నది
(తెరదీయగరాదా)
వాగురయని - వలయని
తెలియక - తెలియక
మృగగణములు - మృగసమూహములు
వచ్చి తగులురీతిగ - వచ్చి చిక్కుకొను చందముగ
ఉన్నది - నామనస్సు దుష్కార్యములఁ దగులుచున్నది
త్యాగరాజనుత - త్యాగరాజుచే నుతింపఁబడు వేంక
　　టేశ్వరా!
వేగము వి - శీఘ్రమే
నీ మతము - నీ యభిప్రాయమును
అనుసరించితిగ - చేరియుంటిని
మదమత్సరమను తెర - మదముచేఁ గల్గు మత్సరమను
　　తెరను
తీయఁగ కగ రాదా - తీయఁగ రాదా ?

విశేషార్థము:—లోకములో మనుజులకు, 'సఙ్గాత్సంజాయతే కామః కామాత్క్రోధోభిజాయతే' అనునటులు సాంగత్యదోషముచే కామము, కామమువలన క్రోధము కలుగుచున్నది. ఆ క్రోధముచే లోభ, మోహ, మద, మత్సరములు పుట్టుచున్నవి. ఈ సముదాయమునకే అజ్ఞానమని పేరు, ఇదియే యొకతెర. ఈ తెరచే మంచి విషయము లెవ్వియు కనుపింపకున్నవి.

మఱియు నీ యజ్ఞానమను తెరచేత భోజనసమయమున ఈఁగ దగులుకొన్నచో నెంతకష్టమో అంతటి కష్టము గలుగుచున్నది. ఇటులే, ఈ తెరచే జీవుఁడు మంచి పదార్థములను, తాను జూడని దోషముచే, భగవంతుని జ్ఞానానంద స్వరూపము గానలేక యీ సంసారమున సకల విధములైన కష్టములను ననుభవించుచున్నాఁడు. మఱియు, 'నిమగ్నుమిన్యా ఘోరజీవామ్యతహాన్' అనునటుల నీ యందుఁ బుట్టిన పురుషునకు నిదియే అమృతమైనట్లు. ఈ సంసారమే జీవునికి భోగ్యమై యున్నది. 'తమసః పరస్తాత్' అనునటులు ఈ యజ్ఞానము చీఁకటి కాలను, 'అమృతస్యైష సేతుః। విష్ణోః పదే పరమే మధ్వఉత్సః' అనునటులు అమృత ప్రవాహమువలె భోగ్యమగు భగవంతు ననుభవించుటకుఁగాని, వాని గుణానుభవ మొనర్చుటకుఁగాని, అడ్డమగుచున్నది అని అయ్యగారు తెలుపుచున్నారు.

'వేంకటరమణా పరమపురుషా' అనుటచే పాపములను బోఁగొట్టి మోక్షమును ఇచ్చు శక్తి గలిగి, 'ఉత్తమః పురుషస్త్వన్యః పరమాత్మేత్యుదాహృతః' అనునటులు ప్రకృతి, జీవులను వశపఱుచుకొన్న వాఁడవై పురుషోత్తముఁడవైన నీవుతప్ప ఈ యజ్ఞానమను తెరను వేఱొకరు తీయఁజాలరు అని భావము. ఇదిగాక యితర దేవతలు, 'ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్। ధనమిచ్ఛేద్ధ

తాశనాత్ శంకరాజ్ జ్ఞానమన్విచ్ఛేన్మోక్షమిచ్ఛేజ్జనార్దనాత్' అనునట్లు సూర్యుఁ డారోగ్యమును, అగ్ని ధనమును, శంకరుఁడు జ్ఞానమును, ఇట్లు వారివారి శక్తి కొలంది స్వల్పఫలముల నీయఁగలరే గాని మోక్ష మిచ్చుటకు నీ రెవ్వరును శక్తులుగారు. నీ వన్ననో ప్రార్థనా దైవమై, 'భువనస్యమధ్యే' అనునటులు భూలోకమధ్యమున తిరుపతియను దివ్యక్షేత్రమున శేషాంశమగు పర్వతముపై వేంచేసి యుండి ధర్మార్థ కామములనే గాక మోక్షమును సయితము అధికారుల యిష్టానుసారమిచ్చి కటాక్షించువాఁడవు; కావున నా యజ్ఞానమను తెరనుబాపి సుజ్ఞానినిజేసి మోక్ష మిమ్మని వేంకటాచలపతిస్వామినిగూర్చి అయ్యగారు ప్రార్థించు చున్నారని భావము.

గౌళిపంతు రాగలక్షణము:—ఇది ఇది 15-వ మేళమైన మాయామాళవగౌళయందు జనించినది. ఆరోహణమునంబు గాంధార ధైవతములు వర్జ్యములు. శుద్ధ మధ్యమ కాకలీ నిషాదములు రాగాచ్ఛాయా స్వరములు. ఎల్లప్పుఁడును గానము సేయఁదగినది.

ఆరోహణము.	అవరోహణము.
స రి మ ప ని ప.	స ని ధ ప మ గ రి స.

ప. ; * ని̣ప̣ని̣ ; - సాసారీ ; | సా ; - సా ; | సారి - రిసని̣ ||
; * తెరతీ ; - యగరా ; | దా ; - నా ; | లో. - ని .. ||

2. ; * ని̣ప̣ని̣ ; - సాసాసగరీ | ,, | సారిగ - రిసని̣ ||
; * తెరతీ ; - య గ రా. | ,, | లో. . - ని. . ||

3. ; * ,, | సా ; - మపధా | పధపమ - గరిగరి ||
; * ,, | దా ; - నా . . | లో . . - ని. . . ||

4. సని̣ * ,, | రిసపమ- ధపనీ | ,, ||
. . * ,, | దా. . - న . | ,, ||

5. సని̣ * సరీమపా - నీ ; - సాసా | సనిధప- పామా | ధధపమ - గరిగరి ||
. . * తిరుప తి - వేం; - క ట | ర.మ. - ణ మ | త్స ర . - మ. ను. ||

6. సని̣ * ని̣ప̣ని̣ ; - సాసాసారి | సా ; - పా ; | పా , ధ - ధపమా ||
. . * తెరతీ ; - య గ రా, | దా ; - నా ; | లో , . - ని. . ||

7. ; * మపాసనీ - సరిమగి - రిససని | సరిసని - ధపపమా | ప ధపమ - గరి గరి ||
; * తిరుపతి - వేం . . - కట . . | ర . మ.- ణ. . మ | త్స. ర . - మ.ను ||

సని *
. . * 'తెర తీయగరాదా' అని పాడి నిలుపవలయును.

అ. ; * పమాప నీ - సాసా - సా , ని | సరిమగగి - సా | ; - నీసాసా ||
; * పరమపు - రుష - ధ , . | ర్మార్థ . . - మో | ; - క్షముల ||

; * సాసా - సనిధపపమ- రిమపని | సరి - రిసనిధపమ | పధపమ - గరిగరి ||
* బా ర - డో. లు . - చు... | . . - న్నది . నా. | లో. . - ని... ||

సని *
. . * (తెరతీయగ)

చ. ; * పా , పపా - పాధాపామా | ; - స నీధపమ | పధపమ- గరిసా ||
; * వా , గుర - మ ని తె లి | ; - యకమ్మ్రగ | గ. ణ. - ము. లు. ||

; * షాన్నీన్నీ - సాసారీ ; | సా ; - రిపామ | పధపమ - గరిగరి ||
; * వ చ్చిత - గు లరీ; | తి ; - యు . | న్న. . - ది... ||

సని * పమాపనీ- సానీసాసా | సా - సనీరిసా | సనిధప నీ సా ||
. . * వే. గమే- నీ . మ త | ము - ననుసరిం | చి...యు . ||

; * సాసా - సనిధపమా - రిమపని - | సరి- రిసని - ధపమ | ప ధపమ - గరిగరి ||
; * త్యాగ - రా . . జ - ను. త. - | . . - మది. - మ. . | త్స. . . - మ.ను. ||

సని *
. . * (తెరతీయగ)

(ఇతర చరణములును ఇదే మాదిరిగా పాడఁదగినవి.)

అవతారిక:—ఇందు అయ్యగారు, మనసా ! నీ కితర విషయము లనేకము దెలియునని భగవద్విషయమును వదలి మోసపోకుము, 'తజ్జ్ఞాన మజ్ఞానమతో యదన్యత్' అనునటులు

భగవద్జ్ఞానము లేక నీవెంత జ్ఞానము సంపాదించినను నదియంతయు నజ్ఞానమే కావున నన్య సాంగత్యములు వదలి శ్రీరాముల సాంగత్యమే చేయుమనుచున్నారు.

(55) గౌళిపంతు - ఆది.

ప. మోసపోకు వినవే సత్సహ - వాసము విడవకువే (మో)

అ. దాస జనార్తి హరుని శ్రీరాముని - వాసవ హృదయ నివాసుని తెలియక (మో)

చ. అల్పాశ్రయమునఁ గల్గు వెసనములు - కల్పాంతరమైనఁ బోవు శేష -
తల్ప శయనుని నెరనమ్మిన సం - కల్పమెల్ల నీడేరును మనసా (మో)

2. ధన తరుణుల కాశించు టెల్ల - వెనుకతనువున కలసటే గాని
మనసుచేత సేవ్యుని దలఁచిన సు - మన స్త్వమునోసఁగునే మనసా (మో)

3. గౌరవవిహీన ధనికులఁ గాచుటయు - నేరముల కెడమౌనే గాని
గారవించు త్యాగరాజ హృదయా - గారుని లోకాధారుని దలపక (మో)

ప్రతిపదార్థము.

మనసా - మనస్సా

వాసవ హృదయనివాసునిన్ - ఇంద్రునిమనస్సునందు వసించువాఁడును

దాసజనార్తి హరునిన్ - దాసజనుల యొక్క దుఃఖమును బోఁగొట్టువాఁడునునగు

శ్రీరామునిన్ - శ్రీరామచంద్రుని

తెలియక - తెలియక

మోసపోకు - మోసము నొందవలదు

వినవే - వినుమా

సత్సహవాసము - గొప్పవాని సాంగత్యము

విడవకు ఏ - వదలవలదు సుమా

అల్పాశ్రయమునన్ - కొలందివారల నాశ్రయించుటచేత

కల్గువెసనములు - కలుగునట్టి దుఃఖములు

కల్పాంతరము ఐనన్ - మఱియొక కల్పమయినప్పటికిని

పోవు - పోవు

శేషతల్పశయనునిన్ - ఆదిశేషునిపైఁ బవ్వళించు భగవంతుని

నెఱనమ్మినన్ - పూర్తిగ నమ్మినయెడల

సంకల్పము ఎల్లన్ - కోరికలన్నియును

ఈడేరును - నెఱవేఱును

మనసా - హృదయమా

(మోసపోకు)

ధన తరుణులకున్ - ద్రవ్యమునకు, స్త్రీలకును

ఆశించుట ఎల్లన్ - ఆశగొనుట యంతయు

వెనుక తనువునకున్ - మఱియొక జన్మమునకు

అలసట ఏ కాని - ఆయాసమే తప్ప

సేవ్యునిఁ - సేవింపఁదగిన భగవంతుని
మనసుచేతఁ - మనస్సుచేత
తలఁచినఁ - తలఁచినయెడల
సుమనస్త్వముఁ - దేవత్వమును
ఇచ్చుఁ ఏ - ఇచ్చునే
మనసా - హృదయమా
(మోసపోకు)
గారవహీన ధనికులఁ - గౌరవములేని ధనవంతులను
కాచుకొనియుఁ - కనిపెట్టుకొని యుండుటయును
నేరములకుఁ - తప్పులకు
ఎడము - అవకాశము
ఔను ఏ కాని - అవునే తప్ప
గారవించు త్యాగరాజ హృదయాగారునిఁ - ఒద్దఁజేరిన వారిని గౌరవించునట్టి త్యాగరాజు హృదయమున నెలకొన్న
లోకాధారునిఁ -లోకమున కంతకును ఆధారమైన భగవంతుని
తలపక - స్మరింపక (మోసపోకు)

వి శేషార్థము:—'అల్పాశ్రయో న కర్తవ్యః కర్తవ్యో మహదాశ్రయః' అనునటులు సులభమని కొద్ది వారల నాశ్రయింపరాదు. పూనికతో గొప్పవానినే ఆశ్రయింపవలయు, ఈ న్యాయముచే విచారింపఁగా అన్నివిధములచేత గొప్పవాఁడు భగవంతుఁడే కావున వానినే ఆశ్రయింపవలయు. వానికన్న నితరుల నెందఱి నాశ్రయించినను దుఃఖము లేతప్ప నిజమైన సుఖము

గలుగఁబోదు. మోక్షసుఖము నొసఁగువాఁడు శేషశాయి యొక్కఁడే కావున సేవావృత్తి చేసినను భగవద్విషయముననే ఉపయోగింపలయుఁ గాక ప్రీతిచేత భార్యాపుత్రుల విషయమున నుపయోగించినను, ధనమునకుఁగాను ధనవంతునికడ నుపయోగించినను 'సేవా శ్వవృత్తిర్వాఖ్యాతా' యనునటులు పర్యవసానము కుక్కవృత్తివంటిదే యవును; కావున సాంసారిక సేవలనుమాని భగవత్కైంకర్య మొనర్చినయెడల కొండంత యుపచార మొనర్చినను గోరంతగ భావింపని సంసారులవలె గాక, గోరంత యుపచరించినను కొండంతగ భావించు భగవంతుని సాంగత్యము చేసి బాగుపడవలయునని అయ్యగారు మన స్సంబోధన మూలముగా వెల్లడి చేయుచున్నారని భావము.

ప. ;	*	మామాగా ; రీ - సారీ	| సా ; ; ;	| సాన్సీసారీ	‖
;	*	మోస పో ; కు _ వి న	| వే ; ; ;	| స . త్సహ	‖
;	*	పాపామాగారీమాగా	| రీ ; ; ;	| సా ; ; ;	‖
;	*	వా సము వి డవ క	| వే ; ; ;	| . ; ; ;	|
;	*				
;	*	(మోసపోకు)			

అ. ; * పమాపనీ - స్రాంనీస్రాం ; | ; - సి నీరిస్రాం | సి నిధప నీస్రాం ||
ఔ ; * జాం సజ - నా . త్రి ; | ; - హరునిశ్రీ | రా...ముని ||

; * స్రాం , సిస్రాం - సినిధపనీస్రాం | ; - రిసినిధపమ | పమగరి - స నిసరి ||
; * వా , స వ - హృద. యని | ; - వా.సు.ని . | దె. లి. - య. క. ||

; *
; * (మోసపోవు)

చ. ; * పా , పపా - పాపాపాధా - | ; - పధాపమా | గారీ సారీ ||
; * గా , ర వ - హీ న ధ ని - | ; - కుల గా. | చుటయు. ||

; * మగారిసా - సనిధపనిసా | ; - సరిమపా | ద ధపమగరిసా ||
; * నే . రము - ల ... కెడ | ; - మా. నే. | గా..... ని ||

; * పమాపనీస్రాంనీ - స్రాం ; | స్రాం - స్రాం ; స్రాం | సి నిపానీస్రాం ||
; * గా. ర. వించు- త్యా; | గ - రా ; జ | హృ.ద .యా ||

;	* సా , ససా - స నిధపనీసా	; - రి సనిధపమ	పమగరి - సనిసరి
;	* గా , రు ని - లో. . . కా.	; - ధా. .రుని .	ద . ల. - ప. క .

; *

; * (మోసపోరు)

(ఇతర చరణములును ఇటులే పాడుకొనవలయును.)

అనతారికః—ఇందు త్యాగయ్యగారు, శ్రీరాముని సౌందర్యము, పరాక్రమము, మహిమ యను కళ్యాణగుణముల ననుభవించి, వీని వర్ణించుటకు బ్రహ్మాదిదేవతలకును శక్యము గాదను చున్నారు.

(56) గుండక్రియ - ఆది.

ప. ఇంతనుచు వర్ణింపఁ దరమా బ్ర - హ్మేంద్రాదుల కైన (నిం)

అ. కంతునిగన్న మా చక్కని - కల్యాణ రామచంద్ర నీ సొగ (సిం)

చ. చల్లనిచూపుల కన్నులు మఱి జా - బిల్లి కళలఁ గేరిన యాననము
మెల్లని మాటలభయకరము లివి - యెల్ల సహజమైన ¶ నీ గుణ (మిం)

2. అన్యులఁగోరి ఘోరతపము లె - న్నెన్నో చేసి వరములాదిమూ -
ర్ధన్యులైనవారి మదంబుల రా - జన్యు లగువ్రున నణఁచు పరాక్రమ (మిం)

3. వాగీశాది సురకోట్లలకు వే - దాగమ శాస్త్రములకుఁ గనఁగూడు నే
నాగరాజ భూషణవరద శ్రీ - త్యాగరాజ సన్నుత నీదు మహిమ (మిం)

ప్రతిపదార్థము

కంతునిన్	-	మన్మథుని
కన్న	-	కనినట్టి
మాకళ్యాణరామచంద్రా	-	అందమగు మాకళ్యాణరామ
నీసొగసు	-	నీ సౌందర్యము
ఇంత అనుచున్	-	ఇంతమాత్ర మనుచు
వర్ణింపన్	-	వర్ణన చేయుటకు
బ్రహ్మేంద్రాదులకైనన్	-	బ్రహ్మ ఇంద్రుఁడు మొదలైనవారికైనను

¶ ‘రామగుణ’ అని యొకపాఠము.

తరము ఆ - శక్యమా

చల్లనిచూపుల కన్నులు - అమృతమువలె చల్లని కటాక్షములగల నేత్రములును

మఱి - ఇంకను

జాబిల్లి కళలఁ - చంద్రకళలను

కేరిన యాననము - పరిహసించిన ముఖము

మెల్లనిమాటలు - తిన్నని పలుకులున్ను

అభయకరము - అభయ హస్తమున్ను

ఇవియెల్లఁ - ఇవియన్నియు

సహజమైన నీ గుణములు - స్వభావ సిద్ధములగు నీ విశేష గుణములు (ఇంతనుచు)

రాజన్య - ఓ రామరాజా

అన్యులఁ - ఇతరులను

కోరి - కోరి

ఘోరతపములు - తీవ్రమగు తపస్సులు

ఎన్ని ఎన్నియో - ఎన్నియో

చేసి - యొనర్చి

వరములు అంది - ఆ దేవతలవలన వరములను సంపాదించి

మూర్ధన్యులైన వారి మదంబును - పట్టాభిషిక్తులైన రాజుల మదంబును

లఘువునఁ - చులకనతో

అణచు పరాక్రమము - అణగద్రొక్కినట్టి నీ పరాక్రమమును (ఇంతనుచు)

వాగీశాది సురకోట్లకుఁ - బ్రహ్మమొదలగు దేవతల బృందములకును

వేదాగమ శాస్త్రములకుఁ - ఋగ్వేదాది వేదములకు, పాంచరాత్రాది యాగములకు మీమాంసాది శాస్త్రములకును

కనఁగూడునే - చూడశక్యమా

నాగరాజ భూషణ వరద - శివునకు వరము లిచ్చినవాఁడా

త్యాగరాజ సన్నుత - త్యాగరాజుచే కొనియాడఁబడు శ్రీరామా

నీదు మహిమ - నీయొక్క ప్రభావము (ఇంతనుచు)

విశేషార్థము:—ఇంచు సేవించినతోడనే వ్యామోహముఁ గలిగించునది సౌందర్యముఁ కొంతకాలానుభవముచేఁ దెలియఁదగినవి పరాక్రమ మహిమలు. రామ సౌందర్యాదుల గుఱించి రాక్షసియను శూర్పణఖయే, 'తరుణౌ రూపసంపన్నౌ సుకుమారౌ మహాబలౌ। పుండరీక విశాలాక్షౌ చీర కృష్ణాజినాంబరౌ॥ ఫలమూలాశినౌ దాంతౌ తాపసౌ ధర్మచారిణౌ।' అను నటులు, శ్రీరామలక్ష్మణులచే అవమానితయై ముక్కు చెవులు కోయఁబడినదియైయు, రావణా సురుచే నీ వెవరిచే నింత పరాభవముఁ జెందితివని ప్రశ్నింపఁబడినదియై దూషణగఁ జెప్పదలచియు, అన్నా! రావణా, వారు యౌవనవంతులు, రూపవంతులు, బహుసుకుమారులు, బహు పరాక్రమవంతులు, తెల్ల తామరలవలె చెంపకుచేరెఁడు కన్నులు గలవారలు, కృష్ణాజనమును ధరించిన వారలు, ఫలమూలములు ఆహారము చేయువారలు, మనో నిగ్రహము గలవారలు, తపశ్శీలురు, ధర్మానుష్ఠాన పరులు అనియే చెప్పెనుగాని వేఱొకవిధముగఁ జెప్ప శక్తురాలు గాదయ్యె. 'శత్రో

ప్రఖ్యాత వీర్యస్య రంజనీయ స్వవిక్రమైః ' అనునటులు రావణాదులు పరాక్రమమునకుఁ లోఁబడి పోయిరి. ఇట్లు శత్రువులగు వారలే శ్రీరామకల్యాణ గుణము లనుభవించి వ్యామోహ మొందు చుండ త్యాగయ్యగారివంటి భాగవతుల విషయము చెప్ప నక్కఱ లేదుగదా ?

'కంతుసిగన్న ' యిత్యాదులచే ' కారణా గుణాః కార్యే సంక్రమంతి ' అనునటుల కారణ పదార్థమునందు గుణములే కార్యమునందుఁ జేరుచున్నవి. చక్కనివారలలో మన్మథునిగన్నతండ్రి యెంత చక్కనివాఁడుగా నుండవలె! అట్టి చక్కని కల్యాణరాముల సౌందర్యమేమి, పరాక్రమ మేమి, అవాఙ్మానసగోచరమగు మహిమలేమి, వీనిని బ్రహ్మాదులకును వర్ణించ శక్యముగాదని భావము.

గుండక్రియా రాగలక్షణము:—ఇది 15-వ మేళమునందుఁ బుట్టినది. వక్ర సంపూర్ణరాగము. శుద్ధ ఋషభ శుద్ధ మధ్యమ కాకలీ నిషాదములు రాగచ్ఛాయా స్వరములు. మొదటి యామమునందు గానము చేయఁదగినది.

ఆరోహణము.

స రి మ ప ని స.

అవరోహణము.

స ని ప ధ ప మ గ రి స.

ప. ;	*	సారీమాపాపాధాపా ;	| ; - ధాపామా	| పమగారీసా	‖
;	*	ఇం . త ను చు . వ ;	| ; - త్రిం . ప	| ద . ర మా	‖
నీ	*	సారీమాపాధాపానీ	| ; - పధపామా	| ,,	‖
.	*	ఇంత . ను చు వ .	| ; - త్రిం . ప	| ,,	‖
నీ	*	,,	| ,,	| దధపమ - పమగరి	‖
.	*	,,	| ,,	| ద. ర . - మా. . .	‖
సని	*	సారీమాపాధాపనిస్రా	| ; - సిరిసిరిసిని	| పధపమ - పమగరి	‖
. .	*	ఇంత . ను చు. వ .	| ; - త్రిం . . ప.	| ద. ర . - మా. . .	‖
సని	*	,,	| ,,	| సినిపా - నీ సా	‖
. .	*	,,	| ,,	| ద . ర-మాబ్ర	‖

; * సాం , నీ , - పధపమ - పమగరి | రీ ; - ; ; | సనిపమ - పనిసరి ||
; * హృం,(దా, - దు.ల . . - కై. . . | న ; - ; ; | ద . ర . - మా. (బ ||

; * ,, | రీ ; - ; సరి | మపధప - పమగరి ||
; * ,, | న ; - ; . . | . . . . - . . . ||

సని *
. . * (ఇంతనుచు)

అ. ; * ధపామపా - నీ ; సాం ; | ; - సాం ; నీ | పాధా - పామా ||
; * కంతు. ని - గ ; న్న ; | ; - మా ; . | చ . - క్కని ||

; * ,, | ; - పనిసరిసని | ,, ||
; * ,, | ; - మా. . . | ,, ||

; * ,, | ; -సరిమగరిస | సనిపధ - పామా ||
; * ,, | ; - మా. . . . . | చ. . . - క్కని ||

; * పనిసాం - సనిపాధా - పానీ | సాం - సనిసామా | పధపమ - పమగరి ||
; * క. . - ల్యా . ణ - రా. | మ - సం . ద్ర | నీ . . - సా. గ. ||

సని *
. . * (సింతనుచు)

చ. ; * పధపామా - గారీసా ; | ; - సరిమా ; | పాధాపా ; ||
; * వా గీ. - శా . ది ; | ; - సురకో ; | ట్లు కు వే ; ||

; * ప నిసనిపమ - గారీసా ; | ,, | ,, ||
; * వా.గీ . . . - శా . ది ; | ,, | ,, ||

; * ,, | ; - పమగరిసని | స రిపమ - నిసరీ ||
; * ,, | ; - సురకో . . | ట్లుకు. . - వే .. ||

; * స నిపధపమ - గారీసా ; | ; - స రిమా ; | పాధాపా ; ||
; * వా.గీ . . . - శా . ది ; | ; - సురకో ; | ట్లు కు వే ; ||

; * సా , సనీ - పాధాపమగా	; - రిమాపనీ	పధపమ - గ రిసా ‖
; * దా , గమ - శాస్త్ర . . ము	; - లటుగన	గూ . . - డు నే. ‖
; * ధాపామా - పానీసా ;	; - సా , సనీ	పధపా - నీసా ‖
; * నా . గ - రా . జ ;	: - భూ , షణ	వ. ర - ద శ్రీ ‖
; * సా ; సా - సనిపానీసా	; - స నీపమా	పధపమ - పమగరి ‖
; * త్యా; గ - రా . . జస	; - న్నుతనీ .	మహి. .. మ. . . ‖

సని *
. . * (ఇంతనుచు)

(ఇతర చరణములును ఇటులే పాడుకొనవలయును.)

అవతారిక:—ఇందు త్యాగయ్యగారు, 'వత్స ప్రహ్లాద భద్రన్తే ప్రీతోహన్తే ఽసురోత్తమ! వరం వృణీష్వాభిమతం కామ పూరోస్మ్యహం నృణామ్' అని భగవంతుఁడు ప్రహ్లాదునిఁగూర్చి నీ భక్తికి మెచ్చితిని నీకు కావలసిన వరమును గోరుము నేను కోరిన వారల కోర్కెఁ దీర్చువాఁడనని

ఆనతిచ్చినటులు, తన్నుఁగూర్చి నీ కిష్టమైన వరములఁ గోరుమని చెప్పఁగా, 'అఫలాకాంక్షి భిర్యజ్ఞో విధి దృష్టోయ ఇజ్యతే। యష్టవ్య మేవేతి మన స్సమాధాయ ససాత్త్వికః' అనునటులు, తాము పరమ సాత్త్వికులును ఫలాపేక్ష లేక కైంకర్యము లు చేయువారునగుటచే, భగవద్భజనముతప్ప వేఱొక ఫలమునందు మనస్సుపోక అన్నియు వదలి నీయందలి భక్తినే వృద్ధిచేయుమని అడుగడుగునకు వేఁడుచున్న నాకు నితర పదముల నడుగుమని నన్ను పురికొల్పుట వంచించుటగదా యని వేఁడు చున్నారు.

(57) ఘుర్జరి - ఆది.

ప. వరా లందుకొమ్మని నాయందు - వంచన సేయు న్యాయమా (వ)

అ. సురాసురవినుత రామ నాదుమనసు - సు భక్తినేకోరి యుండఁగ నను (వ)

చ. మనమున నిజముగ నమ్మినవారి - మనసు కొంచెపు ఫలమాశింపఁగ రా

దనుచు ఘనుని జేసిన నీ బిరుదుకుఁ - గనకకశిపుసుతుఁడు సాక్షి గాదా (వ)

2. అవివేకముతోఁ దెలిసీ తెలియక - భవసుఖముల కాశించినఁగాని
ధ్రువమైన ఫలమొసఁగు నీదుశక్తికి - ధ్రువుఁడు సాక్షి గాదా రామ నను (న)

3. చరాచరాత్మక సురపూజిత యిఁకఁ - బరాకు లేకయు సతతము నీ ద -
య రావలె ననుచుఁ గోరిన శ్రీత్యా - గరాజుపైని గృపలేక నను (న)

ప్రతిపదార్థము.

సురాసురవినుత - దేవదానవులచే నుతింపఁబడువాఁడా
రామా - శ్రీరామా
నామనసు - నా హృదయము
సుభక్తిన్ ఏ - మంచిభక్తినే
కోరియుండన్ కన్ - ఆశించి యుండఁగా
వరాలు అందు కొమ్మ అని - వరాలు పుచ్చుకొమ్మని
నాయందున్ - ఫలాపేక్షలేని నావిషయమున
వంచన సేయన్ - మోసపుచ్చుట

న్యాయము ఆ - యుక్తమా
మనమునన్ - మనస్సునందు
నిజముగన్ - యథార్థముగ
నమ్మినవారి మనసు - నమ్మినవారియొక్క మనస్సు
కొంచెపు ఫలము - అల్ప ఫలమును
ఆశించన్ కన్ రాదనుచున్ - కోరదనుచు
ఘనునిన్ - నిన్ను గొప్పవానినిగా
చేసిన నీ బిరుదులకున్ - గాంచిననీయొక్క బిరుదునకు

కనకకశిపు సుతుఁడు - ప్రహ్లాదుఁడు
సాక్షిగాదా - నిదర్శనముగాదా
అవివేకముతోఁ - అజ్ఞానముచేత
తెలిసీ తెలియక - ఎఱిఁగియు నెఱుంగక
భవసుఖములకుఁ - సంసార సుఖములకు
ఆశించినఁ గాని - ఆశించి నప్పటికిని
ధ్రువమైనఫలము - స్థిరమైన ఫలమును
ఒసఁగునీదు శక్తికిఁ - ఇచ్చునట్టి నీ సామర్థ్యమునకు
ధ్రువుఁడు - ధ్రువుఁడు
సాక్షికాదా - సాక్షిగా లేదా
రామ - రామా
నన్నుఁ - నన్ను (వరాలందుకొమ్మని)

చరాచరాత్మక - స్థావర జంగమములయందు అంతరాత్మగ నున్నవాఁడా
సురపూజిత - దేవతలచే పూజింపఁబడువాఁడా
ఇకఁ - ఇఁక మీఁదటను
పరాకులేకయ - అజాగ్రతలేకయే
సతతము - ఎప్పుడును
నీదయ - నీ యనుగ్రహము
రావలెఁ - రావలెను
అనుచుఁ - అనుచు
కోరిన శ్రీత్యాగరాజుపైఁ - ఆశించిన త్యాగరాజుమీఁద
కృపలేక - అనుగ్రహములేక
నన్నుఁ - నన్ను (వరాలందుకొమ్మని)

విశేషార్థము:—'మనమునఁ' అను చరణముచే భగవద్భక్తి గలవారు తమ సుఖమునుగాని, ఇతర లాభములనుగాని యేవియుఁ గోరక భగవత్కైంకర్యమునే ఫలముగఁ గోరుదురను విషయ

మునకు, 'ఏవం ప్రలోభ్యమానోపి వరైర్లోకప్రలోభనైః । ఏకాంతిత్వాద్భగవతి నైచ్ఛత్తానసురోత్తమః' అనుచటులు నృసింహస్వామి ప్రహ్లాదునిగూర్చి, 'కోరిన వరముల నిచ్చెదను కోరుము' అని వేయివిధముల ప్రోత్సాహపఱచినను ప్రహ్లాదుఁడు తాను పరమైకాంతి యగుటవలన అల్పములగు వరముల నెవ్వియును నాశించలేదని ప్రహ్లాదవృత్తాంతము నుదహరింపఁబడినది.

'అవివేకముతో' అను చరణముచే, ధ్రువుఁడు అన్నిటికన్న నున్నతపదమును కోరినను భగవంతుఁడు, అయ్యో! బాలకుఁడు తెలిసి తెలియక యెద్దానినో కోరుచున్నాఁడని కనికరము గలిగి, ధ్రువ! నీ యిష్టానుసారము జ్యోతిశ్చక్రమునకు పైన ధ్రువమండలమను నున్నతపదము నిచ్చెదను, 'తతో గంతాసి మత్ స్థానం సర్వలోకనమస్కృతం । ఉపరిష్టా దృషిభ్యస్త్వం యతో నావర్తతే యతిః' అనగా, ప్రకృతము ఈ భూలోకమున ఇరువదియాఱువేల సంవత్సరములు రాజ్యపరిపాలన మొనర్చి తరువాత సర్వలోక పూజ్యమగు నా ధ్రువస్థానమును నీవు పొందఁగలవు. తిరిగి నీకు జన్మములేదు. 'అనఁగా ధ్రువమండలానుభవానంతరము నా సాయుజ్యమును పొందుదువు' అనిన ధ్రువ వృత్తాంత ముదహరించి, అయ్యగారు, శ్రీరామ! ఫలమును గోరిన ధ్రువునకు నే ఫల

మఱి—అ లేదనిన ప్రహ్లాదునితో పాటు మోక్షఫలమును ఒసంగితివి. మోక్ష మడిగిననాకు ఫలాంతర ములను జూపి మోసపుచ్చుటకు ప్రయత్నించుచున్నావు. ఇది న్యాయమా అనుచున్నారు.

ఘుర్జరి రాగలక్షణము:—ఇది 15-వ మేళమునందుఁ బుట్టినది. సంపూర్ణ రాగము. అవ రోహణమునందు, 'సధనిపమగరిస' అని వాడుటయే సంప్రదాయముగ నున్నది. శుద్ధ మధ్యమ శుద్ధ ధైవత కాకలీ నిషాదములు రాగచ్ఛాయా స్వరములు. ఎల్లప్పుడును గానము చేయఁదగినది. ప్రాతఃకాలమునందు పాడఁదగినదని కొందఱు.

ఆరోహణము.

స రి గ మ ప ధ ని స.

అవరోహణము.

స ధ ని ప మ గ రి స.

ప. గాగా ; – గా ; గా – మా ;	; – పాపామా	గామాగారీ	‖
వ రా ; – లం ; దు – కొ ;	; – మ్మ ని .	నా. యందు	‖
,,	; – ప ధపామా	గ మపమ – గారీ	‖
,,	; – మ్మ . ని .	నా... – యందు	‖

గాగా ; - గా ; గా - గమపా	; - ధాపామా	గ మపమ - గారీ	‖
వ రా ; - లం ; దు - కొ. .	; - మ్మని .	నా ... - యందు	‖
గాగా ; - గమపాపా - పధనీ	; - పధపామా	,,	‖
వ రా ; - లం. . దు - కొ .	; - మ్మని .	,,	‖
గరిసరిగా - గమపాపా - పధనిస్	; - స్ధానిపమ	,,	‖
వ. రా . - లం. . దు - కొ. .	; - మ్మ. ని. .	,,	‖
గరిసరిగా - గమపాపా - పధనిస్	రిస్ - స్ధానిపమ	,,	‖
వ. రా . - లం. . దు - కొ. .	. . - మ్మ . ని. .	,,	‖
గమపధపామాగారీసారీ	గామాగారీ	సా ; - ; ;	‖
వం... చ న సే . . య	న్యా. .య	మా ; - ; ;	‖
,,	గమపధనిస్ధని	పధపమగరిసరి	‖
,,	న్యా ... యం.	మా. ....,	‖

	అ. పాధా ; నీసాపాధానీ	సా ; సా - సా	ధా - నీపామా ‖
౩౩	సు రా ; సుర వి నుత	రా ; మ - నా	. - మన సు ‖
	,,	సరీగారిస - సా	,, ‖
	,,	రా, . మ . - నా	,, ‖
	,,	,,	దా - ధానీసా ‖
	,,	,,	. - ను నసు ‖
	సాసా ; సా - ధానీ - పాపా	సా - ధాపామా	గాగాగారీ ‖
	సు భ ; క్తి - నే . - కో .	రి - యుం. .	డ గ నన్ను ‖
	,,	మా - గమపధనీ	పధపమ - గమగరి ‖
	,,	రి - యుం. .	డ. గ . - న . న్ను ‖
	చ. పాపా ; పాపా ; పామా	; గమపామా	మగపమ - గ రిసా ‖
	చ రా ; చ రా ; త్మ క	; సురపూ .	జి. త . - యి. క ‖

పాపా ; పాపధనీ - ప ధపమ | గామా పధపమ | గమపమ - గారీ ||
చ ధా ; చ రా . - త్మక . | కూ ట స్థా . . | జి . త . - యుక ||

సాధా ; స్నీసా ; రీ గా | ; మప ధమా | గా ; రీసా ||
ప రా ; కులే ; కయు | ; మా ల ము | నీ ; దయ ||

పాధా ; నీసా - దాధానీ | సా ; సాసా | దాధానీసా ||
యరా ; వలె - న నుచు | క్షో ; ణి న | శ్రీ . త్యా ||

సాసా ; సాధానీపామా | ; ధాపా మా | గామాగారీ ||
గ రా ; జా ని . సై . | ; కృ పం | తే . కయు ||

అవతారిక:—ఇందు అయ్యగారు భగవంతునకు అవతారాది కార్యములన్నియు ఆశ్రిత సంరక్షణార్థమనియే వెల్లడి చేయుచున్నారు.

(58) జగన్మోహిని - ఆది.

ప. మామవ సతతం రాఘునాథ (మా)

అ. శ్రీమదినాన్వయసాగరచంద్ర
శ్రితజనశుభఫలద సుగుణసాంద్ర (మా)

చ. భక్తిరహితశాస్త్ర విదతిదూర - పంక్తిరథబాలనయన నృపకుమార
శక్తితనయహృదాలయ రఘువీర - శాంత నిర్వికార
యుక్తవచన కనకాచలధీర - ఉరగశయన మునిజనపరివార
త్యక్తకామమోహమద గంభీర - త్యాగరాజరిపుజలదసమీర (మా)

ప్రతిపదార్థము.

రఘునాథ - శ్రీరామా రఘువంశ్యులలో శ్రేష్ఠుఁడా
సతతమ్ - ఎల్లప్పుడును
మామ్ - నన్ను
అవ - కాపాడుమా

'శ్రీమ...చంద్ర'
శ్రీమత్ - సంపద్యుక్తమగు
ఇనాన్వయ - సూర్యవంశమనెడు
సాగర - సముద్రమునకు

చంద్ర - చంద్రునివంటివాఁడా
శ్రితజనశుభఫలద - ఆశ్రయించినవారలకు శుభఫలముల
నిచ్చువాఁడా
సుగుణసాంద్ర - మంచిగుణములచే దట్టమయినవాఁడా
(మామవ)
భక్తిరహితశాస్త్రవిదతిదూర - భక్తిలేని శాస్త్రవేత్త
లకు మిక్కిలి దూరముగ నున్నవాఁడా
పంకజదళనయన - తామర రేకులవంటి కన్నులుగలవాఁడా
నృపకుమార - దశరథ రాజ కుమారా
శక్తితనయ హృదాలయ - పరాశర మహాఋషియొక్క
హృదయమున నివసించువాఁడా
రఘువీర - రఘువంశ్యులలో వీరుఁడా
శాంత - బహిరింద్రియ నిగ్రహముగలవాఁడా
నిర్వికార - మార్పుబాటు లేనివాఁడా
యుక్తవచన - న్యాయానుసారము మాటాడువాఁడా
కలకాచలధీర - మేరువుపర్వతమువంటి ధైర్యముగల
వాఁడా
ఉరగశయన - ఆదిశేషునిపైని పవ్వళించినవాఁడా
మునిజ పరివార - ఋషీశ్వరులే పరిజనముగాఁ గలవాఁడా
త్యక్తకామమోహమద - కామమోహమదములను విడి
చినవాఁడా
గంభీర - గంభీరుఁడా
త్యాగరాజ రిపుజలద సమీర - త్యాగరాజుయొక్క
శత్రువులను మేఘములకు వాయువు వంటివాఁడా

విశేషార్థము: — ఇందు శాంత, నిర్వికార, ఇత్యాదులచే, 'అవికారాయ శుద్ధాయ' యను నట్టుల ఏవిధమైన మార్పు నొందని పరిశుద్ధ స్వరూపుఁడయ్యును ఆశ్రిత సంరక్షణార్థమై, 'రాజా

దశరథో నామ తస్యపుత్రః ప్రియో జ్యేష్ఠః' అనునటులు సూర్యవంశజుఁడగు దశరథ చక్రవర్తియింట నవతరించి, 'సమోఽహం సర్వభూతేషు' అనునటులు తాను సర్వసముఁడయ్యును ఆశ్రితుల శత్రులనే తన శత్రువులుగ భావించుకొని ఝంఝామారుతము మేఘములను ఎగురఁగొట్టినచందముగ రావణాది దుష్టరాక్షసుల హతముచేసినది తన్ను చుట్టుకొన్న మునిజనులను రక్షించుటకొఱకే గదా! అట్టి రాముఁడు నాకు మంగళము లొసంగి కాపాడునుగాక అని అయ్యగారు ప్రార్థించుచున్నారు.

జగన్మోహిని రాగలక్షణము:—ఇది 15-వ మేళములో జన్యము. ఔడవ షాడవ రాగము. అంతర గాంధార కాకలీ నిషాదములు స్వరములు ఎల్లప్పుడు పాడదగినది.

ఆరోహణము.	అవరోహణము.
స గ మ ప ని స.	స ని ప మ గా రి స.

ప. ; * మా , గ రీ - సారీసా ;	; - గమపా , మ	గామా - గారీ	‖
; * మా , మవ - స లితం ;	; - రఘునా , .	. . - ధ .	‖

సా *	గమాగరీ - సారీసా ;	; - గమపానీ	పామాగారీ	‖
. *	మామవ - స తతం ;	; - రఘు నా.	. . థ .	‖
	,,	; - గమపనిస్తని	,,	‖
	,,	; - రఘు నా. .	,,	‖
	,,	; గమపనిస్రి	స్నిపమ - గారీ	‖
	,,	; రఘు నా . .	. . . . . - థ .	‖
సో *	,,	; రిస్నని - పామ	గమపమ - గమగరి	‖
. *	,,	; రఘు. - నా.	. . . . - థ . . .	‖
సో *				
. *	(మామవ)			
అ. ; *	గమాపనీ - సో ; సోసో	; సో , సిసో	స్నిపానీసో	‖
; *	శ్రీ. మది - నా ; న్య య	; సా , గ ర	చం . . ద్ర	‖

; *	,,	; గమాగరి	,,
; *	,,	; సా. గర	,,
; *	,,	; సా , నిసా	గా ; మా ;
; *	,,	; సా , గర	చం ; ద్ర ;
; *	గమాగరి - సనిపమ - పానీ	సా - సనిపామా	గమపమ - గమగరి
; *	శ్రిత జన - కు. భ . - ఫల	ద - సు. గుణ	సాం. . - ద్ర. . .
సా *			
. *	(మామవ)		

చ. ; *	పాపాపాపాపాపా ;	పా - మామామా	గా ; రి ;
; *	భక్తిరహితగా ;	స్త్రీ - విదతి	దూ ; ర ;
; *	సా , రిసా - గాగామాగా	మా - మాపామా	గామాగరిసా
; *	పం , కజ - దళనయ	న - నృపకు	మా . . . ర

; * సాన్నీసా - గామా పా నీ | ; సనీ పమా | గా ; గా ; ||

; * శక్తిత - న య హృదా | ; లయరఘు | వీ ; రా ; ||

; * మపామ - గా ; రీసా ; | గమపమ - గరీ , | సా ; ; ; ||

; * శాంత . - ని ; ర్వకా ; | ర , . . - . . , | . ; ; ; ||

; * గామాపానీనీసానీ | సా ; సానీ | సా ; సా ; ||

; * యుక్తవ చన క న | కా ; చ ల | ధీ ; ర ; ||

; * పనీ - సనీ - పామా - గామా | ; పనీపమా | గా ; మా ; ||

; * ఉర - గశ - య న -`ము ని | ; జనప ౦ | వా ; గ ; ||

; * గామాపాసానీసా ; | సా - గారీసా | గా ; మా ; ||

; * వ్యక్తకా . నుమో ; | హా - మ దగం | భీ ; ర ; ||

గా రీసా - సానీపా - నీసా | ; సనీపమా | గమపమ-గమగరి ||

త్యా. గ - రా . జ - రి పు | ; జలద స | మా . . - ర . .. ||

సా *
ఆ . * (మాయవ)

అవతారిక:—ఇందు త్యాగయ్యగారు భగవద్గుణానుభవమునకు సాధకములగు సప్తస్వరములయొక్క అధిదేవతలను భజించుచున్నారు.

(59) జగన్మోహిని - రూపకము.

ప. శోభిల్లు సప్తస్వర - సుందరుల భజింపవే మనసా (శో)
అ. నాభి హృత్కంఠ రసన - నాసాదులయందు (శో)
చ. ధర ఋక్సామాదులలో - వర గాయత్రీహృదయమున
సురభూసురమానసమున - శుభ త్యాగరాజునియెడ (శో)

ప్రతిపదార్థము.

మనసా - ఓహృదయమా ‘ నాభి...యందున ’

ప. గా ;	; రీసాన్నీ	సా ;	గా ; మామా	
శో ;	; భి ల్లి	స ;	ప్త ; స్వ ర	
గమపమ	గా - రీసాన్నీ	,,	,,	
శో...	. - భి . ల్లి	,,	,,	
గమపమ	గమ - పమగరిసన్ని	,,	,,	
శో...	. . - భి . . ల్లి.	,,	,,	
గమపని	పమ - పమగరిసన్ని	,,	,,	
శో...	. . - భి . . . ల్లి.	,,	,,	
,,	,,	సగమా	గమపా - మపనీ	
,,	,,	స . .	ప్త. . - స్వ. ర	
పమగమ	పమ - గమగరిసన్ని	,,	,,	
శో...	. . . - భి . . . ల్లి.	,,	,,	

సనిపమ	గమ - పమగరిసని	,,	,,	
శో . .	. . - భి . . ల్లు.	,,	,,	
సా ;	సనిపా - పామా	గమపని	పమగా - మగరిస	
సుం;	ద . రు - ల భ	జిం . .	ప . వే - మనసా	
గా ;	; - రిసాని	సగమా	గమపా - మపనీ	
శో ;	; భి . ల్లు	స . .	త్తం . - స్వ . ర	
సాగరి	సాగీపామా	గమపా	మపనీ - ప నిసని	
సుం. .	ద రుల భ	జిం. .	ప . వే - మనసా	
స నిపా	మా - గరిసాని			
శో . .	. - భి. ల్లు.			
అ. పానీ	సాగా ; ;	రీసా	నీ - సాసాసా	
నా.	భి హృ ; ;	త్కం	ర - ర స న	

,,	,,	‖	,,	నీ - సాగాగా	‖
,,	,,	‖	,,	ర - ర స న	‖
మగరిస	నీ - సనిపమగా	‖	పమగరి	సా - గామాపని	‖
నా. . .	. - సా. . .	‖	దు. ల.	. - యం. దు.	‖
సానిపా	మా - గరిసాన్ని	‖			
శో . .	. - భి. ల్లు.	‖			
చ. పాపా	పా ; - సపనీ	‖	ప నిసని	పప - పమగా ;	‖
ధ ర	బు ; - కాన. .	‖	మా. . .	దు. - ల . లో ;	‖
పాగరి	సా ; - స నిస్నీ	‖	సాగా	మాపాపా ;	‖
వ గ.	గా ; - య. త్రి	‖	హృద	య ము న ;	‖
పానీ	సా ; సా గా	‖	రిసా	నీ - సాసాసా	‖
సురి	భూ ; సు ర	‖	మా.	న - స ము న	‖

మపనీ	పనిస్రా - నిసగా ‖	పమగ రి	సా - నిసగాగా ‖
సు. ర	భూ. - ను. ర ‖	మా ...	న - స్వము న ‖
మగరిస	నీ - సనిపమగా ‖	ప మరి	సా - గామాపని ‖
ఖ ...	భ - త్యా . గ ‖	రా...	జు - ని యె . డ ‖

అవతారిక:—ఇందు అయ్యగారు భగవద్విముఖుల జోలికి పోక భజనపరులతోనే చేరిన గుణానుభవ మనెడు నమృతపాన మొనర్చుచు, కాలక్షేప మొనర్చుచున్నాననుచున్నారు.

(60) సింధురామక్రియ - ఆది.

ప. సుధామాధుర్యభాషణ - సుధాకరానన (సు)

అ. కథామృతముచే బహుకాలము ఆఁ - కలి దీఱి యున్నాను బ్రోవుము (సు)

చ. దురాత్ములగు భూ - కిరాతకులఁ జే . ర రాదనుచు సుం - దరాకార త్వత్
పరాయణులచెలి - మి రాఁగోరు త్యా - గరాజుదేవ ఓ - పరాత్పర సుగుణ (సు)

ప్రతిపదార్థము.

సుధామాధుర్య భాషణ - అమృతమువలె తియ్యని పలుకులు గలవాఁడా
సుధాకరానన - చంద్రునివంటి ముఖముగల ఓ రామా
కథామృతముచేత - నీచరిత్రయనెడు అమృతముచేత
బహుకాలము - చాలకాలము
ఆఁకలి - ఆఁకలి
తీఱి - పోయి
ఉన్నాను - ఉన్నాను
ప్రోవుము - కటాక్షించుము
దురాత్ములగుభూ కిరాతకులచేత - దుర్మార్గులైన మానవ రాక్షసులను
చేరరాదు అనుచును - చేరఁగూడ దనుచు
సుందరాకార - చక్కని రూపుగలరామా
త్వత్ పరాయణుల చెలిమి - నీభక్తులయొక్క సాంగత్యమును
రాఁగోరు - ఆశపడునట్టి
త్యాగరాజుదేవ - త్యాగరాజుయొక్క దైవమా
పరాత్పరా - అందఱికంటె నధికుఁడైనవాఁడా
సుగుణ - మంచిగుణములు గలవాఁడా
(సుధామాధుర్యభాషణ)

విశేషార్థము:—భక్తులగువారు, 'మచ్చిత్తా మద్గతప్రాణా బోధయన్తః పరస్పరమ్ । కథయన్తశ్చ మాం నిత్యం హృష్యన్తి చరమన్తిచ' అని గీతాచార్యులు ప్రసాదించినటులు భగవంతుని

యుండే మనస్సుచేర్చి ప్రాణములనుగూడ వానియందే తగిలించి, వానిగుణానుభవము లేనియెడల వీరికి ప్రొద్దుపోవుట దుర్లభముగాన, దుర్మార్గులపొంత బోక అనుకూలురగు భాగవతులచెంత జేరి, 'తవకథామృతం తప్తజీవనమ్' అనునట్లు సంసారమను అగ్నిచే పరితపించినవారికి అమృతము వలె చల్లగ జీవింపజేయు భగవంతునిచరిత్రలను ఒండొరులకు దెలుపుకొనుచు, తమంతటఁ దామే పాడుకొనుచు, మనమున నించుకంతయు విచారములేక పరమానందభరితులై యుందురు. అను విషయమును అయ్యగారు వెల్లడించిరని భావము.

సింధురామక్రియ రాగలక్షణము:—ఇది 15-వ మేళ జన్యము. షాడవ వక్ర రాగము. అంతర గాంధార శుద్ధ మధ్యమములు, ఈరాగచ్ఛాయాస్వరములు. ఎల్లప్పుడును పాడుకొనదగినది.

ఆరోహణము.

స గ మ ప ధ ని స.

అవరోహణము.

స ని ప ధ మ గ స.

N. B :—అవరోహణమునందు 'గరిగస' అను ప్రయోగ మున్నదని కొన్ని గ్రంథకారుల యభిమతము అట్లున్నను, గీత కీర్తనములయందు ఈప్రయోగము గనబడలేదు.

40

ప. సాగా ; ; ; ; - గామా	; - పధపామా	గామాగాసా ‖
సు ధా ; ; ; ; - మా .	; - ధు. . ర్య	భా . ష ణ ‖
సాగా - సగమా ; ; - గామా	,,	,, ‖
సుధా - . . . ; ; - మా.	,,	,, . ‖
సాగా - సగమప - మా ; - గామా	,,	గమపమ - గాసా ‖
సుధా - . . . . . - . ; - మా .	,,	భా . . - ష ణ ‖
సాగా - గమపధనీ ; - పధపమ	గా -,,	,, ‖
సుధా - . . . . . ; - మా. .	. - ,,	,, ‖
సాగా - గమపనిసీ - సనిపధపమ	గమ - పధపధపమ	గమపమ - గమగస ‖
సుధా - . . . . . . - మా	. . - ధు. . .ర్యా.	భా. . . - ష. ణ. ‖
సాగా ; మా - పధపమ - మగపమ	గా ; ; - సని	పధపమ - గమగస ‖
సు ధా; క - రా. . . - . . న .	న ; ; - . .	. . . . - . . . . ‖

సాగా ; మా - పధపమ - గామా | గమపధనీ - సని | ,, ||
సుధా ; కె - రా. . - . న | న . . . . - . . | ,, ||

సాగా ; మా - పధపమ - మగపమ | గా ; - ; ; | సా ; ; ; ||
సు ధా ; క - రా . . . - . . న . | న ; - ; ; | . ; ; ; ||

అ. పాధా ; నీ స్సానీస్సా ; | స్సా నీ స్సా ; | సనిప ధ - పామా ||
క ధా ; మృతముచే ; | బ హు కా ; | ల. ము. - ఆ . ||

,, | ,, | నీస్సా - గాంమా ||
,, | ,, | లము - ఆ. ||

మగమగసా ; సా - సనిపధపమ | గమ పధ - నిస్సాని | పధపమ - గమగప ||
క . లి . దీ ; రి - యు. . . . | న్నా . . - ము. . | బ్రో. . - వు. ము. ||

చ. పాపా ; పా - పాధా - పామా | మాంమా ; మా | మాగాసా ; ||
దురా ; త్మ - ల గు - ధా. | కి రా ; త | కు ల జే ; ||

గాగా ; మా - గాగాసా ; | సాగామాపా | పాధానీ ; ||
ర రా ; ద - ను చుసుం ; | ద రా . కా | . రత్వత్ ; ||

పాధా ; నీ స్సాసీస్సాస్సా | స్సాగా ; మా | గాస్సాస్సా నీ ||
ప రా ; యణులచె లి | మి రా ; గో | . రు త్యా. ||

స్సాస్సా ; నీపధపమ - గమపని | పధనిస్సాని - పమ | పధపమ - గమగస ||
గ రా ; ఋదే.వ . - ఓ... | ప. రా . . -త్వ. | ర . సు. - గు. ణ. ||

అవతారిక:—ఇందు త్యాగయ్యగారు లోకులయనుభవము, నడవడి మొదలగు వానినిగూర్చి విసుగు చెందుచున్నారు.

(61) నాధనామక్రియ - ఆది.

ప. కరుణాజలధీ దాశరథీ - కమనీయానన సుగుణనిధీ (క)

చ. నీ మయమేకాయిలను - నిన్నేమని నే దూఱుదును (క)

2. నిజదాసులయనుభవ మొకటి - నినుఁ దెలియని జనమత మొకటి (క)

3. వలచుచు నామము సేయుదురే నినుఁ - దలఁచుచుఁ బ్రొద్దు పోఁగొట్టుదురే (క)

4. సుకృతము లొప్పగింతురే - ప్రకృతిని దెలిసి యేగింతురే (క)

5. మనసారఁగఁ బూజింతురే నిను - మాటిమాటికి యోజింతురే (క)

6. నిను కనులను కన కోరుదురే నవ - నిధులబ్బిన స్వస్థులు కారే (క)

7. తమలో మెలగుచు నుందురే - తారకరూపుని కందురే (క)

8. నీ వన్నిటయని పలుకుదురే - నీవే తానని కులుకుదురే (క)

9. భాగవత ప్రహ్లాద హిత - భావుక త్యాగరాజనుత (క)

ప్రతిపదార్థము.

కరుణాజలధీ - దయకు సముద్రమైనవాఁడా
దాశరథీ - దశరథకుమారా
కమనీయానన - మనోహరమగు ముఖముగలవాఁడా
సుగుణనిధీ - కళ్యాణగుణముల కాటపట్టయినవాఁడా
నీ మయము ఏ కా - నీచే నిండియున్న దేగదా
ఇలను - భూమిని
ఏమి అని - ఏమని
నేఁ - నేను

దూఱుదును - నిందింతును

నిజదాసుల యనుభవము-నీ సొంతవారలైన భాగవతుల యనుభవము

ఒకటి - ఒకవిధము

నినుఁ దెలియని జనమతము - నిన్ను యథార్థముగఁ దెలియని మనుష్యుల యభిప్రాయము

ఒకటి - మఱియొకటి (కరుణా)

వలచుచుఁ - ఆశపడుచు

నామము చేయుదురు ఏ - నామస్మరణము చేయుదురా

తలఁచుచుఁ - స్మరించుచు

ప్రొద్దు పోఁగొట్టుదురు ఏ - కాలము గడపెదరా (కరుణా)

సుకృతములు - మంచికార్యములు

ఒప్పగింతురు ఏ - ఒప్పఁ జెప్పెదరా

ప్రకృతిని - మాయను

తెలిసి - తేలిసికొని

ఏగింతురు ఏ - పోఁగొట్టెదరా (కరుణా)

మనసారఁ గన - మనస్సునిండుగా

పూజింతురు ఏ - పూజచేసెదరా

మాటిమాటికిఁ - అప్పుడప్పుడు

యోజింతురు ఏ - తలఁతురా (కరుణా)

నిన్నుఁ - నిన్ను

కనులను - కన్నులచేత

కనఁ - చూచుటకు

కోరుదురు ఏ - ఆశపడుదురా

నవనిధులు - తొమ్మిది నిధులు

అబ్బినఁ - పొందినట్లయిన

స్వస్థులుకారు ఏ - స్వస్థచిత్తము కలవారలుకారా (కరుణా)

తమలోఁ - తమలోపల

మెలఁగుచుఁ - ఆత్మవిచారముచే సంచరింపుచు

ఉందువు ఏ - ఉందురా

తారకరూపునిఁ - సంసారమును తరింపఁజేయు దివ్య మంగళ విగ్రహుఁడవగు నిన్ను

కందువు ఏ - చూచెదరా (కరుణా)

అన్నిటఁ - సకలపదార్థములయందును

నీవు అని - నీ వున్నావని

పలుకుదువు ఏ - చెప్పెదరా

నీవు ఏ - నీవే

తానని - నేనని

కులుకుదువు ఏ-నీకును తనకునుగల సంబంధముచే సంతోషపడెదరా

(లోకులు ఏమియు చేయరని భావము) (కరుణా)

భాగవత ప్రహ్లాద హితా - భాగవతుఁడగు ప్రహ్లాదునకు మేలు చేయువాఁడా

భావుక త్యాగరాజనుత - మంగళకరుఁడగు త్యాగరాజుచే కొనియాడఁబడు వాఁడా

(కరుణా)

విశేషార్థము:—నిజదాసుల యిత్యాదులచే, 'శ్రుతిశ్చ భిన్నా స్మృతయశ్చ భిన్నా మహాఋషీణాం మతయశ్చ భిన్నాః। ధర్మస్య తత్త్వం నిహితం గుహాయాం మహాజనో యేన గతస్సపన్థాః' అనునటులు శ్రుతులు వేఱుగాను, స్మృతులు వేఱుగాను, మహాఋషులయభిప్రాయములు వేఱుగాను నున్నవి. ధర్మము జ్ఞానులచేతనే తెలియంగఁదగి దాఁచఁబడియున్నది. భగవదంతరంగులగు అట్టి భాగ

వతు లేమార్గమునఁ బోయెదరో అదియే మంచిత్రోవ. ఈమర్మ మెఱింగినవారలు కొలఁది జనులే. ప్రకృతికి లోఁబడి వృథా కాలక్షేప మొనర్చువార లెల్లరును ఇట్టి భగవత్తత్త్వ మెఱుంగఁ దలపెట్టెదరా? ఇందులకై యించుకైనను ఆశపడెదరా? 'మహాపద్మశ్చ పద్మశ్చ శంఖోమకరకచ్ఛపౌ ముకుందః కుంద నీలౌచ వర్చాశ్చ నిధయోనవ' అనునటులు కుబేరునియొద్దనుండు నవనిధులు లభించిన సంతోషింతురేగాని దాశరథియను సుగుణ నిధి లభించిన వారలకు సంతోషమగునా? మఱియు భగవంతుఁడు ప్రకృతితోడై యన్నిపదార్థములయందు నిండియున్నాఁడనియు, వాఁడే తానని చెప్పఁదగిన యెడఁబాయని నిత్యసంబంధము గలవాఁడని యెఱింగి యానందింతురా? అయ్యో? ఈజ్ఞాన మెక్కడ? లోకు లెక్కడ? 'సర్వగత్వాదనంతస్య సఏవాహమవస్థితః' అనునటులు పరమాత్మ యంతటను వ్యాపించి యున్నాఁడు. కావున నాయందునను గలఁడు. వానికి నేను శరీరముగ నుండుటచే వాఁడే నేనుగను ఉన్నాఁడను, అనునట్టి జ్ఞానము ప్రహ్లాదున కబ్బినది. కావుననే వానికి సకలబాధలనుండి తొలఁగించి యంతటిమేలు భగవంతుఁ డొనర్చినది. ఈ సూక్ష్మ మెఱుంగుటయే మోక్షమునకు మార్గమని త్యాగయ్యగారు సూచింపుచున్నారు.

నాధనామక్రియా రాగలక్షణము:—ఇది 15-వ మేళమైన మాయామాళవ గౌళయందు బుట్టినది. ఈ రాగమును 'నిసరిగమపధనీ - నిధపమగరిసని' అని నిషాదాంత్యముగ పాడుటయే సాంప్రదాయముగ నున్నది. శుద్ధ ఋషభ శుద్ధ మధ్యమ శుద్ధ ధైవతములు రాగచ్ఛాయా స్వరములు. ఆరోహణమునందు 'సరిమగమా' అనియును, అవరోహణమునందు 'నిధాపమాగరీసా' అనియును వాడినయెడల రాగచ్ఛాయ చక్కగా స్ఫురించును. ఈ రాగమునకును దీని జనక రాగమైన మాయామాళవ గౌళకున్ను గల వ్యత్యాసము అనుభవ వేద్యము. సాయంకాలమునందు పాడఁదగినది.

ఆరోహణము.	అవరోహణము.
స రి గ రి మ ప ధ నీ.	ని ధ ప మ గ రి స నీ.

సరిగరిసనీ - రిమగమ - పధనీ - నిధాపమా - గరీసనీ - మున్నగునవి రాగ రంజకములు.

ప. సారీమా ; - గామాపా ;	పాధాపామా	గా ; ; ;	‖
కరుణా ; - జ ల ధీ ;	దా . శర	థీ ; ; ;	‖

41

పాధాపామా - గా రీసారీ	గామాగారీ	సా ; ; ; ‖
క మ నీ . - యా. నన	సు గు ణ ని	ధీ ; ; ; ‖
పాధా - నీ ; ధాపాసామా	,,	,, ‖
క మ - నీ ; యా. న న	,,	,, ‖

(ఇతర చరణములును ఇదే మాదిరిగా పాడుకొనవలయును.)

అవతారిక:—ఇందు త్యాగయ్యగారు తాము పూజించు శ్రీరామ పరివార పట్టాభిషేక విగ్రహములను దాయాదులు వీరి వైభవమును జూచి దోర్వఁజాలక కావేరిలోఁ బడవేయఁగా, శ్రీరాములను బాసి క్షణ మొక యుగముగఁ గడపుచు, కంటికి కడివెఁడు నీరుగార నేడ్చుచు, కావేరి యందు ఒక సంవత్సరకాలము గాలించుచుండఁగా, 'తాసామావిరభూచ్ఛౌరిస్స్మయమానముఖామ్బుజః' అనునటులు అలనాఁడు చెట్టుగుట్టలను పట్టుకొని వెదకిన గోపికలకు గోపాలకృష్ణుఁడు ప్రత్యక్షమైనచందముగ తనకు తటాలున సేవ సాదించఁగా నమస్కరించి రామా! చుట్టుప్రక్కల

అఱక్రోసుదూరము, ఒకఁడైన నాప్తుఁడు ! లేక శత్రుమండలిలో చిక్కి నిన్నుఁ బాసినదే గాక నీ కైంకర్యములను విడనాడి అయోగ్యత కాకరముగ నున్న నాయందు కరుణించి నాకెట్టు దొరకితి వో యని భ్రమనుపడి కొంతసేపటికి తెలివి తెచ్చుకొని వెనుకటి కష్టములను దలఁచుకొని కీర్త నమురూపముగఁ బాడుచున్నారు.

(62) వసంత - ఆది.

ప. ఎట్ల దొరకితివో రామ తన (కె)

అ. చుట్టర గడియ త్రోవకు నాదు - పట్టభిమానము లేకుండఁగ (ఎ)

చ. పాదమహిమయో పెద్దలయాశీ - ర్వాదబలమో సుస్వరపు

నాదఫలమో త్యాగరాజ - ఖేదహర శ్రీనాథ తన (కె)

ప్రతిపదార్థము.

చుట్టు - చుట్టుప్రక్కల

అరగడియ త్రోవకు - అరగడియసేపు పోదగినమార్గ ములోపల

(చుట్టుప్రక్కల అరక్రోసుదూరము)

నాదుపట్టు - నావిషయమున

అభిమానము - ప్రీతి

లేకుండఁ గఁ - ఎవ్వరికిని లేకుండఁగా
రామ - రామా
తనకుఁ - నాకు
ఎట్టు అ - ఏవిధముగానే
దొరికితివి ఓ - చిక్కితివో
పాదమహిమయో - నీపాదముల ప్రభావమో
పెద్దల ఆశీర్వాద బలమో - భాగవతుల మంగళాశాసన బలమో

సుస్వరపు నాదబలమో - మంచిస్వరముగల సంగీత ధ్వని బలమో
త్యాగరాజ ఖేదహర - త్యాగరాజుయొక్క దుఃఖమును బోఁగొట్టినవాఁడా
శ్రీనాధ - లక్ష్మీపతీ
తనకుఁ - నాకు
ఎట్టుదొరికితివి ఓ - ఎటుల దొరికితివో

విశేషార్థము:—ఒక జీవునియందు భగవంతునికి దయ గలిగి దర్శన మిచ్చుటకు వాని నిర్హేతుక కృపయనునది సిద్ధముగ నుండఁగా మన బుద్ధిచే మన మనేక కారణముల నూహించుచున్నాము. 'ధనం మదీయంతవ పాదపంకజమ్' అనుసటులు వాని పాదములు భాగవతుల సొత్తుగను, ఆచార్య స్థానముగను ఉండుటచేత నీభక్తుని కటాక్షించుటకు భగవంతుని పాదములే భగవంతుని పురికొల్పి వెంటఁ బెట్టుకొని వచ్చి దర్శన మిప్పింపఁజేసెనా యనియు, లేక పెద్దల యాశీర్వా

దముచే భగవద్దర్శనము లభించెనా యనియు, లేక చక్కని స్వరములతో తంబుర మీటి పాడు భక్తులపాట వినుటకై భగవంతుఁడు తానుగనే వచ్చెనా యనియు, ఇట్లు పెక్కు తెఱంగుల శంకించనై యున్నదని భావము.

వసంత రాగలక్షణము:—ఇది 15-వ మేళమునందు బుట్టినది. షాడవరాగము. ఆరోహణమునందు 'సగమధని' అను ఔడవ ప్రయోగమే విశేషముగఁ గనఁబడుచున్నది. 'సరిగమ' అని కొందఱిమతము. ఈరాగమునందు పంచమము నుపయోగింపవలయునని మఱికొందఱి మతము. అంతర గాంధార కాకలీ నిషాదములును చతుశ్శ్రుతి ధైవతమును రాగాచ్ఛాదనా స్వరములు. ఈ రాగమునకు లక్షణప్రకార ముండవలసిన శుద్ధ ధైవతము, 'మధమ' అను ప్రయోగమునందు మాత్రము గనఁబడుచున్నది. తదితర ధైవతములు చతుశ్శ్రుతి ధైవతములే. మంద్రస్థాయి ధైవతమునకు దిగువ ఈరాగము సంచరింపఁదగదని తెలియుచున్నది. ఎల్లప్పుఁడును గానము సేయఁదగినది.

ఆరోహణము.	అవరోహణము.
స గ మ ధ ని స.	స ని ధ మ గరి స.

ప. ; * గమనిధమా - గాగరి - గమధమ	గరిసా ; - సని	సాగా - గాగరి	‖
; * ఎ . ట్టి . . - దొర . - కి . తి .	వో . ; - రా	. మా - త న.	‖
రిస * గమనినిధమ - మా ; మగగరి - గమధమ	గరిసా ; - సని	సాగా - గమధమ - గమగరి	‖
. . * కెట్టి . . . . - దొ ; ర . . . . - కి . తి .	వో . ; - రా	. మా - త . . . . - న. . .	‖
సా * గమ-గమధామధనీ-నినిధమ-గమగరి-సాగాగమధమ	గరీ-సా;-సని	,,	‖
. * కె -ట్టి . . . . . దొ . . -ర . . . - కి . తి . . .	వో. . - . ;-రా.	,,	‖
సా * సనిదధమా - గమగరి - గమధమ	గరిసా ; - ;	; ; - ; ;	‖
. * కె .ట్టి. . - దొ.ర. - కి . తి .	వో . ; - ;	; ; - ; ;	‖
అ. ; * మమగామా - ధానీసాసా	; - స నీరిసా	సనిధనిసని - ధని	‖
; * చుట్టి . . - ర గ డియు	; - త్రో.వ ను	నా. . . . -డు.	‖

ధమ * ,, | ; - గ రిసిసిని | ధనిసినిధని - ధమ ||
. . * ,, | ; - త్రో. వకు | నా. . . . - దు . ||

గమ * మగమా , మ - గమధమ - ధానీ | సా - సినిధనిసిని | ధనిధమగమగరి ||
. . * పట్టి . , భి - మా . . - న ము | . - లే. . కుం. | డ. . . గ . . . ||

సా *
. * (ఎట్టి దొరకితివో)

చ. ; * ధామాగా - గామాదాధా | ; - ధా,మగా | గా ; గరిగా ||
; * పా . ద - మహిమయో | ; - పె, ద్దల | యా ; శీ . . ||

; * మాధామాగారీసాన్నీ | ; - సాన్నీపా | గా ; మా ; ||
; * ర్వా . దబలమో. | ; - కు . స్వ | ర ; పు ; ||

; * ధా ; మాధానీసా ; | ; - గారిసా | నీధానీసా ||
; * నా ; డ ఫలమో ; | ; - త్యా. గ | రా. . జ ||

; * సో ; నీధానీస్సానీ	; - ధనిధామా	గామాగారి	‖
; * ఖే ; దహరశ్రీ .	; - నా . థ	త . న .	‖

సా *
. * (కట్ట దొరకితివో)

అవతారిక:—ఇందు, అయ్యగారు శ్రీరామా! నేను నీ గుణానుభవము మాత్రమును చేయుచున్నవాఁడను. కర్మానుష్ఠానము లేమియు నెఱుఁగనివాఁడను, నన్ను కాపాడవలయు ననుచున్నారు.

(63) చక్రవాకము - రూపకము.

ప. సుగుణములే చెప్పుకొంటి - సుందర రఘురామ (సు)
అ. వగ లెఱుంగ లేక యిటు - వత్తు వనుచు దురాశచే (సు)
చ. స్నానాది సుకర్మంబులు - దానాధ్యయనంబు లెఱుఁగ (సు)
శ్రీనాయక క్షమియింపుము - శ్రీత్యాగరాజనుత (సు)

ప్రతిపదార్థము.

సుందర రఘురామా - అందగాడవగు శ్రీరామా
వగ లెఱుంగలేక - నిన్నుపాసించెడు మార్గమును తెలిసి కొనఁజాలక
ఇటు - ఇక్కడకు
వత్తువు అనుచున్ - నీవు వత్తువని
దురాసచేన్ - పేరాసచే
సుగుణములు ఏ - నీదు సద్గుణములనే
చెప్పుకొంటిన్ - కీర్తించుచుంటిని
శ్రీనాయక - లక్ష్మీనాథ
స్నానాది సుకర్మంబులు - స్నానాద్యనుష్ఠానములను
ధానాధ్యయనంబు లెఱుంగన్ - దానములు వేద పఠ నంబులు మున్నగువానిని ఎఱుంగను
శ్రీత్యాగరాజనుత - త్యాగరాజుచే కొనియాడఁబడిన శ్రీరామా
క్షమియింపుము - మన్నింపుము
(సుగుణములే)

విశేషార్థము:—'వర్ణాశ్రమాచారవతా పురుషేణ పరః పుమాన్ । విష్ణురారాధ్యతే పన్థా నాన్యస్తత్తోషకారకః' అనఁగా, మనుజులు వారివారి వర్ణాశ్రమ ధర్మములను క్రమంబున ననుష్ఠించుచు భగవద్ధ్యానము చేయవలయును. అట్లు చేయఁబడెడి యుపాసనవలననే భగవంతుండు తృప్తి నొందుచున్నాఁడు. మఱియు బ్రాహ్మణ కులమునందుఁ బుట్టినవాఁడు, 'స్వాధ్యాయాన్మా ప్రమదః' అనునటులు వేదాధ్యయనమునుచేసి, యజన, యాజన, అధ్యయన, అధ్యాపన, దాన, ప్రతిగ్రహ

ష్ఠములను యథాశాస్త్రముగ ననుష్ఠించియే కావలయునని శాస్త్రములు మొఱపెట్టుచున్నవి. అదియు నుంగాక, స్నానమాదిగాఁ గలిగిన సమస్తకర్మములును భగవదనుభవమునకు సాధనములుగ నున్నవని ప్రాజ్ఞులు నుడువుచున్నారు. వర్ణాశ్రమ ధర్మము నతిక్రమించుటచే, గలుగు దోషములు పెక్కులు గలవు. ఆశ్రమ ధర్మములను క్రమంబున ననుష్ఠింప వలయునేని దినమంతయు అందులకే సరిపోవు నేగాని భక్తి సలుపుట కెంతమాత్రము సమయము గలుగదు. భగవద్భావ మోహాముచే నిండు కొన్నియున్న శ్రీత్యాగయ్యవంటి మహనీయులకు ఆశ్రమధర్మంబులను అనుష్ఠించుటయు వారు సలుపుచున్న తైలధారవంటి భక్తికి బాధకముగ నుండవచ్చును, అందుచే కర్మానుష్ఠానములు సాంగోపాంగముగ నెఱవేఱక యుండవచ్చును. ఈ కారణములచే అయ్యగారు, శ్రీరామా! నాకు నీయందుఁ గల మితిలేని అనురాగముచే సదా నీదు సుగుణములను కీర్తించుచున్నవాఁడను. నాయాశ్రమ ధర్మము ననుసరించి నేఁ జేయవలసియుండు వేదాధ్యయనము, స్నానాద్యనుష్ఠానములు మున్నగువానిని సాంగోపాంగముగఁ జేయక యపరాధినై యుండవచ్చును. అట్టి నాతప్పులను మన్నించి నన్ను కాపాడవలయునని నైచ్యానుసంధానము చేయుచున్నారు.

చక్రవాక రాగలక్షణము:—ఇది పదియారవ మేళకర్త. సర్వస్వర సంపూర్ణ గను వరిక రక్తిరాగము. శుద్ధ ఋషభ కైశికి నిషాదములు ముఖ్యమైన జీవస్వరములు. ఎల్లప్పుడును పాడం దగినది.

ఆరోహణము.

స రి గ మ ప ధ ని స.

అవరోహణము.

స ని ధ ప మ గ రి స.

ప. ప ధనీ	ధా - పామపధా ‖	; - గా	మాగారీసా ‖
సు.గు	ణ - ములే . . ‖	; - చె	ప్పుగొంటి ‖
రీసా	రిగాగారీ ‖	గా ;	; ; - గమపమ ‖
సుం	దర రఘు ‖	రా ;	; ; - మ . . . ‖
2. ప ధనీ	ధా - పామపధప ‖	; - మా	గాగారీసా ‖
సు.గు	ణ - ము లే. . . ‖	; - చె	ప్పుకొంటి ‖
రీసా	రీగాగారీ ‖	గా ;	; ; - గమపమ ‖
సుం	ద ర రఘు ‖	రా ;	; ; - మ. . . ‖

3\. ప ధనీ | ధనిస్సా - నిధపధ || నిధ - పా | మాగారిసా ||
సు.గు | ణ. ము - లే. . . || . . - చె | ప్పుకొం టి ||

రిగరీ | గమగా - మపమా || పనిధని | పధపధ - మపామ ||
సుం. | ద . ర - ర . ఘు || రా . . | . . . . . - మ . . ||

4\. ప ధనీ | ధానీసారిస - నిధపధ || నిస - నిధ | పమగారిసా ||
సు.గు | ణ . ము . . . - లే. . . . || . . - చె. | ప్పు.కొంటి ||

సనిధని | సరిగమపాధా || నిసరిస | నిధ - నిసనిధపమ ||
సుం . . | ద. ర . గ ఘు || రా. . . | . . - మ. . . . . ||

5\. ప ధనీ | ధానీసారిస - నిధపధ || నిస - నిధ | పమగారిసా ||
సు.గు | ణ . ము. . - లే. . . || . . - చె. | ప్పు.కొంటి ||

సనిధని | సరిగమ - పధనిస || నిసరిస | నిధ - నిసనిధపమ ||
సుం . . | ద. ర . - ర . ఘు || రా. . . | . . - మ. . . . . ||

6. పధనీ	ధా - పామపధా	; - గా	మాగారీసా
సు.గు	ణ - ములే , .	; - చె	ప్పు . కొంటి
రీసా	రిగాగారీ	గా ;	మగా , - రిసా ,
సుం	దర ర ఘు	రా ;	. . . , - మ. ,
అ. నీధా	నీ సా ; నీ	రీసా	రీసా - నీ సా
వ గ	లెలుం ; గ	లే .	క . - యిటు
,,	నీసా ; రీ	గామా	గారీసనిసా
,,	లెలుం ; గ	లే .	క .యి. టు
,,	నీ సా ; నీ	రీ ;	సారీ - సా రీ
,,	లెలుం ; గ	లే ;	క . - యిటు
గా ;	మగ - రిససనిధా	పాధని	సా నీ - నిధపమ
ర ;	త్తు . - వ . ను. చు	దురా.	. శ - చే. . .

చ. మా ;	| మా ; మామా	‖ మాగా	| గరిరి - రి సా	‖
సా ;	| నా ; ది సు	‖ క .	| ర్మం - బులు	‖
	,,	‖ గమపధ	| నిధపమ - గరిసా	‖
	,,	‖ క . . .	| ర్మం . - బు.లు	‖
	,,	‖ మాగా	| గరిరి - రి సా	‖
	,,	‖ క .	| ర్మం - బులు	‖
నీ ;	| పానీ - ధా;పా	‖ ధా ;	| నీ - సాసాపా	‖
దా ;	| నా . - ధ్యయ	‖ నం ;	| బు - లె లుంగ	‖
నీ ;	| ధానీసానీ	‖ రీసా	| రీసా - నీ సా	‖
శ్రీ ;	| నా . యక	‖ క్షమి	| యిం - పుము	‖
	,,	‖ గాగా	| మగరి - సనిసా	‖
	,,	‖ క్షమి	| యిం, - పుము	‖

	,,	రిస్తా	రీ ; - స్తాక్రీ
	,,	క్షమి	యిం; - పుము
గా ;	షంగరిసనీధా	పాధని	స్తా - నీనిధపమ
శ్రీ ;	త్యా . . . x	రా . .	జ - వినుత .

అవతారిక:—ఇందయ్యగారు, శ్రీరామా! నీ వెంతటి దయాశాలివైనను నీకృప తలయెత్త నీయకుండునట్లు నాపాపములు కొండవలె నున్నవే యని విచారపడుచున్నారు.

(64) చక్రవాకము - త్రిపుట.

ప. ఏటులు బ్రోతువో తెలియ - దేకాంతరామయ్య (ఏ)

అ. కటకట నా చరితము - కర్ణకఠోరమయ్య (ఏ)

చ. పట్టిగొడ్డురీతి - భక్షించి తిరిగితి, పుట్టులోభులను - పొట్టకై పొగడితి
దుష్టులతోఁ గూడి-దుష్కృత్యములు సల్పి, ¶అట్టుపడిన త్యాగ-రాజునిదయబ్రో (ఏ)

¶ 'అట్టుచేసి' అని యొకపాఠము.

ప్రతిపదార్థము.

ఏకాంతరామయ్య - అంతరంగుఁడవైన శ్రీరామచంద్రా
కటకటా - అయ్యయ్యో
నాచరితము - నాకథ
కర్ణకఠోరమయ్యా - విననొల్లనిదయ్యా
ఎటులు - ఏవిధముగ
ప్రోతువో - కాపాడెదవో
తెలియదు - ఎఱుకపడదు
పట్టిగొడ్డురీతిఁ - దొంగగొడ్డువలె
భక్షించి - తిని
తిరిగితిఁ - సంచరించితిని
పుట్టులోభులను - జన్మము మొదలు లోభులైనవారిని
పొట్టకై - పొట్టకుఁగా
పొగడితిఁ - కొనియాడితిని
దుష్టులతోఁ - దుర్మార్గులతోడను
కూడి - చేరి
దుష్కృత్యములు - చెడుకార్యములు
సల్పి - చేసి
అట్టుపడిన త్యాగరాజునిఁ - అల్లరిపడిన యీ త్యాగరాజును
దయతోఁ - కృపతో
(ఎటులుప్రోతువో - ఎట్లుకాపాడుదువో)

విశేషార్థము:— శ్రీరామా! నీవు నాకు చాల అంతరంగుఁడ వగుటచే ఏకాంతముగ విన్నవింపుచున్నాను. నీ వన్ననో నన్ను కటాక్షింపఁ బూనియున్నావు. శాస్త్రమర్యాదానుసారము

కటాక్షించవలసి యుండును. నే నన్ననో, మహాపాపిని, 'యదుద్యదఘలేఖనాకలనజగ్రదగ్రాంగుళీమిళత్ప్రకరలేఖనీముఖవిఘూతపీతోద్యమాః । అలం కిల లలజ్జిరే సపది చిత్రగుప్తాదయస్స ఏష పతితాగ్రణీస్స దయరక్షదక్షోసిచేత్' అనునటులు దొంగగొడ్డువలె తిని తిరిగి ధనాశాపరుడనై చేయరాని దుష్కార్యములనుచేసి సంపాదించిన పాపముల లెక్కను వ్రాయుటకు చిత్రగుప్తుడు మొదలగు లేఖకు లెల్లరును వ్రాయజాలక విఱిగిన కలములు గలవారలై యున్నారు. నా చరిత్ర మిటులు కర్ణకఠోరముగ నున్నది. ఈవిషయమున నీ వెట్లు కాపాడదలచి యున్నావో తెలియదు. కేవలముకృపతో చట్టమును మీఱి సమర్థుడవై కాపాడవలసినదే గాక వేఱొక యుపాయము లేదని అయ్యగారు విన్నవించుచున్నారు.

స. ; ; * స రి	గా ;	మా ; ‖	పామా ;	పాధప	ధా ; ‖
; ; * ఎటు	లు ;	ప్రో ; ‖	తువో ;	తె లి.	య ; ‖
ధనిసాం	నిసనీ	ధాపా ‖	పమధపామ	మగరిస	రీ ; ‖
దే .	కాం.	త . ‖	రా... .	మ ...	య్యా ; ‖

48	; ; * స రి	గా ;	మా ;	పామా ;	పమధప	ధా ;
	; ; * ఎటు	లు ;	ప్రో ;	తు వో ;	తె. లి.	య ;
	ధనిసీరీసీని	ధనిసీని	ధాపా	పధనిధపమ	పధపమ	గమగరి
	దే.... .	కాం. .	త .	రా....	మ...	యా్య.
	పా , ని * స రి	గా ;	మా ;	మధ-పమమా	పమధప	ధా
	. , . * ఎటు	లు ;	ప్రో ;	తు. - వో .	తె. లి.	య
	ధనిసీరీగీరీ	సీసీనిధ	నిధపమ	గమపధనిసీ	సీనిని ధ	ధపపమ
	దే.... .	కాం. .	త...	రా.... ,	మ...	యా్య.
	గరిసని * స రి	గా ;	మా ;	పమపమమా	పమధప	ధా ;
	.... * ఎటు	లు ;	ప్రో ;	తు. వో .	తె. లి.	య ;
	ధనిసీరీగీమీ	గీరీసీని	ధనిసీరీ	గమపధనిసీ	రీసీనిధ	పమగరి
	దే.	కాం. .	త. . .	రా.	మ . . .	యా్య.

సా , ని *
. , . * (ఎటులు)

అ. ; ; * పని |ధా ; పమపా | ధా ; ‖ ధానీ ; | గీరీ | సా ; ‖
; , * కట | క ; ట . . | నా ; ‖ చ రి ; | త . | ము ; ‖

ధనిసా | సనిధా | నిధపా ‖ పధనిధపమ | గమపమ | గమగరి ‖
క . | . ర్ణ . | క. . ‖ శ్రీ. .ర . | మ. . . | య్యా. ‖

సా , ని *
. , . * (ఎటులు)

చ. ; ; * పా | పా ; | పమపా ‖ మగాపమా | గారీ | రి ; ‖
; ; * ప | ట్టి ; | గో. . ‖ . . . డ్డు | రీ . | తి ; ‖

; ; * గా | గారీ | రి ; ‖ సాసనిధా | నీ ; | సా ; ‖
; ; * భ | క్తిం | చి ; ‖ తి రి. . | గి ; | తి ; ‖

; ; * పా | పా ; | మా ; || మగాపమా | గారి | రి ; ||
; ; * ప్ర | ట్టు ; | లో ; || . . భు . | ల . | ను ; ||

; ; * సరి | గా ; | మా || పాపమగా | మా ; | పా ; ||
; ; * పొ. | ట్టి ; | కై || పొగ . . | డి ; | తి ; ||

; ; * ధా | ధా ; | పమమా || ధానీ ; | గారీ | సా ; ||
; ; * దు | ట్టు ; | ల . . || తో . ; | గూ . | డి ; ||

; ; * ధని | సా ; | సనిధా || ధనిసరిసని | ధా ; | పా ; ||
; ; * దు. | ష్కృ; | త్య . . || ము . . . . | స ; | ల్పి ; ||

; ; * ధని | సరిగా | రిససా || సనిధానీ | ధా ; | నిధపా ||
; ; * అ. | ట్టు. . | ప . . || డి . గ . | త్యా; | . . గ ||

పా ; మా | పధనిధ | పమమా || గమపధనిధ | పమగమ | ప మగరి ||
రా ; . | జు . | ని . . || ద . య . . | . . . . | తో . . . ||

సా , ని *
· , · * (ఎటులు)

అవతారిక:—ఇందు త్యాగయ్యగారు 'మాతాచ కమలాదేవీ। పితా దేవో జనార్దనః। బాంధవా విష్ణుభక్తాశ్చ స్వదేశం భువనత్రయమ్' అనునటులు ప్రపన్నునకు తల్లి లక్ష్మీదేవి, తండ్రి శ్రీమన్నారాయణుఁడు, బంధువులు విష్ణుభక్తులు. ఈ న్యాయముచే స్వర్గ మర్త్య పాతాళములు మూఁడును స్వదేశము తే అనునటులు తనతల్లి తండ్రి బంధువులు మొదలైన వారిని సీతా, రాముఁడు, రామభక్తులుగా నిరూపించుచున్నారు.

---

(65) లలిత - రూపకము.

ప. సీతమ్మ మాయమ్మ - శ్రీరాముఁడు మాతండ్రి (సీ)

అ. వాతాత్మజ సౌమిత్రి - వైనతేయ రిపుమర్దన
ధాతృ భరతాదులు సో - దరులు మాకు ఓమనసా (సీ)

చ. పరమేశ వసిష్ఠ పరా - శర నారద శౌనక శుక
సురపతి గౌతమ లంబో - దర గుహ సనకాదులు
ధర నిజభాగవతాగ్రే - సరు లెవరో వారెల్లరు
వర త్యాగరాజునకుఁ - బరమబాంధవులు మనసా (సీ)

ప్రతిపదార్థము.

సీతమ్మ - సీతాదేవి
మాయమ్మ - మాతల్లి
శ్రీరాముఁడు - శ్రీరాములవారు
నాతండ్రి - మా నాయన
ఓమనసా - ఓమనస్సా
'వాతా. . .దరులు'
వాతాత్మజ - ఆంజనేయుఁడు
సౌమిత్రి - లక్ష్మణస్వామి
వైనతేయ - గరుత్మంతుఁడును
రిపుమర్దన - శత్రుఘ్నుఁడును
ధాత - బ్రహ్మయును
భరతాదులు - భరతుఁడు మొదలైనవారును
సోదరులు - తోడఁబుట్టినవారలు
సోదరులు - కూడఁబుట్టినవారలు
'పర. . .కాదులు'
పరమేశ - శివుఁడును

వసిష్ఠ - వసిష్ఠుఁడును
పరాశర - పరాశరుఁడును
నారద - నారదుఁడును
శౌనక - శౌనకుఁడును
శుక - శ్రీశుకుఁడును
సురపతి - ఇంద్రుఁడును
గౌతమ - గౌతముఁడును
లంబోదర - వినాయకుఁడును
గుహ - కుమారస్వామియును
సనకాదులు - సనకుఁడు సనందనుఁడు మొదలగు వారలును
ధరఁ - భూమియందు
నిజభాగవతాగ్రేసరులు - స్వీయులగు భాగవత శ్రేష్ఠులు
ఎవరు ఓ - ఎవరు గలరో
వారు ఎల్లరుఁ - వార లందరును
వర త్యాగరాజునకుఁ - శ్రేష్ఠుఁడగు త్యాగరాజునకు
ఓ మనసా - ఓ మనస్సా
పరమ బాంధవులు - ముఖ్యులగు చుట్టములు

లలిత రాగలక్షణము:—ఇది 17-వ మేళమైన సూర్యకాంతములో జన్యము. 15-వ మేళములోఁ బుట్టినదని కొందఱివాక్యము. షాడవరాగము అంతరగాంధార శుద్ధ మధ్యమ చతుశ్శ్రుతి ఋషభములు రాగచ్ఛాయాస్వరములు. పంచమము వర్జ్యము. ఉదయమున పాడుకొనవలయును.

ఆరోహణము.
స రి గ మ ధ ని స.

అవరోహణము.
స ని ధ మ గ రి స.

ప. 1-2.	సా ;	| ; - రీగామా	‖ గామా	| గా - రిసాని	‖
	సీ ;	| ; - త . మ్మ	‖ మా .	| . - య. మ్మ	‖
		,,	‖ గ మధా	| మా - గరిసాని	‖
		,,	‖ మా. .	| . - య. మ్మ	‖
2-3.	సాని	| సా - రీగామా	‖ గమధని	| సని - ధమగరిసని	‖
	సీ .	| . . - త . మ్మ	‖ మా. . .	| . . - య. . .మ్మ	‖
		,,	‖ ధ నిసరి	| సని - ధమగరిసని	‖
		,,	‖ మా. . .	| . . - య. . .. మ్మ	‖
5.		,,	‖ గ మధా	| మా - ధనిసానీ	‖
		,,	‖ మా . .	| . - య . మ్మ	‖
	; - సా	| సా ; - సానీ	‖ ధనిధా	| మా - గమగరిసని	‖
	; - శ్రీ	| రా ; - ముడు	‖ మా .	| . - తం. . .డ్రి.	‖

సాన్ని̣	సా - రిగామా	గమధా	మా - ధనిసి̇ నీ
సీ .	. - త . మ్మ	మా. .	. - య. మ్మ
; - ధని	సి̇రి̇గా - రి̇సి̇ నీ	ధనిధా	మా - గమగరిసని̣
; - శ్రీ.	రా. . - ము. డు	మా .	. - తం. . . .డ్రి
అ. ; ✻ ధ ని	ధా - మాగామా	ధానీ	సా̇ ; సా̇సా̇
; ✻ వా.	తా - . త్మ జ	సా .	మి ; త్రి .
; - ధా	నీ - సా̇ ; నీ	ధా నీ	దాధా - మాగా
; - దై	న - తే ; య	రి పు	మ . - ర్ద న
; ✻ మా	; - మాగామా	గామా	ధానీసా̇ ;
; ✻ ధా	; - త భ ర	తా .	దు లుపో ;
సా̇సా̇	సి̇ని - ధనిధామా	నీధా	మా - గమగరిసని̣
ద రు	లు. - మా. ను .	ఓ .	మ - న . స. . .

44

చ. ; * మమ	మా ; - మామా	మా ;	మామాగా ;
; * పర	మే ; - శ వ	సి ;	ష్ఠ ప రా ;
; - గమ	ధనిసని - ధామా	మా ;	గారిసాస్ని
; - శ ర	నా . . - ర ద	శౌ ;	న క శు క
; * గమ	గారిసా ;	సాసా	సారిసన్ని ;
; * సుర	ప తి గౌ ;	త మ	లం . బో ;
సారి	గామాగామా	ధామా	గా ; రి సా
దర	గు హా స న	కా .	. ; దులు
; * ధని	ధా - మగమా ;	ధానీ	సాం ; సాంని
; * ధర	ని - జ . భా ;	గ వ	తా ; గ్రే .
; * ధ ని	సాంసాంసాంనీ	ధానీ	ధనిధామాగా
; * సరు	శి వ రో.	వా .	రె. . ల్ల రు

;	*	మా	| మామాగామా	‖ ధా ;	| ; - నీస్తాస్తా	‖
;	*	వ	| ర త్యా . గ	‖ రా ;	| ; - జున ను	‖
;	*	సస	| స్తా - సనిదాధా	‖ నినిధా	| మా - గమగరిసని	‖
;	*	బర	| మ - బాం. ధ	‖ వు లు	| మ - న . స...	‖

అవతారిక:—ఇందు త్యాగయ్యగారు క్షణమైన విడనాడక సేవించు సీతాలక్ష్మణాదులు గూడ ఎన్నఁడును జూడని క్రొత్తవస్తువును జూచినటులు వినోదము నొందుచు సేవించు శ్రీరామచంద్రుని ముఖమండలమును దివ్యమంగళ విగ్రహమును సేవింప నాసగొనుచున్నారు.

(౬౬) కళావతి - ఆది.

ప. ఎన్నఁడు చూతును - ఇనకులతిలకా ని (న్నె)

అ. పన్నగశయన - భక్తజనావన - పున్నమచంద్రుని - బోలు ముఖమును (ఎ)

చ. ధరణిజా సౌమిత్రి భరత రిపుఘ్న వా-నర యూథపతి వరాంజనేయులు
కరుణను ఒకరికొకరు వర్ణింప నా-దరణను బిలుచు నినుఁ ద్యాఁగరాజార్చిత (ఎ)

ప్రతిపదార్థము

ఇనకులతిలకా - సూర్యవంశమునకు తిలకము వంటివాఁడా
పన్నగశయనా - ఆదిశేషునిపైని బవ్వళించినవాఁడా
భక్తజనావనా - భక్తులను కాపాడువాఁడా
పున్నమచంద్రునిబోలు ముఖంబును-పున్నమనాఁటి చంద్రునివలె అహ్లాదము గలిగించు నీముఖమును
ఎన్నఁడు - ఎప్పుఁడు
చూతునో - సేవించెదనో
త్యాగరాజార్చిత - త్యాగరాజుచే పూజింపఁబడు రామా
'ధరణిజ...లు'
ధరణిజ - సీతయు
సౌమిత్రి - లక్ష్మణుఁడును
భరత - భరతుఁడును
రిపుఘ్న - శత్రుఘ్నుఁడును
వానరయూథపతి - సుగ్రీవుఁడును
వరాంజనేయులు - శ్రేష్ఠుఁడగు ఆంజనేయుఁడును
కరుణను - ప్రేమచేత
ఒకరికొక రొకరు - ఒకరితో నొకరు
వర్ణింపగ - వర్ణింపగా
ఆదరణగ - ప్రీతితో
పిలుచు నినుగ - పిలచునట్టి నిన్ను
ఎన్నఁడు - ఎప్పుడు
చూతునో - చూతునో

విశేషార్థము:—ధరణిజ, ఇత్యాదులచే శ్రీరాముఁడు తనకు పరమాంతరంగులగు వారితోఁ జేరి సరసల్లాపము లాడునపుడు అట్టి భగవద్భాగవత గోష్ఠికి తాను సపర్యలు చేయుచు వారిలో

తా నొక్కఁడుగ కలసిమెలసి యుండవలయుననియు, మఱియు సీతాలక్ష్మణాదులు, 'ఇయదైశ్వర్యం ఈదృశ స్వభావ మితి పరిచ్ఛేత్తు మయోగ్యే' అనునటులు ఈ రామచంద్రుని ఐశ్వర్యమును గాని స్వభావమునుగాని, మహిమనుగాని, ఇంతమాత్రమని చెప్పుటకు నెవరికి శక్యమనిన, 'మతిక్షయా న్ని వర్తంతే న గోవిందగుణక్షయాత్' అనునటులు అసంఖ్యేయములై తమబుద్ధికి గోచరింప నందున వర్ణించుటకు నతీతములై యున్న భగవంతుని కళ్యాణగుణములను వారివారి శక్తి కొలఁది వర్ణించుచు, 'అహమన్నాదః' అనునటులు నే నానంద మనుభవించుచున్నానని చెప్పుచుండఁగను, ఇట్లే భగవంతుఁడును, 'అహమన్నాదః' అనునటులు నేను నానందము ననుభవించుచున్నానని చెప్పుచుండఁగను, విని అట్టిస్థితికి తాను పాత్రుఁడు కావలయుననియు అయ్యగారు కోరుచున్నారని భావము.

ఇందు మోక్షావస్థను సూచించుచున్నారని స్వాపదేశము.

కళావతి రాగలక్షణము:—ఇది 16-వ మేళమైన చక్రవాకములో పుట్టినది. ఔడవ వక్ర షాడవ రాగము. శుద్ధ రిషభ అంతర గాంధార శుద్ధ మధ్యమములు రాగచ్ఛాయాస్వరములు. ఎల్లప్పుడును పాడఁదగినది. నిషాదము వర్జము.

ఆరోహణము.	అవరోహణము.
స రి మ ప ధ స.	స ధ ప మ గ స రి స.

ప. ;	*	రీ , మగా - సా రీ , రిసా	| ; - సరీమపా	| దధపమ - గ సరీ	‖
;	*	ఎ, న్నఁడు - చూ. , తునో	| ; - ఇనకు ల	| తి. ల . - కాని	‖
;	*	సరిపమా - గసరీ , - రీసా	| ; - రిమాపధా	| ,,	‖
;	*	నెన్నఁడు - చూ. , - తునో	| ; - ఇన కుల	| ,,	‖
;	*	,,	| ; - దదాదధా	| దధపమ-పాధపమాపమ	‖
;	*	,,	| ; ఇ న కు ల	| తి . ల . - కా. . . . ని	‖
గసరి	*	,,	| ,,	| పాధప - మాపమ - గామగ గస	‖
...	*	,,	| ,,	| తి . . - ల . . - కా. . - ని.	‖
సరి	*	,,	| ; - రిమాపధా	| సధపమ - గ సరీ	‖
,,	*	,,	| ; - ఇన కుల	| తి . ల. - కా . ని	‖

; *

; * (ఎన్నడు చూతునో)

అ. ; * పధాపధా - సాసా రీ ; | ; - సరీమగా | సరిగమ - సరిసా ||

; * ప . న్న గ - శ యన ; | ; - భ_క్త . జ | నా. . . - వ . నా ||

; * దదాదధా - పధపమప - ధసా | ; - ధా , పమా | పమగా , - స రీ ||

; * పు . న్నమ - చం. . . - ద్రుని | . - బో , లుము | ఖం . , - బును ||

; * దదాదధా - పాధపమాపమ - పధసా | ; - ధా , పమా | పాధప - మాపమ - గసరీ ||

; * పు . న్నమ - చం. . . . . - . ద్రుని | ; - బో , లుము | ఖం . . - . . . - బు.ను ||

; *

; * (ఎన్నడు చూతును)

చ. ; * పపా - పపా-దాధా - పాపా | ; - మమాగసా | సారీ మా; ||

; * ధగ - ణిజా - సౌ. - మి త్రి | ; - భ రత రి | పుఘ్నవా ; ||

; * మగా సరీ - మామాగాసా | ; - సాధాసా | రీ ; మాగా ||
; * నర యూ - ఛ పతివ | ; - రాం. జ | నే; యులు ||

; * పధాపధా - సాసాకీ ; | ; - సకీమగా | సరిమగి - సరిసా ||
; * కరు ణను - ఒకరి ; | ; - కొకరు వ | ర్షిం . . - ప. నా ||

; * దదాదధా - పధపమ - పధసి | ; - ధా , పమా | గా ; - సారి ||
; * దర ణను -బిలుచు, - నిన్ను | ; - ద్యా , గరా | జా ; - ర్చిత ||

; *
; * (ఎన్నఁడు చూతును)

అవతారిక:—ఇందు త్యాగయ్యగారు తా మొనర్చిన పాపములను గుఱించి భగవంతుఁడు, 'క్షిపామి నక్షిపామి' అనునటులు నిన్ను రాక్షసయోనిలోఁ బుట్టించెదను; నే నోర్వను అని కోపించునపుడు కోప మాఁపు మని సవినయముగ ప్రార్థించుచున్నారు.

(67) వేగవాహిని - ఆది.

ప. చల్లఁగ నాతోఁ బల్కుమీ రామ - సారసవదన సాధుసంత్రాణ (చ)

అ. ఉల్లమునను నీకేమరులు కొన్నాను - ఉరగశయన నా తప్పులెంచక నీవు (చ)

చ. నిరుపమశూర నిఖిలాధార - పరకామినీదూర పాపవిదార
సరసిజనేత్ర శ్యామలగాత్ర - వరత్యాగరాజహృద్వారిజమిత్ర (చ)

ప్రతిపదార్థము.

రామ - శ్రీరామా
సారసవదనా - తామరపువ్వువంటి ముఖముగలవాఁడా
సాధుసంత్రాణ - సత్పురుషుల రక్షించువాఁడా
ఉల్లమునను - మనస్సునందు
నీకుఁ ఏ - నీపై
మరులుకొన్నానురా - మోహమొంది యున్నానురా
ఉరగశయనా - శేషశయ్యయందు పవ్వళించువాఁడా
నాతప్పులు - నాదోషములను
ఎంచక - గణింపక
నాతోఁ - నాతో
చల్లఁగ - శాంతముగ
పల్కుమా - మాటలాడుమా
నిరుపమశూరా - సాటిలేని శౌర్యము గలవాఁడా
నిఖిలాధార - సకలమునకు ఆధారమైనవాఁడా

పరకామినీదూర - పరస్త్రీల సమీపమునకు చేరనీయని వాఁడా
పాపవిదార - పాపములను పోఁగొట్టువాఁడా
సరసిజనేత్ర - తామర రేకులవంటి కన్నులుగలవాఁడా
శ్యామలగాత్ర - నీలవర్ణముగల శరీరముగలవాఁడా
వరత్యాగరాజ హృద్వారిజమిత్ర - త్యాగరాజు మనస్సనెడి మంచి తామరపువ్వునకు సూర్యునివంటి వాఁడా (చల్లఁగ నాతో)

విశేషార్థము:—జీవుఁడు భగవంతుని నాశ్రయించినపుడు వీని పాపపు రాసులను జూచి, 'శాస్త్రం భూరి నిజస్వరూపమతయే' అనునటులు నన్నెఱుంగుటకుఁగాను శాస్త్రము నిచ్చి కరణ కళేబర ప్రదాన మొనర్చి నేనిన్ని సౌకర్యములు గలిగించినను వీఁడన్యవిషయములయందే ప్రొద్దు పుచ్చెనే యని భగవంతుఁ డాగ్రహపడుచు నుండును. అప్పుడీ చేతనుఁడు, పోయినకాలము దుర్విషయముల పోయినను ఇప్పుడు నా త్రికరణములచేత నిన్నే ఆశ్రయించితిని. దోషభోగ్యుఁడ వనుటకు సూచకముగ విషపూరితమగు సర్పముపైని పరుండి నాదోషములను మాత్ర మెంచఁ దగునా ? నాయందును దోష భోగ్యుఁడవు గమ్ము. ఎల్లరకు నాధారుఁడై తలఁచిన మాత్రమున సకల పాపములు నశింపఁజేయు నీవు దిక్కులేని నాబోఁటులయందు శౌర్యమును జూపిన నేనేమి చేయఁగలను? కావున కోపమునిలిపి చల్లఁగ మాటలాడుమని ప్రార్థించును, ఇట్టి జీవబ్రహ్మవాదమును అయ్య

గారు, ఉరగశయన, నాతప్పు లెంచక, నిరుపమశూర, నిఖిలాధార, పాపవిదార, చల్లఁగ నాతోఁ బలుకుమి యిత్యాది పదములచే వెల్లడి చేసిరని భావము.

వేగవాహిని రాగలక్షణము:—ఇది 16-వ మేళము చక్రవాకములో పుట్టినది. వక్ర సంపూర్ణ రాగము. శుద్ధ మధ్యమ చతుశ్శ్రుతి ధైవత కైశికి నిషాదములు రాగాచ్ఛాయాస్వరములు. ఎల్లప్పుడును పాడఁదగినది. దీనిని వేంకటమఖి 16-వ మేళకర్తయనియు సంపూర్ణరాగమనియు చెప్పి యున్నారు. అట్లు ఉన్నప్పటికి, 'మనిధని - మధనీ' అను ప్రయోగములే ఈరాగమునందు విశేషముగ గనఁబడుచుండుటచే నిది వక్ర సంపూర్ణరాగ మేయగును.

ఆరోహణము.	అవరోహణము.
స రి గ మ ధ ని ధ స	స ని ధ ప గ రి స.

ప. ;	*	సరీగమా - గమగరి - సరిగా	; - గా ; రీ	సా ; - సాసా ‖
;	*	చల్లగ - నా... - తో.	; - బ ; లుకు	మి ; - రామ ‖
;	*	,, - సరిగమ	గా - సరిగారీ	,, ‖
;	*	,, - తో. .	. - బ. లుకు	,, ‖

;	*	,,	గా - సరిపమగ రి	,, ‖
;	*	,,	. - బ...ల్కు	,, ‖
;	*	,,	గా - సారిపమగారి ;	సా ; - సరిగమ ‖
;	*	,,	. - బ... ల్కు ;	మి ; - రా.మ. ‖
;	*	ధాపపమా-మాపధపాధా-పమమా-మగరిస	రీ - ,,	,, ‖
;	*	చ . ల్లగ - నా ... . -తో . -	. - ,,	,, ‖
;	*	ధా , దధా - పధనిధ -పమగరి	సరి - ,,	పా ; - సరిగా ‖
;	*	చ , ల్లగ - నా ... -తో..	. . - ,,	మి ; - రామా ‖
;	*	సరీపమప - పమగరి - పమగరి - సరిగా	; - సరిపమగరి	సా ; - సాసా ‖
;	*	చ.ల్లగ . - నా... - తో	; - బ. . .ల్కు	మి ; - రామా ‖
;	*	గరీపపమ - దాదా - ధానిధపా ;	; - మపమపమా	గమగరిసారి ‖
;	*	సా.రస - వ ద - నా ... ;	; - సా.ధు . సం	త్రా. . .ణ ‖

; * గరీపపమ - దాదా - ధానిదధానిధ | పా - ,, | ,, ||
; * సారస. - వద - నా ..... | . . - ,, | ,, ||

; * ,, | పధ- సనీధపమ | ,, ||
; * ,, | . . - సాధుసం | ,, ||

; * గరీపమప - దాధా - నిధసాఁ | ; - నిధాపమా | గమపమగారీ - సరిగా ||
; * సా.రస. - వద - న . . | ; - సా.ధుసం | త్రా. . . . - . . ణ ||

|=*

; * (చల్లగ నాతో)

అ. ; * పధానిధా - సాఁసాఁ - సాఁ - నిసరిస | రీ - సరీగగరి | సాఁరీసరిగా ; - రిసాఁ ||
; * ఉ. ల్లము - నను - నీ - కే. . . | . - మరులు.కొ | న్నా . . . ; - నురా ||

; * సాఁసాఁసాఁసాఁ - సనిధాసాఁ ; | ; - నిధాపమా | మగపమగరిసా ||
; * ఉ రగశ - య.న నా; | ; - త . ప్పెలెం | చ . క .నీ. వు ||

; *
; * (చల్లగ నాతో)

చ. ; * పపామమా - గమగరి - గగమా | ; - సరిగామా | గారిరీగరి - రీగా ||
; * నిరు ప మ - శూ . . - . . రా | ; - నిఖి లా. | ధా, . . . - . ర ||

; * సరీగామపా ; పాపా - | ; - మపధపపమ | మాపామపధా - పా ; ||
; * పరకామి నీ ; దూర - | ; - పా. . పవి. | గా . . . . - ర ; ||

; * పధానిధా - సాసా - సా - నిసరిస | రి- సరిగగరి | సారిసరిగా - రిసా ||
; * స ర సిజ - నే . - త్రా- . . . . | . - శ్యామ.ల | గా . . . . - . త్రా ||

; * ససాసాస - సనిధానిధసా | ; - సనీ ధపమ | మగపమగరిసా ||
; * వ రత్యాగ - రా . జ . హృ | ; - ద్యా.రి జ | మి. . . త్రా. ||

; *
; * (చల్లగ నాతో)

అవతారిక:—ఇందు అయ్యగారు మూఢులు కొందఱు, చింతామణిని కాలఁ జిమ్మి గాజు పూస కాసించిన చందముగా, చక్కఁదనముల కునికి పట్టగు శ్రీరాముని విడనాడి కాంతాలోలురై కాలము గడపుచుండెదరే అని విచారమొందుచున్నారు.

(68) బిందుమాలిని - ఆది.

ప. యెంతముద్దో యెంతసొగసో - ఎవరివల్ల వర్ణింపఁ దగునే (ఎం)

అ. ఎంతవారలైనఁగాని కాంతా - చింతాక్రాంతులయ్యేదరు (ఎం)

చ. అత్తమీఁదఁ గను లాసకు దాసులై - సత్త భాగవత వేషులైరి
దుత్త పాలరుచి దెలియు సామ్యమే - ధురీణుఁడౌ త్యాగరాజనుతుని (యెం)

ప్రతిపదార్థము.

అత్తమీఁదన్ - అత్తగారిమీఁదను
కనులు - చూపులు
ఆసకుదాసులు - ఆశకు లోఁబడినవారలు (ఆచందముగా)
సత్త - ఉనికియందు
భాగవతవేషులు ఐరి - వేషముచేత మాత్రము భాగవతులైయున్నారు (ఇట్లుండుట)
దుత్త - పాలబుంగ

పాలరుచి తెలియు సామ్యము ఏ - పాలరుచిని ఎఱిఁగిన సామ్యమే (అనఁగా తెలిసికో లేదనుట)

ధురీణుఁడు ఔ - భారవాహకుఁడైన

త్యాగరాజనుతునిది - త్యాగరాజుచే కొనియాడఁబడు శ్రీరామునిది

ఎంతముద్దు ఓ - ఎంత ముద్దు మురిపెమో

ఎంత సొగసు ఓ - ఎంత చక్కఁదనమో

ఎవరివల్లన్ - ఎవరివలన

వర్ణింపఁదగున్ ఏ - వర్ణనచేయ శక్యమగునా

ఎంతవారలు ఐనన్ కాని - ఎటువంటి వారలైనప్పటికిని

కాంతా చింతాక్రాంతులు - స్త్రీవిచారముచే నీడ్వఁబడువారలు

అయ్యెదరు - ఔచున్నారు

విశేషార్థము:—భగవంతుని చక్కఁదనమేమి, గుణములేమి, చరిత్రమేమి సకలమును చూచువారల కెంతో మురిపెముగ నున్నది. 'నివృత్తతర్షైరుపగీయమానాత్ । భవౌషధాత్ శ్రోత్రమనోభిరామాత్' అనునటులు అన్ని యాశలు వదలిన ఋషులు సయితము భగవద్విషయమునందలి యాశను మాత్రము వదలఁజాలకున్నారు. అట్టి సకల విధానంద సంధాయకమగు భగవద్వైభవమును ఇంతమాత్రము అని యెవరెట్లు వర్ణింపఁగలరు. లోకు లన్ననో అట్టిదానిని సులభముగ వదలి స్త్రీవిషయమున మునిఁగి తేలుచున్నారు. మఱియు, చూపులకు మాత్రము భాగవతుల

వేషము వేసియున్నారు. ఇది చూడ అత్తమీఁద కనులు, ఆశకు దాసులు అనునట్లు లున్నది. ఇట్లుండుటకు భగవద్విషయమున నిజమగు రుచి లేకుండుటయే కారణము పైకి వేషము వేసి పాడిన మాత్రమున దానియందలి రుచి వీరల కెట్లు దెలియును. దుత్త నిండుగ పాలు నింపుకొని యుండినను అపా లుప్పుగనున్నవో లేక చప్పగ నున్నవో తనకే మెఱుక ? భక్తి లేని మనుజుని బ్రతుకట్టిదియని అయ్యగారు బోధించుచున్నారని భావము.

బిందుమాలిని రాగలక్షణము:—ఇది 16-వ మేళమైన చక్రవాకములోఁ బుట్టినది. వక్ర సంపూర్ణ రాగము. అంతర గాంధార కైశికి నిషాదములు రాగచ్ఛాయాస్వరములు. ఎల్లప్పుడును పాడఁదగినది.

ఆరోహణము.	అవరోహణము.
స గ రి గ మ ప ని స.	స ని స ధ ప గ రి స.

ప. ;	*	గా ; రి - గాగామా ;	; - గా ; రి	సాన్నీసా ;	‖
;	*	ఎం ; త - ము . ద్దో ;	; - ఎం ; త	సొగసో ;	‖

98

; * గా ; రీ - గామపమా ;	,,	,,	‖
; * ఎం ; త - ము . . ద్దో ;	,,	,,	‖
; * గారిసా - గారిగామా ;	; - పనిసనిధప	ధ పగరి - సాసా	‖
; * ఎం. త - ము. ద్దో .	; - ఎం . . త.	సా. గ . - సో .	‖
; * గరిగామా - పనిసాధపగా	; - ధనిధాపా	గ గధప - గరిసరి	‖
; * ఎం త - ము . ద్దో	; - ఎం . త	సా . గ - సా	‖
; * దాదాదా - ధా ; పాపా	; - ధా ; పా	ధపగరిసారి	‖
; * ఎ వ రి - వ ; ల్లు వ	; - ర్లిం ; ప	ద.ను.నే.	‖

:

(ము ద్దో)

అ. ; * పానీ - పా ; నీసా ;	సా - పనిసరిగా	రిసా ; సా	‖
; * ఎంత - వా ; రలై ;	న - గా. . ని	కాం ; తా	

; * పా నినిధా - ధాపాగాపా | ; - గాధాపా | గారిసారి ||
; * చింతా. . - క్రాం. . తు | ; - ల .య్యె | ద . ర . ||

; *
; * (ఎంత ముద్దో)

చ. ; * పాపాపా ; పాదాధా | ; - పా , గపా | గారిసాసా ||
; * అ త్త మీ ; ద గను | ; - లా , శ కు | దా. సుత్రై ||

; * సరిమారీ - మామామామా | ; - రిమపా నీ | ధనిధాపా ; ||
; * స. త్తభా - . గ వ త | ; - వే. ,షు | త్రై . రి ; ||

; * పానీపా - నీనీసాసా | ; - పనిసరిగా | రి ; సాసా ||
; * దు త్తపా - . ల రుచి | ; - తే.లి. యు | సా ; వ్యామే ||

; * ప నీధ పా - ధాపాగాపా | ; - మ పదధపా | గారిసారి ||
; * ధురీణుఁడౌ - త్యా . . గ | ; - . రా . జ . | నుతుని . ||

; *

; * (దెంత ముద్దో)

అవతారిక:—ఇందు అయ్యగారు మనస్సునుగూర్చి మంచి మార్గ ముపదేశించుచున్నారు.

(69) మలయమారుతము - రూపకము.

ప. మనసా యెటు లోర్తునే నా - మనవి చేకొనవే ఓ (మ)

అ. దినకర కులభూషణుని - దీనుఁడవై భజనచేసి
దినము గడుపు మనిన నీవు - వినవదేల గుణవిహీన (మ)

చ. కలిలో రాజస తామస - గుణములు గలవారి చెలిమి
కలసి మెలసి తిరుగుచు మఱి - కాలము గడపకు వే
సులభముగాఁ గడ తేరను - సూచనలను తెలియఁ జేయ
వెలయు త్యాగరాజు మాట - వినవదేల గుణవిహీన (మ)

ప్రతిపదార్థము.

గుణవిహీనమనసా - గుణములేని మనసా

దినకర కులభూషణునిన్ - సూర్యవంశమునకు ఆభరణము వంటి రామునిగూర్చి

దీనుఁడవై - దైన్యము గలవాఁడవై

భజనచేసి - సేవచేసి

దినము గడపుము - కాలమును వెళ్లించుము

అనినన్ - అని చెప్పఁగా

వినవదేల - విన వెందులకు

ఎటులోర్తునే ఏ - నేనెట్లు సహింతునే

నా మనవి - నావిజ్ఞాపనను

చేకొనవే - అంగీకరింపవే

కలిలోన్ - కలియుగములోపల

రాజస తామస గుణములుగల వారి చెలిమిన్-రజోగుణ తమోగుణముగల వారి స్నేహముచేత

కలసి మెలసి - వారితో మిక్కిలి యొద్దికగ చేరి

తిరుగుచున్ - తిరుగుచు

మఱి - యింకను

కాలము గడపకువే - కాలక్షేపము చేయవలదు

సులభముగాన్ - సుఖసాధ్యముగా

కడతేరను - కృతార్థుఁడ వగుటకు

సూచనలను - జాడలను

తెలియఁజేయన్ - తెలుపుటకు

వెలయు త్యాగరాజుమాట - నెలకొనియున్న త్యాగరాజుయొక్క పలుకును

వినవదేల - విన వెందులకు

(గుణవిహీన మనసా)

విశేషార్థము:—లోకమున ప్రతిమనుజులును సత్త్వరజస్తమస్సు లనుమూఁడు గుణములు గలవారలై యున్నారు. అం దేగుణము అధికముగ నుండునో వా రాగుణములకుఁ దగిన పనులు చేయుచుందురు. 'రజోరాగాత్మకం విద్ధి' అనునటులు రజోగుణము గలవారలు కామము, డంభము, ప్రాభవము మొదలగు గుణములు గలవారలై యుందురు. తమోగుణము గలవారలు, 'నిద్రాలస్య భయక్రోధా' నిద్ర భయము క్రోధము మొదలగు దుర్గుణములు గలవారలై యుందురు. అట్టి వారల సాంగత్యమును చేయక 'అభయం సత్త్వసంసిద్ధిర్జ్ఞానయోగవ్యవస్థితిః । దానన్దమశ్చ యజ్ఞశ్చ స్వాధ్యాయ స్తప ఆర్జవమ్' అనునటులు దుఃఖములకు భయపడకుండుట, అంతః కరణ శుద్ధి, ఆత్మజ్ఞానము, దానము, అంతరింద్రియ నిగ్రహము, యజ్ఞము, స్వాధ్యాయము, తపస్సు, ఋజుమార్గ ప్రవర్తనము మొదలగు సుగుణములుగల సాత్త్వికుల నాశ్రయించినయెడల భగవద్భక్తి యోగాదులను ఉపదేశింతురు. కావున భక్తునకు భాగవత సాంగత్యముచేతను, భగవద్భజనము చేతను ప్రొద్దు పుచ్చుటయే క్షేమ మను విషయమును అయ్యగారు మనస్సంబోధనచేసి వెల్లడించి రని భావము.

మలయమారుత రాగలక్షణము:——ఇది 16-వ మేళములోఁ బుట్టినది. షాడవరాగము. మధ్యమము వర్జ్యము. అంతర గాంధార కైశికీనిషాదములు రాగాచ్ఛాయా స్వరములు. ఉదయము పాడఁ దగినదని కొందఱి మతము. ఎల్లప్పుడును పాడఁదగినదని మఱి కొందఱు చెప్పుచున్నారు.

ఆరోహణము.

స రి గ ప ధ ని స.

అవరోహణము.

స ని ధ ప గ రి స.

ప. గాగా	పా ; ధా నీ	సా ;	నీధాపా ;
మ న	సా ; యెటు	లో ;	ర్తు నేనా ;
,,	పా ; - ధ నిసరి	,,	,,
,,	సా ; - యె.టు.	,,	,,
		స నిధని	పధ నిధపా ;
,,	,,	లో...	ర్తు.నే.నా ;
,,	,,	గ రిసని	రిసనినిధ - సనిధప
,,	,,	లో...	ర్తు. నే - నా. .
,,			

గాగా	| రీరీ - సరిగా	‖ గ రిరీ	| సా ; - గరిసరి	‖
మః	| విని - చే. .	‖ కొ.న	| వే ; - నా...	‖
,,	| రీరీ - గ రి గప	‖ గారీ	| సా ; - గరిసరి	‖
,,	| విని - చే ...	‖ కొన	| వే ; - నా, ..	‖
అ. పాపా	| దాధానీనీ	‖ సా ;	| నీ - ధా నీనీ	‖
దిన	| క ర కుల	‖ భూ ;	| . - వ ణుని	‖
సా ;	| ; ; - ; ;	‖ సానీ	| ధాపాగా	‖
. ;	| ; ; - ; ;	‖ . .	| . . .	‖
పాపా	| దాధా - నీనీ	‖ సా ;	| నీధానీ నీ	‖
దిన	| క గ - కుల	‖ భూ;	| . వణుని	‖
సా ;	| ; ; - ; ;	‖ పధనీ	| ధనిసా - నిధపగ	‖
. ;	| ; ; - ; ;	‖ . . .	| . . . -	‖

పాపా	దాధా - నీనీ	సా ;	నీధానీ నీ	
దిన	కర - కుల	భూ ;	. షణుని	
సా ;	; ; - ; ;	పధనిస	రి - గరిసనిధప	
. ;	; ; - ; ;	. . . . .	. -	
పాపా	దాధా - నీనీ	సా నీ	ధా- నీ సారి	
దిన	కర - కుల	భూ .	. - షణుని	
సారి	గారిగా ;	పాగా	రి - గారిసా	
దీ .	నుడ వై ;	భజ	న - చే . సి	
సారి	రి - గారిసా	సానీ	రీ - దాదాధా	
దిన	ము - కడ పు	మని	న - నీ . వు	
ధనిసని	ధనిధాపాగా	గపధని	ధప - గ పగారిస	
వి. న .	వ. దే , ల	గు.ణ .	వి. - హీ. న . .	

చ. గాగా	పా ; ధా ;	దాధా	పధనీ - నీదధా	‖
కలి	లో ; రా ;	జస	తా. - మ. స	‖
పాపా	గాగాధాపా	పాగా	రిపారిసా	‖
గుణ	ములు గల	వా .	రిచెలిమి	‖
దాధా	నీసారి రీ	సరిగరి	సానీసారీ	‖
గల	నీమెలనీ	తి.రు.	గుచుమతి	‖
గారీ	గాగాపాపా	దాధా	పధనిదధాపా	‖
కా.	లముగడ	పకు	వే. . . .	‖
పాపా	దాధానీ ;	సనిధని	పధనిసరిరి	‖
మల	భముగా;	క . డ.	తే. . . రను	‖
సారి	గారిగాగా	గాగా	రిగరి - రిసా	‖
నూ.	చనలను	తెలి	యజే . - . య	‖

గాఁ కి	ǀ	కి గాఁ కిసా	‖	సానీ	ǀ	నీ – నీదాధా	‖
వె ల	ǀ	యుత్యా.గ	‖	రా .	ǀ	జు– మా. ట	‖
ధనిసని	ǀ	ధనిధాపాగా	‖	గపధని	ǀ	ధప – గపగరిసరి	‖
వి. న .	ǀ	వ . దే. ల	‖	గు ణ	ǀ	వి. – హీ. .న.	‖

అవతారిక:—ఇందు త్యాగయ్యగారు, 'పుంసాం దృష్టిచిత్తాపహారిణమ్' అనునటులు పురుషులయొక్క చూపును సహితము నాకర్షించునట్టి చక్కఁదనముగల శ్రీరామచంద్రుని ముద్దుముఖమును ఋషులెల్లరును సేవించునప్పుడు, 'అతీవ ప్రియదర్శనమ్' అనునటులు ఎంతటి ప్రియముగా సేవించిరో ? ఎంతకాలము సేవించినఁ దృప్తి గలిగినట్లుండిరో ? ఎట్టి యానందము నొందిరో ? ఎట్లు మోహము చెందిరో ? అని యా యనుభవమును నిట్టిదని నిరూపింపఁజాలక యాశ్చర్య మొందుచున్నారు.

(70) సూర్యకాంతము - ఆది.

ప. ముద్దుమోము ఏలాగు చెలంగెనో - మునులెట్లు కని మోహించిరో (ము)

అ. కద్దనుచును చిరకాలము హృదయము - కరఁగికరఁగి నిల్చు వారి కెదుటరాముని (ము)

చ. మనస్సు నిర్మలముగ భూసుర కృతమా - మంచి పూజాఫలమో తొలుతటి తప మో

ఘననిభ దేహుని జననస్వభావమో - ధనపతి సఖనుతుని త్యాగరాజార్చితుని (ము)

ప్రతిపదార్థము.

చిరకాలము - చాలకాలము

కద్దు అనుచున్ - శ్రీరాముల దర్శనము కలుగఁ బోవు ననుచు

హృదయము - మనస్సు

కరఁగికరఁగి - ద్రవించి ద్రవించి

నిల్చువారికిన్ - ఎదురుచూచుచు నిల్చు శ్రీరామదాసులకు

ఎదుటన్ - ఎదుర

రాముని ముద్దుమోము - శ్రీరాముని ముద్దులు గుల్కు ముఖము

ఏలాగు - ఏతీరున

చెలంగెన్ ఓ - ప్రకాశించెనో

మునులు - ఋషులు

కని - ఆముఖమును సేవించి

ఎట్లు మోహించిరి ఓ - ఏవిధముగా మోహముచెందిరో
మనస్సు - మనస్సు
నిర్మలము కగ - శుద్ధముగునట్లుగా
భూసుర కృతపూ మంచి పూజాఫలమో - బ్రాహ్మణులచే చేయఁబడిన చక్కని పూజాఫలమో
తొలుతటి తపము ఓ - తొలి జన్మమందుఁ జేసినతపస్సు యొక్క ఫలమో

ఘననిభ దేహుని జనన స్వభావము ఓ - నీలమేఘము వంటి శరీరముగల శ్రీరామచంద్రుని పుట్టుక తీరో యేమో
ధనపతి సఖునుతుని - పరమశివునిచేకొనియాడఁబడువాఁడును
త్యాగరాజార్చితుని - త్యాగరాజుచే పూజింపఁబడువాఁడునగు శ్రీరాముని (ముద్దు)

విశేషార్థము:— శ్రీరామావతారమునకుఁగానిఁ 'పూర్వమేవ మయాస్సృష్టో జాంబవానృక్షపుంగవః' అనునటులు చతుర్ముఖబ్రహ్మ ఆవలించునపుడు పుట్టియున్న జాంబవంతుఁడు మొదలుకొని భక్తులెల్లరును చంద్రోదయమునకు ఎదురు చూచు చకోరపక్షుల చందమున వేచియుండిరి. శ్రీరాముఁడును వత్సమునకు పాలిచ్చుటకై రేఁపుగలిగి వచ్చు గోవువలె కృపావశుఁడై విచ్చేసి భక్తుల కెల్లరకు సేవ యొసంగెను. అట్టి ఘట్టమును అయ్యగారు తలంచుకొని, అక్కాలమున అనురాగముగలిగి భగవంతుని సేవించిన భక్తులకు భగవంతుఁ డెట్లు సర్వజనవశ్య మంత్ర

మగు తన ముఖమును ప్రకాశింపఁజేసెనో ? ఆసేవనుఁజేసి భక్తులెట్టి మోహమునొందిరో ? అని రాముని ముఖముయొక్క చక్కఁదనమును గుఱించియు, భక్తులయానందమును గుఱించియు తలఁచి తలఁచి, ఆకాలమున మనము లేకపోతిమే ! యట్టి సేవ మనకు లభింపక పోయెనే! యట్టి దివ్యసేవను అనుభవించిన ఋషులయొక్క జన్మాంతర పూజాఫల మెట్టిదో? వారి ప్రకృతపు జన్మముయొక్క తపో మహిమ లెట్టివో ? 'పుణ్యైర్వినా నహిభవన్తి సమీహితార్థాః' అనునటుల జన్మాంతరములయందు పుణ్యములను జేయక యుండునట్టి నావంటివానికి అట్టి సేవ యెట్లు లభించునని అనుతాప పడు చున్నారు.

సూర్యకాంత రాగలక్షణము:—ఇది 17-వ మేళకర్త. శుద్ధ ఋషభ కాకలీ నిషాద చతుః శ్రుతి ధైవతములు రాగాచ్ఛాయా స్వరములు. ఎల్లప్పుడును పాడఁదగినది. సర్వస్వర సంపూర్ణ గమక వరిక రక్తి రాగము.

ఆరోహణము.	అవరోహణము.
స రి గ మ ప ధ ని స.	స ని ధ ప మ గ రి స.

ప. ; * స రి - గారీగా ;; - గమ | పా ; - ధపపమ | గా ; - రిరిసససీ ; ||
; * ముద్దు మో.ము ;; - ఏల | లా ; - గు.చె. | లం ; - గె. నో. ; ||

2\. ; * ,, - గమపధ | పమగమ-పాధప-మాపమ | ,, ||
; * ,, - ఏ. . . | లా. . . . - గు. . - చె . . | ,, ||

; * ,, | నీసా - నిదధప | పాధప - మాపమ - గారీ ||
; * ,, | లా. - గు.చె. | లం. . - . . . - గనో ||

రిసని * ధధసీ ; - సా , రిగారీ - రీ , గమాగా | గమపధా - ధపమ | గా - రిగరి సనీ ||
. . . * మునులె; - ట్లు , . . . - క , ని . . | మో. . - హిం. | . - చి. - రో. ||

అ. ; * ధా , దధా - నీసానీసా | ; - సారిగరీ | గామాగారీ ||
; * క , ద్దను - చునుచిర | ; - కా . లము | హృద యము ||

రిసిసా * నినీదధా - దాధానీసని - ధానిదధా ; | పా - ; ; ; | ; - సిసాసిసా ||
. . . * కరగి క - ర . గి. . - ని . . . ; | ల్చు - ; ; ; | ; - హృదయము ||

, రిఁ * ,, | పా - మా , మమగ | రీగామాపమ - గా రి ‖
, ॰ * ,, | చు - వా , రి • కె | దు • టు • • - రాము ‖

రిసన్ఁ *
ని॰ • * (ముద్దు) ఇక్కడ పల్లవియొక్క మూఁడవసంగతినిపాడుకొనవలయును.

చ. ; * పసాపపా - దాధా - పాధానీస్ని | నీ - ధా , పపా | మపధా - పాధపపా ; ‖
; * మనసు ని - ర్మల - ము • గ • • | • - భూ, సుర | కృ. త - మా. • • ; ‖

; * మాగాగా- రీగామాపమగా - రిరీ | రి సన్ఁ - ధ॒ నీ॒ సరి | గామాగా ; ‖
; * మంచిపూ - • • జా ••• - ఫల | మో. • - తొలుతటి | తప మో ; ‖

; * దదాదధా - ధనిస్పానీస్పా | ; - సరీగరీ | గాఁమాఁగరిస్పా ‖
; * ఘన ని భ - జే. హు ని | ; - జననస్వ | భా • వ • మో ‖

; * నినీదధా - పధనిస్ని ధపా | ; - మపాగగా | రీగామాపమ - గరిసన్ఁ ‖
; * ధనపతి - సం. ఖ. నుతుని | ; - త్యాగ. రా | జా. ••• - ర్చితుని ‖

; *

; * (ముద్దుమోము)

అవతారిక:—ఇందు త్యాగయ్యగారు, రామా ! ఆశ్రితపక్షపాతియను పేరుగొన్ననీకు అన్యులతోపాటు నన్నును చూచుట న్యాయము గాదనుచున్నారు.

(71) భైరవము - దేశాది.

ప. మరియాద గాదయా - మనుపవ దేమయా (మ)

అ. సరివారిలో నన్నుఁ జౌక చేయుటెల్ల - హరిహరి నీవంటి కరుణానిధికి (మ)

చ. తనవార లన్యులను తారతమ్య మును
ఘనుఁడైన దాశరథికే కలదని కీర్తిగదా
నినుఁ బాయనేరని ననుఁ బ్రోవకుండెడిది
దనదసఖ శ్రీ త్యాగరాజ పూజిత (మ)

ప్రతిపదార్థము.

హరిహరి - శ్రీరామా
నీవంటి కరుణానిధికిఁ - నీవంటి దయాశాలికి
సరివారిలోఁ - సమానుల లోపల
చౌకచేయుటెల్లఁ - చులకనగాఁ జూచుటంతయును
మరియాద కాదయా - న్యాయము గాదయ్యా
మనుపము దేవయా - కాపాడవేమయ్యా
తనవారలు - తనకుచేరినవారలు
అన్యులు - ఇతరులు
అనుతార తమ్యము - అనునట్టి హెచ్చుతక్కువల గను
నించుట
ఘనుఁడైన దాశరథికిఁ ఏ-గొప్పవాఁడగు శ్రీరామచంద్రునికే
కలదు అని - ఉన్నదని
కీర్తి కదా - యశస్సుగదా
ధనదసఖ శ్రీత్యాగరాజ పూజిత - కుబేరుని స్నేహితుఁ
డగు శివునిచేత (త్యాగయ్యగారిచేతను) పూజింపఁ
బడిన రామా
నినుఁ - నిన్ను
పాయ సేరని నన్నుఁ - విడువఁజాలని నన్ను
ప్రోవకుండెడిది - కాపాడకుండుట
(మరియా గాదయా)

విశేషార్థము:—భగవంతుఁడు, 'దేవానాన్దానవానాంచ సామాన్య మధిదైవతమ్' అనునటులు, దేవతలకును రాక్షసులకును సమానుఁడైనప్పటికిని, ఆశ్రితులను విశేషముగ రక్షించుట యను గుణమును రామావతారమునందు మాత్రము విశేషముగఁజూపెను. ఉదాహరణముగ

'రక్షితా జీవలోకస్య స్వజనస్య చ రక్షితా' అనునటులు, రాముఁడు జీవులనెల్లరను గాపాడువాఁడు, స్వజనులను విశేషించి కాపాడువాఁడని సీతకు ఆంజనేయుఁడు చెప్పెను. అయ్యగారును శ్రీరాముఁడు ఆశ్రిత పక్షపాతియని, నమ్మి, రామా! 'విహితస్సహి ధర్మస్య శరణాగతవత్సలః। తేన మైత్రీ భవతు తే యది జీవితు మిచ్ఛసి' అనునటులు సీత రావణునకు నీవైభవము దెలుపునపుడు, 'రావణా! నీవుబ్రతుకఁ దలఁచినయెడల మారామునినాశ్రయించుము. ఆ మహానుభావుఁడు నీ వెట్టిపాపివైనను దగ్గఱ జేరినమాత్రమునఁ గరుణించువాఁడు.' అని యుపదేశించెను. అట్టి కనికరము స్వభావముగఁగల నీవు క్షణమైన నిన్ను నెడఁబాయఁజాలక యుండు నన్ను రక్షింపకుండుట న్యాయమా? ఘనతయైన నుండఁగలదని గర్వించు నన్ను నలుగురతోపాటు చూడఁదగునా? ఆహా! ఇది నీకృపకుఁ దగునా? నీ యవతారమునకుఁ దగునా? ఆంజనేయవాక్యమునకుఁ దగునా? లేక సీతా వచనమునకు తగునా? ఎందులకునుతగదు. కావున నన్ను రక్షించియే తీరుమని ప్రార్థించుచున్నారని భావము.

భైరవము రాగలక్షణము:—ఇది 17-వ మేళములోఁ బుట్టినది. ఆరోహణము సంపూర్ణము. అవరోహణము షాడవము. శుద్ధ ఋషభ, శుద్ధ మధ్యమ కాకలీ నిషాదములు రాగాచ్ఛాయా స్వరములు, ఎల్లప్పుడును పాడఁదగినది.

ఆరోహణము.

స రి గమ ప ధ ని సం.

అవరోహణము.

స ధ ప మ గ రి స.

ప. ; ; ; * గాంమాగా ; రీ | సా ; - సధ్ని | ; - సరిసా ; ||
; ; ; * మ రి యా ; ద | గా ; - . . . | ; - ద. యా ; ||

; ; ; * ,, | సా ; - ససధా | ; - నిసరీ ; ||
; ; ; * ,, | గా ; - . . . | ; - ద. యా ; ||

; ; ; * గాపమగా రీసా | సరిగరిససధా | ; - రిసని సరిస ||
; ; ; * మ రి . యా . ద | గా. . . . . | ; - ద. యా. . ||

రీ ; ; * గామామా ; మా | గమపమ - మగరి | ; - పమగరీ, ||
. ; ; * మ రి యా ; ద | గా. . . - . . . | ; - ద. యా, ||

; ; ; * గామాధా ; ధా | పా ; - ;; | ; - మగరీ ; ||
; ; ; * మ ను ప ; వ | దే ; - ,, | , - మయా , ||

; ; ; * గామాగారీసా | సరిగరి - రిససధ | ; - రి సరీ ; ||
; ; ; * మ రి యా. ద | గా. . - . . . . | ; - దయా ; ||

; ; ; * గామాపాదాధా | పధనిధ - ధపపమ | గా - రి సరీ ; ||
; ; ; * మ ను ప . వ | దే. . . - . . . . | . - మయా; ||

; ; ; *
; ; ; * (మరియాద)

అ. ; ; ; * పాపాపా ; పా | ధా , నిసా ; | ; - రిసా ; ||
; ; ; * స రి వా ; రి | లో , . . ; | ; - నన్ను ; ||

; ; ; * దాధాపా ; మా | ధా , నిసా ; | ; - రిసరి ; ||
; ; ; * స రి వా ; రి | లో , . . ; | ; - నన్ను ; ||

; ; ; * సారిగారిసా | ధనిసా - ధనిసా | ; - దాధాపా ||
; ; ; * జా . క చే . | యు . - . . . | . - ||

మా; ; * పామాదాధా ; | ధా , నిసా ; | ధాపాపామా ||
. ; ; * హ రి హ రి ; | నీ , . . ; | వం . టి . ||

; ; ; * దాధాపా ; మా | మాగాపమగా | రిసారి ; ||
; ; ; * క రు ణా ; ని | ధి . . . . | కి . . ; ||

; ; ; *
; ; ; * (మరియాద)

చ. ; ; ; * పామాపాదాధా | దాధాపా ; | ; - పాపా ; ||
; ; ; * తి న వా . ర | ల . న్యు ; | ; - ల ను ; ||

; ; ; * దాధాపామా ; | మాగాపామా | గారిసా , ||
; ; ; * తా . ర త ; | మ్య . ము . | ము. ను ; ||

; ; ; * ధానిసా ; రి | గా ; మా ; | గారిగా ; ||
; ; ; * ఘనుడై ; న | దా ; శ ; | ర థి కే ;

; ; ; * గామాపాధా ; | దా ; ధానీ | ధా ; పా ; ||
; ; ; * క ల ద ని ; | కీ ; ర్తి . | క ; దా ; ||

; ; ; * పాపాపా ; పా | ధా ; నీ ; | పాకీసా ; ||
; ; ; * నిన్ను బా ; యం | నే ; . ; | ర . ని ; ||

; ; ; * సారీగారీసా | ధానీసా ; | దాధాపా ; ||
; ; ; * నన్ను బ్రో. వ | రుం. డే ; | డి . ది ; ||

; ; ; * పామాదాధా | ధా , నిసా ; | దాధాపా ||
; ; ; * ధ న ద స | ఖ , . , ; | శ్రీ . . ||

; ; ; * దా ; పామా ; | మాగాసామా | గారీసా ; ||
; ; ; * త్యా ; గ రా ; | జ . పూ . | జి . త ; ||

రి ; ; * |
. ; ; * |

అవతారిక:—ఇందు అయ్యగారు భగవంతుని స్వామిత్వము, సౌందర్యము మొదలగు గుణముల ననుభవించుచున్నారు.

(72) ఝుంకారధ్వని - ఆది.

ప. ఫణిపతిశాయి న్మాం పాహి - పాలితాబ్ధి పాయిన్ (ఫ)

అ. మణిమయమకుట విరాజమాన - మన్మథకోటి కోటిసమాన (ఫ)

చ. గజవరగమన కమనీయానన - సుజనగణావన సుందరరదన
గజముఖవినుత కరుణాకర నీ - రజనయన త్యాగరాజహృత్సదన (ఫ)

ప్రతిపదార్థము.

పాలితాబ్ధిపాయిన్ - రక్షింపఁబడినఅగస్త్యుఁడుగలవాఁడా
మణిమయమకుట విరాజమాన - రత్నమయమయిన కిరీటముచే ప్రకాశించువాఁడా
మన్మథకోటి సమాన - కోటిమన్మథులతో సమానమైన వాఁడా
ఫణిపతిశాయిన్ - శేషశయనా
మాం - నన్ను
పాహి - కాపాడుమా
గజవరగమన - గొప్పదగు ఏనుఁగుయొక్క నడకవంటి నడకగలవాఁడా

కమనీయానన - మనోహరమైన ముఖముగలవాఁడా
సుజనగణావన - సత్పురుషుల బృందమును కాపాడువాఁడా
సుందరరదన - సుందరమైన దంతములు గలవాఁడా
గజముఖవినుత - గణపతిచే నుతింపఁబడినవాఁడా
కరుణాకర - దయానిధి
నీరజనయన - తామర రేకులవంటి కన్నులుగలవాఁడా
త్యాగరాజవినుత - త్యాగరాజుచే నుతింపఁబడినవాఁడా

(ఫణిపతి)

ఝుంకారధ్వని రాగలక్షణము:—ఇది 19-వ మేళకర్త. సర్వస్వర సంపూర్ణ గమక వరిగ రక్తిరాగము. ఎల్లప్పుడును పాడఁదగినది.

ఆరోహణము.

స రి గ మ ప ధ ని స.

అవరోహణము.

స ని ధ ప మ గ రి స.

ప. ;	*	పపాదధా - పా ;; మా	; - మగరీసా	రీగామా ; ‖
;	*	ఫణి పతి - శా ;; యిన్	; - మాం. .	పా. హి ; ‖
;	*	పధాప - మా ; గారీ ;	సా ; ; ;	మగరిస - రిగమా ‖
;	*	పా. లి - తా ; ధ్ధిపా ;	యిన్ ; ; ;	. . . . - . . . ‖

;	*			
;	*	(ఫణిపతి)		
అ. ;	*	నిసానిసా - ṡṙ ṙṙ ;	ṙṡṙġṙ గా	ġ ṙṙసా ; ‖
;	*	మణిమయ - మకుట ;	విరా ... జ	మా . న . ; ‖
;	*	ṙగాపమాగా ; ṙ ;	ṡṙġṙసానీ	పాదాధపమా ‖
;	*	మన్మ . థ కో ; టి . ;	కో ... టిస	మా . న. . ‖
;	*			
;	*	(ఫణిపతి)		
చ. ;	*	పపాపపా - పాపాపా ;	; - మమమా ;	గా ; రిరి ‖
;	*	గ జ వర - గ మ న ;	; - క మ నీ ;	యా ; నవ ‖
;	*	నిసానిసా - రీ ; గాగా	; - గా , రిసా	రీగామాపా ‖
;	*	సుజ న జ - నా ; వ న	; - సుం, దర	రద న . ‖

; * నిస్సానిసా - రిరిగా ;	; - గరిగా ;	రిరిసా ;	|
; * గజ ముఖ - వినుతా ;	; - కరుణా ;	కర నీ ;	||
; * గమాగమా - గారిగరిసా	సరిగరిసానీ	పాధాధప మా	|
; * ర జ న య - న త్యా . గ	రా... జహృ	త్స ద . న .	|

; *

; * (ఫణిపతి)

అవతారిక:—ఇందు త్యాగయ్యగారు, ‘సీతాసమక్షం కాకుత్థ్సమిదం వచనమబ్రవీత్’ అని లక్ష్మణస్వామి, శ్రీరామ కైంకర్యార్థమై అరణ్యప్రయాణమును చేయఁదలఁచి పురుషకార భూతురాలగు సీత యెదుట నిలఁబడి, అన్నా ! రామా ! మీతోఁ గూడ నరణ్యమునకు నేనుగూడ వచ్చెదనని యడిగినటులు తన సంకల్పము నెఱవేర్చుకొనుటకు సీతాసమక్షముగఁ జూచి శ్రీరామచంద్రుని నాశ్రయించుచున్నారు.

(73) భైరవి - ఆది.

ప. కొలువై యున్నాఁడే కోదండపాణి (కొ)

అ. తొలికర్మమణఁగఁ జాతమురారే - తోయజారి రోహిణిఁ గూడినరీతిఁ (గొ)

చ. మనసురంజిల్ల సురసతులు నణి - మాదులుఁ గొలువ వెయివన్నె
కనకశిలాకను గేరు సీతా - కాంతతోను త్యాగరాజనుతుఁడు (కొ)

ప్రతిపదార్థము.

త్యాగరాజనుతుఁడు - త్యాగరాజుచే కొనియాడఁబడు వాఁడు

కోదండపాణి - ధనస్సుచేతఁ బూనిన శ్రీరాముఁడు

మనసు - మనస్సు

రంజిల్లన్ - సంతోషించునట్లు

సురసతులున్ - దేవతాస్త్రీలును

అణిమాదులున్ - అణిమాద్యష్టసిద్ధులును

కొలువన్ - సేవించుచుండఁగా

వెయివన్నె కనకశిలాకను - వెయ్యివన్నెలుగల బంగారు తీఁగను

కేరు - పరిహసించు

సీతాకాంతతోన్ - సీతాదేవితో

తోయజారి - చంద్రుఁడు

రోహిణిన్ - రోహిణీ నక్షత్రమును

కూడినరీతిగ - కూడినరీతిగా
కొలువై యున్నాఁడు ఏ - కొలువు కూటమున నున్నాఁడే
తొలికర్మము - వెనుకటిపాపము
అణగ - అణఁగునట్లు
చూతము రారే - సేవింతము రండీ (అని భాగవత సంబోధన చేయుచున్నాఁడు)

విశేషార్థము:—కొలువుకూటమున దేవతాస్త్రీలు, అణిమాద్యష్టసిద్ధులు సేవించుచుండఁగా. 'శశినం రోహిణీయథా ! తథాహ మిక్ష్వాకువరం రామం పతిమనువ్రతా' అని రోహిణి చంద్రుని గూడినటులు నేను నాపతియగు శ్రీరామచంద్రుని గూడితినని సీతాదేవి చెప్పినటులు; బంగారుశలాకవలె ప్రకాశించు సీతాదేవితో శ్రీరామచంద్రుఁడుకూడి చేత విల్లునుబూనియున్న సన్నివేశమును అయ్యగారు కన్నులార సేవించి, ఆహా! ఇది మంచిసమయము; పాపములను శత్రువులను చీల్చి చెండాడుటకు కోదండపాణియై యున్నాఁడు; పుణ్యములను నొకటి పదిగా పెంచి చెప్పుటకు సీతమ్మయు నిచ్చటనే యున్నది; అని తా మాశ్రయింపఁ బోవుటయే గాక, ఇట్టి సమయము దొరకుట దుర్లభముగాన, జన్మాంతర పాపకర్మముల నణఁచుటకు ఇదియే సమయము; రండు; అని భక్తులను ఆహ్వానించుచున్నారని భావము.

భైరవి రాగలక్షణము:—ఇది 20-వ మేళకర్త. సర్వస్వర సంపూర్ణ గమక వరిక రక్తి రాగము. ఈ రాగము పూర్వాచార్యులచే చెప్పబడిన 18 ప్రసిద్ధ మేళములందు 7-వ మేళము. ఆరోహణమునందు చతుశ్శ్రుతి ఋషభ సాధారణ గాంధార శుద్ధ మధ్యమ చతుశ్శ్రుతి ధైవత కైశికీ నిషాదములును, అవరోహణమునందు శుద్ధ ధైవతమును, సమయోచితముగ కొన్ని తావులయందు చతుశ్శ్రుతి ధైవతమును రాగచ్ఛాయా స్వరములుగ నున్నవి. ఈ రాగమునం దొక విశేషము గలదు. అది ఏదియనిన, ఒకస్థాయియందు గల 12 స్వరములును ఈరాగమునం దుపయోగపడుచున్నవి; వీణ మొదలగు తంత్రీ వాద్యములలో నీరాగమును వాయించునపుడు ఒక్కొక్క స్వరమును దానికి దిగువనుండు స్వరస్థానము నుండియే పలికింపవలసి యుండును. ఉదాహరణముగ పంచమమును పలికించునపుడు ఆ పంచమమునకు దిగువనుండు ప్రతి మధ్యమ స్థానము నుండియే పలికింపవలసియుండును. 'గగరిరిసపనిని' మున్నగు జంటస్వరములచేతనే ఈరాగమునకు రక్తి గలుగుచున్నది. 'సరినిధ' అను తావులో గల ఋషభము షడ్జమునందుండి బుట్టి శుద్ధ ఋషభముగనే పలుకును. 'రిగమగమగరి' అను మధ్యమ సంకలిత గాంధారమునందు అంతర గాంధా

రమును పలుకును. 'పధనిధ - సనిధని' మున్నగు తావులలో చతుశ్శ్రుతి ధైవతమే పలుకును. 'పధనిస' అను ప్రయోగమునందు చతుశ్శ్రుతి ధైవతము, 'పధనిధనిస' అనుచోట సమయోచితముగ శుద్ధ ధైవతమును చతుశ్శ్రుతి ధైవతమును పలుకును. ఇట్లు గల అనేక సందర్భముల నెఱింగి వాయించినగాని యీరాగమునకు రక్తిగలుగదు.

ఆరోహణము.	అవరోహణము.
స రి గ మ ప ధ ని స.	స ని ధ ప మ గ రి స.

ప. నినిధా - పాధా - నిసరిసా ; ని	నిధాప - మపామ	పాధా - నిసరిగ	॥
కో . - లు . - వై . . . , .	. . . - . . .	. . - యు. .	॥
రిసరిసా - నిసరి - సాగరిస - సని	ధప - నిసపధ - మని	ధపమగ - రిగమప	॥
. . . న్నా - . . . - . . . . . - . .	. . - డె. . - . .	. . . . -	॥
నినిధా - పాధా - నీసారిగరి - సారిసనీ ;	ధాపా - మపామ	పాధా - నిసరిగ	॥
కో . - లు . - వై. . . . - . . . . ;	. . - . . .	. . - యు. .	॥

రిసరీసా - నిసరి - సాగరిస - సని | ధప - నిసపధ - మని | ధపమగ - రిగమప ||
...న్నా - ... - .... | .. - డే.... - .. | .... - .... ||

నినిధా - పాధా - సగగరిసా , ని - | నిధాప - మపామ | పాధా - నిసరిగ ||
నో . - లు . - వై.... , . - | .... - ... | . . - యు. . ||

రిస - రీసా - నిసరి - సాగరిస - సని | ధప - నిధ - పధ - మని | ధపమగ - రిగరిస ||
... - న్నా - .... - .... - .. | ... - డె. - .. - .. | .... ||

నిస-రిగరి - సా , ని - నినిధా - నిసరిగ | రిసరీ - రిగసా | రిగమపధప - నిని ||
క్రో -.... - . , . - .... - దం .. | .... - డ. . | పా. ... - . . ||

ధమ - పామగరిస - రిగమపపరి - గమ | గా ; రీ ; | సా ; - ;; ||
. . - . ..., . - .... - .. | ణి ; . ; | . ; - ;; ||

నిప - రీగరి - సా , ని - నినిధా - నిసరిగ | రిసరీ - రిగసా | రిగమపధని - సాం ||
క్రో - .... - . , . - ... - దం. . | ... - డ. . | పా..... - . ||

సనిధప - మగరిస - రిగమపపరి - గమ	గా ; రీ ;	పా ; - ;;	‖
..... - .... - ....-..	ణి ; . ;	. ; - ;;	‖
నిస - రీగరి - సా , ని - నినిధా - నిసరిగ	రిసరీ - రి పా	రీగమపధని - సరి	‖
ణో - .... . , ... - దం ..	.... - డ. .	పా.	‖
సనిధపమగరిస - రి మప - పరి - గమ	గా ; గి ;	సా ; - ;;	‖
.... - .... - ... - ..	ణి ; ; .	. ; - ;;	‖
అ. నినిధా - ధాపా - మపధప - పగగా	రిగామగపా -	పాధా - ధపపమ	‖
తో . - లి . - కె .... - ...	క్కై . . . -	మ . - ణ. . .	‖
పామాపా ; - ;; - గామా	పా ; - ;;	పాధా - ధపపమ	‖
గ . . ; - ;; - . .	. ; - ;;	అ . -	‖
నినిధా - ధాపా - మపనినిధపమగ	రీగా - మపధా	పాధా- పపపమ	‖
తో . - లి . - క	క్కై. - ...	మ . - ణ. . .	‖

౮	పామాపా - ;;; - మపధా	పధనీ - ధనీధ	పధాప - మపామ ‖
	గ . . - ;;; - అ . .	. . . -	. . - . . . ‖
	నినిదాధాపా - మపనినిధపమగ	రీగా - మపధా	పాధా - ధపపమ ‖
	తొ . లి . - క	ర్మ. -	మ . - ణ. . . ‖
	పధనిధ - ధనీధ - నిస్సాని - ధపమప	, మ - పధపధనీ	ధనిసని - సరిగరి ‖
	గ . . . - జా. - . . . . - త . .	, . - ము. . .	రా. . - రే. . . ‖
	సనిధా - ధాపా - మపనినిధపమగ	మగరిగ - మపధా	పాధా - ధపపమ ‖
	తొ - లి . - క	ర్మ. . . - . . .	మ . - ణ. . , ‖
	పధనిధ - ధనీధ - నిస్సాని - ధపమప	, మ - పధపధనీ	ధనిసనిస్సా ; ‖
	గ. . . - జా. - . . . . - త. .	, . - ము. . . .	రా . . రే ; ‖
	సనిధప - మపధని - సరిగరి - సనిధప	మగరిగ - మపధా	పాధా - ధపపమ ‖
	తొ. . - లి . . . . - క . . . . -	ర్మ. . . - . . .	మ . - ణ. . . ‖

పధనిధ - ధనీధ - నిస్సాని - ధపమప | , మ - పధపధనీ | ధనిసనిస్సా ; ||
గ . . . . - జా . - . . . . - త . . | , . . - ము . . . | రా . . రే ; ||

సనిస్సా - రీగగ - నిసరీ - ససరిరి | గమగరి - సనిధప | ధపమప - ధనిసరి ||
తో . - . . . . - య . . - జా . . . | . . . . - రి . . . | రో . . - . . . . ||

రిగస్సా - సనిధప - మపధని - ప్పాస్సా | నినిధప - మగరి - రి | గప - గరిగ - మపధ ||
హి . . - ణీ . . . - . . . . . - గూ . | డి . . . - . . . - న | . . - రీ . . - తి . . ||

నీ , సరిగ - సరినిస - పధమప - గమ | పామగరిస్సా - మ | గరినీధ - మపధ ||
మగరి - పమధప - నిధసనిరిస - గరిగ | మా , గరిస - నీ | గరినీధ - మపధ ||

చ. మా ; మా ; మా ; - పధనిధ | పాధాపా ; | మపధప - పమగా ||
మ ; న ; సు ; - రం . . | . . . ; | జి . . . - . . . ||

రీ ; సరిగరి - సారీసా ; - | మపధప - పమగా | రీగా - మపధా ||
ల్ల ; సు . . - . రస ; - | తు . . . - లు . . | స . . - ణి . . ||

పధనినిధప - మధపా ; - మపదధ | పమగపమా ; | నిధాప - మగరిగ ||
మా . . . . - . . దు ; - లు, . . | కొ . . . లు ; | వ . . - . . . . ||

మపధా - పధనీ - ధనీధ - పధామ | పాధానిసరీ | రిససనిసా ; ||
వె. . - . . . - . . . . - యి, . | వ . . . . | . . . . న్నె ; ||

పాధా - నిసరీ - సరిగారీ ; - | సరిగరి - సారీ | రిససనిసా ; ||
క . - స . . - క . . శ ; - | లా, . . . - క . | ను . . . . ; ||

రిగగ - రిసనీ - నీసరిగ - రిసా | నిసరిస - సనిధప | మపామ - పాధా ||
గే. . - . . . - . . . . . - . . | . . . . - రు. . . | క్షి . . - . తా ||

నిసరీ - రిసనీ - ధాపా - మపధప | పమగారీ - ; | సరిగరి - సారీ ||
కాం, - . . . - త . - తో. . | . . . ను - ; | త్యా. - . . ||

సా ; - నిసగగరీగా - మపధా | పధనీ - ధనిసా | నిసరీ - సరిగరి ||
గ ; - రా . . - జ . . | ను. . - తు . | డు. . - . . . . ||

అవతారిక:—ఇందు త్యాగయ్యగారు సీతారాములకు ఛత్ర చామరాద్యుపచారముల సమర్పించుచున్నారు.

(74) భైరవి - ఆది.

ప. ఉపచారములను జేకొనవయ్యా - ఉరగరాజశయన (ఉ)

అ. చపలాకోటినిభాంబరధర శ్రీ-జానకీపతి దయ చేసినా (యు)

చ. కపటనాటకసూత్రధారివై - కామిత ఫలము లొసంగెడురామ
అపరిమిత నవరత్నములు పొదిగిన - యపరంజిగొడుగు నీకే తగునయ్యా (ఉ)

2. మెఱుపుతీగలరీతిని మెఱసెడు - కఱకుబంగారు కాడ లమరిన
శరదిందుద్యుతిసమానమౌ చా - మరయుగములు నీకే తగునయ్యా (ఉ)

3. జాజులు సంపెంగలు మరువము విర - జాజులు కురువేరు వాసనలను వి-
రాజమానమగు వ్యజనము త్యాగ - రాజవినుత నీకే తగునయ్యా (ఉ)

ప్రతిపదార్థము.

ఉరగరాజశయన - ఆదిశేషునిపై పవ్వళించినవాఁడా
చపలాకోటి నిభాంబరధర-కోటి మెఱపుతీఁగలతో సమా
 నమగు వస్త్రమును ధరించినవాఁడా
శ్రీజానకీ పతీ - శ్రీజానకీరామా
దయచేసి - కృపయుంచి
నా యుపచారములను - నేఁజేయు నుపచారములను
చేకొనవయ్యా - గ్రహింపవయ్యా
'కపటనాటక సూత్రధారివై'
కపటనాటక-కపటముగ వర్తించుటయను నాటకమునకు
 (నిజస్థితిని దాఁచి నటించుటకు)
సూత్రధారివి ఐ - సూత్రధారివలె నున్నవాఁడవై
కామితఫలములు - కోరిన కోర్కెలను
ఒసఁగెడురామా - ఇచ్చునట్టి శ్రీరామా

అపరిమిత నవరత్నములు - లెక్కలేని వజ్రవైడూర్యా
 ది నవరత్నములను
పొదిఁగిన యపరంజిగోడుగు - చెక్కినట్టి పదియాఱు
 వన్నె బంగారుగొడుగు
నీకుఁ ఏ - నీకే
తగునయ్యా - యుక్తమయ్యా
మెఱపుతీగలరీతిని - మెఱపుతీఁగల చందముగా
మెఱసెడు కలికి బంగారు కాఁడలు - ప్రకాశించునట్టి
 మేలిమి బంగారు కాఁడలను
'అమరిన...యుగమును'
అమరిన - చేరియున్న
శరదిందు ద్యుతి సమానము ఔ - శరత్కాలమందలి చం
 ద్రుని కాంతిని బోలిన

చామరయుగమును - వింజామరముల జంటయున్ను
నీరజాక్షి ఏ - నీకే
తగునయ్యా - ఒప్పియున్నదయ్యా
(ఉపచారములు)
జాజులు - జాజిపుష్పములు
సంపెంగలు - చంపకపుష్పములు
మరువము - మరువము
విరజాజులు - పెద్ద జాజిపుష్పములు
కురువేరు - కురువేరు
వాసనలును - పరిమళములును
విరాజమానమగు వ్యజనము - ప్రకాశించునట్టి విసనకఱ్ఱయును
త్యాగరాజ వినుత - త్యాగరాజుచే కొనియాడఁబడు శ్రీరామా
నీరజాక్షి ఏ - నీకే
తగునయ్యా - ఒప్పియుండునయ్యా
(ఉపచారములను)

విశేషార్థము.—ఇందు ఉరగరాజశయనా, చపలాకోటి నిభాంబరధర, శ్రీజానకీపతీ, యను విశేషణములచే, 'తయాసీహాసన మనన్తభోగిని ప్రకృష్టవిజ్ఞాన బలైకధామని' అనునటులు విజ్ఞాన బలములకు నాటపట్టగు ఆదిశేషునిపైని, 'హ్రీశ్చ తే లక్ష్మీశ్చ సత్న్యౌ' అనునటులు తనకు భార్యయగు లక్ష్మీదేవితోకూడ వేంచేసి, 'తస్య మహారజతం వాసః' అను శ్రుతిప్రకారము బంగారు

వస్త్రము ధరించియున్నాఁడను జగదీశ్వరత్వమును నిరూపించి తా మొనర్చు నుపచారముల నొకటిని పదిగా చూపెట్టు లక్ష్మీదేవిని అండచేసికొని దివ్యోపచారములఁ జేయుచు 'నీకే తగునయ్యా' అనుపదముచేత ఛత్రచామరాది కైంకర్యమంతయును చేతనుఁడు భగవంతునికే చేయవలెను గాక కాసుకోసరమై పీసమ్ముం జేయుని రాజుల కెవ్వరికని జేయఁగూడదని అయ్యగారు బోధించుచున్నారనిభావము.

ప.	*	; ధనిసా ; - సనిరీసనిధపా	; - నీ , ధపా	మగమప - మగరిస	‖
	;	* ఉపచా; - ర . ము . ల ను	; - చే , కొన	వ . . . - య్యా. .	‖
	;	* సరిని̣ధ̣ - ని̣సరీరిస - రిగమప	మగరీ ; ;	సా ; ; ;	‖
	;	* ఉరగ. - రా. . జ. - శ. య.	న . . ; ;	. ; ; ;	‖
అ.	;	* పపపా - ధానీ - సాసాసా	; - ధనీ - సరీ	సా , ని - నిధపా	‖
	;	* చపలా - లో . - టి ని భాం	; - బర - ధర	శ్రీ , . - . . ;	‖

; * నిగ రిసా - రిసనీధాపా | ; - ధనిధాపా | ధపపమ - ధపధా ‖
; * జా. న . - కీ . , ప తీ | ; - ద. యచే | సి. . . - నా . ‖

చ. ; * పపధా - ధపమా ; - పాధా | ; - నీ ; - రిస | నీ ; - ధాపా ‖
; * కపటు - నా . ; - ట క | ; - సూ; - త్ర. | ధా; - రి వై ‖

; * ధనీధపా - మగమప - మగరిస | ; - రి గామపా | ధ పధపా ; ‖
; * కా. మిత - ఫ . ల. - ము. . . | ; - నొసంగెడు | రా. .మా ; ‖

; * పమాపధా - నీనీసాసా | ; - ధనీ స రి | సాగీ - నిధపా ‖
; * అ ప రిమి - తన క్ష ర | ; - త్నములు | పొది - గి . న ‖

; * నిగారిసా - సరిసనిధాపా | ; - నీ , ధపా | ధపపమ - పమ నీ ‖
; * అప రంజి - గొ°.డు .గు . | ; - నీ . కే . | త. గు. - నయ్యా ‖

(ఇతర చరణములను ఇదే మాదిరిగా పాడుకొనవలయును.)

అవతారిక:—ఇందు, అయ్యగారు భగవంతునకు, ఉపచారములు చేయువార లనేకు లున్నను కైంకర్యమొనర్చియే జీవించవలసిన తమతమ స్వరూపమును గాపాడుకొనుటకై ప్రతి జీవులును భగవంతుని యాచించి కైంకర్యమును చేయవలయును. అను విషయమును వెల్లడి చేయు చున్నారు.

(75) భైరవి - రూపకము.

ప. ఉపచారము చేసెడువా - రున్నారని మఱవకురా　　(ఉ)

అ. కృపకావలెనని నే నీ - కీర్తిని బల్కుచు నుండఁగ　　(ఉ)

చ. వాకిటనే పదిలముగా - వాతాత్మజుఁ డున్నాఁడని
శ్రీకరులగు నీతమ్ములు - చేరి యున్నారని
యేకాంతమునను జానకి - యేర్పడియున్నదని
శ్రీకాంత పరులే లని - శ్రీత్యాగరాజవినుత　　(ఉ)

ప్రతిపదార్థము.

రామా - శ్రీరామా
కృపకావలెనా అని - నీ కటాక్షము కావలయునని
నేను - నేను
నీకీర్తినిన్ - నీ యశస్సును
పల్కుచు నుండన్ కన్ - అనుసంధించుచుండగా
ఉపచారము - పరిచర్యను
చేసెడివారు - చేయునట్టిభాగవతులు
ఉన్నారు అని - కలరని
మఱవకురా - నన్ను మఱచిపోకుసుమా
వాకిటన్ ఏ - వాకిలియందే
పదిలముకన్ - జాగ్రత్తగా
వాతాత్మజుఁడు - ఆంజనేయుఁడు
ఉన్నాఁడు అని - కాచియున్నాఁడనియు
శ్రీకరులగు నీతమ్ములు - మంగళకరులగు నీ సోదరులు
చేరియున్నారు అని - ఆశ్రయించి యున్నారనియు
ఏకాంతమునను - రహస్యసమయమున
జానకి - సీతాదేవి
ఏర్పడి ఉన్నది అని - కలిగి ఉపచారమునను కాచి యున్నదనియు
పరులు ఏల అనియున్ - ఇంక నితరు లేందుకనియు
శ్రీకాంతా - లక్ష్మీపతీ
శ్రీత్యాగరాజనుత - త్యాగరాజుచేకొనియాడఁబడువాఁడా (ఉపచారము చేసెడువారున్నారని)

విశేషార్థము:— ఇందు, 'కైంకర్య నిత్య నిరతైర్భవదేక భోగై ర్నిత్యై రనుక్షణ నవీన

రసార్ద్రభావైః । నిత్యాభివాంఛిత పరస్పర నీచభావై ర్మద్దైవతైః పరిజనైస్తవ సంగమీయా' అను నటులు భగవత్కైంకర్యమే భోగముగాఁ గలిగి సంతోషముచే మాటిమాటికి క్రొత్తక్రొత్తలగు భావము లనుభవించువారిలో వారు పరస్పరదాస్యము చూపుకొనుచు నిత్యసూరులందఱును పరమ స్థానమున భగవంతునిసేవకై కాచియుందురు. అట్టి సేవ మనకు లభించవలయునన్న మనముగా ప్రార్థించి పొందవలసినదేగాక యజమానుఁడు తన కొలుఁడైయున్నయెడల కూలివానిని తానేపిలిచి పని చేయించుకొనును అను చందముగ చులకనచేయక భగవంతుఁ డవాప్త సమస్తకాముఁడు గావున పిలిచినచో పల్కునో పల్కఁడో యనునంతటి పెద్దఱికము వహించియున్నను స్వామీ, మఱి నను తమకు ఉపచారము లొనర్చువారు లక్ష్మీదేవి, ఆదిశేషుఁడు, గరుత్మంతుఁడు మొదలగు వారనేకు లున్నను నన్ను మఱవకు మని అడుగడుగునకును హెచ్చరిక చేయుచుండుటయే. జీవు నకు స్వరూపమనియు, వీఁడు చేయు నుపచారమును భగవంతుఁడు పరిగ్రహించుటకన్న వేఱొక ఫలమును గోరఁగూడదనియు అయ్యగారు, మఱవకురా, కృపకావలెనని, యిత్యాదిపదములచే బోధించుచున్నారని భావము.

ప ; * గమ | గా ; రీసా || రీ ; | గారీగా ; ||
; * ఉప | చా ; రము || చే ; | సెదువా ; ||

; - గమ | పా ; - ధాపా || మగమా | ధప - మాగారిస ||
; - రు. | న్నా ; - రని || మ . ఱ | వ. - కు . రా ||

; * గమ | గా ; రీసా || రీ ; | గారీగా ; ||
; * ఉప | చా ;రము || చే; | సెదువా ; ||

; - గమ | పా ; ధాపా || మగమా | ధప - పమగరిసని ||
; - రు. | న్నా; రని || మ . ఱ | వ . - కు. రా. . ||

సరి * గమ | గా ; రీసా || రీ ; | సరీగరిగా ; ||
. . * ఉప | చా ; రము || చే ; | సె.దు.వా; ||

రిగమప | ధనిసా - సనిధప || మగమా | ధప - పమగరిసని ||
రు... | న్నా. - ర . ని, || మ . ఱ | వ. - కు. రా. . ||

సరి * గమ | గా ; రీసా || రీ ; | సరిగరిగా ; ||
. . * ఉప | చా ; ర ము || చే; | న్నెడు. వా; ||

రిగమప | ధనిసరి - సనిధప || సనిధప | మా - పమగరిసని ||
ర . . | న్నా . - ర. .ని || మఱ. | వ - కు. రా. . ||

సరి *
. . * (ఉపచారము)

అ. ; * ధ ని | సా ;రీసా || నీధా | నిసనీ - ధాపా ||
; * కృప | కా ; వ లె || నని | నే. . - నీ : ||

; * ధని | ,, || నీధా | రిసని - ధాపా ||
; * కృప | ,, || న ని | నే. . - నీ . ||

; * ధని | సారిగరి ; - రిసా || ,, | ,, ||
; * కృప | కా . . . ; - వ లె || ,, | ,, ||

; * ధని | సాసాసాసా || ధనిసా | సనిధాపా పా ||

; * శ్రీ. | క రు ల గు || ణీ. . | త . . ము్మలు ||

; * ధని | సా – నిధపాపా || మగమా | పమ – గారీసా ||

; * చే. | రి – . . . యు. || న్నా. . | . . – . ర ని ||

; * నీ | నీ ; నీ ; || ప ధనీ | పధనిధనీనీ ||

; * ఏ | కాం; త ; || ము. న | జా. . .సకి ||

; * ధని | సారీసా ; || నీధా | సనినీధాపా ||

; * ఏ. | ర్ప డియు; || న్న. | . . . ద ని ||

; * ధని | సా ; రీగీగీరీ || సనిధా | రీసనీధాపా ||

; * శ్రీ. | కాం ; తా. . . || ప . రు | తే . . ల ని ||

పధనిస | రీ – సనిధాపా || మగమప | ధప – పమగరిసని ||

శ్రీ. . . | . – త్యా . గ || రా. . . | జ. – వి.ను. త . ||

సరి *

. . * (ఉపచారము)